



KANCHARLA

# మనసులో మాట

సంచలన తెలుగు దిన పత్రిక









ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 221: గురువారం 9 ఏప్రిల్ 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు32:- వెలరూ/ 9-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్


## యుద్ధానికి పక్షం విరామం



- 15 రోజుల సీజ్‌ఫైర్ ప్రకటించిన ట్రంప్
- హర్మూజ్‌పై సుంకాలు విధింపును సమర్థించుకున్న ఇరాన్

4

రోజులుగా పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. అమెరికా–ఇరాన్ మధ్య రెండు వారాల పాటు కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఇరాన్‌పై దాడులను రెం డు వారాల పాటు ఆపేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇరాన్–అమెరికా, ఇజ్రాయెల్ దేశాల మధ్య యుద్ధం తాత్కాలికంగా నిలిచిపోయింది.

## ఇది యుద్ధానికి ముగింపు కాదు



- మొజ్తాబా ఖమేనీ సంచలనం
- 10న ఇస్లామాబాద్‌లో 'మహా' చర్చలు

4

ఈ శాంతి కేవలం 'తాత్కాలికమే' అని, యుద్ధం ముగిసిందని ఎవరూ భ్రమపడొద్దని ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ ఇచ్చిన హెచ్చరిక ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

## సమావేశాల నిర్వహణలో నేతల నిర్లక్ష్యం

- కొందరు పార్టీ నేతల తీరుపై లోకేశ్ అసహనం
- పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు సన్మానం
- మంగళగిరి టీడీపీ కార్యాలయంలో లోకేశ్




## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు



ఖరీఫ్ సీజన్ కోసం రూ.41,534 కోట్ల రాయితీ

జైపూర్ మెట్రో, అరుణాచల్ ప్రాజెక్టులకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్

దేశవ్యాప్తంగా లక్షల కోట్ల ప్రాజెక్టులకు మోదీ సర్కార్ ఆమోదం

2



## అమరావతికి కేంద్రం భారీ నజరానా

- ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గ్రీన్ సిగ్నల్
- క్యాబినెట్ క్లియరెన్స్ తరువాయి!

**రాజధానిలో 'సెంట్రల్' మార్క్!**

**రూ.2,534 కోట్లతో సచివాలయ, నివాస సముదాయాల నిర్మాణం**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో మరో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది. అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దే క్రమంలో కేంద్ర ప్రభుత్వం తన వంతుగా భారీ నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది.

**న్యూఢిల్లీ/అమరావతి, ఏప్రిల్ 8 (మనసులో మాట):** ఏకంగా రూ.2,534 కోట్లతో అమరావతిలో కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ (కేంద్ర సచివాలయం), నివాస సముదాయాలను నిర్మించేందుకు కేంద్ర ఆర్థిక శాఖ పచ్చజెండా ఊపింది. ఈ నిర్ణయంతో రాజధాని ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వ కార్యకలాపాలు మరింత వేగవంతం కానున్నాయి. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పంపిన ప్రతిపాదనలకు కేంద్ర ఆర్థిక మంత్రి

మిగతా 2 లో

## మూడేళ్లలో 'క్రీడా' అగ్రగామిగా ఏపీని మారుస్తాం

రూ.170 కోట్లతో విజయవాడ ఐజీఎంసీ స్టేడియం నవీకరణ

వచ్చే ఏడాదికల్లా అంతర్జాతీయ హంగులు

అమరావతికి చట్టబద్ధత రావడం శుభపరిణామం

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



.. వివరాలు 2లో

## పటిష్టంగా రహదారుల నిర్మాణం

**అమరావతి, ఏప్రిల్ 8 (మనసులో మాట):** రాష్ట్రంలో ఉన్న 45 వేల కిలోమీటర్ల పైచిలుకు రహదారుల నిర్వహణ పటిష్ఠంగా ఉండాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. వివిధ ప్రాంతాల్లో భౌగోళిక పరిస్థితులను అధ్యయనం చేసి దాని ఆధారంగా రహ దారుల నిర్మాణం జరగాలని సూచించారు. రహ దారులు, భవనాలు, రవాణాశాఖపై సచివాలయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులు, అధికారులతో సీఎం చర్చించారు. ప్రధానంగా రాష్ట్రంలో రహదారుల నిర్వహణ,

మిగతా 2 లో

**అధికారులకు చంద్రబాబు దిశా నిర్దేశం**



2

## హోంగార్డుల సమస్యలు పరిష్కరించండి



సీఎంకు ఏపీ బీజేపీ చీఫ్ లేఖ

.. వివరాలు 3లో

## కృష్ణపట్నం తీరంలో హైఅలర్ట్

టాస్క్‌ఫోర్స్ వలలో తమిళనాడు బోటు!

నిరంతర గస్తీతో దొరికిపోయిన నాలుగో నౌక

2



## సేంద్రియ సాగే భవిష్యత్తుకు మార్గం

డిమాండ్ ఉన్న పంటలనే సాగు చేయండి

రైతును రాజు చేయడమే మా లక్ష్యం

కిసాన్ మేళాలో మంత్రి అచ్చెన్నాయుడు

**పశ్చిమగోదావరి, ఏప్రిల్ 8 (మనసులో మాట):** రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని మళ్ళీ లాభసాటిగా మారుస్తామని, రైతు సంక్షేమమే మా కూటమి ప్రభుత్వ ధ్యేయమని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. మారుటేరు వ్యవసాయ పరిశోధన కేంద్రంలో జరిగిన 'కిసాన్ మేళా'లో మంత్రి పాల్గొని రైతులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడిన కీలక అంశాలు ఆయన మాటల్లోనే..

మిగతా 2 లో

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# అమరావతికి కేంద్రం భారీ నజరానా

మొదటి పేజీ తరువాయి

నిర్మలా సీతారామన్ ఆమోదం తెలిపారు. కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ దీని నిర్మాణం కోసం రూ.1,299.08 కోట్లు వెచ్చించనున్నారు. అధికారుల నివాసాల కోసం రూ.1,234.91 కోట్లతో నివాస ప్రాజెక్టును చేపట్టనున్నారు. ప్రస్తుతం ఈ ఫైల్ కేంద్ర క్యాబినెట్ సెక్రటేరియట్ వద్ద పెండింగ్‌లో ఉండగా, వచ్చే క్యాబినెట్ సమావేశంలో దీనికి తుది క్లియరెన్స్ లభించే అవకాశం ఉంది. అమరావతిలో కేంద్ర ప్రభుత్వ భవనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 22.53 ఎకరాల భూమిని ఆఫర్ చేసింది. ఈ భూమిని సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ కు కేటాయించారు. సచివాలయ భవనం కోసం 5.53 ఎకరాలు, నివాస సముదాయాల కోసం 17 ఎకరాలను కేటాయించనున్నారు. అమరావతిని రాజధానిగా గుర్తిస్తూ వెలువడిన గెజిట్ నోటిఫికేషన్‌ను రాష్ట్ర అధికారులు ఇప్పటికే కేంద్రానికి సమర్పించడంతో, సాంకేతిక అడ్డంకులన్నీ తొలగిపోయాయి. క్యాబినెట్ సెక్రటేరియట్ నుంచి అనుమతి వచ్చిన వెంటనే టెండర్ల ప్రక్రియ ప్రారంభించి, నిర్మాణ పనులు మొదలుపెట్టాలని కేంద్రం భావిస్తోంది. అమరావతిలో కేంద్ర సెక్రటేరియట్ రావడం వల్ల భవిష్యత్తులో అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట అందుబాటులోకి వస్తాయి. ఇది రాజధాని ప్రాంత అభివృద్ధికి మరింత ఊపునిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఏపీకి ఇది ఒక కీలకమైన మలుపుగా రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

**ఖరీఫ్ సీజన్ కోసం రూ.41,534 కోట్ల రాయితీ**

**జైపూర్ మెట్రో, అరుణాచల్ ప్రాజెక్టులకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్**

**దేశవ్యాప్తంగా లక్షల కోట్ల ప్రాజెక్టులకు మోదీ సర్కార్ ఆమోదం**

**న్యూఢిల్లీ:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో 5 కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఖరీఫ్ సీజన్ కోసం న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా రూ.41,533.81 కోట్లు కేటాయించారు. ఇది 2025 ఖరీఫ్ సీజన్‌లో బడ్జెటరీ కేటాయింపుల కంటే రూ.4,313 కోట్ల రూపాయలు అధికం. 2025 ఖరీఫ్ బడ్జెట్ రూ.37,216.15 కోట్లుగా ఉంది. కాగా, జైపూర్ మెట్రో ఫేజ్-2కు కేంద్ర క్యాబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. రూ.13,038 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపడతారు. ప్రహ్లాద్‌పుర నుంచి తోడి-మోడ్ వరకూ 36 స్టేషన్లను కలుపుతూ 41 కిలోమీటర్ల పొడవైన నార్త్-సౌత్ కారిడార్‌గా దీన్ని నిర్మించనున్నారు. కేంద్ర, రాజస్థాన్ ప్రభుత్వం జాయింట్ వెంచర్‌గా రాజస్థాన్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ దీనిని చేపడుతుంది. రాజస్థాన్‌లో హెచ్‌పీసీఎల్ రిఫైనర్ కోసం రూ.79,459 కోట్లను కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అరుణాచల్ ప్రదేశ్‌లోని కమ్లే, క్రా దాది-కురుంగ్ కుమే జిల్లాల్లో రూ.26,069.50 కోట్లతో 1720 మెగావాట్ల ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు 96 నెలల్లో పూర్తవుతుందని అంచనా వేశారు. కాగా, అరుణాచల్ ప్రదేశ్‌లోని అంజావ్ జిల్లాలో 1200 మెగావాట్ల కళాయి-2 హైడ్రో ప్రాజెక్టు నిర్మాణానికి రూ.14,105.83 కోట్లు కేటాయిస్తూ కేంద్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది.

# కూతురిని నడుముకి కట్టుకుని కాలువలో దూకిన తల్లి

**పల్నాడు జిల్లాలో విషాద ఘటన**

**పల్నాడు జిల్లా, ఏప్రిల్ 8 (మనసులో మాట):** పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో అత్యంత విషాదకర ఘటన చోటుచేసుకుంది. కన్నకూతురిని నడుముకు కట్టుకుని, ఒక తల్లి సాగర్ కుడి కాలువలోకి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మాచర్ల మండలం తాళ్లపల్లి సమీపంలోని నాగార్జున సాగర్ కుడి కాలువ వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. సదరు మహిళ తన చిన్నారి కూతురిని కాలువలోకి పడిపోకుండా తన నడుముకు గట్టిగా కట్టుకుంది. అనంతరం కాలువలోకి దూకి ప్రాణాలు తీసుకుంది. నీటి ఉధృతికి ఇద్దరూ ఊపిరాడక మృతి చెందారు. కాలువలో మృతదేహాలు తేలుతుండటం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. తల్లీబిడ్డల మృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆ తల్లి అంతటి కఠిన నిర్ణయం తీసుకోవడానికి గల కారణాలపై పోలీసులు విచారణ జరుపుతున్నారు. కుటుంబ కలహాలా లేక ఆర్థిక ఇబ్బందులా? అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. ఒకేసారి తల్లీబిడ్డలు మృతి చెందడంతో తాళ్లపల్లి, మాచర్ల ప్రాంతాల్లో విషాద ఛాయలు అలముకున్నాయి.

# సమావేశాల నిర్వహణలో నేతల నిర్లక్ష్యం

**కొందరు పార్టీ నేతల తీరుపై లోకేశ్ అసహనం**

**పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు సన్మానం**

**మంగళగిరి టీడీపీ కార్యాలయంలో లోకేశ్**



**అమరావతి, ఏప్రిల్ 8:** కొందరు పార్టీ నేతల తీరుపై మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్ర అసమనం వ్యక్తం చేశారు. ఇలా అయితే ఎలా అంటూ ఆగ్రహం కూడా వ్యక్తపరచారు. కేడర్ సమావేశాలు, గ్రీవెన్స్ వరుసగా నాలుగు వారాలు నిర్వహించని పలువురు నాయకులను నారా లోకేశ్ మందలించారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి వరుసగా నాలుగు వారాలు కేడర్ సమావేశాలు, గ్రీవెన్స్ నిర్వహించకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఆయా కార్యక్రమాలు నిర్వహించకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకోవాలని పార్టీ కార్యాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. నారా లోకేశ్ బుధవారం టీడీపీ నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆ పార్టీ నేతలపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు వారాల నుంచి కేడర్ సమావేశాలు నిర్వహించని పులివెందుల ఇన్‌చార్జ్ బీటెక్ రవి, కమలాపురం ఎమ్మెల్యే చైతన్య రెడ్డి, నాలుగు వారాల నుంచి గ్రీవెన్స్ నిర్వహించని ధర్మవరం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ పట్ల నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు కచ్చితంగా నిర్వహించాలని లోకేశ్ హుకుం జారీ చేశారు. ఇకముందు ఇలానే వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని లోకేశ్ స్పష్టం చేశారు. కష్టపడిన వారిని గుర్తించాలనేది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. నేతల పనితీరే ఇక్కడి వరకు రావడానికి కారణమని చెప్పారు. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను సక్రమంగా నిర్వహిస్తే పార్టీ వందేళ్లు ఉంటుందని తెలిపారు. 'మై టీడీపీ యాప్' టాప్ 10 ఫెర్ఫార్మర్స్‌తో మంత్రి లోకేశ్ ఆత్మీయ భేటీ అయ్యారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశర చేశారు. యాప్ సమర్థ వినియోగం పట్ల ఉత్తమ కార్యకర్తలను లోకేశ్ ఘనంగా సత్కరించారు. తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించడమే తమ సిద్ధాంతమని లోకేశ్ అన్నారు. పార్టీకి అండగా నిలిచిన వారిని ఎప్పటికీ విస్మరించేది లేదన్నారు. 'మై టీడీపీ యాప్' టాప్-10 ఫెర్మార్మర్లతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 'మై టీడీపీ యాప్' సమర్థ వినియోగం, పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనడంపై మంత్రి లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. మీ పని తీరే ఇక్కడి వరకు రావడానికి కారణమంటూ కొనియాడారు. ఉత్తమ కార్యకర్తలను ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరించి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ కోసం మరింతగా కష్టపడాలని, టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని మంత్రి లోకేశ్ భరోసా కల్పించారు.



# పటిష్టంగా రహదారుల నిర్మాణం

మొదటి పేజీ తరువాయి

పాత్ హోల్ ఫ్రీ రహదారులు, ఈవీ బస్సుల వినియోగంపై సమీక్షలో చర్చించారు. ఈ సమీక్షకు మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఆర్టీసీ ఎండీ బాలసుబ్రహ్మణ్యం తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు. మెరుగైన రహదారుల ద్వారా ప్రజలకు మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావాలని పేర్కొన్నారు. అతి తక్కువ వ్యయానికే ప్రజా రవాణా జరిగేలా ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఇదిలావుంటే ఇటీవల తరచూ ప్రమాదాలకు గురవుతూ... ప్రజల ప్రాణాలను బలిగొంటున్న స్లీపర్ బస్సులను అవసరమైతే భవిష్యత్తులో రద్దుచేస్తామని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే దీనిపై కేంద్రాన్ని సంప్రదించామని పేర్కొన్నారు. 'ప్రయాణించే రెండు ప్రాంతాల మధ్య దూరాన్ని లెక్కించి బస్సు గమ్యస్థానం చేరాల్సిన సమయాన్ని నిర్దేశిస్తార. అంతకంటే ముందే వెళ్తే బస్సును సిటీలోకి అనుమతించబోం. 300 కి.మీ., అంతకంటే ఎక్కువ దూరం ప్రయాణించే ప్రైవేటు బస్సుల్లో ఇద్దరు డ్రైవర్లు ఉండాల్సిందే. రాత్రిపూట డ్రైవర్ నిద్రపోయేందుకు ఒక సీటు కేటాయించాలి. ఈ విషయాలను ప్రైవేటు బస్సు యాజమాన్యాలకు స్పష్టం చేశాం' అని మంత్రి వెల్లడించారు. బస్సు ప్రమాదాల నియంత్రణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం మంగళవారం సచివాలయంలో సమీక్షించింది. రహదారుల వెంబడి స్పీడ్ గన్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం ఇప్పటికే రూ.40 కోట్లు మంజూరుచేసింది. డ్రైవర్‌ను, ఎదురుగా వచ్చే వాహన కదలికల్ని అంచనా వేసేలా ప్రతి బస్సులో రెండు కెమెరాలు ఏర్పాటుచేయాలని ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలను ఆదేశించాం' అని వివరించారు. 'కర్నూలు, మారేడుమిల్లి, మార్కాపురం బస్సు ప్రమాదాలకు మానవ తప్పిదమే కారణమని తేలింది.

# సేంద్రియ సాగే భవిష్యత్తుకు మార్గం

మొదటి పేజీ తరువాయి

"ప్రస్తుతం రసాయన ఎరువులు, పురుగుమందుల మితిమీరిన వినియోగం వల్ల మన భూమి నాణ్యత దెబ్బతింటోంది. దీనివల్ల రైతులకు సాగు ఖర్చులు పెరగడమే కాకుండా ప్రజల ఆరోగ్యం కూడా పాడవుతోంది. అందుకే సేంద్రియ వ్యవసాయమే మన ముందున్న ఏకైక మార్గం. తక్కువ వ్యయంతో ఎక్కువ లాభాలు పొందాలంటే ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలి. దీనికోసం మా ప్రభుత్వం శిక్షణ, సబ్సిడీలు మరియు ప్రత్యేక మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తుంది." అని అన్నారు. "రైతన్నలు కేవలం పాత పద్ధతుల్లోనే కాకుండా, మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల మార్పిడి చేయాలి. ఏ పంటకు మార్కెట్‌లో డిమాండ్ ఉందో ఆలోచించి సాగు చేయండి. మారుటేరు పరిశోధన కేంద్రం వందేళ్లుగా అద్భుతమైన వంగడాలను అందిస్తోంది. మా శాస్త్రవేత్తలు గ్రామ స్థాయికి వచ్చి ఏ ప్రాంతంలో ఏ పంటలు వేయాలో మీకు అవగాహన కల్పిస్తారు. ప్రభుత్వం ఇచ్చే ట్రాక్టర్లు, డ్రోన్లు వంటి ఆధునిక యంత్రాలను సబ్సిడీపై పొంది మీ పనిని సులభతరం చేసుకోండి." చెప్పారు. "రైతులకు సాగునీటి కష్టాలు లేకుండా చూడటం మా బాధ్యత. కాలువల ఆధునీకరణకు మేము కట్టుబడి ఉన్నాం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు పోలవరం ప్రాజెక్టును వచ్చే పుష్కరాల కంటే ముందే పూర్తి చేయడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తయితే మన రైతాంగానికి సాగునీటి ఢోకా ఉండదు." అని అన్నారు. "అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాం. రైతు సేవా కేంద్రాల ద్వారా మీరు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, కేవలం 24 గంటల్లోనే మీ ఖాతాల్లో నగదు జమ అయ్యేలా చూస్తున్నాం. వ్యవసాయాన్ని ఒక పండగలా మార్చడమే మా సంకల్పం. శాస్త్రవేత్తలు, అధికారులు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి." అని మంత్రి అచ్చెన్నాయుడు ఉద్ఘాటించారు.



# కృష్ణపట్నం తీరంలో హైఅలర్ట్..

**టాస్క్‌ఫోర్స్ వలలో తమిళనాడు బోటు!**

**నిరంతర గస్తీతో దొరికిపోయిన నాలుగో నౌక**

**నెల్లూరు, ఏప్రిల్ 8 (మనసులో మాట):** నెల్లూరు జిల్లాలోని కృష్ణపట్నం పోర్టు సముద్ర తీరంలోకి అక్రమంగా చొరబడిన తమిళనాడుకు చెందిన ఒక బోటును టాస్క్ ఫోర్స్ బృందాలు పట్టుకున్నాయి. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాల మేరకు తీర ప్రాంతంలో భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. నిరంతర నిఘా కొనసాగుతున్న వేళ, ఈ చొరబాటు కలకలం రేపింది. గత కొద్ది రోజులుగా కృష్ణపట్నం తీరంలో అక్రమ రాకపోకలు పెరగడంతో టాస్క్‌ఫోర్స్ బృందాలు గస్తీని ముమ్మరం చేశాయి. ఈ క్రమంలోనే తాజాగా పట్టుబడిన బోటుతో కలిపి ఇప్పటి వరకు మొత్తం నాలుగు బోట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల వరుసగా మూడు బోట్లను పట్టుకోగా, తాజాగా నాలుగో బోటు చిక్కింది. పట్టుబడిన ఈ బోట్లన్నింటినీ భద్రతా కారణాల దృష్ట్యా జువ్వలదిన్నె హార్బర్‌కు తరలించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల నేపథ్యంలో టాస్క్‌ఫోర్స్ అధికారులు 24 గంటల పాటు నిరంతర గస్తీ నిర్వహిస్తున్నారు. ఆధునిక పరికరాలు, నిఘా నేత్రాల సహాయంతో అనుమానాస్పద కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ చొరబాటుదారుల ఆటకట్టిస్తున్నారు.

# 'క్రీడా' అగ్రగామిగా మారుస్తాం

**మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**విజయవాడ, ఏప్రిల్ 8 (మనసులో మాట):** రాష్ట్రంలో క్రీడారంగానికి పూర్వవైభవం తీసుకొస్తామని, రాబోయే మూడేళ్లలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే క్రీడా హబ్‌గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రవాణా, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్టేడియం భవిష్యత్తు మరియు రాష్ట్ర క్రీడా విధానంపై మంత్రి మాట్లాడిన కీలక అంశాలు ఆయన మాటల్లోనే.. "సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. రాబోయే మూడు సంవత్సరాలలో ప్రతి నగరం, పట్టణం, చివరికి ప్రతి గ్రామంలో కూడా క్రీడా వసతులు కల్పించడమే మా లక్ష్యం. ఆంధ్రప్రదేశ్‌ను క్రీడా రంగంలో దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలబెట్టేలా కఠోరంగా కృషి చేస్తున్నాం." అని అన్నారు. "విజయవాడ నగరానికి ఐజీఎంసీ స్టేడియం అంటే ఒక ఎమోషన్. దీనిని సుమారు రూ.160 నుండి రూ.170 కోట్ల వ్యయంతో మూడు దశల్లో అభివృద్ధి చేస్తాం. ఇందులో కేంద్రం (ఖేలో ఇండియా) నుండి రూ.20 కోట్లు, శాప్ నుండి రూ.20 కోట్లు, మిగిలిన నిధులు మున్సిపల్ మరియు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సమకూరుస్తాయి. వచ్చే ఏడాది నాటికి ఈ స్టేడియం రూపురేఖలు మారిపోతాయి. అంతర్జాతీయ స్థాయి మ్యాచ్‌లను ఇక్కడ నిర్వహించేలా వసతులు కల్పిస్తాం" అని చెప్పారు. "పార్లమెంట్ ఉభయసభల్లో అమరావతికి చట్టబద్ధత కల్పించిన ఈ చారిత్రాత్మక సమయంలో స్టేడియం పనులకు శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉంది. గత ఐదేళ్లలో ఆగిపోయిన క్రీడా అభివృద్ధి ఇప్పుడు మళ్ళీ వేగం పుంజుకుంది. ఇప్పటికే గుంటూరులో పనులు ప్రారంభమయ్యాయి, త్వరలో శ్రీకాకుళంలో కూడా పనులు మొదలవుతాయి. కేంద్రం నుండి దాదాపు రూ.1000 కోట్ల నిధుల ప్రతిపాదనలు ఉన్నాయి, అందులో త్వరలోనే రూ.100 కోట్లు వచ్చే అవకాశం ఉంది' అన్నారు. "ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) మ్యాచ్‌లను అమరావతిలో ప్రారంభించి కడపలో ముగించాలనే ప్రతిపాదనను మేము స్వాగతిస్తున్నాం. దీనికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుంది. అమరావతిలో నిర్మించబోయే 'స్పోర్ట్స్ సిటీ', స్పోర్ట్స్ యూనివర్సిటీ ద్వారా భవిష్యత్తులో మన రాష్ట్రం నుండి ప్రపంచస్థాయి క్రీడాకారులు పుట్టుకొస్తారు. 2029లో నేషనల్ గేమ్స్ నిర్వహించే దిశగా మా అడుగులు పడుతున్నాయి." అని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.





# హోంగార్డుల సమస్యలు పరిష్కరించండి

## తమిళనాడు జాలర్ల దుందుడుకు చర్యలను ఆపండి

## సీఎం చంద్రబాబుకు ఏపీ బీజేపీ చీఫ్ లేఖ

**అమరావతి, ఏప్రిల్ 8 (మనసులో మాట):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం హోం గార్డులు.. విధి నిర్వహణలో భాగంగా పోస్టింగ్ కారణంగా తమ సొంత ఊళ్లకు దూరంగా ఉంటూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ఆవేదన వ్యక్తం చేశారు. వారిలో చాలా మంది ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో సేవలందిస్తుండగా.. వారి కుటుంబాలు తెలంగాణలో నివసిస్తున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన సుమారు 200 మంది హోం గార్డులు ప్రస్తుతం ఏపీలో పని చేస్తున్నారని వివరించారు. అందువల్ల వారు తీవ్ర వ్యక్తిగత, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దీనితోపాటు నైతిక స్థైర్యాన్ని సైతం వారు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ సముద్ర తీర ప్రాంతంలోకి తమిళనాడుకు చెందిన జాలర్లు బోట్ల ద్వారా చొచ్చుకొచ్చి స్థానికులను తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పీవీఎన్ మాధవ్ తెలిపారు. ఈ రెండు సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ లేఖ ద్వారా తీసుకెళ్లారు. ఈ లేఖను ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ బుధవారం అమరావతిలో విడుదల చేశారు. పరస్పర ప్రాతిపదికన రాష్ట్రాల మధ్య బదిలీకి వీలు కల్పించడం ద్వారా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న హోం గార్డుల సమస్యలను పరిష్కరించడంలో సహాయపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అదే విధంగా పొరుగున ఉన్న తమిళనాడులోని కడలూరు, కారేకల్‌కు చెందిన జాలర్లు ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, ఒంగోలు, బాపట్ల ప్రాంతాలకు వచ్చి స్థానిక మత్స్యకారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ లేఖలో సీఎం చంద్రబాబుకు మాధవ్ వివరించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ఇప్పటికే పలు సంఘటనలు అక్కడ జరిగాయని తెలిపారు. తమిళనాడుకు చెందిన మత్స్యకారులు స్పీడు బోట్లతో ఆంధ్ర తీర ప్రాంతంలో మత్స్య సంపదను దోచుకుంటున్నారని విమర్శించారు. ఈ ఏడాది మార్చిలో నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె ప్రాంతంలో అక్రమంగా సంచరిస్తూ దౌర్జన్యానికి పాల్పడుతున్న తమిళనాడు జాలర్ల బోట్లను అక్కడ స్థానికులు నిర్భందించారని పీవీఎన్ మాధవ్ గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతోపాటు స్థానిక అధికారుల తోడ్పాటుతో ఆ బోట్లను రాత్రికి రాత్రే విడుదల చేశారని చెప్పారు. తమిళనాడుకు చెందిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. అక్రమంగా ఆంధ్ర తీర ప్రాంతంలో సంచరిస్తూ స్థానికులను భయ భ్రాంతులకు గురి చేస్తున్న తమిళనాడు జాలర్లపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు పీవీఎన్ మాధవ్ లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

# విభిన్న వాతావరణ పరిస్థితులు

## ప్రజలు జాగ్రత్తగా ఉండాలి • విపత్తు నిర్వహణ సంస్థ

**అమరావతి, ఏప్రిల్ 8 (మనసులో మాట):** రాష్ట్రంలో విభిన్న వాతావరణ పరిస్థితులు ఉన్నాయని ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు విపత్తు నిర్వహణ సంస్థ బుధవారం సూచించింది. రాష్ట్రంలో ఎండ తీవ్రత, పిడుగులతోపాటు అకాల వర్షాలు పడతాయని హెచ్చరించింది. ద్రోణి ప్రభావంతో గురువారం తీర ప్రాంత జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో పిడుగులతో పాటు వర్షాలు పడతాయని తెలిపింది. మిగతా జిల్లాల్లో సైతం చినుకులు పడే అవకాశం ఉందంది. ఉరుములు మెరుపుల వచ్చే సమయంలో చెట్ల కింద నిలబడ వద్దని ప్రజలకు స్పష్టం చేసింది. అలాగే రైతులతోపాటు పశువుల కాపరులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరింది. ఇక పలు జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయని విపత్తు నిర్వహణ సంస్థ పేర్కొంది. తూర్పుగోదావరి పైడిమెట్టలో 44 మిమీ వర్షపాతం, డి. పోలవరంలో 37.7 మిమీ, సీతానగరం 32.2 మిమీ వర్షం, పాయకరావుపేటలో 26 మిమీ వర్షపాతం నమోదు అయిందని వివరించింది. రాయలసీమలో మాత్రం ఎండల ప్రభావం కొనసాగుతుందని విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. పల్నాడు, తిరుపతిలో 42డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నగరి, చాగలమర్రి, పులివెందులలో భారీగా ఎండ కాసిందని చెప్పింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 41డిగ్రీలు, ఉష్ణోగ్రతలు దాటినట్లు పేర్కొంది. ఇక ఎండ వేడిమి కారణంగా.. ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం ఉందంది. ఎండ తీవ్రత నుంచి రక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించింది. నీరు అధికంగా తాగాలని సూచించింది. వాతావరణ హెచ్చరికలతోపాటు రాయలసీమ జిల్లాల్లో ఎండ తీవ్రత, ఉక్కపోత పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విపత్తు నిర్వహణ సంస్థ స్పష్టం చేసింది. బుధవారం పల్నాడు(జి) క్రోసూరు, తిరుపతి (జి) వరదయ్యపాలెంలో 42.2 డిగ్రీలు, చిత్తూరు(జి) నగరిలో 42.1డిగ్రీలు, నంద్యాల(జి) చాగలమర్రిలో 41.9డిగ్రీలు, కడప(జి)పులివెందులలో 41.8డిగ్రీలు, అనంతపురం(జి) తెరన్నపల్లిలో 41.7డిగ్రీలు, కర్నూలు(జి) తోవి, మార్కాపురం(జి) అనుములపల్లెలో 41.6 డిగ్రీలు, ప్రకాశం(జి) చెరువుకొమ్ముపాలెంలో 41.5డిగ్రీలు, చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది.

# ఏపీ అప్పుల తప్పుడు లెక్కలపై గవర్నర్‌కు ఫిర్యాదు

**తాడేపల్లి, ఏప్రిల్ 8 (మనసులో మాట):** కూటమి ప్రభుత్వం చేస్తున్న అప్పులపై వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ ఏపీ గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. పూర్తి వాస్తవాలు, గణాంకాల వివరాలతో బుధవారం ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఓ లేఖ రాశారాయన. ఏటేటా కూటమి ప్రభుత్వం భారీగా అప్పులు చేస్తోంది. విపరీతంగా అప్పులు చేస్తూ తప్పుడు లెక్కలు చూపుతున్నారు. వివిధ కార్పొరేషన్ ల ద్వారా కూడా భారీగా అప్పు చేస్తున్నారు. కానీ ఆ వివరాల్లో తప్పుడు సమాచారం చూపుతున్నారు. ప్రభుత్వం ఇస్తున్న తప్పుడు సమాచారంపై చర్యలు తీసుకోవాలి అని బొత్స మొత్తం ఏడు పేజీల ఆ ఫిర్యాదు లేఖలో పేర్కొన్నారు.



# ప్రజాదర్బార్‌లో సమస్యలపై వినతి

• ఓపికగా విని పరిష్కారానికి లోకేశ్ హామీ

**గుంటూరు, ఏప్రిల్ 8(మనసులో మాట):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'ప్రజాదర్బార్'ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నిర్వహించారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో 87వ రోజు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధప్రదేశ్ వ్యాప్తంగా పలు జిల్లాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలకు పరిష్కారం చూపించారు. సాధారణ ప్రజలే కాకుండా టీడీపీ కార్యకర్తలు, నేతలు సైతం తమ సమస్యలను పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు. ఎంతో ఓపికగా వారి సమస్యలు విని వినతులు స్వీకరించారు మంత్రి లోకేశ్. ప్రజాదర్బార్ కార్యక్రమంలో భాగంగా సౌత్ కోస్ట్ రైల్వే ఏర్పాటుపైనా మంత్రి లోకేశ్‌కు ఫిర్యాదు అందింది. సౌత్ కోస్ట్ రైల్వే ఏర్పాటు సందర్భంగా విజయవాడలోని లోకో పైలట్ల గాలా డిపోను తరలించకుండా చూడాలని మంత్రికి సిబ్బంది విజ్ఞప్తి చేశారు. కోవిడ్ వల్ల నష్టపోయిన హైర్ బస్ యజమానుల బస్సులకు రీప్లేస్మెంట్ కల్పించి





ఆదుకోవాలని యజమానులు కోరారు. వంశపారంపర్యంగా సంక్రమించిన తమ 2.63 ఎకరాల భూమిని ఆక్రమించారని మంత్రి లోకేశ్‌కు కర్నూలు జిల్లా గుండంపాడుకు చెందిన ఎస్.చిన్న శివమ్మ ఫిర్యాదు చేశారు. ఘటనపై విచారించి తమ భూమిని తిరిగిచ్చేలా న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అందరి సమస్యలను ఓపిగ్గా విన్న మంత్రి లోకేశ్ వారి నుంచి వినతులు స్వీకరించారు. వాటిని పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా లోకేశ్ ట్వీట్ చేశారు.

# నా పాదయాత్రలో బాబుకి రోజుకో సినిమా

• తాడేపల్లిగూడెంలో వైఎస్ జగన్
• మావిగన్‌పై మరోసారి కీలక వ్యాఖ్యలు



**తాడేపల్లి, ఏప్రిల్8 (మనసులో మాట) :** దోచుకో.. పంచుకో.. తినుకో.. అనే కాన్సెప్ట్‌తోనే రాష్ట్రంలో చంద్రబాబు పాలన కొనసాగుతోందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం తాడేపల్లిగూడెం నియోజకవర్గ పార్టీ కేడర్‌తో జరిగిన భేటీలో ఆయన కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. వచ్చే ఏడాది నా పాదయాత్ర ఉంటుంది. పాదయాత్రలో ప్రజలతో మమేకం అవుతాను. నా పాదయాత్ర ప్రారంభమైన తర్వాత వైఎస్సార్‌సీపీ శ్రేణులు చంద్రబాబుకు ప్రతిరోజూ సినిమా చూపించడం ఖాయం అని వైఎస్ జగన్ అన్నారు. ఎప్పటిలాగే చంద్రబాబు తెచ్చిన ఎన్నికల మేనిఫెస్టో చెత్త బుట్టలోకి వెళ్లిపోయింది. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ మోసాలుగా తేలిపోయాయి. మన ప్రభుత్వంలో తీసుకొచ్చిన పథకాలన్నీ చంద్రబాబు రద్దు చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు. రాష్ట్రంలో అన్ని రంగాల్లో తిరోగమనం కనిపిస్తోంది. మన పాలనలో రూ.3.31 లక్షల కోట్ల అప్పు చేస్తే.. అందులో డీబీటీ(సంక్షేమం పేరిట నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ) ద్వారా రూ.2.73 లక్షల కోట్లు ఇచ్చాం. కానీ చంద్రబాబు ఈ రెండేళ్లలోనే రూ.3.52 లక్షల కోట్లు చేశారు. చంద్రబాబు తెచ్చిన అప్పులన్నీ ఎవరి జేబుల్లోకి పోయాయి? అని వైఎస్ జగన్ నిలదీశారు.

### మావిగన్‌పై మరోసారి కీలక వ్యాఖ్యలు

రాజధాని విషయంలో తాము ఆచరణాత్మక పరిష్కారం చూపామని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఉద్ఘాటించారు. చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రానికి రాజధాని ఎప్పటికీ లేకుండా చేస్తోంది. అమరావతి పేరుతో రైతులను, ప్రజలను మోసం చేస్తోంది. కాంట్రాక్టులతో కమీషన్లు దండుకోవడానికే ఈ అమరావతి. అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే మేం రాజధాని వస్తుందని చెప్పాం. రాజధాని బెస్ట్ ఆప్షన్‌గా ప్లాన్ ఏ కింద.. విశాఖపట్నంను చెప్పాం. న్యాయ రాజధానిగా కర్నూల్‌ను చెప్పాం. అమరావతిని శాసన రాజధానిగా చెప్పాం. అదీ వద్దనుకుంటే ప్లాన్ బీగా మచిలీపట్నం, విజయవాడ, గుంటూరులతో కూడిన 110 కి.మీ కారిడార్‌ను మావిగన్ ను సూచించాం. అమరావతి పేరుతో రూ.2 లక్షల కోట్ల భారం వేసే బదులులో అందులో 10 శాతం పెట్టుబడి పెడితే మావిగన్‌లో అద్భుతాలు సౌకర్యాలు కల్పించొచ్చు. కానీ, చంద్రబాబు మావిగన్‌ను వద్దంటున్నారు. ఎందుకంటే చంద్రబాబు చెప్పే ఆ అమరావతి.. అతిపెద్ద దోపిడీ గని కాబట్టి. హైదరాబాద్, చెన్నై, బెంగళూరులో ఫైవ్‌స్టార్ చదరపు అడుగుకు రూ.4,500 మాత్రమే. కానీ, అమరావతిలో మాత్రం రూ.14,000 కట్టబెడుతున్నారు. దీనిని దోపిడీ కాక మరేమంటారు? అని వైఎస్ జగన్ అన్నారు.

# ప్రజాస్వామ్య బద్ధంగానే బుద్ధి చెప్పాలి

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

### మీడియా ఛానల్‌పై దాడి ఘటనపై రియాక్షన్

### గతంలో జగన్ చేసిన వ్యాఖ్యలను గుర్తు చేసిన జనసేనాని

### వైకాపా నేతలు అభ్యంతరకర భాష వీడాలని హితవు

**అమరావతి, ఏప్రిల్ 8 (మనసులో మాట):** రాజకీయాల్లో ప్రత్యర్థులు ఎంతగా దిగజారి మాట్లాడినా, మనం మన స్థాయిని కోల్పోవద్దని.. స్పందన ఎప్పుడూ ప్రజాస్వామ్య పంథాలోనే ఉండాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. ఇటీవల ఒక మీడియా ఛానల్‌పై జరిగిన దాడి ఘటనపై ఆయన స్పందించారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతివిమర్శలు సహజమని, అయితే వాటిని ఎదుర్కోవడంలో హింసకు తావు ఉండకూడదని ఆయన జనసేన శ్రేణులకు మరియు రాజకీయ వర్గాలకు దిశానిర్దేశం చేశారు. వైకాపా అధినేత జగన్ గతంలో వ్యవహరించిన తీరును ఈ సందర్భంగా



పవన్ కల్యాణ్ ఎండగట్టారు. గతంలో జగన్ ముఖ్యమంత్రి హోదాలో ఉండి కూడా పాఠశాల విద్యార్థుల ముందే హద్దులు దాటి, దిగజారుడు మాటలు మాట్లాడిన తీరును ప్రజలు ఇంకా మర్చిపోలేదని గుర్తు చేశారు. స్వయంగా తన భార్యను కారుతో పోల్చి మాట్లాడటం, అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు నాయుడు సతీమణిపై వైకాపా ఎమ్మెల్యేలు అసభ్యంగా మాట్లాడుతుంటే జగన్ నవ్వుతూ ప్రోత్సహించడం అత్యంత దురదృష్టకరమని పవన్ మండిపడ్డారు.

### అభిమానులకు సూచన - ప్రజాస్వామ్యమే ఆయుధం

జగన్ ప్రభుత్వం హయాంలో అంతటి దారుణమైన పరిస్థితులు ఉన్నప్పటికీ, జనసేన అభిమానులు ఎన్నడూ జగన్ కార్యాలయాలపై గానీ, ఆయన సంస్థలపై గానీ దాడులకు పాల్పడలేదని పవన్ గుర్తు చేశారు. "ఎదుటివారు ఎంతగా కించపరిచినా మనం వారి స్థాయికి దిగజారవద్దు. వైకాపా నేతలు నేటికీ అభ్యంతరకర భాషలోనే మాట్లాడుతున్నారు. కానీ ప్రజాస్వామ్య య-ుతంగానే వారికి బుద్ధి చెప్పాలి" అని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర కీలకమని, అభిప్రాయ భేదాలు ఉన్నప్పుడు చట్టబద్ధంగా లేదా ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే నిరసన తెలపాలని ఆయన సూచించారు. వైకాపా నేతలు ఇప్పటికైనా తమ భాషను మార్చుకోవాలని, రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉండేవారు హుందాతనాన్ని పాటించాలని పవన్ కల్యాణ్ హితవు పలికారు.

# రాయలసీమకు చంద్రబాబు తీరని ద్రోహం..

• అమరావతి పేరుతో లక్షల కోట్ల దోపిడీ
• వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ధ్వజం

**తాడేపల్లి, ఏప్రిల్ 8 (మనసులో మాట):** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రాయలసీమ ప్రయోజనాలను పణంగా పెట్టి, అమరావతి పేరుతో భారీ దోపిడీకి తెరలేపారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రాయలసీమ ప్రాజెక్టుల పట్ల కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును తీవ్రంగా ఎండగట్టారు. చంద్రబాబుకు కేవలం శంకుస్థాపనలు చేసి వదిలేయడమే తెలుసు తప్ప, పనులు పూర్తి చేసిన చరిత్ర లేదని ఎద్దేవా చేశారు. రాయలసీమకు సాగునీరు అందుతోందంటే అది కేవలం వైఎస్సార్, జగన్‌ల చొరవ వల్లేనని శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు. "హంద్రీనీవా, సుజల స్రవంతి ప్రాజెక్టులను తెచ్చింది వైఎస్సారే. హంద్రీనీవాను 5 టీఎంసీలకు కుదించి రాయలసీమకు అన్యాయం చేసింది చంద్రబాబు కాదా?" అని నిలదీశారు. ఆల్మట్టి డ్యాం ఎత్తును 100 టీఎంసీలకు పెంచుతూ సీమ గొంతు కోస్తున్నా చంద్రబాబు నోరు మెదపడం లేదని మండిపడ్డారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను నిలిపివేసి చంద్రబాబు ఈ ప్రాంతంపై తనకున్న విద్వేషాన్ని బయటపెట్టుకున్నారని ఆరోపించారు.

### అమరావతి - అవినీతికి రాజధాని

అమరావతి పేరుతో జరుగుతున్న లక్షల కోట్ల ఖర్చుపై ఆయన విస్మయం వ్యక్తం చేశారు. "జనం లేని చోట కొత్త సిటీలు కట్టడం సాధ్యమయ్యే పనేనా? నయా రాయపూ-ర్‌లో వేల కోట్లు ఖర్చు చేసినా అభివృద్ధి లేదు. అటువంటిది అమరావతిలో ఎన్ని లక్షల కోట్లు తగలేస్తారు? రాష్ట్రమంతటా వసూలు చేసే పన్నులను కేవలం అమరావతిలోనే ఖర్చు చేస్తే వెనుకబడిన ప్రాంతాల పరిస్థితి ఏంటి?" అని ప్రశ్నించారు. అమరావతిని చంద్రబాబు అవినీతికి రాజధానిగా మార్చారని, ఇసుక, భూమి ఉచితంగా ఉన్నా అడుగుకు రూ. 16 వేలు ఖర్చు చూపి దోపిడీ చేస్తున్నారని విమర్శించారు.

### పవన్ కల్యాణ్‌పై విమర్శలు

గతంలో ప్రశ్నిస్తానన్న పవన్ కల్యాణ్, ఇప్పుడు చంద్రబాబుకు 'జాకీలు' ఎత్తుతున్నారని శ్రీకాంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, ఒక ఎమ్మెల్యే ఎస్పీ కార్యాలయంలోకి దూరి హల్‌చల్ చేసినా కనీసం కేసు పెట్టలేదంటే ఇది ఎలాంటి పరిపాలన అని నిలదీశారు. అనంతపురం జిల్లాలో హార్టికల్చర్ అభివృద్ధి వైఎస్ కుటుంబం వల్లే జరిగిందని, నేడు సీమ



చెరువుల్లో నీళ్లు ఉన్నాయంటే దానికి కారణం వైఎస్సారేనని ఆయన కొనియాడారు.



సంపాదకీయం

# ప్రపంచాన్ని బలి చేసిన 'ట్రంప్' యుద్ధోన్మాదం

## అమెరికా ఆధిపత్య కాంక్షకు సామాన్యులే బలి!

అగ్రరాజ్యం తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి చేసే ప్రయత్నాలు సామాన్య దేశాలకు శాపంగా మారుతున్నాయి. అమెరికా-ఇజ్రాయిల్‌ల యుద్ధ కాంక్ష వల్ల ఇరాన్ చితికిపోవడమే కాదు, ప్రపంచమంతా చమురు సెగతో విలవిల్లాడుతోంది. తాత్కాలిక కాల్పుల విరమణ కాదు, శాశ్వత శాంతే ప్రపంచానికి అవసరం. రాజకీయ ప్రయోజనాల కోసం దేశాల మధ్య చిచ్చు పెట్టడం అగ్రరాజ్యాలకు అలవాటుగా మారింది. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరియు ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూల నిరంకుశ వైఖరి వల్ల మధ్యప్రాచ్యం అగ్నిగుండంగా మారింది. ఇరాన్‌పై బాంబు దాడులు చేయడం, ఆ దేశ అత్యున్నత నేత అయతుల్లా ఆలీ ఖమేనీని లక్ష్యంగా చేసుకోవడం ద్వారా అమెరికా సాధించింది శూన్యం. కానీ, ఈ యుద్ధ జ్వాలలు సృష్టించిన విధ్వంసం మాత్రం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదేలు చేసింది.

### చమురు దౌత్యం.. డాలర్ ఆధిపత్యం

అమెరికా ఇరాన్‌పై దాడికి దిగడం వెనుక కేవలం రాజకీయ కారణాలే లేవు, ప్రధానంగా ముడి చమురుపై పెత్తనం మరియు 'డాలర్' సర్వాధిపత్యాన్ని కాపాడుకోవాలన్న తాపత్రయం కనిపిస్తోంది. వెనెజువెలా తరవాత ఇరాన్‌ను లొంగదీసుకోవడం సులభమని భావించిన ట్రంప్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇరాన్ ప్రతిస్పందనగా హార్ముజ్ జలసంధిని మూసివేయడంతో ప్రపంచ చమురు సరఫరా అస్తవ్యస్తమైంది. ప్రపంచ ముడి చమురు రవాణాలో 20 శాతం కేవలం ఈ చిన్న జలసంధి ద్వారానే జరుగుతుంది. దీనిని మూసివేయడం అంటే ప్రపంచ ఆర్థిక నరాలను తెంచడమే. రవాణాకు ఆటంకం ఏర్పడటంతో ముడి చమురు ధరలు ఆకాశాన్ని తాకాయి. చమురు ధరల్లో స్వల్ప మార్పు వచ్చినా అది రవాణా, విద్యుత్, ఉత్పత్తి రంగాలపై పెను ప్రభావం చూపుతుంది. నేడు విమాన ప్రయాణాలు భారంగా మారడం నుంచి అంతర్జాతీయ విమానాలు రద్దు కావడం వరకు అన్నీ ఈ యుద్ధోన్మాద ఫలితాలే.

### ద్రవ్యోల్బణం: మూడవ ప్రపంచ దేశాల పాలిట శాపం

ఈ యుద్ధం వల్ల ధనిక దేశాల కంటే ఆసియా, ఆఫ్రికా వంటి మూడవ ప్రపంచ దేశాలే ఎక్కువగా నష్టపోతున్నాయి. చమురు ధరలు పెరగడంతో డాలర్ విలువ పెరిగి, స్థానిక కరెన్సీల విలువ పడిపోతోంది. ఫలితంగా ద్రవ్యోల్బణం పెరిగి సామాన్యుడి కొనుగోలు శక్తి హరించుకుపోతోంది. కేవలం చమురు మాత్రమే కాదు, దాని ఆధారిత ఉత్పత్తులైన ఎరువుల కొరత ఏర్పడి, వ్యవసాయ రంగం సంక్షోభంలో పడింది. ఇది ఆహారధాన్యాల కొరతకు దారి తీసి, శ్రామిక ప్రజానీకాన్ని ఆకలి కోరల్లోకి నెట్టే ప్రమాదాన్ని సూచిస్తోంది. డాలర్ విలువ ముడిచమురుతో ముడిపడి ఉంది. డాలర్ ఆధిపత్యాన్ని కాపాడుకోవడానికి అమెరికా చేస్తున్న ప్రయత్నాలు పెట్టుబడిదారీ ప్రపంచ స్థిరత్వాన్నే ప్రమాదంలో పడేస్తున్నాయి. చమురు-డాలర్ ప్రమాణాన్ని నిలబెట్టుకోవడం కోసం చమురు ఉత్పత్తి దేశాలపై రాజకీయ ఆధిపత్యాన్ని చెలాయించడానికి అమెరికా పూనుకుంటోంది.

### బెడిసికొట్టిన వ్యూహం.. మేల్కోని ప్రపంచం

ఇరాన్‌లో తమకు అనుకూలమైన తొత్తు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న అమెరికా వ్యూహం పూర్తిగా బెడిసికొట్టింది. ఏకపక్ష దాడులు చేస్తే ఎదురుదాడులు తప్పవని ఇరాన్ చర్యలు నిరూపించాయి. ట్రంప్ ప్రకటించిన రెండు వారాల తాత్కాలిక యుద్ధ విరమణ కేవలం రాజకీయ ఎత్తుగడ మాత్రమే. నిజానికి యుద్ధాన్ని శాశ్వతంగా ఆపేసి, ఇరాన్ సహా నష్టపోయిన దేశాల పునర్నిర్మాణంలో అమెరికా భాగస్వామి కావాలి. సామ్రాజ్యవాద విస్తరణ, ముడిపదార్థాల కోసం ఆక్రమణ యత్నాలు ఇకపై సాగవని ట్రంప్ తెలుసుకోవాలి. వెనెజువెలాలో చేసిన ప్రయోగాలు ఇరాన్‌లో పారవని ఈ నెల రోజుల అనుభవం స్పష్టం చేసింది. ఒక అగ్రరాజ్యం తన అహంకారం కోసం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అల్లకల్లోలం చేయడం అత్యంత అనైతికం మరియు చట్టవిరుద్ధం.

**ముడి పదార్థాలపై అదుపు సాధించడం కోసం యుద్ధాలు చేయడం వల్ల ప్రపంచం చెల్లిస్తున్న మూల్యం అపారం. పెట్టుబడిదారీ ప్రపంచం స్థిరంగా ఉండాలంటే శాంతి అవసరం. ఇప్పటికైనా అమెరికా తన యుద్ధోన్మాదాన్ని వీడాలి. కేవలం తన డాలర్ ప్రయోజనాల కోసం ప్రపంచాన్ని ఆర్థిక మాంద్యం అనే అగాధంలోకి నెట్టడం ఆపాలి. అప్పుడే ప్రపంచ దేశాలు, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు ఊపిరి పీల్చుకోగలవు.**



డాక్టర్ కంచర్ల అచ్యుత రావు
ఎడిటర్, మనసులో మాట దినపత్రిక

# ఇరాన్‌తో యుద్ధానికి పక్షం విరామం

- 15 రోజుల సీజ్‌ఫైర్ ప్రకటించిన ట్రంప్
- హర్మ్యూజ్‌పై సుంకాలు విధింపును సమర్థించుకున్న ఇరాన్

**వాషింగ్టన్, ఏప్రిల్ 8:** గత 40 రోజులుగా పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. అమెరికా-ఇరాన్ మధ్య రెండు వారాల పాటు కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఇరాన్‌పై దాడులను రెండు వారాల పాటు ఆపేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇరాన్-అమెరికా, ఇజ్రాయెల్ దేశాల మధ్య యుద్ధం తాత్కాలికంగా నిలిచిపోయింది. ఇరాన్, అమెరికాల మధ్య 15 రోజుల సీజ్ ఫైర్ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంపై ట్రంప్ తన సొంత సోషల్ మీడియా 'ది ట్రూత్'లో వరుస పోస్టులు పెడుతున్నారు. తాజాగా, 'ప్రపంచ శాంతికి ఇది గొప్ప రోజు. ఇరాన్‌తో పాటు ఇతర దేశాలు కూడా శాంతి కోరుకుంటున్నాయి. హోర్ముజ్ జలసంధిలో ట్రాఫిక్ క్లియరెన్స్‌కు సహకరిస్తాం' అని రాసుకొచ్చారు. అమెరికా సీజ్ ఫైర్ నిర్ణయానికి ఇజ్రాయెల్ కూడా మద్దతు తెలిపింది. లెబెనాన్ విషయంలో మాత్రం వెనక్కు తగ్గేది లేదని స్పష్టం చేసింది. ఇరాన్,



అమెరికా దేశాల మధ్య సీజ్ ఫైర్ ఒప్పందం జరిగినా కూడా హోర్ముజ్ విషయంలో ఇరాన్ మాత్రం వెనక్కు తగ్గటం లేదు. ఇప్పటికీ ఇరాన్ నియంత్రణలోనే హోర్ముజ్ జలసంధి ఉంది. హోర్ముజ్‌లో షిప్పుల నుంచి ఇరాన్ భారీ మొత్తంలో టోల్ వసూలు చేస్తోంది. టోల్ ఫీజు ఆదాయాన్ని పునర్నిర్మాణానికి ఖర్చు చేస్తామని అంటోంది. పాకిస్థాన్ ప్రధాని సూచనల మేరకే గడువును పొడిగించినట్టు ట్రంప్ తెలిపారు. అయితే కాల్పుల విరమణ ఒప్పందానికి ఇరాన్ అంగీకరించడం వెనుక చైనా కీలక పాత్ర పోషించిందని వార్తలు వస్తున్నాయి. 'కాల్పుల విరమణపై చర్చలు జరపడానికి టెహ్రాన్‌ను ఒప్పించడంలో చైనా ప్రమేయం ఉందా' అని విలేకరులు ప్రశ్నించినపుడు 'అవుననే అనుకుంటున్నా. నేను విన్నాను' అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ ఏడాది మే నెలలో చైనా పర్యటనకు ట్రంప్ వెళ్లబోతున్నారు. ఆ సమయం లోపునే ఈ యుద్ధం ముగిసిపోవాలని చైనా భావిస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో పాకిస్థాన్, టర్కీ, ఈజిప్టు వంటి మధ్యవర్తుల ద్వారా ఇరాన్‌ను శాంతి మార్గం వైపు నడిపించడంలో చైనా నిశబ్దంగా పని చేసిందని వార్తలు వస్తున్నాయి. ఇరాన్ యుద్ధంలో బీజింగ్ పాత్రపై చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనా జారీ చేయలేదు. నిజానికి ఈ యుద్ధం ఆగడం చైనాకు కూడా చాలా కీలకం. ఎందుకంటే చైనాకు ఇరాన్ ప్రధాన ఆయిల్ సరఫరాదారు. హోర్ముజ్ జలసంధి మూసి వేసి ఉండడం చైనా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలోనే శాంతి చర్చల విషయమై చైనా అధికారులు నేరుగా ఇరాన్ నాయకులతోనే సంప్రదింపులు జరిపినట్టు సమాచారం. ఏదేమైనా, భవిష్యత్తులో ప్రపంచ రాజకీయాల్లో చైనా ప్రభావం మరింత పెరుగుతుందనేందుకు ఈ పరిణామం కీలక సంకేతం.

# ఇది యుద్ధానికి ముగింపు కాదు

- మొజ్తాబా ఖమేనీ సంచలనం
- 10న ఇస్లామాబాద్‌లో చర్చలు

**టెహ్రాన్/వాషింగ్టన్, ఏప్రిల్ 8:** ప్రపంచం ఊపిరి పీల్చుకునే వార్త.. యుద్ధ మేఘాల మధ్య చిన్న ఆశారేఖ! గత కొద్దిరోజులుగా పశ్చిమాసియాను వణికించిన అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇరు దేశాల మధ్య రెండు వారాల పాటు 'కాల్పుల విరమణ' ఒప్పందం కుదిరింది. అయితే, ఈ శాంతి కేవలం 'తాత్కాలికమే' అని, యుద్ధం ముగిసిందని ఎవరూ భ్రమపడొద్దని ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ ఇచ్చిన హెచ్చరిక ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన వెంటనే ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ ఒక ప్రకటన విడుదల చేశారు. "ఇది యుద్ధానికి ముగింపు కాదు.. కేవలం విరామం మాత్రమే. మా సైన్యం వేళ్లు ఇంకా గన్ ట్రిగ్గర్‌ల పైనే ఉన్నాయి. శత్రువు ఏమాత్రం దురాక్రమణకు పాల్పడినా పూర్తి బలంతో ధీటుగా స్పందిస్తాం" అని స్పష్టం చేశారు. అయితే, ప్రస్తుతానికి తక్షణమే దాడులు నిలిపివేయాలని తన సైనిక విభాగాలను ఆయన ఆదేశించారు.

### పాక్ మధ్యవర్తిత్వానికి ట్రంప్ గ్రీన్ సిగ్నల్

పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చేసిన ప్రతిపాదనకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సానుకూలంగా స్పందించారు. హర్మ్యాజ్ జలసంధిని తెరిచేందుకు ఇరాన్ అంగీకరించడంతో, రెండు వారాల పాటు దాడులు చేయబోమని ట్రంప్ ప్రకటించారు. పశ్చిమాసియాలో శాశ్వత శాంతి నెలకొల్పడానికి ఈ 14 రోజుల గడువు



ఉపయోగపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇరాన్ పెట్టిన 10 ప్రధాన డిమాండ్లు (ఆంక్షల ఎత్తివేత, హర్మ్యాజ్‌పై నియంత్రణ వంటివి) కూడా సానుకూలంగా ఉన్నాయని ట్రంప్ పేర్కొనడం గమనార్హం.

### ఇస్లామాబాద్‌లో 'మహా' చర్చలు:

శాంతి ప్రయత్నాలను ముందుకు తీసుకెళ్లేందుకు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఇరు దేశాల ప్రతినిధులను ఆహ్వానించారు. ఏప్రిల్ 10న ఇస్లామాబాద్‌లో జరగనున్న ప్రత్యక్ష చర్చల్లో అమెరికా, ఇరాన్ ప్రతినిధులు పాల్గొననున్నారు. ఈ చర్చల గురించి వైట్‌హౌస్ స్పందిస్తూ.. తుది నిర్ణయం అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటారని వెల్లడించింది. ప్రపంచ చమురు మార్కెట్ కుప్పకూలకుండా ఉండాలంటే ఈ చర్చలు సఫలం కావడం అత్యంత అవసరమని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## అమెరికాకు మద్దతిస్తాం.. కానీ

అమెరికా- ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్పందించారు. ఈ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు మద్దతిస్తామన్నారు. అయితే, ఈ ఒప్పందం లెబనాన్‌కు వర్తించదని స్పష్టంచేశారు. నెతన్యాహు కార్యాలయం ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. హర్మ్యాజ్ జలసంధిని ఇరాన్ తిరిగి తెరవడం, ఇజ్రాయెల్ సహా గల్ఫ్ దేశాలపై దాడులు నిలిపివేయడం వంటి షరతులకు లోబడి.. రెండు వారాల కాల్పుల విరమణకు ట్రంప్ తీసుకున్న నిర్ణయానికి మద్దతిస్తున్నట్లు పేర్కొంది. దీంతోపాటు ఇరాన్ అణు, క్షిపణి, ఉగ్రవాదం నుంచి ప్రపంచానికి ముప్పు కలగకుండా అమెరికా చేస్తున్న ప్రయత్నాలను సమర్థిస్తున్నట్లు తెలిపింది. ఇరాన్‌తో జరగబోయే చర్చల్లో.. యూఎస్, ఇజ్రాయెల్, దాని మిత్రదేశాల లక్ష్యాలను సాధించేందుకు తాము కట్టుబడి ఉన్నామని అగ్రరాజ్యం తమకు హామీ ఇచ్చినట్లు వెల్లడించింది. అయితే, ఈ కాల్పుల విరమణ లెబనాన్ కు వర్తించదని తేల్చి చెప్పేసింది. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటన ఇందుకు విభిన్నంగా ఉంది. అమెరికా- ఇరాన్ అంగీకరించిన కాల్పుల విరమణ ఒప్పందం లెబనాన్‌కు కూడా వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు.


### లెబనాన్‌పై దాడులు..

లెబనాన్‌పై ఇజ్రాయెల్ విరుచుకుపడింది. దక్షిణ లెబనాన్‌లోని ఓ నగరం లక్ష్యంగా ఐడీఎఫ్ దళాలు దాడులు చేశాయి. తమ మిత్రదేశాలపై కూడా ఎలాంటి దాడులు చేయకూడదని ఇరాన్ ప్రతిపాదించిన తన 10 పాయింట్‌లలో పేర్కొంది. అయినప్పటికీ.. ఇజ్రాయెల్ తన దాడులను కొనసాగించడం గమనార్హం.

# యుద్ధ విరమణతో మార్కెట్లకు జోష్

### భారీ లాభాల్లో ప్రారంభం అయిన దేశీయ సూచీలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** ఇరాన్‌పై రెండు వారాల పాటు దాడులు చేయబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం అంతర్జాతీయ మార్కెట్లలో ఫుల్ జోష్ తీసుకొచ్చింది. మరోవైపు అంతర్జాతీయంగా చమురు ధరలు కూడా భారీగా దిగి వచ్చాయి. ఈ నేపథ్యంలో దేశీయ సూచీలు కూడా భారీ లాభాలతో ప్రారంభమయ్యాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ బలపడింది. సెన్సెక్స్, నిఫ్టీ మూడు శాతానికి పైగా లాభంతో ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం దాదాపు అన్ని రంగాలూ లాభాల్లోనే కదలాడుతున్నాయి. గత సెషన్ ముగింపు (74,616)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు 2500 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ జోరు కొనసాగుతోంది. చాలా రోజుల తర్వాత 77 వేల మార్క్ దాటింది. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో సెన్సెక్స్ 2670 పాయింట్ల లాభంతో 77,286 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా లాభాల బాటలోనే సాగుతోంది. ప్రస్తుతం 777 పాయింట్ల నష్టంతో 23,900 వద్ద కదలాడుతోంది. సెన్సెక్స్, నిఫ్టీలో అశోక్ లేలాండ్, ప్రెస్టీజ్ ఎస్టేట్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్,



మదర్సన్, ఎల్ అండ్ టీ ్ ÷నాన్స్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి . ఆయిల్ ఇండియా, నాల్కో, ఓఎన్‌జీసీ, కోల్ ఇండియా, సన్ ఫార్మ మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 1843 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 2473 పాయింట్ల లాభంతో ఉంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 92.55గా ఉంది.

# మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

### దాదాపు 4 వేల వరకు పెరిగిన తులం ధర

**హైదరాబాద్, ఏప్రిల్ 8:** యుద్ధానికి తాత్కాలికంగా బ్రేక పడడంతో పసిడి ప్రియులకు షాక్ ఇచ్చే విధంగా బంగారం ధరలు భారీగా పెరిగాయి. మంగళవారం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం 1,49,840 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,37,350 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 1,12,380 దగ్గర ట్రేడ్ అయింది. గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం బుధవారం 24 క్యారెట్లపై 3,980 రూపాయలు.. 22 క్యారెట్లపై 3,650 రూపాయలు.. 18 క్యారెట్లపై 2,990 రూపాయలు పెరిగింది. హైదరాబాద్ మార్కెట్‌లో ఉదయం పది గంటల ప్రాంతంలో బంగారం ధరలు ఇలా ఉన్నాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం 1,53,820 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,41,000 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,15,370 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. ఈ రోజు వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. కేజీ వెండిపై పది వేలు పెరిగి 2,65,000 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల వెండిపై వెయ్యి పెరిగి 26,500 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది.

# సురక్షితంగా ఇరాన్‌ను వీడండి

### భారత ప్రజలకు కేంద్రం అడ్వయిజరీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** ఇరాన్‌లోని భారత పౌరులకు కేంద్రం మరోసారి అడ్వైజరీ జారీ చేసింది. వెంటనే ఆ దేశం నుంచి బయటపడాలని సూచించింది. ప్రస్తుత పరిణామాల దృష్ట్యా ఇరాన్‌లోని ఇండియన్ ఎంబసీ బుధవారం ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టింది. రాయబార కార్యాలయాన్ని ముందుగా సంప్రదించకుండా.. ఏ అంతర్జాతీయ సరిహద్దు సమీపంలోకి రావొద్దని పౌరులను హెచ్చరించింది. అలాగే కొన్ని హెల్ప్‌లైన్ నంబర్లను షేర్ చేసింది. ఇరాన్-అమెరికా (ఎసజీని-జాం) రెండు వారాల కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఈ సూచనలు జారీ కావడం గమనార్హం. నిన్న రాత్రి కూడా కేంద్ర విదేశాంగశాఖ అడ్వైజరీ జారీ చేసింది. అనవసర ప్రయాణాలు మానుకోవాలని సూచించింది. ఇళ్లల్లోనే ఉండాలని, అన్ని విద్యుత్, సైనిక స్థావరాలు, బహుళ అంతస్తుల భవనాలకు దూరంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం యుద్ధం తాత్కాలికంగా ఆగడంతో స్వదేశానికి రావాలనుకునేవారికి ఇదొక అవకాశంగా మారింది. ఇరాన్‌లో ఉన్న భారతీయులకు ఇరాన్‌లోని ఇండియన్ ఎంబసీ బుధవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇరాన్‌లో ఉన్న భారతీయులు వెంటనే దేశం విడిచి వెళ్లిపోవాలని స్పష్టం చేసింది. అవసరమైతే భారత రాయబార కార్యాలయం సహాయం తీసుకోవాలని తెలిపింది. తాము సూచించిన మార్గాల్లో మాత్రమే దేశాన్ని వీడాలని ఎంబసీ ఆదేశించింది. ఎంబసీని సంప్రదించకుండా.. పర్మిషన్ తీసుకోకుండా అంతర్జాతీయ సరిహద్దుల వద్దకు వెళ్లరాదని హెచ్చరించింది. ఈ మేరకు ఎంబసీ బుధవారం ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టింది.

KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక


అమరావతి

| ఎన్టీఆర్ | కృష్ణా | గుంటూరు |
| --- | --- | --- |
| పల్నాడు | బాపట్ల | ప్రకాశం |

గురువారం 9 ఏప్రిల్ 2026





# అధినేత వైఖరి మారుతోంది..

- ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే వేటే
- నర్సరావుపేట ఎమ్మెల్యేపై చంద్రబాబు సీరియస్
- మంత్రి కొలవుకు కొలమానం
- అన్నీ శాఖలపై మంత్రి లోకేష్ నేత్రం
- నియోజకవర్గాలలో పట్టు కోల్పోతున్న ఎమ్మెల్యేలపై గుర్రు
- ఆయా సెగ్మెంటులలో ద్వితీయశ్రేణి నాయకత్వానికి పగ్గాలు




**అమరావతి, స్టేట్ పొలిటికల్ బ్యూరో**

**( మనసులో మాట)**

టిడిపి అధినేత చంద్రబాబు వైఖరి మారుతోంది. అభివృ ద్ధి ,సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతోన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మరో వైపు ఎమ్మెల్యేల పనితీరుపై కూడా దృష్టి సారించారు.సుమారు రెండేళ్ళ కాలంలో తాము చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాల విషయంలో ప్రజలలో ఏ విధంగా ఉంది. పాలనలో మార్చుకోవాల్సిన విషయాలు ఏమైనా ఉన్నాయా ..?అనే విషయం కూడా అందటం లేదు.ఒక వైపు అమరావతికి చట్ట బద్దత రావటంతో పార్టీకీ ప్రజల్లో మైలేజి వచ్చిందా అన్న కోణంలో సైతం ఆరా తీస్తున్నారు. జగన్ మావిగన్‌పై ఏమి అనుకుంటున్నారు అనే విషయంపై చర్చ జరుగతుందా..జగన్ కు వ్యతిరేకత వచ్చిందా అన్న కోణంలో సైతం పూర్తి స్థాయి సమాచారం తెప్పించుకుంటున్నారు. అదేవిధంగా ఎమ్మెల్యేకు సంబంధించి ఇంటిలిజెన్సు సమాచారం ఉన్నప్పటికీ ఆయా నియోజకవర్గాలలో తీసుకొచ్చే ఫీడ్ బ్యాక్ ముఖ్యమని చంద్రబాబు భావిస్తున్నారు. అయితే, పాలనలో వచ్చిన, వస్తోన్న మార్పుల కారణంగా ప్రజలలో ఏ విధంగా ఉందన్న ఎమ్మెల్యేలు పసిగట్ట లేక పోతున్నారు.కొందరు ఎమ్మెల్యేలు ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తూ, ఇటుద ప్రభుత్వానికి,..అటు పార్టీకి చెడ్డ పేరు తీసుకొస్తున్నారన్న ఫిర్యాదులు కూడా అధినేతకు అందుతున్నట్లు సమాచారం ఉంది. ఈ నేపథ్యంలో దారితప్పుతోన్న ఎమ్మెల్యేలను దారికి తీసుకురావాలని అధినేత నిర్ణయించుకున్నారు. ఇటీవల నర్సరావుపేట చదలవాడ అరవిందబాబు పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో చేసిన రాద్ధాంతం ముఖ్యమంత్రికి ఆగ్రహం తెప్పించింది. దీంతో ఆయనపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో ఈగ్రహం వ్యక్తం చేశారు. తోక జాడిస్తే కట్ చేస్తామని తేల్చి చెప్పినట్లు తెలుస్తోంది. అదే విధంగా కొంత మంది ఎమ్మెల్యేలకు కూడా సుతి మెత్తని హెచ్చరికలు చేసినట్లు సమాచారం.ఈ విషయంలో సీనియర్, జూనియర్ అన్న తేడా లేకుండా హెచ్చరికలు చేస్తున్నారు. దీనిలో భాగంగా ర్యాంకులు, మార్కులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. పనితీరు ఆధారంగా ర్యాంకులు నిర్ణయించిన అధినేత తక్కువ ర్యాంకులు సాధించిన వారికి మలిదశలో టిక్కెట్లు నిరాకరించే అవకాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే 164( కూటామి ఎమ్మెల్యేలతో కలిపి) ఎమ్మెల్యేల పనితీరుపై నివేదికలు తెప్పించుకున్నట్లు సమాచారం అందుతోంది. ముఖ్యంగా ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర, రాయలసీమతో కలిపి చూస్తే 100 మంది 67 మంది ఎమ్మెల్యే పనితీరు నిరుత్సాహంగా ఉన్నట్లు గుర్తించారు. ముఖ్యంగా రాయలసీమ,

ఉత్తరాంధ్ర నుంచే అధిక ఫిర్యాదులు అందినట్లు తెలుస్తోంది. కృష్ణ,గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలో సీనియర్లు అధికంగా ఉన్న నేపథ్యంలో అక్కడి నియోజక వర్గాల నుంచి ఫిర్యాదులు తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. పల్నాడు జిల్లాలో గురజాల, మాచర్ల, వినుకొండ, చిలకలూరిపేట,పెదకూరపాడు, సత్తెనపల్లి, నర్సరావుపేట నియోజకవర్గాలను పరిశీలిస్తే గురజాల, వినుకొండ నియోజకవర్గాలు ముందకు వెళుతున్నట్లు నివేదికలు తెలిపాయి. ముఖ్యంగా ఆయా నియోజకవర్గాలలో వైసిపి నేతలు చేస్తున్న ఆరోపణలకు టిడిపి ఘాటుగా సమాధానం ఇస్తున్న అధినాయకత్వం భావిస్తోంది. ఈ తరుణంలో ఆయా ప్రాంతాల ను త్వరలోనే పర్యటించాలని అధినేత భావిస్తున్నట్లు సమాచారం అందుతోంది.





**అన్నీ శాఖలపై లోకేష్ నేతం:**

క్రూటిమి పార్టీ అధికారంలోకి రావడానికి విద్యాశాఖామంత్రి, చంద్రబాబు తనయుడు లోకేష్ ప్రధాన కారకుడిగానే కాకుండా పార్టీ భౌవిష్యత్తు అధినేతగా పార్టీ కేడర్ భావిస్తున్న నేపథ్యంలో అన్నీ శాఖలపై పట్టు సాధించాలన్న భావనతో లోకేష్ ఆయా శాఖలపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. వైసిపిలో ఎవరు ప్రభుత్వంపై విమర్శలు చేసినా వారిపై ఘాటుగా స్పందిస్తున్నారు.ఎవరు అవునన్నా.. కాదన్నా భౌవిష్యత్తు పార్టీ అధినేత ఆయనే నన్న సంకేతం ఇప్పటికు టిడిపి నేతలకు తెలిసి ఆయనను ప్రసన్నం చేసుకుంటున్నారు.

**నియోజకవర్గాలలో పట్టు కోల్పోతున్న ఎమ్మెల్యేలపై గుర్రు:**

కూటమి పాలనలోనే ఏడాదిలోనే కొందరు ఎమ్మెల్యేలు నియోజకవర్గాలలో పట్టఉ కోల్పోతున్నారు. తొలి సారి గెలిచిన కొందరు నేతలు ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారని ఫిర్యాదులు అందాయి. ఇలాంటి ఎమ్మెల్యేలకు మలి సారి టిక్కట్లు నిరాకరించవలసి వస్తుందని అధినేత చంద్రబాబు కుండ బద్దలు కొట్టినట్లు సమాచారం. రానున్న కాలంలో తమ పదద్ధతి మార్చుకోవాలని సూచించినట్లు తెలుస్తోంది. మొత్తానికి ముఖ్యంమంత్రి చంద్రబాబు పాలనలో మార్పులు తీసుకొస్తున్న క్రమంలో అనేక అంశాలపై అధ్యయనం చేస్తున్నారు.

**పునర్విభజనతో నియోజకవర్గాలపెంపుతో ఆశల పల్లకిలో యువ నేతలు:**

నియోజకవర్గాల పునర్విభనతో నియోజకవర్గాలు పెరుగుతోన్న నేఫథ్యంలో యువనేతలు సీటు కోసం ఆశల పల్లకిలో ఊరేగుతున్నారు. ఈ సారి సీటు నాకే వస్తున్న భ్రమలో ఉన్నారు. అయితే విశ్వాసానికే అందల అన్న భావన కూడా వ్యక్తమవుతోంది. సీటు కోసం పార్టీలోని సీనియర్లను ప్రస్నం చేసుకుంటున్నారు.



## చిలకలూరిపేటలో గ్యాస్ మాఫియా సెగ

**సామాన్యుడికి కష్టాలు.. హోటళ్లకు సిలిండర్లు!**

**మాజీ కౌన్సిలర్ అబ్దుల్ రౌఫ్**

**పల్నాడు, ఏప్రిల్ 8, (మనసులో మాట):** చిలకలూరిపేట: పట్టణంలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ల పంపిణీ అస్తవ్యస్తంగా మారిందని, పేద ప్రజలకు అందాల్సిన సిలిండర్లు దర్జాగా బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతున్నాయని మాజీ కౌన్సిలర్ అబ్దుల్ రౌఫ్ మండిపడ్డారు. గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు, కొందరు అధికారులు కుమ్మక్కై సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. గతంలో మాజీ మంత్రి,శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులను, డెలివరీ బాయ్స్‌ను కఠినంగా హెచ్చరించారు. సామాన్య మానవుడికి కేటాయించిన గృహ వినియోగ సిలిండర్లు ప్రజలకే అందాలని, హోటళ్లు మరియు వ్యాపార సంస్థలు కేవలం కమర్షియల్ సిలిండర్లనే వాడాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అయితే, స్వయంగా శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశించినప్పటికీ, గ్యాస్ ఆఫీస్ వారు ఏమాత్రం భయం లేకుండా అక్రమాలకు పాల్పడుతున్నారని రౌఫ్ విమర్శించారు. ఇటీవల విజిలెన్స్ అధికారులు చేసిన తనిఖీలపై అబ్దుల్ రౌఫ్ విస్మయం వ్యక్తం చేశారు. పట్టణం మొత్తం మీద కేవలం మూడు సిలిండర్లు పట్టుకోవడం హాస్యాస్పదమని, అధికారులు చిత్తశుద్ధితో తనిఖీలు చేయడం లేదని ఆరోపించారు.

అధికారులు కేవలం డబ్బులకు ఆశపడి, నామమాత్రపు దాడులతో సరిపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

తాను స్వయంగా ఇండియన్ గ్యాస్ ఆఫీసులో గమనించిన అక్రమాలను రౌఫ్ వివరించారు. సామాన్యులు వెళ్లి సిలిండర్ అడిగితే 'వస్తాయి.. వెళ్ళండి' అంటూ సిబ్బంది బెదిరించి పంపిస్తున్నారని, అదే సమయంలో తన కళ్లముందే ఇద్దరు విఆర్ ఏ ల వద్ద వెయ్యి రూపాయలు తీసుకొని వెంటనే స్లిప్పులు రాసి సిలిండర్లు ఇచ్చారని ఆయన వెల్లడించారు. అవుతున్నాయని, దీనివల్ ఈ అక్రమాలపై జిల్లా పౌర సరఫరా అధికారి, ఆర్డీఓ తక్షణమే స్పందించి విచారణ చేపట్టాలని, అక్రమాలకు పాల్పడుతున్న గ్యాస్ ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని రౌఫ్ డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి




**దాచేపల్లి ఏప్రిల్ 8 (మనసులో మాట)..** నార్కెట్ పల్లి - అద్దంకి హైవే రోడ్ లో దాచేపల్లి వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి చెందారు. స్థానిక దావత్ రెస్టారెంట్ సమీపంలోని క్రాస్ రోడ్డు వద్ద మలుపు తిరుగుతున్న లారీని , నరసరావుపేట వైపు నుంచి దాచేపల్లి వస్తున్న కానిస్టేబుల్ వెంకట్ నాయక్ (36) మలుపు తిరుగుతున్న లారీని ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో వెంకట్ నాయక్ తీవ్ర గాయాలయ్యాయి. బైక్ మీద వేస్తున్న మరో వ్యక్తి కూడా గాయాలయ్యాయి. ప్రైవేట్ ఆస్పత్రికి తరలిస్తుండగా ఒక మద్యం లోని మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# చందమామ చాటున ఆర్టెమిస్

- ప్రపంచంతో సంబంధాలు కట్
- 40 నిమిషాల తర్వాత అందిన సిగ్నల్
- తిరుగు పయనమైన ఆర్టెమిస్ - 2





యావత్ ప్రపంచం ఉత్కంఠగా ఎదురుచూస్తున్న క్షణాలు. హ్యూస్టన్‌లోని నాసా మిషన్ కంట్రోల్ సెంటర్‌లో సూది పడినా వినిపించేంత నిశ్శబ్దం. తెరలపై ఓరియన్ వ్యోమనౌక నుంచి వస్తున్న డేటా స్ట్రీమ్ ఒక్కసారిగా ఆగిపోయింది. అంతరిక్షంలో ప్రయాణిస్తున్న వ్యోమనౌకతో భూమికి సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. ఒకటి కాదు, రెండు కాదు... ఏకంగా 40 నిమిషాల పాటు అదే పరిస్థితి! నాసా చేపట్టిన ఆర్టెమిస్-2 యాత్రలో ఇది అత్యంత కీలకమైన, ఉత్కంఠభరితమైన ఘట్టం. అర్ధ శతాబ్దం తర్వాత మానవాళిని తిరిగి చంద్రుడిపైకి తీసుకెళ్లే బృహత్తర లక్ష్యంతో నాసా ప్రయోగించిన ఓరియన్ వ్యోమనౌక, చంద్రుడి కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశించింది. తన ప్రయాణంలో భాగంగా వ్యోమనౌక చంద్రుడికి భూమి నుంచి కనిపించని అవతలి వైపునకు (ఫార్ సైడ్ ఆఫ్ ది మూన్) వెళ్ళింది. సరిగ్గా అప్పుడే, చంద్రుడు అడ్డుగా ఉండటంతో భూమిపై ఉన్న కంట్రోల్ సెంటర్‌కు, ఓరియన్‌కు మధ్య ఉన్న రేడియో సంబంధాలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. ఇది ఊహించినదే అయినప్పటికీ, లక్షల కిలోమీటర్ల దూరంలో, అపారమైన అంతరిక్షంలో ఒంటరిగా ప్రయాణిస్తున్న వ్యోమనౌక నుంచి ఎలాంటి సమాచారం లేని ఆ 40 నిమిషాలు నాసా శాస్త్రవేత్తలకు చెమటలు పట్టించాయి.

**అద్భుతం... తిరిగి అందిన సిగ్నల్!**

ప్రపంచమంతా బిక్కుబిక్కుమంటూ ఎదురుచూస్తున్న వేళ, సరిగ్గా అంచనా వేసిన సమయానికి ఓరియన్ వ్యోమనౌక చంద్రుడి అవతలి వైపు నుంచి తిరిగి బయటకు వచ్చింది. వెంటనే, దాని నుంచి సిగ్నల్స్ తిరిగి భూమిని చేరాయి. కంట్రోల్ రూమ్‌లోని తెరలపై డేటా ప్రత్యక్షం కావడంతోనే శాస్త్రవేత్తలంతా ఒక్కసారిగా చప్పట్లతో హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. "ఓరియన్, వెల్‌కమ్ బ్యాక్. వియ్ హియర్ యూ లౌడ్ అండ్ క్లియర్" (ఓరియన్, నీకు స్వాగతం. నీ సిగ్నల్ స్పష్టంగా వినిపిస్తోంది) అంటూ కంట్రోల్ రూమ్ నుంచి సందేశం పంపారు. తిరిగి సిగ్నల్ అందిన వెంటనే వ్యోమగామి క్రిస్టినా కోచ్ మాట్లాడుతూ "మళ్లీ భూమి నుంచి మాట్లాడటం చాలా బాగుంది" అని హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు రోబోటిక్ కెమెరాల ద్వారా చూసిన చంద్రుడిని, తొలిసారి మానవ దృష్టికోణంతో వ్యోమగాములు వివరిస్తున్నారు. చంద్రుడిపై పగలు, రాత్రిని వేరుచేసే 'టెర్మినేటర్' రేఖ అద్భుతంగా ఉందని వ్యోమగామి విక్టర్ గ్లోవర్ వ్యాఖ్యానించారు. వ్యోమనౌకలోని హై-రిజల్యూషన్ కెమెరాలు చంద్రుడి అవతలి వైపునకు సంబంధించిన అద్భుతమైన చిత్రాలను, భూమిని 'బ్లూ మార్బుల్' (నీలి గోళం)లా చూపిస్తున్న ఫోటోలను పంపించాయి.

**సరికొత్త చరిత్ర**

ఈ యాత్రలోనే ఓరియన్ మరో చారిత్రక రికార్డును సృష్టించింది. భూమి నుంచి ఏకంగా 4,32,210 కిలోమీటర్ల (2,68,563 మైళ్లు) దూరం ప్రయాణించింది. ఇంతకు ముందు 1970లో అపోలో-13 మిషన్ (4,01,056 కి.మీ) నెలకొల్పిన రికార్డును ఇది బద్దలుకొట్టింది. తద్వారా, వ ా న వ ్ర ల ప్రయాణం కోసం రూపొందించిన వ్యోమనౌకల్లో భూమికి అత్యంత సుదూరం ప్రయాణించిన నౌకగా ఓరియన్ చరిత్ర సృష్టించింది. ఈ మానవరహిత యాత్ర విజయం, భవిష్యత్తులో ఆర్టెమిస్-2 మిషన్‌లో నలుగురు వ్యోమగాములను ఇదే మార్గంలో చంద్రుడి వద్దకు పంపేందుకు నాసాకు మరింత ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది.

**తొలి నల్లజాతీయుడిగా విక్టర్**

వ్యోమగామి విక్టర్ గ్లోవర్ చంద్రుడి చుట్టూ ప్రయాణించిన తొలి నల్లజాతీయుడిగా, క్రిస్టినా కోచ్ తొలి మహిళగా, కెనడాకు చెందిన జెరెమీ హాన్సెన్ తొలి అమెరికాయేతరుడిగా నిలిచారు. ఈ చారిత్రక ప్రయాణంలో భాగంగా చంద్రుడిపై రెండు క్రేటర్లకు వారు పేర్లు పెట్టారు. తమ వ్యోమనౌక నిక్‌నేమ్ అయిన 'ఇంటిగ్రిటీ' అని ఒకదానికి, క్యాన్సర్‌తో మరణించిన కమాండర్ రీడ్ వైస్‌మన్ భార్య జ్ఞాపకార్థం రెండోదానికి 'కరోల్' అని నామకరణం చేసి భావోద్వేగానికి గురయ్యారు. ఈ పేర్లను అధికారికంగా నమోదు చేయాలని అంతర్జాతీయ ఖగోళ సమాఖ్యకు ప్రతిపాదిస్తామని నాసా తెలిపింది.

ఆర్టెమిస్-2.. తిరుగు ప్రయాణం మొదలు

నాసా చేపట్టిన ఆర్టెమిస్-2 మిషన్ తిరుగు ప్రయాణం మొదలైంది. చంద్రుడి రెండో భాగాన్ని పూర్తి చేసిన అనంతరం వ్యోమగాములు భూమిదిశగా తమ ప్రయాణం మొదలుపెట్టారు. చంద్రుడి రెండో భాగాన్ని చూస్తున్న క్రమంలో వారు తాత్కాలిక సూర్యగ్రహణాన్ని చూశారు. తమ కెమెరాల్లో ఆ చిత్రాలను బంధించారు. ఈ నెల 10న వ్యోమగాముల భూమిపై దిగనున్నారు.

## మున్సిపల్ వార్డుల పునర్విభజన గడువు పెంపు..

**అమరావతి ఏప్రిల్ 8 ( మనసులో మాట)..** ఆంధ్రప్రదేశ్‌లోని మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో వార్డుల పునర్విభజన ప్రక్రియకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి నిర్దేశించిన గడువును పొడిగిస్తూ మున్సిపల్ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో విడుదల చేసిన షెడ్యూల్‌ను రద్దు చేసి, కొత్త షెడ్యూల్ అమలు చేయాలని స్పష్టం చేసింది.ఫీల్డ్ స్టాఫ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ సిబ్బంది ప్రస్తుతం 2027 జనగణన సంబంధిత పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ఈ కారణంగా వార్డుల పునర్విభజన పనులు సకాలంలో పూర్తి చేయడం కష్టమని అధికారులు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. వార్డుల సరిహద్దులు, జనాభా గణాంకాల కచ్చితత్వం, భౌగోళిక సవరణలు వంటివి క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి మరింత సమయం అవసరమని వారు తెలిపారు. తొందరపాటుతో డీలిమిటేషన్ ప్రక్రియను పూర్తి చేస్తే తప్పులు దొర్లే ప్రమాదం ఉందని, భవిష్యత్తులో న్యాయపరమైన వివాదాలు తలెత్తవచ్చని అధికారులు అభిప్రాయపడ్డారు. వారి సూచనలను పరిగణనలోకి తీసుకున్న మున్సిపల్ శాఖ, ప్రక్రియకు మరింత సమయం ఇస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు, ప్రాథమిక నోటిఫికేషన్ జారీకి ముందే అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఈ గడువు పెంపు నిర్ణయంతో రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కూడా మరింత ఆలస్యం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## విద్యుత్ ఛార్జీలు పెంచకుండానే నిరంతర సరఫరా:

**- మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**అమరావతి ఏప్రిల్ 8 (మనసులో మాట)..** విజయవాడలో రూ.30 కోట్లతో నిర్మించిన ఏపీ సీపీడీసీఎల్ (ఘ్రూాజూణజూ) కొత్త కార్పొరేట్ కార్యాలయం 'విద్యుత్ నిలయం'ను రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ ఛార్జీలు పెంచకుండానే రాష్ట్రంలో నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్‌ను ఎన్డీయే కూటమి ప్రభుత్వం అందిస్తోందని స్పష్టం చేశారు.

మౌలిక సదుపాయాల బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించామని, లో-వోల్టేజీ సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున సబ్-స్టేషన్లను నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తి రికార్డు స్థాయిలో జరుగుతోందని వెల్లడించారు. ముఖ్యంగా వరదల సమయంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు అహర్నిశలు శ్రమించి సేవలందించారని వారిని అభినందించారు. 'పీఎం సూర్య ఘర్', 'పీఎం కుసుమ్' వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలోనూ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.

## రైతన్నలు భూములకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు రక్షణ కవచంలా నిలుస్తుంది

**- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ...**



**ఏలూరు/చాట్రాయి, ఏప్రియల్ 08 (మనసులో మాట)..** చాట్రాయి మండలం బూరుగుగూడెం గ్రామంలో బుధవారం రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర గృహనిర్మాణ సమాచార పౌరసంబంధాలు మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్య అతిథిగా పాల్గొని, 492 మంది రైతులకు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. మిగిలిన 272 పాసు పుస్తకాలు త్వరితగతిన పంపిణీకి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు యోగక్షేమాలను, ఏఏ పంటలు వేశారు దిగుబడి ఏలా వచ్చిందని తదితర వివరాలను మంత్రి కొలుసు పార్థసారథి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రైతులు భూహక్కులు పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని, అందుకు అనుగుణంగా సర్వేపూర్తి అయిన ప్రతి రైతుకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. భూరికార్డులు మార్పు చేసేందుకు వీలు లేకుండా ఆధునిక పరిజ్ఞానంతో డిజిటలైజేషన్ పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీకి అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. రైతులు, ప్రజలు హక్కులను గౌరవిస్తూ వారికి భరోసా కల్పించడమే సుపరిపాలన ప్రథమ లక్ష్యమని అన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలలో డేటా అంతా చాలా స్పష్టంగా, తప్పులు లేకుండా ఉండాలని, తప్పులు ఉంటే తీసుకోవద్దని సరిచేసి గ్రామ సభలు అందజేస్తామని అన్నారు. రెండవసారి కూడా తప్పులతో అందజేస్తే సంబంధిత అధికారులను బాధ్యులు చేస్తామని అన్నారు.

భూరికార్డులను ఎవరూ మార్పు చేసేందుకు వీలులేకుండా ఆధునిక పరిజ్ఞానంతో డిజిటలైజేషన్ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని, దీనికి రైతులు సహకారం ఎంతో అవసరమని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం తప్పిదాలను సరిచేస్తూ రైతులకు భద్రత కల్పిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రెవిన్యూ, భూ సమస్యలను నిర్దిష్టమైన సమయంలోగా పరిష్కరించాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించడం జరిగిందన్నారు. రైతులు, ప్రజలు ఆకాంక్షలకు అనుగుణంగా హక్కులను గౌరవిస్తూ భరోసా కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో తప్పులు లేని పట్టాదారు పాసుపుస్తకాలను అందించే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. మీ పిల్లలకు ఉజ్వల భవిష్యత్తును అందించే పాలనను ముఖ్యమంత్రి అందిస్తున్నారన్నారు. పేదవారు రూపాయి, రూపాయి దాచుకుని కొనుకున్న భూములుపై వారికి పూర్తి హక్కులు కల్పించేదిశగా పట్టాదారు పాసుపుస్తకాలుతో రక్షణగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టిందన్నారు. గతంలో నిర్వహించిన రీసర్వేలో జరిగిన తప్పులను ప్రస్తుత ప్రభుత్వం సరిచేసి రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను రైతులందరికీ అందజేస్తున్నామని అన్నారు. వాటిలో చిన్నపాటి సవరణలు, మార్పులు అవసరమైనచో సచివాలయములో డిజిటల్ అసిస్టెంటు వద్ద ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ




## 75 తాళ్లూరులో స్వచ్ఛ సంకల్ప కళా జాతర

**పల్నాడు, ఏప్రిల్ 8, (మనసులో మాట):** పెదకూరపాడు మండలం లోని 75 తాళ్లూరు గ్రామంలో గాంధీ బొమ్మ సెంటర్ నందు స్వచ్ఛ సంకల్ప కళాజాతర కార్యక్రమం బుధవారం నిర్వహించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రజలు తీసుకునే జాగ్రత్తలు పంచాయతీ అధికారులు చేపట్టవలసిన కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. దోమల ప్రభలకొండ ఉండాలంటే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాల్లో ఈ కళా జాతర కార్యక్రమాలు చేపట్టారు. వేసవికాలం నీటిని వృధా చేయరాదని ప్రతి నిటి బొట్టు విలువైనదని వివరించారు. ప్రతి ఇంటిలో మొక్కలు నాటి కాలుష్యాన్ని అరికట్టాలని కోరారు. అంటి వ్యాధులు గురించి అవగాహన కల్పించారు యువత మాదగ ద్రవ్యాలకు లోనై జీవితం నాశనం చేసుకుంటున్నారు అనే అంశంపై కళ జాతర ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో స్పెషల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

## పాఠశాల యాజమాన్యాలతో సమీక్ష సమావేశం



**పల్నాడు, ఏప్రిల్ 8, (మనసులో మాట):** పెదకూరపాడు మండలంలోని అన్ని ప్రైవేటు, ఎయిడెడ్ ,ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమీక్ష సమావేశం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు.ఈ సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు హెచ్ పి సి వ్యాక్సినేషన్ పై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థిని తప్పనిసరిగా వ్యాక్సినేషన్ వేయించుకోవాలని ఎంఈఓ ఏ కుల ప్రసాదరావు,సత్యనారాయణ కోరారు.ఈ బాధ్యతను పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తీసుకోవాలని తెలియజేశారు. ప్రైవేట్ పాఠశాలలు నందు యూనిఫాం, నోట్ బుక్స్, బెల్టు, టై మొదలుకు వస్తువులను పాఠశాల ఆవరణంలో ఇట్టి పరిస్థితుల్లో అమ్ముటకు వీలు లేదు. ప్రైవేట్ పాఠశాలల్లో దీన్ని అతిక్రమించిన శాఖ పరమైన చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఒంటిపూట బడులు సకాలంలో క్లోజ్ చేయడం మరియు ఎవరు కూడా మధ్యాహ్నం పాఠశాల నడప రాదు. పాఠశాలలకు ప్రభుత్వ పర్మిషన్ కావాలంటే తప్పనిసరిగా పక్కా బిల్డింగ్ అయ్యి ఉండవలెను రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ నిబంధనలు మేరకు ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలలు పనిచేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కేవీ రమణ ఎం శివ నాగేశ్వరావు షేక్ ఖలీల్ ప్రైవేట్ ఎయిడెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిస్టర్. అర్పిత సిస్టర్. విజయరాణి, శిరీష, ఎన్ కోటేశ్వరావు, లలిత్ బాబు, కవిత, బాల రెడ్డి మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల బాటలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్




**పల్నాడు, ఏప్రిల్ 8, (మనసులో మాట):** రాష్ట్రంలోని తొలిసారిగా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రజల వద్ద కు ప్రవీణ్ వంద రోజులు 100 గ్రామాలు కార్యక్రమంలో భాగంగా పెదకూరపాడు శాసనసభ్యుడు భాష్యం ప్రవీణ్ గ్రామాల బాట పట్టారు. బెల్లంకొండ మండలంలోని కందిపాడు గ్రామంలో ప్రజల వద్దకు ప్రవీణ్ వంద రోజులు 100 గ్రామాల కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో చేసిన వైసీపీ నాయకులు అమరావతి బెల్లంకొండ రోడ్డుకు ఒక్క రూపాయి కూడా మంజూరు చేయించకపోవటంతో కాంట్రాక్టర్ రోడ్డు పనులన్నీ ఆపేసిన పరిస్థితి నెలకొందని కాంట్రాక్టర్ తెలపడంతో నా దృష్టికి వచ్చిన ఒక నెలలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రెండు పర్యాయలుగా ఆ రోడ్డుకి మొత్తం 40 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలో లింకు రోడ్లు 60 శాతం పూర్తి చేయడం జరిగిందని,ఇచ్చిన మాట ప్రకారం గ్రామాల్లో రోడ్లు,డ్రైనేజీ ,ఎలక్ట్రిసిటీ గాని ఏవైనా మౌలిక సదుపాయాలు అన్ని కూడా ఇబ్బంది లేకుండా చేయడం కోసం మన ప్రభుత్వం తరపున కృషి చేస్తున్నానన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పించి అభివృద్ధి చేయించే బాధ్యత నాది అని అన్నారు. ఈ సందర్భంగా గుంటూరు మాజీ మిర్చి యార్డ్ చైర్మన్ వెన్నా సాంబశివరెడ్డి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల వారికి అండగా ఉండే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. మన ప్రియతమ శాసనసభ్యులు దాదాపు ఒక నెల తక్కువ రెండు సంవత్సరాల కావచ్చిందని కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారాధ్యంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తున్నారన్నారు. రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసి, పాపాయపాలెం వన్నాయపాలెం, కందిపాడు వెంకటాయపాలెం గ్రామాలకు చెందిన వారికి 12,06,315/- ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు అక్కల వెంకటరామిరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు నల్ల మేకల లక్ష్మీనారాయణ,కూటమి ముఖ్యనాయకులు, మండల గ్రామ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం



# భవన నిర్మాణాల్లో నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవు

- విశాఖలో పలు నిర్మాణాలను పరిశీలించిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్
- కార్మికుల భద్రతకు చర్యలు తీసుకోవాలి
- రిజిస్ట్రేషన్లు తప్పక చేయించాలని ఆదేశాలు



**విశాఖ సిటీ , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** భవన నిర్మాణాల్లో భద్రతా ప్రమాణాలు, నిబంధనలు కచ్చితంగా పాటించాలని, కార్మికుల సంక్షేమ చర్యలు తప్పనిసరిగా అమలు చేయాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి హెచ్చరించారు. విశాఖపట్టణం జిల్లాలో జరుగుతున్న భవన నిర్మాణ పనులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన సందర్భంగా ఆయన పలు అంశాలపై ఆదేశాలు జారీ చేశారు. బుధవారం జిల్లాలోని పలు నిర్మాణ ప్రదేశాలను ఆయన పరిశీలించారు. ఎండాడలో ఎం.కె.వన్, సాగర్ నగర్‌లో బూరుగుపల్లి సాగర్, మధురవాడ ఐటీ సెజ్ పరిధిలో నార్త్ స్టార్ గోల్డెన్ వాలీ సంస్థల ప్రాజెక్టులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్మికులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం, చట్టం వారికి కల్పిస్తున్న సౌకర్యాలు, సౌలభ్యాల గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా లేబర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనిఖీల్లో పలు లోపాలు బయటపడ్డాయని, ముఖ్యంగా అనేక ప్రదేశాల్లో కార్మికులకు కనీస అవసరమైన బాత్రూమ్ సౌకర్యాలు కూడా అందుబాటులో లేవని గుర్తించినట్లు చెప్పారు. కొన్ని చోట్ల కేవలం పేరుకే నిర్మించిన బాత్రూమ్‌లకు తాళాలు వేసి ఉంచడం వల్ల కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్మికులు మాస్క్‌లు, గ్లౌజ్‌లు, హెల్మెట్లు, సేఫ్టీ బూట్లు



వంటి రక్షణ పరికరాలు వినియోగించడం లేదని గమనించామన్నారు. సిమెంట్, ధూళి మధ్య పని చేసే కార్మికుల ఆరోగ్యానికి ఇది తీవ్రమైన ప్రమాదమని హెచ్చరించామన్నారు. కాబట్టి భద్రతా పరికరాల వినియోగం తప్పనిసరి చేయాలని కార్మిక శాఖ అధికారులను, యజమానులను ఆదేశించినట్లు వివరించారు. మీడియాతో మాట్లాడిన మంత్రి సెస్ చెల్లింపుల విషయంలో కూడా భారీ ఉల్లంఘనలు ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా కొన్ని ఎంవీవీ సంస్థ రూ.10 కోట్ల రూపాయల సెస్ బకాయిలు ఉన్నప్పటికీ చెల్లించకుండా పనులు కొనసాగిస్తోందని గుర్తు చేశారు. ఇది చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. భవన నిర్మాణ కార్మికుల రిజిస్ట్రేషన్ విషయంలో కూడా నిర్లక్ష్యం ఉందని ఆయన తెలిపారు. కేవలం రూ.110 చెల్లించి జీవితకాలానికి నమోదు చేసుకోవచ్చని, ఈ నమోదు ద్వారా ప్రసూతి సహాయం, వివాహ సహాయం, అంత్యక్రియల ఖర్చులు, సహజ మరణానికి ఆర్థిక సహాయం వంటి పథకాలు లభిస్తాయని వివరించారు. ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తోందని, వాటి ప్రయోజనాలు ప్రతి కార్మికుడికి చేరేలా యాజమాన్యాలు, అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అందువల్ల నిర్మాణ సంస్థలు కార్మికుల నమోదు, సెస్ చెల్లింపులు, భద్రతా నిబంధనలు, ప్రాథమిక సౌకర్యాల కల్పన వంటి అంశాలను కచ్చితంగా అమలు చేయాలని మంత్రి ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించే యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని మంత్రి వాసంశెట్టి సుభాష్ ఈ సందర్భంగా హెచ్చరించారు. క్షేత్రస్థాయి పర్యటనలో మంత్రితో పాటు ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ వలవాల మల్లికార్జున రావు(బాబ్జీ), కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ రామారావు, విశాఖపట్నం జిల్లా కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ దినేష్ కుమార్ తదితరులు ఉన్నారు

# నైబర్‌హుడ్ వర్క్‌స్పేస్ కేంద్రాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం

- ఆసక్తి గల వారు ముందుకు రావాలి జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ పిలుపు



**విశాఖ సిటీ , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** జిల్లాలో నైబర్‌హుడ్ వర్క్‌స్పేస్ (ఎన్.డబ్ల్యూ.ఎస్) కేంద్రాల ఏర్పాటుకు ఆసక్తి గల దరఖాస్తుదారులు,సంస్థలు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్.డబ్ల్యూ.ఎస్. పాలసీ 2025-30 అమలులో భాగంగా జిల్లాలో ఈ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేస్తున్నట్లు బుధవారం తెలిపారు. ఈ నేపథ్యంలో అర్హత గల సంస్థల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, అభ్యర్థులు తమ వర్క్‌స్పేస్ వివరాలను అధికారిక వెబ్‌సైట్లు https://investandhra.ap.gov.in, www.apts.gov.inలో నమోదు చేసుకోవచ్చని సూచించారు. ఈ పాలసీ ప్రకారం కేంద్రాల ఏర్పాటుకు రెండు వర్గాలను గుర్తించినట్లు వివరించారు. వర్గం 'ఎ' కింద ప్రభుత్వ భవనాలు, వర్గం 'బి' కింద ప్రైవేట్ భవనాలు ఉంటాయన్నారు. అవసరమైన మౌలిక సదుపాయాలు కలిగిన ప్రభుత్వ భవనాలను ఎంపిక చేసి, అర్హత గల సంస్థలకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భవనాల్లో కేంద్రాల ఏర్పాటుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని స్థలాల గుర్తింపు, అనుమతుల మంజూరు వంటి ప్రక్రియలను వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు. ఇదే సమయంలో ప్రైవేట్ రంగం నుంచి కూడా భాగస్వామ్యం పెరగాలని ఆకాంక్షించారు. జిల్లాలో ఐటీ రంగ అభివృద్ధి, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో స్థానిక ఉపాధి అవకాశాల పెంపునకు ఈ ఎన్.డబ్ల్యూ.ఎస్. కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. అందువల్ల అర్హత గల సంస్థలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని దరఖాస్తులు సమర్పించాలని పిలుపునిచ్చారు.

# మహిళలు, పిల్లల భద్రతకు అధిక ప్రాధాన్యత కల్పించాలి

జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్




**విజయనగరం టౌన్ , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** మహిళల భద్రతకు ప్రాధాన్యత కల్పించాలని, వారు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, వారి రక్షణకు భద్రత చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశించారు. మహిళలు, పిల్లల భద్రతకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, వారు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, భద్రత చర్యలు చేపట్టాలన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను నియంత్రించుటలో భాగంగా పోలీసు స్టేషన్లను ఆశ్రయించే మహిళలు, వారు చేసే ఫిర్యాదులపై తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు స్టేషన్లకు వచ్చే మహిళలతో పోలీసు సిబ్బంది మర్యాదగా మాట్లాడాలని, వారు చెప్పే విషయాలను శ్రద్ధగా వినాలని, వారు ఇచ్చే ఫిర్యాదులపట్ల సానుకూలంగా స్పందించి, చట్ట పరిధిలో వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. అంతేకాకుండా, విధిగా కళాశాలలు, పాఠశాలలను, మహిళలు ఎక్కువగా ఉండే ప్రాంతాలను మహిళా పోలీసు సిబ్బంది, శక్తి బృందాలు సందర్శించి, వారికి రక్షణగా నిలిచే చట్టాలు పట్ల, శక్తి యాప్ పట్ల, సైబర్ మోసాలు పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఆపద సమయంలో పోలీసులు సహాయం పొందే విధానంపట్ల అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీసుశాఖ తరుపున చర్యలు చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, మహిళా పోలీసులు (ఎం.ఎస్.పి.లు), ఇతర పోలీసు సిబ్బంది ప్రత్యేక డ్రైవ్ చేపట్టి తమ పోలీసు స్టేషను పరిధి లోని ముఖ్య కూడళ్లు, ఉన్నత పాఠశాలలు, కళాశాలలను, బస్టాండులు మరియు రైల్వే స్టేషన్ లను సందర్శించి ప్రజలు, మహిళలు, విద్యార్థినులతో మమేకమై, వారికి అర్థమయ్యే రీతిలో మహిళల రక్షణకు బాసటగా నిలిచే చట్టాలు, శక్తి యాప్ పట్ల, సైబర్ మోసాలు పట్ల అవగాహన కల్పించాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశించారు.

# రాష్ట్ర ఆదాయం గణాంకాలపై ఆల్ ఇండియా వర్క్‌షాప్ ప్రారంభం

కేంద్ర గణాంకా మంత్రిత్వ శాఖ కార్యదర్శి సౌరబ్ గార్గ్ హాజరు



**విశాఖ సిటీ , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** రాష్ట్రాల మధ్య సమన్వయం పెంపొందించడం, గణాంకాల నాణ్యతను మెరుగుపరచడం ముఖ్య లక్ష్యాలుగా విశాఖలో రాష్ట్ర ఆదాయం గణాంకాలపై ఆల్ ఇండియా వర్క్‌షాప్ దస్పల్ల హోటల్ సమావేశ మందిరంలో బుధవారం ప్రారంభమైంది. కేంద్ర గణాంకా మంత్రిత్వ శాఖ కార్యదర్శి సౌరబ్ గార్గ్ ప్రారంభించారు. రాష్ట్ర ఆర్థిక, ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి పియుష్ కుమార్, రాష్ట్ర ఎకనామిక్స్, స్టాటిస్టిక్స్ డైరెక్టర్ బి. గోపాల్, కేంద్ర ప్రభుత్వ అధికారులు సుబ్రా సర్కార్, సిద్ధార్ధ కుందూ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆర్థిక,గణాంకాల సంచాలకుల కార్యాలయం, ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో "నూతన ప్రామాణిక సంవత్సరం 2022-23 ఆధారంగా రాష్ట్ర ఆదాయం, సంబంధిత గణాంకాలపై ఆల్ ఇండియా వర్క్‌షాప్ ఈనెల 8 నుండి 10 వరకు మూడు రోజుల పాటు జరుగనుంది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి గణాంక నిపుణులు, అధికారులు ఈ కార్యక్రమంలో



పాల్గొంటున్నారు. భారత ప్రభుత్వం గణాంక, కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ పరిధిలోని నేషనల్ అకౌంట్స్ డివిజన్ , నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ ,న్యూ ఢిల్లీ సంయుక్తంగా ఈ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నాయి.నూతన ప్రామాణిక సంవత్సరం 2022-23 ఆధారంగా రాష్ట్ర ఆదాయం అంచనాలు, గణన విధానాలు, డేటా సమీకరణలో మార్పులు, సవరణలపై ఈ వర్క్‌షాప్‌లో సవివరంగా చర్చించనున్నారు. రాష్ట్రాల మధ్య సమన్వయం పెంపొందించడం, గణాంకాల నాణ్యతను మెరుగుపరచడం ఈ వర్క్‌షాప్ ముఖ్య లక్ష్యాలుగా అధికారులు తెలిపారు.

# ఎండల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి




**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 08 :** రానున్న రోజుల్లో జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున, అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వడగాడ్పుల ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని ఆయన సూచించారు.

**వడదెబ్బ నుంచి రక్షణకు సూచనలు**

ద్రవ పదార్థాలను అధికంగా తీసుకోవాలని, దాహం వేయకపోయినా తరచుగా నీరు త్రాగాలన్నారు. ఓ.ఆర్.ఎస్, ఇంట్లో తయారుచేసిన మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు, పండ్ల రసాలు తీసుకోవడం ద్వారా డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండవచ్చని సూచించారు.

**దుస్తుల ఎంపిక**

బయటకు వెళ్ళేటప్పుడు శరీరానికి గాలి తగిలేలా వదులుగా ఉండే తేలికపాటి, లేత రంగు కాటన్ దుస్తులు ధరించాలన్నారు.తలకు టోపీ, గొడుగు, చలువ కళ్లజోళ్లు వాడటం శ్రేయస్కరమని పేర్కొన్నా రు. మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని, ఈ సమయంలో శారీరక శ్రమతో కూడిన పనులు, ఆరుబయట సంచరించడం మానుకోవాలన్నారు.

**పిల్లలు మరియు వృద్ధులు జాగ్రత్తలు తీసుకోవాలి**

చిన్న పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు మరియు అనారోగ్యంతో ఉన్నవారు ఎండకు గురికాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

**వడదెబ్బ లక్షణాలు - తక్షణ చర్యలు**


ఒకవేళ ఎవరైనా తీవ్రమైన తలనొప్పి, వాంతులు, విపరీతమైన అలసట, కండరాల తిమ్మిరి లేదా స్పృహ తప్పడం వంటి లక్షణాలతో ఇబ్బంది పడితే వెంటనే క్రింది చర్యలు చేపట్టాలన్నారు.ఏ. బాధితుడిని వెంటనే నీడ ఉన్న చల్లటి ప్రదేశానికి చేర్చాలి. ఏ. తడి గుడ్డతో శరీరాన్ని తుడుస్తూ ఉష్ణోగ్రత తగ్గించాలి. ఏ స్పృహలో ఉంటే చల్లని నీరు లేదా ఓ.ఆర్.ఎస్ త్రాగించాలి. ఏ పరిస్థితి విషమిస్తే ఆలస్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని సూచించారు.

**యంత్రాంగానికి కలెక్టర్ ఆదేశాలు**

జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో తగినంత ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖను కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ పనుల వద్ద నీడ సౌకర్యం, మంచినీరు కల్పించాలని అధికారులకు సూచించారు. అప్రమత్తతతోనే వడదెబ్బ మరణాలను నివారించగలమని, కావున తగిన వేసవిలో జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు

# "గాటోస్ కేఫ్" రెస్టారెంట్ ప్రారంభం

ముఖ్యఅతిథిగా ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖ సిటీ , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** విశాఖపట్నంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ఫ్) ఆధ్వర్యంలో విశాఖ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్డిఏ) ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం కేజీహెచ్ భావనగర్ వార్డ్ ఎదురుగా "గాటోస్ కేఫ్" రెస్టారెంట్ ను విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే సిహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా, రాష్ట్ర ఆరోగ్య శ్రీ ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ ప్రత్యేక అతిధులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ పేదరిక నిర్మూలనే ధ్యేయంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ఫ్ ) అద్వర్యంలో విశాఖ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్డిఏ) ద్వారా అనేక వినూత్న కార్యక్రమాలు స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా అమలు చేయబడుతున్నాయన్నారు. అందులో భాగంగా స్వయం సహాయక సంఘ సభ్యులను ప్రోత్సహించి వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడంతో జరుగుతోందన్నారు. అలాగే ఒక మహిళా పారిశ్రామికవేత్త మరికొంతమందికి ఉపాధి కల్పించేలా అభివృద్ధి చెందే విధంగా అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఈ లక్ష్యాన్ని సాధించేందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, "గాటోస్ కేఫ్" అరకు కాఫీ కేఫ్, మిల్లెట్ కేఫ్ వంటి ఆహార కేంద్రాలను ఏర్పాటు చేయడానికి జిల్లా సమాఖ్య అద్వర్యంలో స్వయం సహాయక సంఘ సభ్యులకు సహకారం అందిస్తూ, వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతున్నట్లు పేర్కొన్నారు. పెందుర్తి మండలం శివరామ గ్రామీణ స్వయం సహాయక సంఘ సభ్యురాలు బైలపూడి లక్ష్మి అనే ఒక మహిళా పారిశ్రామికవేత్త ఈ కేఫే నిర్వహిస్తారని తెలిపారు. కేజీహెచ్ లో ఈ రెస్టారెంట్లో ఉదయం కాఫీ, టీ, అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం మాక్టయిల్ డ్రింక్స్ అందుబాటులో ఉంటాయన్నారు. కేజీ ఆస్పత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులకు సరసమైన ధరలకు, శుభ్రమైన, నాణ్యమైన ఆహారం అందించడం ఈ కేఫే ప్రధాన ఉద్దేశ్యమన్నారు. దీన్ని ఏర్పాటు చేయడానికి సహకరించిన జిల్లా కలెక్టర్ శ్రీ అభిషిక్త్ కిషోర్ కి, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణికి ఎమ్మెల్యే వంశీకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యకంలో పాల్గొన్న విశాఖ జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. లక్ష్మీపతి, కేజీహెచ్ అడ్మినిస్ట్రేటర్ రమణ, జిల్లా సమాఖ్య ఓబి సభ్యులు, డిఆర్డిఏ సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్మాణ పనులు అధికారులు వెంటనే ప్రారంభించాలి

- కేంద్రియ విద్యాలయ స్థలాన్ని పరిశీలించిన ఎంపీ సీఎం రమేష్



**అనకావల్లి రూరల్ , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ప్రతిష్టాత్మకమైన కేంద్రీయ విద్యాలయ పనులను వెంటనే ప్రారంభించాలని రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన అనకాపల్లి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావును వెంటబెట్టుకొని అనకాపల్లి మండలం, అచ్చయ్యపేట గ్రామంలో కేంద్రియ విద్యాలయం కోసం కేటాయించిన భూమి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడిన ఎంపీ విద్యాలయ నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు. పనులు ఆలస్యం కాకుండా కచ్చితంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గ్రామస్తుల సమక్షంలోనే అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు.స్థల పరిశీలన సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడిన ఎంపీ సీఎం రమేష్ స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా రోడ్డు నిర్మాణం, ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్న ప్రదేశాలు, అలాగే కేటాయించిన పది ఎకరాల భూమి వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి కేంద్ర స్థాయి ప్రతిష్టాత్మక విద్యాసంస్థ అయిన కేంద్రీయ విద్యాలయం మంజూరు కావడం ఒక చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. 2026--27 విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభం కానున్నాయని, ప్రారంభ దశలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు బోధన చేపట్టబడుతుందని తెలిపారు. సీబీఎస్ఈ విధానంలో నాణ్యమైన విద్య అందించాలన్న లక్ష్యంతో ఈ విద్యాలయం ఏర్పాటు జరుగుతుందన్నారు. త్వరలోనే ఆధునిక సదుపాయాలతో శాశ్వత క్యాంపస్ నిర్మాణం పూర్తి అయ్యేలా స్వయంగా పనులను పర్యవేక్షిస్తానని తెలియజేశారు. విద్యాపరంగా ప్రాముఖ్యతను సంతరించుకున్న కేంద్రీయ విద్యాలయంను, మోడీజీ కల్పించిన ఈ సదుపాయాన్ని స్థానిక ప్రజలకు వినియోగపడేలా చేస్తానన్నారు.

# నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత : ప్రభుత్వ విప్.,కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి

**జియ్యమ్మవలస , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** గుమ్మలక్ష్మీపురం మండలం రేగిడి గ్రామంలో బుధవారం నాడు "నీటి భద్రత - సాగు నీటి సంఘాల బాధ్యత" అనే అవగాహన కార్యక్రమం జరిగింది. కురుపాం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నీటి వనరుల సంరక్షణలో సాగు నీటి సంఘాల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఏప్రిల్ 6 నుండి జూలై 5 వరకు నిర్వహించే ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా చెరువుల పునరుద్ధరణ, పూడికతీత, భూగర్భ జలాల పెంపునకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఇది నీటి భద్రత కోసం ప్రభుత్వం చేపట్టిన జలయజ్ఞమని, ప్రజల భాగస్వామ్యంతో సాగునీటి సమస్యలను పరిష్కరించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. రైతులకు సమయానికి సాగునీరు అందేలా అధికారులు, నీటి సంఘాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, అరకు పార్లమెంట్ సహాయ కార్యదర్శి తాడంగి రామారావు, నిమ్మక సింహాచలం, తాడంగి లక్ష్మణరావు, మాజీ సర్పంచ్



కె. కృష్ణారావు, సీతారాం, పురుషోత్తం, రమేష్, కృష్ణారావు, శంకర్రావు, చిన్నికృష్ణ, మురళి, బలరాం, రంజిత్, నీటి సంఘం అధ్యక్షులు టి. మిన్నారావు, జలవనరుల శాఖ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల మండలంలో ప్రత్యేక అధికారులు నియామకం



**వి మాడుగుల , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** పంచాయతీ పాలకవర్గాల పదవీ కాలము ముగియడంతో మండల అధికారులు స్పెషల్ అధికారులుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్సవములు జారీ చేశారు, మాడుగుల. ఆవురువాడ. జాలంపల్లి. ఎల్ పొన్నవోలు. కే.వల్లాపురం. లకు ఎంపీడీవో కొంక .అప్పా రావు. చింతలూరు. ఎంకే వల్లాపురం. ఎం కోట పాడు. ఎం కోడూరు.లకు తాసిల్దార్ కే రమాదేవి. పొపతలపూడి .జంపిన. సత్యవరములకు. ఏఈ పీఆర్ ఎస్ శ్రీనివాసరావవు. నియమించారు గాదిరాయి. జేడీపేట. ఎం.కృష్ణాపురం .లకు ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఏఈ నాగమల్లేశ్వరి దేవి. గొటివాడ అగ్రహారం .వీరనారాయణ. కస్పా జగన్నాధపురం . మండల పరిషత్తు ఏవో జీవీఎస్ గోపాలరావు. వీజేయపురం. కింతలి . పొంగలపాక. వమ్మలి కి డిప్యూటీ తాసిల్దార్ ఎం రాజా. తాటిపర్తి. శంకరం.ఢీ గొటివాడ. సాగరములకు డిప్యూటీ ఎంపీడీవో పి గౌరీ శంకర్. వీరవిల్లి.వందర్లపాలెం. ముకుంద పురం. ఏవోఎం అనసూయాలను నియమించారు, తక్షణమే బాధ్యతలు స్వీకరించి గ్రామాల్లో అభివృద్ధి పనులు మరియు ప్రజా సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఉన్నత అధికారులు ఆదేశించారు,

## గెడ్డబడి విద్యార్థికి రాష్ట్రస్థాయి ర్యాంక్



**వి మాడుగుల , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చే నిర్వహించబడిన ఏపీ బిఆర్ ఏజి సెట్ లో ఎంపీపీ స్కూల్ మాడుగుల(గెడ్డబడి లో చదువుతున్న 5వ తరగతి విద్యార్థి చిరంజీవి కె మధు రామ్ శ్రీకర్ 41/50 మార్కులతో రాష్ట్రస్థాయి 7 ర్యాంక్ సాధించాడు. దీని ద్వారా ఆ విద్యార్థికి 6 వ తరగతి నుండి ఇంటర్ వరకు ఉచిత విద్య తో బాటు ఐఐటీ,నీట్ లకు ఉచిత కోచింగ్ సదుపాయం లభించింది. విద్యార్థి సాధించిన ర్యాంక్ పట్ల తల్లి దండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా కమిటీ చైర్మన్ పుట్టా కొండలరావు ,ప్రధానోపాధ్యాయులు కొప్పోజు శ్రీనివాసరావు,ఉపాధ్యాయులు సిరిపిల్లి సూర్యనారాయణ,శాంతి అమృత, ప్రభాకరరావు ,త్రివేణి,కల్యాణి విద్యార్థిని అభినందించారు.

## రోడ్డు నాణ్యత ను పరిశీలించిన క్వాలటీ కంట్రోల్ అధికారులు



**ఎస్. రాయవరం , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** ఎస్. రాయవరం మండలం రేవుపోలవరం నుండి బంగారమ్మపాలెంశవరకు సుమారు రూ. 1.40కోట్లుతో నిర్మించిన రోడ్డు నాణ్యత ను క్వాలిటీ కంట్రోల్ అధికారులు బుధవారం పరిశీలించారు. విజయవాడకు చెందిన క్వాలిటీ కంట్రోల్ ఎస్ ఇ పి. సత్యనారాయణ అధ్వర్యంలో అధికారులు బృందం నామూనాలను సేకరించి నాణ్యత ను పరిశీలించారు. అర్ అండ్ బి అధ్వర్యంలో సుమారు రూ1.60కోట్ల ప్రతిపాదన తో రోడ్డునిర్మాణంకు టెండర్లు పిలవగా రూ. 1.40కోట్లుకు కంట్రాక్టరు ఈటెండరును దక్కించుకున్నారు.రోడ్డునిర్మాణం పూర్తి కావటంతో అధికారులు నాణ్యత ప్రమాణాలును పరిశీలించారు. ఈకార్యక్రమంలో క్వాలటీ కంట్రోల్ డిఇ వేణుగోపాల్, ఎఇలుశ్రీధర్, రాము, కృష్ణారావుతోపాటు అర్ అండ్ బి డిఈ నర్సింహా మూర్తి, ఎఇ సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

## మూగ జీవాలు మృత్యువాత పడుతున్న కనీసం స్పందించని పశుసంవర్ధక శాఖ అధికారులు

### ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ



**పాడేరు టౌన్ , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** మూగజీవాలు (పశువులు, మేకలు) మృత్యువాత పడుతున్న కనీసం పశుసంవర్ధక శాఖ జిల్లా స్థాయి నుండి మండల స్థాయి అధికారుల వరకు ఎవరు పట్టించుకోవడం లేదని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ: నిన్న మంగళవారం పెదబయలు మండలం బొంగరం పంచాయతీ మొట్టల గుమ్మి గ్రామంలో బుటారు లక్ష్మయ్య,తాలే చిన్నయ్య, బుజ్జిబాబు,తాలే లక్ష్మీపతిల పశువులు మేత కోసం సమీప అడవిలో మేతకు వెల్లి 8 పశువులు నురగలు కక్కుకుంటూ చనిపోయింది. పశువులు ఎలా చనిపోయింది ఎందుకోసం చనిపోయింది కనీసం తెలుసుకోలేని ఓపిక,తీరిక, పశుసంవర్ధక శాఖ జిల్లా స్థాయి నుండి మండల స్థాయి అధికారుల వరకు లేదని, వారన్నారు. అదేవిధంగా గత కొద్ది రోజుల క్రితం పెదబయలు మండలం ఇంజరీ పంచాయితీ కొండ్రం గ్రామంలో గేమేలి ప్రసాద్, సంజీవరావు,అర్జున్, బాలన్నలకు చెందిన ఎనిమిది పశువులు పిడుగుపాటుకు మృతి చెందిన విషయం తెలిసిందే ఈ విషయంలో కూడా పశువులు ఎలా చనిపోయిందని అడిగి తెలుసుకున్న పాపాన పోలేదని, ఆదివాసి రైతులకు గ్రామాల్లో వెల్లి కనీసం అవగాహన కల్పించడంలో జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు లేకపోవడం చాలా దుర్మార్గమని వరు అన్నారు. దుక్కుటేద్దులనే నమ్ముకుని పశువులనే ఆధారపడి బతుకుతున్న ఆదివాసులకు దుక్కటేద్దులు మరణించడంతో ఆదివాసులు రైతులు లబోదిబోమంటున్నారని, అల్లూరి జిల్లా ఆదివాసి గ్రామాల లో ఆదివాసులకు అవగాహన కల్పించాలని,మూగ జీవాలు మృతి చెందిన వారి కుటుంబాలకు దుక్కుటెద్దులు మరియు నష్ట పరిహారం ఇవ్వాలని, వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## హెచ్‌పిసిఎల్ లో సొసైటీ కార్మికులకు క్యాంటీన్ సౌకర్యం



**మల్కాపురం , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** సమిష్ఠ కృషితోనే భోజన సౌకర్యం, పాలక వర్గం కృషి కార్మికుల ఐక్యతతోనే ప్రతిరోజు భోజన సౌకర్యానికి నాంది పలకడం ఎంతో గర్వకారణమని హెచ్‌పిసిసిఎల్, సిఎస్ పాలకవర్గ సభ్యులు అన్నారు. సిఎస్ హెచ్పిసిఎల్ విశాఖ రిఫైనరీలో చాలా ఏళ్ల తరబడి సొసైటీ కార్మికుల పని చేస్తున్నారని, వారికి హెచ్పీసీఎల్ యాజమాన్యం సిజియం గంట కిరణ్ కుమార్ సహకారముతో భీమపల్లి శ్రీకాంత్ , దుర్గాప్రసాద్ చొరవతో బుధవారం సొసైటీ కార్మికులకు ప్రతిరోజు (క్యాంటీన్) భోజన సౌకర్యం కల్పించడం జరిగింది. ముందుగా హెచ్‌పిసిఎల్ సిఎస్ పాలకవర్గ సభ్యులకు సీజిఎం.హెచ్ .ఆర్ గంటా కిరణ్ కుమార్ , శ్రీకాంత్ చేతుల మీదుగా సొసైటీ పాలకవర్గ సభ్యులకు భోజన సౌకర్యాన్ని అందజేశారు. అనంతరం గంట కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి సంస్థలో విధులు నిర్వహిస్తున్న సొసైటీ కార్మికులు కూడా సంస్థలో కీలకమైన పనుల్లోహొ ఎంతో అనుభవం గల కార్మికులని అన్నారు. సొసైటీ కార్మికుల సుమారుగా 40 సంవత్సరాలు నుంచి వివిధ విభాగాల్లో పనులు చేస్తున్నారని, అటువంటి కార్మికులకు సంస్థ నుంచి వచ్చిన రాయితీలు సౌకర్యాలు వారికి కల్పించడానికి మా వంతు సహకారం అందించడానికి మేము ఎంతగానోహొ కృషి చేస్తున్నమని, దీంతో పాటు అతి త్వరలో కార్మికులకు వైద్య సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందని అన్నారు, అనంతరం హెచ్పిసిసిఎల్సిఎస్ పాలకవర్గ సభ్యులు మరియు కార్మికులు హెచ్పీసీఎల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షంహొ వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో హెచ్‌పిసిఎల్, సిఎస్ పాలకవర్గ సభ్యులు , కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల్లో ఫేస్ యాప్ వద్దు..పాత పద్ధతినే ముద్దు



**జియ్యమ్మవలన , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** ఉపాధిహామీ పనుల్లో ఫేస్ యాప్ వలన సమస్యలు ఉన్నాయని వాటిని రద్దుపరచి పాతపద్దతిలోనే పనులు నిర్వహించాలనే డిమాండ్ తో బుధవారం కొమరాడ ఎం.పి.డి.ఓ కార్యాలయం ఎదుట ధర్నా జరిగింది.అనంతరం ఏ.పి.ఓ కి వినతి పత్రం అందించి నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వాకాడ ఇందిర, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి కొల్లి సాంబమూర్తి మాట్లాడారు. ఈరోజు కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకి ఇబ్బంది పెట్టే విధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి వి బి జి రామ్ చట్టాన్ని తెచ్చి ఉపాధి పనుల్లో ఫేస్ యాప్ అమలు చేయడం వల్ల హాజరు పడక కూలీలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. పనికి వచ్చిన వారు కూడా హాజరు పడకపోవడంతో, రావాల్సిన కూలి పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో ఎక్కువ ఇబ్బందులు ఉన్నాయని, వందల మంది హాజరు పడక ఇటు వ్యవసాయ పనుల్లో కూలీ లేక, అటు ఉపాధి కూలీ లేక పస్తులు ఉంటున్నారని.వెంటనే ఫేస్ యాప్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన విబి గ్రామ్ జి చట్టాన్ని రద్దుచేసి పాత చట్టాన్ని పాత పద్ధతుల్లోనే అమలు చేయాలని కోరారు. సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని, రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని ,పని హక్కు గ్యారెంటీ ఉండాలని పనిచేసే చోట మౌలిక వసతులు మంచినీరు డెంటల్ పారా గుణపాము మౌలిక వసతులు కల్పించాలన్నారు. గ్రామ సభల ద్వారా పనులు గుర్తింపు చేయాలని, వేసవి అలసెన్సస్ 40% కలిపి ఇవ్వాలని ,రెండు పూటలా పని రద్దు చేయాలని, మంచినీరు, మజ్జిగ ,మెడికల్ కిట్లు, టెంట్లు, మేట్లకు పది రూపాయలు ప్రోత్సాహం, పారా ,గునపం, తట్టకు మెంటెనెన్స్ కు రోజుకు పది రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం లో కదలిక లేకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉపాధి కూలీలతో ఆందోళన చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన విజయ కనకదుర్గ అమ్మవారి ఆలయ వార్షికోత్సవ వేడుకలు



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 08 :** మయూరి జంక్షన్ నాగోజిపేటలో వేంచేసిన శ్రీశ్రీశ్రీ విజయ కనకదుర్గ అమ్మవారి 26వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ నిర్వహకులు సిడగం రమణ,కుమారి దంపతుల ఆధ్వర్యంలో జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. విజయవంతం చేయాలని భక్తులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం ఐదున్నర గంటలకు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, దీపారాధనతో ఆలయ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. 9వ తేదీ మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమం ఉంటుందని ఆలయ నిర్వాహకులు సిడగం రమణ, కుమారి దంపతులు, వారి కుమారుడు సిడగం సంతోష్ కుమార్ తెలియజేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## అనకాపల్లి జిల్లాకు ముగ్గురు తూర్పుకాపు డైరెక్టర్లను నియమించాలి



**ఎలమంచిలి టౌన్ , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** తూర్పుకాపు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కరణం శ్రీహరి (లాయరు) డిమాండ్ అత్యధిక తూర్పు కాపు జనాభా గల అనకాపల్లి జిల్లాకు ముగ్గురు కాపు కార్పొరేషన్ డైరెక్టర్లను నియమించాలని జిల్లా తూర్పు కాపు సంఘం అధ్యక్షులు కరణం శ్రీహరి డిమాండ్ చేశారు. బుధవారం యలమంచిలి లో జరిగిన జిల్లా తూర్పుకాపు సంఘం కోర్ కమిటీ సమావేశానికి, తూర్పుకాపు సంక్షేమ సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు కరణం శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొనీ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గంల్లో యలమంచిలి, అనకాపల్లి ,చోడవరం, పాయకరావుపేట,పెందుర్తి ఈ ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సంఖ్యా పరంగా తూర్పుకాపులు సంఖ్యాపరంగా మొదటి స్థానంలో ఉన్నారని, మిగిలిన నర్సీపట్నం, మాడుగుల ఈ రెండు నియోజకవర్గాల్లో సంఖ్యా పరంగా తూర్పు కాపులు రెండో స్థానంలో ఉన్నారని వెల్లడించారు. కావున అనకాపల్లి జిల్లాకు కనీసం ముగ్గురు తూర్పుకాపు డైరెక్టర్లను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా గత ప్రభుత్వం అనకాపల్లి జిల్లా నుండి రాష్ట్ర తూర్పుకాపు డెవలప్మెంట్ కార్పొరేషన్ కు డైరెక్టర్ గా గొల్లవిల్లి ప్రభావతి సంజీవరావును నియమించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా తూర్పుకాపు కోర్ కమిటీ సభ్యులు అడపా శేషగిరిరావు(మాస్టర్), సిరిగిరిశెట్టి నానాజీ, వెలంశెట్టి శ్రీనివాసరావు , నక్కా శివశంకరరావు, ఇన్నం రమణ,అన్నం స్వరాజ్యరావు, అందే రమణ, పోలిన సూర్య జగ్గారావు, బలిరెడ్డి సూరిబాబు,ఆకుల వెంకటేష్, శెన్నంశెట్టి రామునాయుడు, ఆది గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ శాఖకు జాతీయ స్థాయిలో అవార్డులు వరించడం హర్షణీయం

### - జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర



**నర్సీపట్నం రూరల్ , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** జనసేన అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పంచాయతీరాజ్ శాఖకు జాతీయ స్థాయిలో అవార్డులు వరించడం హర్షించదగ్గ విషయమని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర అన్నారు. బుధవారం నర్సీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశమై మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ కు ఐదు జాతీయ పురస్కారాలు రాగా అందులో 2 విభాగాల్లో ప్రథమ స్థానం, 1 విభాగంలో ద్వితీయ స్థానం, మరో 2 విభాగాల్లో తృతీయ స్థానాలు వచ్చాయని చెప్పారు. అందులో ముఖ్యంగా అనకాపల్లి జిల్లా నాతవరం మండలం శృంగవరం పంచాయతీ గుడ్ గవర్నెన్స్ విభాగంలో ప్రథమ స్థానం దక్కించుకుందన్నారు. వివిధ విభాగాల్లో పంచాయతీరాజ్ శాఖ ప్రదర్శించిన అత్యుత్తమ పనితీరుకు గానూ ఈ గౌరవం దక్కిందని చెప్పారు. గ్రామాల్లో నూతన రహదారులు మౌలిక సదుపాయాలు కల్పించి గ్రామ స్వరాజ్యం స్థాపించారన్నారు. అడవి తల్లి బాట పేరిట గిరిజన గ్రామాల్లో పవన్ కళ్యాణ్ వెలుగులు నింపారని కొనియాడారు. గత వైసీపీ హయాంలో పంచాయతీరాజ్ శాఖ పడకేసిందని, నేడు పంచాయతీరాజ్ శాఖ కేంద్ర అవార్డులు గెలుచుకునే ఘన కీర్తిని సంపాదించిందని అన్నారు. గతంలో జాతీయ ర్యాంకింగ్స్ లో 24వ స్థానంలో ఉన్న పంచాయతీ రాజ్ శాఖ ఇప్పుడు అగ్రస్థానానికి చేరుకోవడం ఒక గొప్ప మలుపుగా పరిగణిం చవచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రణాళికబద్ధమైన అభివృద్ధి, నిధుల వినియోగం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చూపిన పారదర్శకత వల్లే ఈ స్థానం సాధ్యమైందన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ కు నియోజకవర్గ జనసైనికుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శులు అల్లాడ సురేష్, పంచాడ హరినాద్, గొలుగొండ, నాతవరం పార్టీ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, వెలగల వెంకటరమణ, నాయకులు రేగుబల్ల సాంబమూర్తి, సలాదుల ప్రసాద్ బాబు, దేవి, నమ్మి కొండలరావు, వాసం వెంకటేష్, బోయిన చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే జనవాణి కార్యక్రమం

### - జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర



**నాతవరం , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** సమస్యల పరిష్కారానికే జనవాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బిసి కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర అన్నారు. బుధవారం నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో జనవాణి కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భూఆక్రమణలు, విద్యుత్ తదితర వాటిపై మొత్తం 7 ఫిర్యాదులు అందాయి. ఇందులో ముఖ్యంగా గునుపూడి గ్రామానికి చెందిన గుడివాడ లక్ష్మీ తనకు మన్యపురట్లలో రిజిస్ట్రేషన్ అయిన భూమి ఉందని, దీన్ని కొందరు ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని వినతిపత్రం అందజేశారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ జనవాణిలో వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

వచ్చిన ప్రతీ వినతిని పరిశీలించి సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కరిస్తామని అన్నారు. జనసేన అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన వాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు వెలగల వెంకటరమణ, ఎస్సీ ఎల్ అధ్యక్షులు బొడ్డు సూరిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ ను తక్షణమే రద్దుచేయాలి : నామాల తిరుపతిరావు





**నెల్లిమర్ల , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని నెల్లిమర్ల జూట్ మిల్ కార్మిక సంఘం అధ్యక్షులు నామాల తిరుపతిరావు డిమాండ్ చేశారు. ఐఎఫ్ టియు ఆధ్వర్యంలో నెల్లిమర్ల జూట్ మిల్ వద్ద బుధవారం ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ఇదే రోజు 1929లో బ్రిటిష్ పాలనలో కార్మిక వ్యతిరేక వాణిజ్య బిల్లును నిరసిస్తూ భగత్ సింగ్, బటుకేశ్వర్ దత్తులు సెంట్రల్ అసెంబ్లీపై పొగబాంబు విసిరి భారత శ్రామిక ప్రజల పక్షాన తమ గళాన్ని విప్పారని గుర్తుచేశారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని నేడు కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్స్ ని రద్దు చేసేవరకూ కార్మికులు పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. నేటి పాలకులు బ్రిటీష్ పాలకుల దారిలోనే నడుస్తూ దేశ సంపద, శ్రామిక శక్తిని కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయడానికి నాలుగు లేబర్ కోడ్స్ ను అమలులోకి తీసుకొచ్చారని చెప్పారు. అవి కార్మిక వర్గ హక్కులను సంపూర్ణంగా కాలరాస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో ఇప్టూ జిల్లా ఉపాధ్యక్షులు కాళ్ల అప్పలసూరి, యూనియన్ ప్రధాన కార్యదర్శి మద్దిల అప్పలనాయుడు పాల్గొన్నారు.

# మీడియా సమాజానికి అద్దం లాంటిది : శ్రీనివాస్ పడల



**చింతపల్లి , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** సంఘం బలంగా ఉంటేనే జర్నలిస్టుల హక్కులు రక్షింప బడతాయిలి. ప్రెస్ క్లబ్‌లిసంఘం బలంగా ఉంటేనే జర్నలిస్టుల హక్కులు రక్షింప బడతాయి. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పడా శ్రీనివాసరావు. చింతపల్లి అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఏపీడబ్ల్యూజె ఫెడరేషన్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రెస్ క్లబ్ సభ్యులు, స్థానిక జర్నలిస్టులు హాజరై పలు కీలక అంశాలపై చర్చించారు. జర్నలిస్టుల ఐక్యత, వృత్తి పరిరక్షణ, మరియు సమాజానికి సేవ చేయడంలో మీడియా పాత్ర వంటి విషయాలు ప్రధానంగా ప్రస్తావనకు వచ్చాయి. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పడాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఏపీడబ్ల్యూజెఎఫ్ ఫెడరేషన్ యూనియన్‌ను బలోపేతం చేయడం అత్యంత అవసరమని అన్నారు. ప్రతి జర్నలిస్టు సంఘం అభివృద్ధికి తన వంతు పాత్ర పోషించాలని ఆయన సూచించారు. సంఘం బలంగా ఉంటేనే జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయని, వారి సమస్యలు సత్వర పరిష్కారం పొందుతాయని వివరించారు. అలాగే ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులు అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, అందరూ ఐక్యంగా ఉండి సంఘాన్ని మరింత బలపరచాలని పిలుపునిచ్చారు. మీడియా సమాజానికి అద్దం లాంటిదని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకురావడం జర్నలిస్టుల ముఖ్య బాధ్యత అని ఆయన తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం సాధించడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు. గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని, వాటిపై ప్రత్యేక కథనాలు రూపొందించాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న ఇతర జర్నలిస్టులు కూడా తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ, జర్నలిస్టుల సంక్షేమం, భద్రత, మరియు వృత్తి నైతిక విలువలను కాపాడుకోవడం అత్యంత అవసరమని అభిప్రాయపడ్డారు. సంఘం ద్వారా సభ్యులకు అవసరమైన సహాయం అందించేందుకు కృషి చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి షేక్ ఖాసీంవల్లి సోమరాజు. టి దాసు. బంగారయ్యశెట్టి సాగర్, శివ, నూనె రమేష్ , బాలరాజు తదితరులు పాల్గొన్నారు. అధ్యక్షులు పడా శ్రీనివాసరావులి.చింతపల్లి అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఏపీడబ్ల్యూజె ఫెడరేషన్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రెస్ క్లబ్ సభ్యులు, స్థానిక జర్నలిస్టులు హాజరై పలు కీలక అంశాలపై చర్చించారు. జర్నలిస్టుల ఐక్యత, వృత్తి పరిరక్షణ, మరియు సమాజానికి సేవ చేయడంలో మీడియా పాత్ర వంటి విషయాలు ప్రధానంగా ప్రస్తావనకు వచ్చాయి. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పడాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఏపీడబ్ల్యూజెఎఫ్ ఫెడరేషన్ యూనియన్‌ను బలోపేతం చేయడం అత్యంత అవసరమని అన్నారు. ప్రతి జర్నలిస్టు సంఘం అభివృద్ధికి తన వంతు పాత్ర పోషించాలని ఆయన సూచించారు. సంఘం బలంగా ఉంటేనే జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయని, వారి సమస్యలు సత్వర పరిష్కారం పొందుతాయని వివరించారు. అలాగే ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులు అనేక సవాళు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, అందరూ ఐక్యంగా ఉండి సంఘాన్ని మరింత బలపరచాలని పిలుపునిచ్చారు. మీడియా సమాజానికి అద్దం లాంటిదని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకురావడం జర్నలిస్టుల ముఖ్య బాధ్యత అని ఆయన తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం సాధించడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు. గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని, వాటిపై ప్రత్యేక కథనాలు రూపొందించాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న ఇతర జర్నలిస్టులు కూడా తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ, జర్నలిస్టుల సంక్షేమం, భద్రత, మరియు వృత్తి నైతిక విలువలను కాపాడుకోవడం అత్యంత అవసరమని అభిప్రాయపడ్డారు. సంఘం ద్వారా సభ్యులకు అవసరమైన సహాయం అందించేందుకు కృషి చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి షేక్ ఖాసీంవల్లి సోమరాజు. టి దాసు. బంగారయ్యశెట్టి సాగర్, శివ, నూనె రమేష్ , బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## జీడి మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలి



**నర్సీవట్నం రూరల్ , ఏప్రిల్ 08 (మనసులో మాట)** : జీడి మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని రెల్లి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రంశెట్టి పాపారావు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన విలేకరు లతో మాట్లాడుతూ, అకాల వర్షాలు, వడగళ్ల వర్షాలతో జీడి మామిడి పంటలు దెబ్బతిని జీడి మామిడి రైతులు నష్టపోయారన్నారు.

అత్యధికంగా తోటలను కౌలుకు తీసుకున్న రెల్లి కుల లీజు దారులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. జీడి మామిడి పూత సమయంలో పొగ మంచు కారణంగా పూత దశలో జీడి మామిడి ఫలసాయం దెబ్బతిని పంట చేతికందని పరిస్థితి ఏర్పడిందన్నారు. జీడిమామిడి తోటలకు పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాక రైతులు అప్పుల పాలవుతున్నారని , ప్రభుత్వం ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని, వ్యవసాయ అధికారుల తో పరిశీలన చేయించి రైతులను కౌలుదారులను అన్ని విధాలా ఆదుకోవాలని పాపారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## సచివాలయాల్లో అవినీతి కంపు

- ఇంటి పన్ను వేయాలంటే లంచాలు ఇవ్వాల్సిందే
- ఇవ్వకపోతే భారీగా మదింపు
- అడ్మిన్ సెక్రటరీలు, ఆరఐ లు దారి దోపిడీ





**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 08 :** నగరంలో అనేక సచివాలయాల్లో అవినీతి రాజ్యమేలుతోంది. ముఖ్యం గా అడ్మిన్ సెక్రటరీల అవినీతి అంతాఇంతా కాదు ఇదే విషయమై అనేక ఆరోపణలు వినిపి స్తున్నాయి. ఇంటి పన్ను వేయాలంటే సెక్రటరీ లకు, నగర పాలక సంస్థ రెవెన్యూ ఇన్ స్పెక్టర్లకు భారీ మొత్తంలో మామూళ్లు ఇవ్వాల్సిందే. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అంతంత మాత్రంగా అవినీతికి పాల్పడిన సెక్రటరీలు, ఆరఐలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విచ్చలవిడిగా అవినీతికి పాల్పడు తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్లాన్లు లేని భవనాలు, డీవియేషన్‌లో ఉన్న అపార్ట్మెంట్లు, గ్రూప్ హౌస్‌లు, వాణిజ్య భవనాలను టార్గెట్ చేస్తూ లంచాలు తీసుకుంటున్నారనే విమర్శలు న్నాయి. నిన్న మొన్నటి వరకు కొంతమంది పాలకవర్గ సభ్యుల గుప్పిట్లో అవినీతి, అక్రమాలకు పాల్పడిన సెక్రటరీలు, ఆరఐలు ఇప్పుడు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతు న్నారు. భారీ మొత్తంలో పెనాల్టీ , పన్ను పడుతుందని బెదిరించి మామూళ్లు వసూలు చేస్తున్నారని సమాచారం. మామూళ్లు తీసుకుని కూడా పన్నులను విపరీతంగా వేస్తున్నారనే విమర్శలు నగరమంతా వ్యాపించింది.ఏసీబీ, విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేయాలి: నగర పాలక సంస్థ పరిధిలో సచివాలయాలు, రెవెన్యూ విభాగం జరుగుతున్న లంచాల వ్యవహారాలపై ఏసీబీ, విజిలెన్స్ అధికారులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న అవినీతి కార్యకలాపాలపై ఏసీబీ అధికారులు తనిఖీలు చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఏదో ఒకరి పేరుతో పన్ను కట్టాలని వెళితే వారి భాగోతం కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుందని సలహా ఇస్తున్నారు. సామాన్యుడిలా వెళితేనే అక్కడ అవినీతి వలయం ఎలా ఉంటుందో తెలుస్తుందని చెబుతున్నారు. ప్రత్యేక అధికారి దృష్టి పెట్టాలి:వార్డు సచివాలయాల అడ్మిన్ సెక్రటరీలు, ఆరఐలు పాల్పడుతున్న అవినీతి, అవినీతి, అక్రమాలపై జిల్లా కలెక్టర్, నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారి డాక్టర్ ఎస్ రామ సుందర్ రెడ్డి దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. కొద్దిరోజుల క్రితం టౌన్ ప్లానింగ్ విభాగంలో జరిగిన మాదిరిగా రెవెన్యూ విభాగంలో కూడా ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని అనేమంది విజ్ఞప్తి చేస్తున్నారు.

## మాజీ ఎమ్మెల్యే జోగులును హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు



**ఎస్. రాయవరం , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** వైఎస్సార్సీపి అధిష్ఠానం ఆదేశాలు మేరకు విశాఖ ఆంధ్రజ్యోతికార్యాలయం ఎదుట నిరసన తెలిపేందుకు వెళ్తున్న మాజీశాసన సభ్యుడు కంబాల జోగులును ఆయన కార్యలయం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ఇటీవల ఆంధ్రజ్యోతి లో వైఎస్సార్సీపీ నేతలుకు వ్యతిరేకంగా వచ్చిన కథనాన్ని తప్పుబడుతూ ఆంధ్రజ్యోతి కార్యలయం ఎదుట బుధవారం నిరసనకు పిలుపునిచ్చారు. మండలం లోని అడ్డురోడ్డులోని పార్టీకార్యలయం నుండి తన అనుచరలుతో బయలు దేరిన మాజీ ఎమ్మెల్యే జోగులు, వైస్ ఎంపిపి అప్పన్న ను పోలీసులు అడ్డుకొని హౌస్ అరెస్టు చేసారు.

## ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం చేయాలి : ఎమ్మెల్యే సుందరపు



**ఎలమంచిలి టౌన్ , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** ఫిర్యాదుదారులకు సంబంధిత శాఖల అధికారులు స్పందించి సత్వర న్యాయం చేకూర్చలని శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం జడ్పీ గెస్ట్ హౌస్ ఎమ్మెల్యే చాంబర్లో నిర్వహించిన జనవాణి కార్యక్రమానికి నాలుగు మండలాల నుండి అధిక సంఖ్యలో జనాలు తమ ఫిర్యాదులును ఎమ్మెల్యే సుందరపు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు కూటమి నాయకులు బొద్దపు శ్రీను, ఊటకూటి రమేష్, కొటారి శ్రీను కర్రి జాన్సీ, సత్యనారాయణ వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన రిటైర్డ్ టీచర్ బాతా దిలీప్ కుమార్

- పార్వతీపురంలో పరాయి పాలన పోవాలి
- కాంగ్రెస్ పదవుల కోసం దరఖాస్తులు స్వీకరణ



**పార్వతీపురం , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** పార్వతీ పురం మండలం బందలుప్పి గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ బాతా దిలీప్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు, లీగల్ సెల్ కోఆర్డినేటర్ కోల కిరణ్ కుమార్, ఓబీసీ చైర్మన్ సిరిసిపల్లి శ్రీనివాస్, ఏవో గంట మోహన్ రావు, సాలూ రు కోఆర్డినేటర్ గేదెల రామకృష్ణ, కురుపాం ఇన్చార్జ్ అడ్డాకుల చిన్నా రావు తదితరులు పార్టీ కండువా వేసి బాతా దిలీప్ కుమార్ తో పాటు బంకురు ప్రకాష్ రావు తదితరులను పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో, పార్వతీపురంలో కాంగ్రెస్ పాలన అత్యవసరమన్నారు. ప్రస్తుతం ప్రజాకంతక పాలన సాగుతుందని ఆరోపించారు. నిత్యవసరాల ధరలు పెరుగుదల తో పాటు కర్షక, కార్మిక, ప్రజావ్యతిరేక పాలనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇటువంటి తరుణంలో తల్లిపాలన అందించే కాంగ్రెస్ పార్టీ పాలన అవసరం అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల మొదలుకొని సాధారణ ఎన్నికల వరకు కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. సేవా దృక్పథం, ఉన్నతమైన వ్యక్తిత్వం కలిగిన వారికి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానం పలుకుతుందన్నారు. ముఖ్యంగా రిటైర్డ్ ఎంప్లాయిస్ తో పాటు యువతను పార్టీలోకి చేర్చుకోవడం జరుగుతుందన్నారు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆసక్తి ఉన్న వారు కాంగ్రెస్ పార్టీ ఆహ్వానిస్తు ందన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన రిటైర్డ్ టీచర్ బాతా దిలీప్ కుమార్ మాట్లాడుతూ పార్వతీపురం లో పరాయి పాలన సాగుతోంది అన్నారు. పార్వతీపురానికి చెందిన సామాజిక, భౌగోళిక పరిస్థితులు తెలియని వ్యక్తులు పార్వతీపురాన్ని పాలిస్తున్నారని ఆరోపించారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వలస వ్యక్తులు పార్వతీపురాన్ని పాలిస్తుండడం బాధాకరమన్నారు. పార్వతీపురం పెద్దలు, సామాజిక కార్యకర్తలు, ముఖ్యులను గౌరవించే పద్ధతి తెలియని వ్యక్తులు పార్వతీపురాన్ని పాలించే దుస్థితి ఏర్పడింది అన్నారు. అందుకే మన ఊరుని మనం బాగు చేద్దామన్న సంకల్పం తో కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. పట్టణాభివృద్ధి కోసం, ప్రజాసేవ చేసేందుకు రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు. త్వరలో పార్వతీపురం లోని పెద్దలందరినీ కలిసి వారి ఆశీస్సులను తీసుకుంటామన్నారు. పార్టీ పదవులకు దరఖాస్తులు స్వీకరణ ఈ సందర్భంగా డిసిసి మాట్లాడుతూ ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు జిల్లా, మండల, గ్రామ స్థాయి పార్టీ పదవులకు జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి దరఖాస్తులను స్వీకరించిన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముంజేటి అప్పలనాయుడు, పాలక సంపత్ కుమార్, జీవన్, జయరామ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో చంద్రన్న బీమాని తిరిగి ప్రారంభించాలి : భీశెట్టి బాబ్జి




**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 08 :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో చంద్రన్న బీమా పథకాన్ని తిరిగి ప్రారంభించాలని ఏపీ లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు. రాజకీయ చరిత్రలోనే ప్రవేశపెట్టిన సంక్షేమ పథకంలో చంద్రన్న బీమా గొప్పదని 2017 నుండి 2019 వరకూ రాష్ట్రంలో సుమారు 5 లక్షల కుటుంబాలకు పైగా ప్రభుత్వం నుండి అత్యవసర ఆర్థిక సహాయం అందిందని 2017 అక్టోబరు 2 గాంధీ జయంతి సందర్భంగా ప్రారంభించిన ఈ పథకంలో వైట్ కార్డు హోల్డర్ కుటుంబాల్లో ఉన్న 18 నుండి 50 సంవత్సరాల వయస్సు ఉన్నవారు సాధారణంగా మరణిస్తే 2 లక్షలు, ప్రమాదంలో మరణిస్తే 5 లక్షలు, ప్రమాదంలో పాక్షిక అంగవైకల్యం చెందితే 2.50 లక్షలు,పూర్తి అంగవైకల్యం చెందితే 5 లక్షలు, 51 నుండి 60 సంవత్సరాల వయసు వారు సాధారణంగా మరణిస్తే 30 వేలు ప్రమాద బీమా,61 నుండి 70 సంవత్సరాల వయస్సు వారు సాధారణంగా మరణిస్తే ఏమి ఇవ్వనప్పటికి ప్రమాద బీమా సౌకర్యం కల్పించారని కుటుంబాల్లో ఎవరు చనిపోయినా వెంటనే మట్టి ఖర్చులు అందించేవారని గత ప్రభుత్వం ఈ పథకాన్ని అనేక తగ్గింపులతో ఆంక్షలతో యూనివర్సల్ సంపూ ఇన్సూరెన్స్ కంపెనీతో గొడవలు పరిష్కరించలేక పథకాన్ని పక్కన పడేసిందని, ప్రస్తుతం రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు చెందినవారు పాముకాటు తోగాని ప్రమాదంలోగాని పిడుగుపాటుతో గాని దురదృష్టవశాత్తు చనిపోతే మట్టిఖర్చులకు డబ్బులు లేక లక్షలాది కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసినా చంద్రన్న బీమా వంటి గొప్ప సహాయం పేదలకు మరేమీ ఉండదని వెంటనే పథకాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని భీశెట్టి కోరారు ఈ సమావేశంలో లోక్ సత్తా నాయకులు బొర్రా శ్రీను,బావిశెట్టి సతీష్,తుమ్మల కృష్ణారావు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో సత్తా చాటిన అనకాపల్లి పోలీస్ శాఖ కు చెందిన పావని కుమారి కి పతకాల పంట


- ఆల్ రౌండ్ ఛాంపియన్‌గా నిలిచిన ఆర్మ్ డ్ రిజర్వ్ మహిళా కానిస్టేబుల్ పావని కుమారి
- విశాఖ రేంజ్ ఐజీ గోపినాథ్ జట్టి, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అభినందన



**అనకాపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖకు చెందిన ఆర్మ్ డ్ రిజర్వ్ మహిళా కానిస్టేబుల్ లింగేటి పావని కుమారి క్రీడా రంగంలో అద్భుత ప్రదర్శనతో జిల్లా పోలీస్ ఖ్యాతిని జాతీయ స్థాయికి చేర్చారు. ఇటీవల నిర్వహించిన "జిల్లా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ – 2025" లో ఆమె అసాధారణ ప్రతిభ కనబరిచి, "మహిళల ఆల్ రౌండ్ ఇండివిడ్యువల్ ఛాంపియన్షిప్" కైవసం చేసుకున్నారు. ఈ క్రీడా పోటీల్లో పావని కుమారి వివిధ విభాగాల్లో తన బహుముఖ ప్రజ్ఞను చాటుతూ మొత్తం 7 పతకాలను సాధించారు. 100 మీటర్ల పరుగు పందెం, 200 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్, షార్ట్ పుట్, జావిలిన్ త్రో డిస్కస్ త్రో, షటిల్ బ్యాడ్మింటన్ లలో పావని కుమారి జాతీయ స్థాయిలో తన సత్తా చాటారు. ఆల్ ఇండియా జూనియర్ నేషనల్ 100 మీటర్ల విభాగంలో మరియు ట్రాయతలిన్ లో పతకాలు సాధించడమే కాకుండా 2018 లో ఆల్ ఇండియా యూనివర్సిటీస్ మరియు 2024 లో జరిగిన ప్రతిష్టాత్మక ఆల్ ఇండియా పోలీస్ మీట్ లో కూడా జిల్లా తరపున పాల్గొని తన ప్రతిభను నిరూపించుకున్నారు. విజయ కేతనం ఎగురవేసిన పావని కుమారిని విశాఖ రేంజ్ ఐజీ గోపీనాథ్ జట్టి, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ పావని కుమారి సాధించిన ఈ విజయం తోటి సిబ్బందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని రాష్ట్ర, జాతీయ పతకాలు సాధించి జిల్లా పోలీస్ శాఖకు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ వ్యవస్థకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆర్మ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణారావు, మన్మధరావు, రమణమూర్తి, సంజీవరావు,పోలీస్ సిబ్బంది పావని కుమారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బీజేపీ బలోపేతమే లక్ష్యంగా క్రియాశీల సభ్యులు పనిచేయాలి : అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్

- జిల్లా నలుమూలల నుంచి భారీగా హాజరైన నాయకులు



**అనకాపల్లి రూరల్ , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** బిజెపి బోలోపేతమే లక్ష్యంగా క్రియాశీల కార్యకర్తలు పనిచేయాలని రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, స్థానిక ఎంపీ సీఎం రమేష్ పిలుపు నిచ్చారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లాలో క్రియాశీల సభ్యులతో కీలక సమావేశం బుధవారం ఉదయం బైపాస్ సమీపంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ద్వారాపురెడ్డి పరమేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపీ సి.ఎం. రమేష్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి క్రియాశీల సభ్యుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. బూత్ స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని మరింత బలపరచాల్సిన అవసరం ఉందన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేసి, ప్రతి ఇంటికి పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లాలని సూచించారు. చివరి పేద వ్యక్తి వరకు కేంద్ర ప్రభుత్వ పథకాలను లబ్ది పొందేలా చూడాలన్నారు. రాబోయే పార్టీ కార్యక్రమాల్లో ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొని ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు ద్వారాపురెడ్డి పరమేశ్వర రావు మాట్లాడుతూ పార్టీ విస్తరణలో క్రమబద్ధమైన కార్యాచరణతో ముందుకు సాగాలని అన్నారు. సభ్యత్వ విస్తరణతో పాటు గ్రామ స్థాయిలో బాధ్యతలను స్పష్టంగా పంచుకుని సమన్వయంతో పనిచేస్తే పార్టీ మరింత బలపడుతుం దన్నారు. ప్రముఖ సంఘ సేవకులు, బిజెపి నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) మాట్లాడుతూ క్రియాశీల కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ఓటర్ల వివరాలు తెలుసు కోవడం, కొత్త సభ్యులను పార్టీలోకి చేర్చుకోవడం, పార్టీ విస్తరణకు కృషి చేయడం అలాగే గ్రామాలలో సమస్యలను గుర్తించి పార్టీ నాయకుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరిం చడం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో భాగంగా ఎన్నికల ఓటర్ల లిస్టులలో మృతి చెందినవారు, ఫేక్ ఓటరును గుర్తించడం వంటి అంశాలపై ఎస్ ఐ ఆర్(స్పె షల్ ఇన్టెన్సివ్ రివిజన్) సమావేశం కూడా ప్రత్యేకంగా నిర్వహించారు. సభ్యులు తమ పరిధిలో జరుగుతున్న సభ్యత్వ నమోదు ప్రక్రియ, పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై స్పందించారు. పలువురు నాయకులు, క్రియాశీల కార్యకర్తలు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రాష్ట్ర కార్యదర్శి సురేంద్రమోహన్, పుట్ట గంగయ్య తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలోజిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వరరావు, పొన్నగంటి అప్పారావు,బి రత్న భరత్, ఈర్లే శ్రీరామ్ మూర్తి, కొణతాల రాజాబాబు, మారిశెట్టి భాస్కరరావు, పొలమరశెట్టి నాగేశ్వరరావు, ఉడా రమేష్, వి నర్సింగ్ యాదవ్, ఓరుగంటి నాగమణి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

## రంగస్థల కళాకారుడు రేఖాన సుధాకర్ మృతి




**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 08 :** విజయనగరంలో నాటకరంగానికి లనేక విధాలుగా సేవ చేయడమే కాకుండా పలు కళాసంస్థలతో సంబంధబాంధ్వ్యాలతో నిత్యం అందరినీ కలుపుకకు వచ్చే రంగస్థల కళాకారులు రేఖాన సుధాకర్ ఆకస్మికంగా మృతిచెందారు. వారి కుమారుడు సినీ పరిశ్రమలో సంగీత దర్శకుడిగా ఇప్పుడిప్పుడే పరిచయం అవుతున్నారు. పలు కళాప్రదర్శనలు ఇచ్చి సంగీత పట్ల , కళారూపాల పై ఉన్న మక్కువతో వారి కటుంబం యావత్తు కళామతల్లి సేవలోనే ఉన్నారు. వారి మృతి పట్ల రంగస్థల కళాకారుల సంఘం, అలాగే ప్రముఖ కళాకారులు నంది అవార్డుగ్రహీత మురళీధర్, దవళ సర్వేశ్వరరావు, పలు సంగీత, నాటక సంస్థలు మిత్రులు, కళాకారులు తమ ప్రగాడ సంతాపాన్ని తెలిపాయి.

## సనాతన ధర్మం ప్రాముఖ్యతకి అందరూ కృషి చేయాలి

- కాశీ దత్త పీఠం స్వామీజీ సాధనానంద స్వామీజీ



**విజయనగరం టౌన్ , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** ప్రతి హిందువు సనాతన ధర్మం పాటిస్తూ, ప్రాముఖ్యతను అందరికీ తెలియజేసే విధంగా కృషి చేయాలని కాశీ మహా క్షేత్రం శ్రీ దత్త పీఠం దత్తాత్రేయ స్వామి ఉపాసకులు స్వామి సాధనానంద స్వామీజీ తెలిపారు. బుధవారం విజయనగరంలోని స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో దాసన్నపేట చిన్న ఆంజనేయ స్వామి వారి ఆలయ ప్రధాన అర్చకులు అల్లవెల్లి రామాచార్యులు, శారదా కుమారుడు సాయి సంపత్ చార్యులు ఉపనయన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మం లో ఉపనయన కార్యక్రమానికి చాలా విశిష్టత ఉందని, ఉపనయనం అనేది తల్లిదండ్రులు, గురువులు, సమాజం పట్ల బాధ్యతను పెంచేదని తెలిపారు. ఇలాంటి ఉపనయన కార్యక్రమం సనాతన ధర్మంలో తప్పక పాటించవలసిన అవసరం ఉందని తెలిపారు. యువత సనాతన ధర్మం పాటిస్తూ సన్మార్గముగా నడుచుకోవాలని, ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, సేవా భావం పెంపొందించుకోవాలని తెలిపారు. భారతదేశం సనాతన ధర్మానికి కేంద్ర బిందువుగా ఉందని కాబట్టి మనమంతా హిందువులుగా మన ఆచారాలు సంప్రదాయాలను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం అర్చకులు రామాచార్యులు మాట్లాడుతూ కాశి దత్తపీఠం నుండి సదానంద స్వామీజీ విజయనగరం రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఆయన విజయనగరం ప్రజలను ఆశీర్వదిచడం కోసం, తమ కుమారుడు ఉపనయనం కార్యక్రమం కోసం అంత దూరం నుండి రావడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో శారదా, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు..

## ఎస్. రాయవరం ఎస్ఐ కి బదిలీ



**ఎస్. రాయవరం ,ఏప్రిల్ 08 (మనసులో మాట) :** ఎస్. రాయవరం ఎస్ ఐగా విధులు నిర్వహిస్తున్న ఎ. విభీషణరావు ను బదిలీచేస్తూ పోలీసు అధికారులు ఆదేశాలు జారీ చేసారు.రెండేళ్ళ క్రిందట ఎస్. రాయవరం ఎస్ ఐ గానియమితులైన విభీషణరావు నుఅనకాపల్లి కి బదిలీ చేసారు. ఆయన స్థానంలో కోట ఉరట్ల ఎస్ ఐ రమేష్ బాబు ను నియమించారు.



# వ్యాపారవేత్తలుగా మహిళలు ఎదగాలి

- స్వయం ఉపాధితో మహిళల ఆర్థిక అభివృద్ధి చెందాలి
- టీడీపీ అరకు ఇంచార్జి విజయనగరం జోనల్ రీజనల్ చైర్మన్ డా" సియ్యారి దొన్ను దొర

**హుకుంపేట , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని, వ్యాపారవేత్తలుగా మారి సమాజంలో తమ ప్రత్యేక స్థానం ఏర్పరచుకోవాలని టీడీపీ అరకు ఇంచార్జి, విజయనగరం జోనల్ రీజనల్ చైర్మన్ డా.సియ్యారి దొన్ను దొర పేర్కొన్నారు. మండలంలోని మహిళా సమాఖ్య కార్యాలయం వెలుగు భవనంలో ట్రైకర్ రుణాల లబ్ధిదారులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి టీడీపీ మండల అధ్యక్షుడు శతక బొంజు బాబు అధ్యక్షత వహించారు. వెలుగు ఎపిఎం చెట్టి అప్పయమ్మ ఆధ్వర్యంలో నిర్వహించగా.కార్యక్రమం ప్రారంభంలో వెలుగు ఎపిఎం చెట్టి అప్పయమ్మ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ట్రైకర్ రుణాలను అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని ఆమె సూచించారు. అనంతరం ఎల్హెచ్డిపిఎం ప్రభాకర్ రావు మాట్లాడుతూ జీరో శాతం వడ్డీతో పాటు 50 శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేస్తున్నారని, మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి ఈ పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ఈ సందర్భంగా డా. సియ్యారి దొన్ను దొర మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాయని చెప్పారు. స్వయం ఉపాధి ద్వారా కుటుంబాలు బంగారు కుటుంబాలుగా మారుతాయని, మహిళలే ఆ మార్పుకు ప్రధాన శక్తిగా నిలుస్తారని అన్నారు. తమ ప్రభుత్వ కాలంలో హుకుంపేట మండలంలో 37 మందికి ట్రైకర్ రుణాలు మంజూరు చేశామని తెలిపారు. లబ్ధిదారులు తమ యూనిట్లను సమర్థంగా నిర్వహించిఆదాయం పెంచుకుని వ్యాపార వేత్తలుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, ఎంపీటీసీ కొమరమ్మ, ఉపాధ్యక్షులు, లక్కే నాగేశ్వరరావు మజ్జి,ప్రధాన కార్యదర్శి బొడ్డ శ్యామ్, సీనియర్ నాయకులు పాడి బాలన్న, తాడేపల్లి సర్పంచ్ సోమేలి లక్ష్మయ్య, అరకు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు ఎస్. సూర్యకాంతం. టి ఎన్ ఎస్ ఎఫ్ అరకు పార్లమెంట్ అధ్యక్షులు పట్టబోయిని శంకర్. సర్పంచ్ లక్ష్మయ్య,యూనిట్ ఇన్చార్జి కోర్రా నాగబాబు. గ్రామ కమిటీ అధ్యక్షులు దళాయి లక్ష్మణ్, నాయకులు నర్సింగ్,కోటి , వెలుగు సీసీలు, వివోఏలు, ట్రైకర్ లబ్ధిదారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ సభలో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనపై విస్తృత అవగాహన - శెట్టిపాలెంలో సౌర చైతన్యం వెల్లివిరిసింది

**మాకవరపాలెం , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యుత్ ఖర్చులను తగ్గించే దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనపై మాకవరపాలెం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో బుధవారం నిర్వహించిన గ్రామ సభ విశేషంగా నిలిచింది. గ్రామ మాజీ సర్పంచ్ అల్లు నాయుడు ఆధ్వర్యంలో, విద్యుత్ శాఖ సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఉదయం నుంచే సభ ప్రాంగణానికి ప్రజలు చేరుకోవడం ప్రారంభించారు. రైతులు, మహిళలు, యువత ఇలా అన్ని వర్గాల వారు ఆసక్తిగా పాల్గొని కార్యక్రమానికి ఉత్సాహాన్ని తీసుకొచ్చారు. అధికారులు సౌర విద్యుత్ ప్రాముఖ్యతను వివరిస్తూ, ఇళ్ల పైకప్పులపై సౌర విద్యుత్ ఫలకాలు ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ బిల్లులు తగ్గడమే కాకుండా, అదనపు విద్యుత్ను ప్రభుత్వ విద్యుత్ వ్యవస్థకు అందించి ఆదాయం పొందే అవకాశం ఉందని వివరించారు. ఒక గ్రామ మహిళ మాట్లాడుతూ "ఇంతవరకు సౌర విద్యుత్ గురించి వినే వాళ్లమే కానీ, ఇలా స్పష్టంగా వివరించడంతో మేము కూడా



ఏర్పాటు చేసుకోవాలని అనిపిస్తోంది" అని చెప్పింది. మరో యువకుడు "ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం ఉంటే తప్పకుండా వినియోగించుకుంటాం" అని తెలిపాడు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అల్లు నాయుడు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రతి కుటుంబం ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. "సూర్య శక్తి వినియోగం వల్ల ఖర్చులు తగ్గి, గ్రామం ఆర్థికంగా బలపడటమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడుతుంది" అని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఉన్నత విద్యుత్ ఇంజనీర్, సహాయ విభాగ ఇంజనీర్, సహాయ ఇంజనీర్లు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభ అనంతరం అధికారులు మరియు అల్లు నాయుడు గారిని గ్రామ ప్రజలు ఘనంగా సత్కరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా శెట్టిపాలెం గ్రామంలో సౌర విద్యుత్ వినియోగంపై చైతన్యం పెరిగి, మరింత మంది ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునే దిశగా ముందుకు రావాలని ఆశాభావం వ్యక్తమవుతోంది.

## ఉపాధి హామీ పనులు రెండు పూటలా చేస్తే వేతనం గిట్టుబాటు : డ్వామా పీడీఎస్.శారదా దేవి

**నెల్లిమర్ల , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** ఉపాధి పనులు విధిగా రెండు పూటలూ చేస్తే వేతనం గిట్టుబాటు అవుతుందని, డ్వామా పీడీ ఎస్. శారదా దేవి సూచించారు. మండలంలో కొత్తపేట లో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఆమె బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వేతనదారులు మేట్లతో మాట్లాడారు. ఉపాధి హామీ పనులు రెండు పూటలూ చేస్తే కూలి రూ .307 గిట్టుబాటు అవుతుంది అన్నారు. వేతనదారులు 125 పనిది



నాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పని ప్రదేశంలో టెంట్లు ఏర్పాటు, తాగునీరు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో సిద్ధంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఉదయం 6 గంటలు నుంచి 10 గంటలకు వరకు, మరల సాయంత్రం 4 గంటలు వరకూ పనిచేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఏపీఓ రామారావు పాల్గొన్నారు.

## ఏఎంఏఎల్ కళాశాలలో మలబార్ గోల్డ్ స్కాలర్షిప్పుల వితరణ

**అనకాపల్లి రూరల్ , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** అనకాపల్లి మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న స్థానిక ఏ ఎం ఏ ఎల్ కళాశాలలో మలబార్ గోల్డ్ అనకాపల్లి శాఖ వారు మెరిట్ స్కాలర్షిప్ల వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కళాశాల ఆవరణలో బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొణతాల లక్ష్మీనారాయణ పెదబాబు హాజరయ్యారు.ఈ కార్యక్రమంనకు తొమ్మిది మంది కళాశాల విద్యార్థినిలు ఎంపిక కాబడి, మొత్తం 64 వేల రూపాయల స్కాలర్షిప్లను పొందారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. జయ బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా కొణతాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మలబార్ గోల్డ్ వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా ఇటువంటి చక్కటి కార్యక్రమాలను నిర్వహించడం చాలా మంచిదని మలబార్ గోల్డ్ వారిని అభినందించారు. పూర్వ నుంచి అనకాపల్లి మర్చంట్స్ అసోసియేషన్ (వర్తక సంఘం) ఆధ్వర్యంలో 1945లోనే ఇటు



వంటి కార్యక్రమాలు మొదలుపెట్టి, ఎందరికో ఆదర్శంగా నిలిచిందన్నారు. విద్యార్థులను ప్రోత్సహించే ఆర్థిక సహాయ కార్యక్రమాలు నేటికీ కొనసాగించడం విశేషం అన్నారు. అలాగే వర్తక సంఘ ప్రెసిడెంట్ తమ్మన రఘుబాబు మాట్లాడుతూ ఇటువంటి సహాయ సహ కారములను విద్యార్థులు అందిపుచ్చుకునియు వారి ఉన్నత చదువులకు వినియోగించుకోవాలని కోరారు. కళాశాల ప్రెసిడెంట్ కృష్ణ పేరాజు మలబార్ గోల్డ్ అనకాపల్లి శాఖ వారికి ధన్యవాదాలు తెలియజేసి విద్యార్థులు ఇంకా చురుకుగా ఉండి ఎక్కువమంది స్కాలర్షిప్లను అందిపుచ్చుకునే విధముగా ఉండాలని పిలుపునిచ్చారు. చివరిగా మలబార్ గోల్డ్ అనకాపల్లి శాఖ స్టోర్ హెడ్ ముజామిల్ మాట్లాడుతూ మలబార్ సంస్థ 1993లో స్థాపించబడి మన దేశంలోనే కాకుండా ఇతర దేశాలలో కూడా అప్రతిహతంగా కొనసాగుతుందని, సేవా కార్యక్రమాల్లో భాగంగా పేదలకు భోజన సదుపాయం, విద్యార్థులకు స్కాలర్షిప్లు, చదువులు మానేసిన వారిని సేకరించి మైక్రో లెర్నింగ్ సెంటర్స్ ద్వారా విద్యను అందిస్తున్నట్లు తెలియజేశారు. 2026 - 27 విద్యా సంవత్సరంలో సుమారు 2 కోట్ల రూపాయల వరకు స్కాలర్షిప్ల కోసం ప్రకటించారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి. నిరంజన్ కుమార్, సూపర్ ఇంటెండెంట్ శ్రీమతి పి. అనురాధ, మలబార్ గోల్డ్ అనకాపల్లి శాఖ మేనేజర్ జి. నాయుడు, టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు, తల్లిదండ్రులు, మలబార్ గోల్డ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ కార్యలయం ఎదుట మిడ్డే మీల్స్ కార్మికులు నిరసన

**ఎస్. రాయవరం , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** స్మార్ట్ కిచెన్ రద్దు చేయాలని, మధ్యహ్నభోజన పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్. రాయవరం మండల విద్యాశాఖ అధి కారి కార్యలయం ఎదుట బుధవారం మిడ్డేమీల్స్ కార్మికులుధర్నా నిర్వహిం చారు. మిడ్డేమీల్స్ ను ఇస్కాన్ అక్షయపాత్రకు అప్పగించాలని కూటమి ప్రభుత్వం యోచిస్తుందని ఎపి వ్యవసాయ



కార్మికసంఘం అధ్యక్షుడు ఎం సత్యనారాయణ అన్నారు. కష్ట, నష్టాలును ఒర్చుకొని ఇప్పటివరకు మీడ్డేమీల్స్ ను కొనసాగిస్తున్న కార్మికులును తొలగిస్తే చూస్తూఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరహాలమ్మ, అప్పయ్యమ్మ, రాము, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా ఉన్న వాహనాలను వేలం వేయండి

అక్రమ ధృవపత్రాలపై చర్యలు తీసుకోండి : సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి నాడిశెట్టి శాంతారావు హితవు

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 08 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖల్లో మరియు ప్రభుత్వ రంగ సంస్థల్లో జిల్లా రెవిన్యూ ఉన్నత అధికారులు స్వయంగా పర్యవేక్షిస్తే నిరుపయోగంగా పడి ఉన్న వేలాది వాహనాలు దర్శనమిస్తాయని..ఈ పాడైన వాహనాలు కొంత మేరకు భూమిలో కలసి తుప్పు పట్టి అటు...వేలానికి పనికిరాక ఇటు స్క్రాప్కు పనికిరాక నిరుపయోగంగా మట్టిలో కలిసిపోతున్నాయని ఎస్పీ(ఐ) రాష్ట్ర కార్యదర్శి నాడిశెట్టి శాంతారావు ఆరోపించారు. ఏపీ ప్రభుత్వానికి కాని ప్రభుత్వ శాఖల అధికారులకు కానీ చీమ కుట్టినట్లు కూడా లేదని, అదే వారి స్వంత వాహనాలపై అలానే విడిచి పెడతారా ఆయన ప్రశ్నిస్తూ కూటమి ప్రభుత్వంపై అసహనాన్ని వ్యక్తం చేశారు. ఇదే ప్రభుత్వం ఒకానొక సందర్భంలో చెత్త నుండి సంపద సృష్టిస్తామం టూనే ప్రచారాలతో ఊదరగొట్టించారు. అటువంటిది ఇటువంటి ఆలోచనలు ఎందుకురావు? అసలు పై విషయాల్లో కూటమి ప్రభుత్వం ఎందుకు స్పందించదో అర్థం కాదంటు సోషలిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ స్టేట్ సెక్రటరీ బృహత్తర విషయాన్ని ఏపీ సీఎంకు లేఖలో సూచించారు. విజయ నగరం జిల్లాలోని జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీ లబ్ధిదారులకు ఎందుకు పనికి రాని పంచాయతీ కార్యాలయానికి చెత్తను శుభ్రం చేసేందుకు చెత్తబళ్ళు



కట్టబెట్టి ఒక్క రోజు వేషం కోసం అన్నట్టు ఆర్భాటం చేశారని, పనిచేయని ఈ చెత్త వాహనాలు వలన వారి కుటుంబ జీవనానికి ఉపయోగపడలేదు సరికదా, పంచాయతీ కార్యాలయానికి కూడా పనికిరానందున ఈ వాహనాలను జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ( డి.ఆర్.డి. ఏ.సంక్షేమ భవన్లో ) అనేక వాహనాలు ఉండవని..ఇప్పుడు 6 వాహనాలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. వీటిని చూసే దక్షత లేదు.

**ఆమె విధులు ఏమిటో అర్థం కావు:**

కార్యాలయంలో పనిచేస్తున్న ఎస్సీ కార్పొరేషన్ పరిపాలన అధికారిణి రాధా కుమారికి కార్యాలయపు బాధ్యత అంతంత మాత్రమే..రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు నేటివరకు వారికి రావలసిన" గ్రాట్యుటీ మరియు లీవ్ సేలరీస్ " గత రెండేళ్లుగా మంజూరు కాలేదన్నారు. రిటైర్మెంట్ ఉద్యోగులు హైదరాబాద్ నుండి , కర్నూలు నుండి, దూర జిల్లాల నుండి ఈఓ , ఏఈఓ ఆఫీసర్స్ కేడర్లతో పాటు సీనియర్ సహాయకులు, జూనియర్ సహాయకులు తదితర రిటైర్మెంట్ ఉద్యోగులు ఎస్సీ కార్పొరేషన్ చుట్టు తిరగటం సిగ్గు చేటు అని అసహనాన్ని వ్యక్తం చేశారు. ఎస్సీ కార్పొరేషన్ నందు డబుల్ పీజీ చదివి, డిపార్ట్మెంట్ టెస్ట్ లు అక్కౌంట్ టెస్ట్ 1, 2 , ఈఓ ( ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్) టెస్ట్ లు పాసైన వారికి ప్రమోషన్లు ఇవ్వకుండా అటువంటి ఉద్యోగులకి ప్రమోషన్స్కు అవకాశం లేకుండా చేయడానికి పాత జీఓలను కోడ్ చేస్తూ వారి జీవితాలను నాశనం చేస్తున్నారని ఆయన దుయ్యబెట్టారు.

**దొంగ ధృవపత్రాలతో కొలువులు:**

ఎస్సీ కార్పొరేషన్ ఎస్టాబ్లిష్ మెంట్ క్లర్క్ సంగంరెడ్డి సత్యనారాయణ అను పేరు గల ఉద్యోగి..నేడు 10వ తరగతి మరియు దొంగ సర్టిఫికెట్లతో జిల్లా పరిషత్ స్కూల్ సర్టిఫికెట్లుతో పుట్టిన తేదీల వివరాలను పోల్చి చూస్తే మెట్రిక్యులేషన్, ఇంటర్మీడియట్ బోర్డు సర్టిఫికెట్లు ఈజీగా అర్థమవుతుంది. ఈ విషయం పట్ల ఎస్సీ కార్పొరేషన్ ఈఓ,రాధా కుమారికి పైన మరియు ఎస్టాబ్లిష్మెంట్ క్లర్క్ సంగంరెడ్డి సత్యనారాయణలపై జిల్లా కలెక్టర్ ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయాన్ని ఒకమారు సందర్శించి పదోన్న తులు పొందిన ఉద్యోగుల సర్టిఫికెట్లు క్షుణ్ణంగా పరిశీలించి తగు చర్య తీసుకోవాలని ఆయన కోరారు.

## క్యూబా సహాయనిది కై అనకాపల్లి లో విరాళాలు సేకరణ



**అనకాపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** అమెరికా సామ్రాజ్యవాద నిర్బంధం లో తీవ్ర సంక్షోభం ఎదురుకుంటున్న క్యూబా ను ఆదుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో బుధ వారం అనకాపల్లి లో సహాయ నిధిని సేకరిం చారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.వి శ్రీనివాస రావు, ఉపాధ్యక్షులు గంటా శ్రీరామ్ ల నేతృత్వం లో ఈ నిధి సేకరణ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్య వాదం ప్రపంచం పై పెత్తనం చేయటంతో పాటు ఇరాన్పై యుద్ధం చేస్తూ ప్రపంచంలో అనేక దేశాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిందన్నారు. ఇరాన్ తర్వాత క్యూబా దేశం పని పడతానని బెదిరింపులకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులు చేస్తున్నాడన్నారు. తీవ్ర ఆర్థిక దిగ్బంధనంలో ఉన్న క్యూబా లో పసి పిల్లలకు పాలపొడి దొరకటం లేదని, విద్యుత్ లేక అంధకారంలో మగ్గుతున్నారని, పెట్రోలు డీజిల్ అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అటువంటి సోషలిస్టు దేశానికి అందరు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి సత్యనారాయణ, కాళ్ళ తేలయ్యబాబు, ఏసు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై జరిగిన దాడి ప్రజాస్వామ్యంలోహేయమైన చర్య

**ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఆగ్రహం**



**శృంగవరపుకోట, ఏప్రిల్ 08 (మనసులో మాట) :** శృంగవరపు కోట నియోజక వర్గంలోని లక్కవరపు కోట పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ శ్రేణులు జరిపిన దాడి ప్రజాస్వామ్యంలో ఒక హేయమైన చర్య అని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు ఎంతమాత్రం చోటులేదని, వార్తా కథనాలపై అభ్యంతరాలు ఉంటే చర్చించాలే తప్ప ఇలా దాడులకు తెగబడటం పత్రికా స్వేచ్ఛను హరించడమేనని ఆమె మండిపడ్డారు. సొంతంగా ఒక మీడియా సంస్థ నడుపుతున్న జగన్ మోహన్ రెడ్డి సాటి మీడియా సంస్థపై దాడులను ప్రోత్సహించడం అత్యంత దురదృష్టకరమని, గతంలో వేధింపులకు పాల్పడిన వైసీపీ నైజం నేటికీ మారకపోవడం విచారకరమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారి పరిపాలన బిల్డింగ్ కూల్చివేయడం తోనే ప్రారంభమైందని వారికి కూల్చివేయడం తప్ప నిర్మించడం చేతకాదని సంపదను నాశనం చేయడం తప్ప సృష్టించడం తెలియదని, రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించడం తప్ప అభివృద్ధి పథంలో ముందుకు నడపడం వారికి చేతకాదని ఆమె వ్యాఖ్యానించారు.. రాజధాని అమరావతి విషయంలో మొదటి నుంచి జగన్ విషం చిమ్ముతున్నారని, మూడుసార్లు మాట మార్చిన ఆయన వైఖరిని వైసీపీ శ్రేణులే ముందుగా నిలదీయాలని లలితకుమారి డిమాండ్ చేశారు. సాక్షి మీడియాలో కూటమి నేతలపై దారుణమైన కథనాలు వస్తున్నా, కనీసం తమ ఖండనలు కూడా వేయడం లేదని ఆమె గుర్తుచేశారు. ప్రతిపక్ష నేత వైఖరిని ప్రశ్నిస్తే దాడులకు పాల్పడటం సరికాదని, ఇప్పటికైనా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు జగన్ తమద్వేషపూరిత పంథాను వీడక పోతే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని తమ కూటమి చూస్తూ ఊరుకోదని, ఇకనైనా జగన్మోహన్ రెడ్డి తన వైఖరి మార్చుకొని, ప్రభుత్వానికి,రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ఆమె హితవు పలికారు.

## నీటి భద్రత, సాగునీటి సంఘాల బాధ్యతపై అవగాహన సదస్సు

- సదస్సులో మాట్లాడుతున్న ఎంపీడీవో ఉషారాణి



**మునగపాక , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** మునగపాక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత అనే అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అనకాపల్లి ఆవకాలవ చైర్మన్ ఆడారి ఆనంద సన్యాసినాయుడు, కృష్ణంరాజు కాలువ సాగునీటి సంఘం అధ్యక్షులు పెంటకోట రాము సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో ఉషారాణి మాట్లాడుతూ రాబోయే వంద రోజుల్లో కార్యాచరణ ప్రణాళిక పై సుదీర్ఘంగా చర్చించారు. సాగునీటి వనరుల సంరక్షణ, సాగునీటి కాలువలు పూడికతీత మరియు ఆయ కొట్టు రైతులకు నీటి సరఫరా క్రమబద్ధీకరణ సంగాల బాధ్యతను వివరించారు. కాలువల ద్వారా నేడు వృధాగా పోకుండా భూగర్భ జలాలు పెంపొందే విధంగా అనేక కార్యక్రమాల రూపకల్పన చేయడం జరుగుతుందని, జల సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ ఇంద్రసేనారెడ్డి, ఆర్ డబ్ల్యు సి మానన, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో శివ మండలంలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిచెన్ ప్రతిపాదన వెనక్కి తీసుకోవాలి

- సిఐటియు మండల కమిటీ సభ్యులు ఎస్ కాశీ విశ్వనాథం డిమాండ్ చేశారు



**మునగపాక , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** బుధవారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద మధ్యాహ్నం భోజన కార్మికులు జరిపిన ఆందోళన కార్యక్రమంలో కాశీ విశ్వనాథం మాట్లాడుతూ మధ్యాహ్న భోజన నిర్వాహక పథకం గత 25 సంవత్సరాల గా కార్మికులు దిగ్విజయంగా నిర్వహిస్తున్నారు అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల పోరాటాల కారణంగా 10 సంవత్సరాలుగా రూ. 3 వేల వేతనం అమలు చేయడం జరిగిందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచలేదు సరి కదా చాలీచాలని వేతనంతో కార్మికులు నెట్టుకు వస్తున్నారన్నారు. పథకం ప్రారంభం నుండి 15 సంవత్సరాల పాటు వేతనం ఆశించకుండా బడి పిల్లలకు తాజాగా వంటలు వండి పెడుతున్నారన్నారు. ప్రభుత్వం ముందుకు వచ్చి బడి పిల్లలకు నాణ్యమైన మెనూ ఇస్తే కార్మికులు వండి పెట్టడానికి ఉత్సాహం చూపుతున్నారు అన్నారు. మరియు మధ్యాహ్నం భోజనం పథకం వల్ల డ్రాప్ అవుట్ తగ్గి పిల్లల సంఖ్య పెరిగిందని కేంద్ర ప్రభుత్వ నివేదికలే చెబుతున్నాయని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలలో పిల్లల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న భోజన కార్మికులను స్మార్ట్ కిచెన్ ల ప్రతిపాదన రోడ్డున పడేసేందుకే అని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్మార్ట్ కిచెన్ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని, రూ. 10 వేలు అమలు చేయాలని, వంట కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, వంట గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆడారి నాగమణి ,ఎం శ్రీ లక్ష్మి, కే నారాయణమ్మ, వేగి భవాని, ఏ కుమారి, జి సత్యవతి, కే వరలక్ష్మి, తులసి, పద్మ, పూర్ణ, ఆదిలక్ష్మి, జి సత్యవతి, కే నూకలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిచెన్ రద్దు చేసి, మధ్యాహ్న భోజన పథకాన్ని బలోపేతం చేయాలి

- అనకాపల్లి ఎంఈఓ ఆఫీస్ ఎదుట మధ్యాహ్న భోజనం పథకం వర్కర్ల ఆందోళన




**అనకాపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** స్మార్ట్ కిచెన్ రద్దు చేసి,మధ్యాహ్న భోజన పథకాన్ని బలోపేతం చేయాలని మధ్యాహ్న భోజనం పథకం వర్కర్లు అనకాపల్లి ఎంఈఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళన కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు పి. ఎన్ వి పరమేశ్వరరావు,గంటా శ్రీరామ్ బత్తిన అప్పారావు తదితరులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా పీ.ఎన్.వి పరమేశ్వరరావు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా మధ్యాహ్నం భోజన పథకాన్ని ఎటువంటి లాభాపేక్ష లేకుండా పేద పిల్లలకు వండి పెడుతున్నా మన్నారు. ఈ పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్మార్ట్ కిచెన్ పేరుతో ప్రైవేటు కంపెనీలకు ఇవ్వడాన్ని సిఐటీయు వ్యతిరేకిస్తుం దన్నారు. తక్షణమే ఇటువంటి నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గంటా శ్రీరామ్ మాట్లాడుతూ స్మార్ట్ కిచెన్ల ను ఏర్పాటు చేయాలనే ఆలోచన విరమించుకోవాలన్నారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా ఒక్కొక్క విద్యార్థికి 20 రూపాయలు మెనూ చార్జీలు ఇవ్వాలని, ఈ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం కనీసం 10,000 రూపాయలు వేతనం ఇవ్వాలన్నారు. ప్రతి నెల 3 వ తేదీ లోపు బిల్లులు, జీతాలు చెల్లించాలి , ప్రమాధ భీమా సౌకర్యం కల్పించాలని, కిచెన్ షెడ్లు లేనటువంటి పాఠశాలలో కిచెన్ షెడ్లు ఏర్పాటుచేయాలని, స్మార్ట్ కిచెన్ రద్దు చేసి, మధ్యాహ్న భోజన పథకాన్ని బలోపేతం చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం సిఐటియు కార్మికులు, కార్మికుల యూనియన్ మండల కార్యదర్శి మడక సూర్యలక్ష్మి , ఎం. పెంటమ్మ, ఎస్ లక్ష్మి, భీమవరం సత్య, కరణం సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**జియ్యమ్మవలన , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** పార్వతీపురం మన్యం జిల్లా, గుమ్మ లక్ష్మీపురం మండలం రేగిడి గ్రామంలో బుధవారం నాడు శ్రీ అంభయజనేయ స్వామి వారి ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పూర్ణాహుతి, అభిషేకం తదితర కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ఆనంద దాయకమని, ప్రజల్లో ఐక్యత, భక్తి భావాలను పెంపొందించడంలో దేవాలయాల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, అరకు పార్లమెంట్ సహాయ కార్యదర్శి తాడంగి రామారావు, నిమ్మక సింహాచలం, తాడంగి లక్ష్మణరావు, కృష్ణరావు, సీతారాం, పురుషోత్తం, రమేష్, శంకర్రావు, చిన్నికృష్ణ, మురళి, రంజిత్, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మెనూ పాటించకపోతే చర్యలు తప్పవు




**జియ్యమ్మవలన , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** పార్వతీపురం మన్యం జిల్లా, గుమ్మలక్ష్మీపురం మండలం రేగిడి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలను బుధవారం నాడు ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, పరిసరాలను పరిశీలించిన ఎమ్మెల్యే విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను తెలుసుకున్నారు. అలాగే మెనూ ప్రకారం పౌష్టికాహారం అందుతున్నదా లేదా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం అందించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. పాఠశాలల నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## అక్రమణకు గురైన స్థలాన్ని అప్పగించండి

- టిడిపి ఇన్చార్జిని సీయ్యారి దొన్ను దొర ను కోరిన వెలుగు సిబ్బంది
- అధికారులు చుట్టు తిరిగిన మా సమస్య పరిష్కార మార్గం చూపట్లేదు వెలుగు సిబ్బంది
- అక్రమనకు గురైన స్థలాన్ని పరిశీలిస్తున్న టిడిపి అరుకు చార్జి సియ్యారి దొన్నుదొర



**హుకుంపేట , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** మండలంలోని వెలుగు కార్యాలయం స్థలం ఆక్రమణకు గురైందని, ఆ స్థలాన్ని తిరిగి తమకు అప్పగించాలని వెలుగు సిబ్బంది టీడీపీ అరకు ఇన్చార్జి, విజయనగరం జోనల్ రీజనల్ చైర్మన్ డా. సియ్యారి దొన్ను దొరను గురువారం కోరారు. స్థానిక ఏపీఎం చెట్టి అప్పయ్యమ్మతో కలిసి సిబ్బంది మర్యాదపూర్వకంగా మెమోరాండం సమర్పించి సమస్యను వివరించారు. అనంతరం ఆక్రమిత స్థలాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వెలుగు సిబ్బంది మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా కార్యాలయానికి చెందిన స్థలం ఆక్రమణకు గురైందని తెలిపారు. ప్రజా సంఘాల సహకారంతో పోరాటం చేసి మా స్థలాన్ని స్వాధీనం చేసుకున్నప్పటికీ, సిబ్బంది లేని సమయంలో గిరిజనేతరురాలు బుడ్డిగా కొండమ్మ మళ్లీ ఆ స్థలాన్ని ఆక్రమించిందని వాపోయారు. సమస్య పరిష్కారం కోసం పలుమార్లు సంబంధిత అధికారులను సంప్రదించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములే ఇలా ఆక్రమణకు గురవుతున్న పరిస్థితిలో సామాన్య ప్రజల భూముల పరిస్థితి ఏంటని వారు ప్రశ్నించారు. తక్షణమే ఆక్రమణను తొలగించి వెలుగు కార్యాలయానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయంపై స్పందించిన డా. సియ్యారి దొన్ను దొర ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమిం చడం సరైంది కాదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజనేతరులు ప్రభుత్వ స్థలాలను ఎలా ఆక్రమిస్తు న్నారని ప్రశ్నించారు. ఈ సమస్యపై రెవెన్యూ అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. అవసరమైతే ఉన్నతాధికారుల దృష్టికికూడా తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్య క్రమం లో వెలుగు సీసీలు,వివోఏలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సర్వే చిక్కులు, రెవెన్యూ లెక్కలు..రైతుల కంట కన్నీళ్లు

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 08 :** వారు ఎవరిదగ్గర చదరువుకున్నారో తెలీదుకానీ, ఒక్క లెక్క కూడా సరిగ్గా చెప్పలేరు. దేనికీ పారదర్శకత ఉండదు. ఒక రైతు భూమి ఖాతాకు..మరొకట పేరు ఉంటుంది. ఏది పోరంబోకు భూమి, ఏది చెరువు ? ఏది 'డి'పట్టా.. ఏది చిట్టా? ఇవేం చూడకుండా కనీసం వారి రికార్డులు కూడా వారు పరిశీలించకుండా విశాఖ రాయపూర్ హైవే కు సంబంధించి గ్రీన్ ఫీల్డ్ లెక్కలు ఎవరికి తోచిన విధంగా వారికి చెబుతుంటారు. ఇది జిల్లాలోని కొత్తవలస మండలం సంతపాలెం గ్రామంలో గత రెండేళ్ళుగా నలుగుతున్న వ్యవహారం. రైతులు అడిగిన సమాచారం లాండ్ ఎక్విజేషన్ కార్యాలయం నుండి వచ్చినా..వాటిలో రైతు పేర్లుకు బదులు ఎవరివో ఉంటాయి. సాగు చేస్తున్న రైతు భూమిలో ఉన్నా ఆ హక్కు వారికి ఉండదు. ఎవరి నష్టపరిహారం ఇచ్చారో..ఏది జిరాయితీ భూము చెప్పలేరు. ఇంత తతంగం జరుగుతున్నా ఇప్పటికీ రెవిన్యూ శాఖ మీనమేషాలు లెక్కపెడుతూనే ఉంది. వివరాలను పరిశీలిస్తే...దెందేటి సముద్రుడు అనే ఆసామికి సర్వే నెంబర్ 2-1 విస్లీర్ణంలో 5ఎకరాల 14 సెంట్లు డి పట్టా చేశారు. వాటి ఆధారాలు గతంలో జరిగిన అగ్ని ప్రమాదంలో కాలిపోయాయి. అయితే ఆ రైతు అనుభవంలోనే జీడి, మామిడి మొక్కలు ఉన్నాయనిఅందరకూ తెలుసు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి ఆ భూమి సేకరించారు. మరి నష్ట పరిహారం ఇవ్వాలిగా... 2-1బి, 2-2బి విస్తీర్ణ 5ఎకరాల .2 సెంట్లుగా చూపెట్టారు. అంతేకాకుండా మధ్యలో రీ సర్వేలు పేరిట వచ్చి రైతుదగ్గర ఉన్న పత్రాలు మాత్రమే చూసి కనీసం ఒక్క రికార్డు తేవకుండా భూసేకరణ చేయడం రెవిన్యూ అధికారులకే చెల్లింది. 2లో విస్తీర్ణం 48. 52 సెంట్ల బూమి ఉందని అది గయాళి అని సబ్ డివిజన్లు జరగగా తేలిందని చెబుతున్నారు. 16 సబ్ డివిజన్లు



చేసి అవి నిషస్త్రదిత జాబితాలో చూపించారు. కనీసం ఎవరి పేరున ఉన్నది చెప్పలేదు. తీరా చూస్తే అక్కడ సబ్ డివిజన్ నమోదు కాలేదని రైతులు చెబుతున్నారు. ఎఫ.ఎం.బి రికార్డుల ఆధారంగానే అన్ని జరిగాయని...కలిపోయిన పత్రాలు లేవు కాబట్టి అగ్ని ప్రమాదం జరినట్టు రుజువులు కావాలని తిరిగి రెవిన్యూ శాక ప్రశ్నిస్తున్నాది. కనీసం వారి రికార్డుల్లో ఎంత ఉందో ఎవరిపేరుమీద విస్తీర్ణం ఎంతో చెప్పలేని విజ్ఞానం వారిది. ఇక 2-1ఏ, 2-1బి లో ఎన్ని ఎకరాలు ఉన్నాయి...అవి ఎవరివి అని సమాచార చట్టం ద్వారా కోరగా నీళ్ళునములుతున్నారు. నిజానికి రీ సర్వే అయ్యాక ఒకసారి 6.73 ఎకరాలు ఉన్న డి.కన్నయ్య అనే రైతు శివరామరాజు అనే వ్యక్తికి 3ఎకరాల 61 సెంట్లు భూమి అమ్మేడు. మిగతా భూమికైనా అంటే 3,12 ఎకరాలకు నష్ట పరిహారం ఇవ్వాలిగా? మిర్చా 26వ తేదీన ఈ ఏడాది సర్వే చేశారు. అదికూడా అధికారులు ఎవరూ లేరు. కేవలం విఆరఓ, సర్వేయర్, ఆరఐ రికార్డులు కూడా లేకుండా దానిని 'మమ " అన్పించారు. దందేటి దేముడు వారసులకు సంబంధించిన ఆభూమి 5.14 ఉంది. అందులో పేరు మారిపోయింది.రావి రవిరామరాజు పేరు కన్పిస్తుంది. దాంతో నష్ట పరిహారం దక్కలేదు. సర్వే నెంబరు 2లో 48ఎకరాల.52 సెంట్లు క్షేత్రపరిశీలనలో తేలిందని అయితే అది ప్రభుత్వ భూమి ఏడబ్ల్యుడి-గయాళిగా నమోదు అయిందని నిషేదిత జాబితాలో ఉందని వాటికి నష్టపరిహారం ఇవ్వమని తేల్చిచెప్పారు. ఈ విషయాలు రైతులు సమాచార చట్టం క్రింద కోరగా రెవిన్యూ ఇచ్చినది. నష్ట పరిహారం మంజూరు కోలములో మాత్రం వేగేసిన రావిరామరాజు పేరున ఉన్నా అది డి పట్టా కాబట్టి దానినికి నష్ట పరిహారం ఇవ్వలేమని తేల్చేశారు చివరికి తేలిన విషయం ఏమిటంలే రహదారులు, రోడ్డు నిర్మాణంలో ఎంత భూమి సేకరణ జరిగింది. ఎవరి భూమి జరిగింది. ఎవరికి నష్ట పరిహారం ఇచ్చారు. అనే విషయాల్లో స్పష్టత లేనందున రైతులు కార్యాలయాల చుట్టూ..రెవిన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఒక కొలిక్కి ఆ సమస్య రాకపోవడంతో అటు సాగుచేసు?తన్నా..ఫలితం దక్కటం లేదు. సాగు హక్కులేదు. పోయిన భూములకు నష్టపరిహారం లేకుండా కాకిలెక్కలు చూపెడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. వెంటనే ఉన్నతాధికారులతో రెవిన్యూ పక్కా రికార్డులతో వచ్చి..రైతుల సమక్షంలో సర్వే చేయించాలని డిమాండ్ చేస్తున్నారు.



## స్వర్గీయ ఇందల కుమార్ సాయి కి నివాళులర్పిస్తున్న టిడిపి సీనియర్ నేతలు



**మునగపాక , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఇందల రమణ కుమారుడు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఆయన దినకర్మ సందర్భంగా అనకాపల్లి మాజీ ఎంపీ పప్పుల చలపతిరావు, రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్, ఎలమంచిలి నియోజవర్గం టిడిపి ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్ల వరాహనరసింగరావు, మండల తెలుగుదేశం అధ్యక్షుడు మల్ల శేషు, రాష్ట్ర తెలుగుదేశం తెలుగు రైతు ఆర్గనైజింగ్ కార్యదర్శి దాడి ముసలి నాయుడు, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం, పాలివిని అప్పారావు పలువురు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఘనంగా నివాళులర్పించి ఇందల రమణను ఓదార్చరు. మంచి విద్యావేత్తగా వెతుకుతున్న సమయంలో నా కొడుకు అకాల మరణం చెందడం తట్టుకోలేకపోతున్నానని రమణ ఆవేదన వ్యక్తం చేశారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## సీఎం సహాయ నిధి పేద ప్రజలందరికీ పెన్నిధి

- ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్



**మునగపాక , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** ఎలమంచిలి, నియోజకవర్గంలో పట్టణములోని జిల్లా పరిషత్ ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నియోజకవర్గంలోని 4 మండలాలలోని సీఎంఆర్ కింద ఆర్థికంగా బలహీనమైన అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ప్రజలకు ఆర్థిక సహాయం అందించడానికి 1.09 కోట్ల రూపాయల చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రధానంగా ముఖ్యమంత్రి సహాయ నుండి పేద ప్రజలకు పెద్ద శస్త్ర చికిత్సలు, క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, కిడ్నీ మార్పిడి, తీవ్రమైన గాయాలు వంటి వైద్య చికిత్సల కోసం సహాయం అందించబడుతుందని అన్నారు కుటుంబ పోస్టర్లు మరణించడం లేదా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సహాయం అందుతుందని అన్నారు. పట్టణంలోని ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎలమంచిలి రాంబిల్లి ,మునగపాక, అచ్యుతాపురం, మండలాలలో ఇప్పటివరకు 15 విడతల్లో 323 దరఖాస్తులు రాగా 211 మంజూరయ్యాయని, 1.09 కోట్లు.రూపాయలు బాధితులకు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. 112 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపూజీ యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు మొల్లేటి వెంకట భోగేశ్వర రావు, జనసేన నేతలు పీ మూర్తి, కోయిలాడ లక్ష్మణరావు, డి రామచంద్రరావు, జీ త్రిమూర్తులు, ఆర్ అప్పలనాయుడు పాల్గొన్నారు

## పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ లో అర్జీలపై క్షేత్ర స్థాయిలో విచారణ చేసి సత్వరమే పరిష్కరించాలి

జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్

**అనకాపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** ప్రజా ఫిర్యాదుల పరిస్కార వేదిక (పి జి ఆర్ ఎస్) రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన అర్జీలపై క్షేత్ర స్థాయిలో విచారణ చేసి సత్వరమే పరిష్కరించాలని మరియు జిల్లాలో అన్ని గ్రామాలలో జరుగుతున్న 4వ విడత రీ -సర్వే పనులను క్షేత్రస్థాయి పరిశీలన చేసి నిర్ణీత కాలపరిమితుల్లో పూర్తి చెయ్యాలని. రెవెన్యూ సేవలలో సమయపాలన, పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలనను కట్టుదిట్టం చేయాలని జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్ ఆర్డీఓలు, తహసీల్దార్లు, మండల సర్వేయర్లను ఆదేశించారు. బుధవారం కలక్టరేట్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ రెవెన్యూ, సర్వే మరియు భూమి రికార్డుల శాఖల పై మండల, డివిజన్ ల వారిగా మరియు గ్రామ, వార్డు సచివాలయల సర్వీస్ లు, రెవెన్యూ క్లినిక్, పి జి ఆర్ ఎస్ లలో వచ్చిన అర్జీల పై సమీక్ష సమావేశాన్ని జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యన్నారాయణరావు, జిల్లా సర్వే మరియు భూమి రికార్డులు సహాయ సంచాలకులు గోపాల రాజా ల తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత అధికారులు ప్రతి రోజు క్షేత స్థాయిలో మానిటరింగ్ చేసి, రెవెన్యూ సేవలలో ఆలస్యం లేకుండా ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలన్నారు. జిల్లాలో వివాదరహిత భూ రికార్డులు, బాధ్యతాయుత రెవెన్యూ పరిపాలన కోసం అధికారులు మరింత చురుకుగా పనిచేయాలన్నారు. ఆన్లైన్ సేవలు, భూ వ్యాపింగ్, రికార్డులు అప్డేషన్, మ్యుటేషన్ దరఖాస్తులు వంటి సమస్యలపై కార్యాచరణ ప్రణాళిక తయారుచేసుకొని పరిష్కరించాలన్నారు. లోపాలు ఉన్న చోట వెంటనే సరిదిద్దాలని, నిర్ణీత సమయంలో నివేదికలు సమర్పించాలన్నారు. మండల స్థాయిలో తరుచూ క్షేత్ర స్థాయిలో పర్యటించి విచారణ చేయాలన్నారు. పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ లలో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే విచారణ చేయాలన్నారు. నీటి తీరువ పన్ను వసూలు కోసం ప్రతి మండల,గ్రామ స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## పట్టాదారు పాస్ పుస్తకాల్లో తప్పులుంటే సరి చేస్తాం



**నబ్బువరం , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** గత ప్రభుత్వ హయాంలో రైతుల కు హక్కు కల్పించాల్సిన పట్టాదారు పాసు పుస్తకాల స్థానము లో కూటమి ప్రభుత్వం జారీ చేస్తున్న పట్టాదారు పాసు పుస్తకాల్లో పొరపాట్లు ఉంటే రైతులు ఆందోళన చెందవద్దని, వాటిని తిరిగి సరి చేసి ఇస్తామని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు స్పష్టం చేశారు. సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బుధవారం స్థానిక తహసిల్దార్ డి. అరుణ్ చంద్ర ఏర్పాటు చేసిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పంచకర్ల పాల్గొని 1518 మంది రైతులకు మంజూరు చేసిన పట్టాదారు పాసు పుస్తకాల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల జారీ లో పాల్పడిన అవకతవకలను మార్చి సిఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు రాజముద్ర తో రైతులకు శాశ్వత హక్కు కలిగి ఉండేలా కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. తొలి విడత గా అందిస్తున్న ఈ పుస్తకాల్లో తప్పులుంటే రైతులు ఎంతమాత్రం రాజీ పడవద్దని, తహసిల్దార్ ను ఆశ్రయిస్తే అవి సరిచేసి కొత్త పుస్తకాలు ఇస్తారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలన్నీ నెరవేర్చటం తో పాటు అభివృద్ధి బి సంక్షేమంలో దూసుకుపోతోందన్నారు. రౌడీల మాదిరిగా మారిన రాజకీయ నాయకులు ప్రజాస్వామ్యంలో 4 వ స్త్ర పిల్లర్ గా ఉన్న మీడియా పై దౌర్జన్యాలను ఖండిస్తున్నామని, అంటూ ఆంధ్ర జ్యోతిబిఎ బీన్ కార్యాలయాలపై వైసీపీ దాడిని ఎమ్మెల్యే పంచకర్ల ఖండించారు. ఇది ఎంతమాత్రం మంచి సంప్రదాయం కాదని, ఇకనైనా ఆ పార్టీకి కనువిప్పు కలగక పోతే రాబోయే ఎన్నికల్లో ఉనికిని కోల్పోవటం ఖాయమని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ అరుణ్ చంద్ర అధ్యక్షత వహించారు. ఎం పి డి వో పద్మజ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆర్.వీరయ్య, జనసేన పార్టీ నేతలు సాలాపు వెంకటేశ్వరరావు ,కర్రి కనకరాజు, బలిరెడ్డి అప్పారావు, మిడతాడ మహాలక్ష్మి నాయుడు, రొంగల దేముడు,రోమాల చంద్ర శేఖర్, ఇందలి వెంకటరమణ, ఎంపిటిసి బైలుపూడి దేముడు, సింగంపల్లి శ్రీనివాస్ రావు, గొర్లి కృష్ణ చైతన్య, సీరం అప్పలరాజు, మామిడి శంకర రావు,గండి దేముడు,పల్ల తాతారావు, కర్రి నర్సింగ్ రావు,దొడ్డి ప్రకాష్,బంతి కోళ్ల పద్మ, గొర్లి కుమార్ స్వామి,పల్లి మంగ రాజు, టీ శేఖర్ కిల్లి వెంకట సత్య నారాయణ లు పాల్గొన్నారు.

## మహిళా వ్యాపారాభివృద్ధికి గుడ్డు కోర్టులు : ఎమ్మెల్యే సుందరపు



**ఎలమంచిలి టౌన్ , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** మహిళలు వ్యాపార అభివృద్ధిలో నిస్నాతులు కావాలని నెక్ మరియు ప్రభుత్వం వారు మహిళలచే పోషకాహార విలువలు గల గుడ్డు కోర్టులు మహిళలకు అందజేశారని స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ అన్నారు. బుధవారం నాడు మెప్మా కార్యాలయంలో మహిళా జీవనోపాధి కోసం ప్రభుత్వం వారు ఇచ్చిన గుడ్డు కోర్టులను ఎమ్మెల్యే విజయ్ కుమార్ ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ఒంటరి మహిళలకు, నిరుపేద మహిళల ఆర్థిక సోమవారం కోసం అనేక పథకాలు



అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారు అందజేసిన కంపోస్ట్ కిట్లను వెలుగు ఆర్పీలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాకూరి ప్రసాద్ రాజు, మెప్మా సి ఎం ఎం పద్మావతి, కూటమి నాయకులు బొద్దపు శ్రీను , ఊటకూటి రమేష్, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గోపీనాథ్, కటారి సాంబ, పిట్టా శ్రీను,కొటారు నరేష్ , పల్లా సత్యనారాయణ, వెలువ ఆర్ పి లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు జిల్లాను జోన్-1 లోనే ఉంచాలి

**- జోన్-2 నుండి తొలగించాలి - పాడేరు డివిజన్‌ను జోన్-1లో చేర్చాలి**
**- రాష్ట్ర ప్రభుత్వం తక్షణం క్యాబినెట్‌లో తీర్మానం చేసి కేంద్రానికి సమర్పించాలి**



**పాడేరు టౌన్ , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి, సి.పి.ఐ.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి. అప్పల నరస రాష్ట్ర ప్రభుత్వానికి కింది డిమాండ్లు చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఏర్పాటు తరువాత జోన్-1లో ఉన్న పాడేరు డివిజన్‌ను జోన్-2లోకి మార్చడం అత్యంత దారుణమైన నిర్ణయం, జిల్లా విభజనకు ముందు నుండి జోన్-1లో ఉన్న పాడేరు డివిజన్‌ను తరువాత జోన్-2లో చేర్చి కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడం ఆదివాసీ ప్రజల హక్కులకు ప్రతికూలం,ఇప్పటికే చాలా సార్లు రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా, కేంద్రం ఆదివాసీ ప్రాంతాల 5వ షెడ్యూల్ భూములను విభజించడం ద్వారా ప్రజా హక్కులు, చట్టాలను రక్షించే కీలకమైన సాంవిధానిక నిబంధనలను ఉల్లంఘించిందని అన్నారు. ఇది కేంద్ర ప్రభుత్వానికి తగిన చర్య కాదని అన్నారు. ఐదవ షెడ్యూల్ నుంచి ఆరో షెడ్యూల్ కి ఆదివాసి ప్రాంతాలను మార్చాలని ఇప్పటికే ఆదివాసి ఉద్యమ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయని,వాటిని పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అడ్డగోలుగా జోనల్ వ్యవస్థ పేరుతో ఆదివాసి ప్రాంతాల్లోఇతర ప్రాంతాల వారికి స్థానికత పేరుతో 95శాతం ఉద్యోగం కల్పించడం రాజ్యాంగ విరుద్ధం మని అన్నారు.ఐదవ షెడ్యూల్ స్ఫూర్తి దెబ్బతీస్తుంది ఇప్పటికే 1/70 చట్టాలు నిర్వీర్యం అవుతున్నాయని అన్నారు. టూరిజం పేరుతో బడా కార్పొరేట్ కంపెనీలంతా ఏజెన్సీ పై దృష్టి పెట్టి అడ్డగోలుగా ప్రభుత్వ భూములను ప్రజలు భూములను కొల్లగొడుతున్నారు. మరో పక్క ఉపాధి ఉద్యోగ అవకాశాలు స్థానిక ఆదివాసులు కోల్పోతున్నారు. ఆదివాసి ప్రాంతాల హక్కులు చట్టాలు పరిరక్షణ కోసం పాడేరు అల్లూరు జిల్లాను జోన్వన్లోనే కొనసాగించవలసిన అవసరం ఉందని అన్నారు. కూటమి ప్రభుత్వం 100% ఉద్యోగ ఉపాధ్యాయ రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పిన హామీ కూడా నేటి నెరవేర్చకపోవడం ఆదివాసి ప్రజల్లో మరి అంత నిరాశ, నిస్ప్రావకు దారితీస్తుందని అన్నారు. ప్రభుత్వాలు ఉన్న చట్టలు రక్షించలేక అమలు చేయలేక వాటిని బలహీనంపరిచే కుట్రలకు పూనుకోవడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగదని విమర్శించారు.

**సూచనలు.**

1. అల్లూరి సీతారామరాజు జిల్లాను జోన్-1లోనే ఉంచి, జోన్-2 నుండి తొలగించాలి. 2. పాడేరు డివిజన్‌ను జోన్-2లో చేర్చడం రద్దు చేసి, జోన్-1లోనే కొనసాగించాలి. 3. వచ్చే క్యాబినెట్ సమావేశంలోనే పాడేరు జిల్లాను జోన్-1లో ఉంచేలా తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వానికి వెంటనే సమర్పించాలి. 4. ఆదివాసీ ప్రాంతాల్లో 5వ షెడ్యూల్ హక్కులను కాపాడటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలి. ఈ అంశం ఆదివాసీ ప్రజల భూహక్కులు, సామాజిక-ఆర్థిక అభివృద్ధి మరియు సాంవిధానిక రక్షణకు సంబంధించినది కాబట్టి, రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి సానుకూల చర్యలు తీసుకోవాలని సి.పి.ఐ.ఎం పార్టీ డిమాండ్ చేస్తోందని తెలిపారు.

## మూగజీవుల మృత్యువాత పై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

- ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ



**పాడేరు రూరల్ , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** పాడేరు మండలంలోని గిరిజన ప్రాంతాల్లో మూగజీవాలు వరుసగా మృత్యువాత పడుతున్నప్పటికీ పశుసంవర్ధక శాఖ అధికారులు స్పందించకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నదని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ విమర్శించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేసి అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పెదబయలు మండలం బొంగరం పంచాయతీ వెుట్టలగుమ్మి గ్రామంలో బుటారు లక్ష్మయ్య, తాలే చిన్నయ్య, బుజ్జిబాబు, తాలే లక్ష్మీపతి వారికి చెందిన పశువులు అడవిలో మేతకు వెళ్లిన సమయంలో ఎనిమిది పశువులు అకస్మాత్తుగా నురగలు కక్కుతూ మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనకు గల కారణాలు ఏమిటో తెలుసుకోవడంలో కూడా పశుసంవర్ధక శాఖ అధికారులు ఆసక్తి చూపకపోవడం దురదృష్టకరమని అన్నారు. అదేవిధంగా కొద్ది రోజుల క్రితం పెదబయలు మండలం ఇంజరీ పంచాయతీ కొండ్రం గ్రామంలో గేమేలి ప్రసాద్, సంజీవరావు, అర్జున్, బాలన్నలకు చెందిన ఎనిమిది పశువులు పిడుగుపాటుకు మృతి చెందిన ఘటనలో కూడా అధికారులు గ్రామానికి వెళ్లి పరిస్థితులను పరిశీలించలేదని ఆయన విమర్శించారు. గిరిజన రైతులకు అవసరమైన అవగాహన కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పేర్కొన్నారు. పశువులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గిరిజన రైతులకు ఈ సంఘటనలు తీవ్ర ఆర్థిక నష్టాన్ని కలిగిస్తున్నాయని, దుక్కుటెద్దులు కోల్పోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే ప్రభావిత గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, పశువుల మరణాలకు గల కారణాలను గుర్తించాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన పశువుల యజమానులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించడంతో పాటు దుక్కుటెద్దులను అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం, ఉత్తేజం : జిల్లా కలెక్టర్



**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 08 :** వృత్తిపరమైన బాధ్యతలతో నిత్యం ఒత్తిడితో పనిచేసే ఉద్యోగులకు క్రీడలతో మానసిక ఉల్లాసం, ఉత్తేజం లభిస్తుందని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి పేర్కొన్నారు. జాతీయ సర్వే దినోత్సవం పురస్కరించుకుని పార్వతీపురం మండలం వెంకంపేట గ్రామంలో బుధవారం ఘనంగా క్రీడా పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై, క్రీడలను ప్రారంభించి, క్రికెట్ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. గ్రామంలో సీనియర్లు, జూనియర్లకు విడివిడిగా క్రికెట్ పోటీలతో పాటు అందరికీ పరుగు పందెం పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీనియర్ మరియు జూనియర్ విభాగాల్లో జరిగిన క్రికెట్ మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా సాగాయని, పరుగు పందెంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ఈ నెల 10వ తేదీన జరగనున్న జాతీయ సర్వే దినోత్సవం రోజున బహుమతులను అందజేయడం జరుగుతుందని అన్నారు. అలాగే ఉత్తమ ఉద్యోగులకు అవార్డుల అందజేత ఉంటుందని అన్నారు. క్రీడా స్ఫూర్తిని చాటిన ప్రతి ఒక్కరినీ కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా సర్వే మరియు భూరికార్డుల అధికారి ఎం.శ్రీనివాసరావు,స్థానిక రెవెన్యూ అధికారులు, సర్వే విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం పథకంప్రైవేట్ చేయొద్దని సిఐటియు డిమాండ్



**చీడికాడ , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** మండలంలో మధ్యాహ్నం భోజన పథకాన్ని స్మార్ట్ కిచెన్ లకు పేరుతో ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలు విరమించుకోవాలని మండల సిఐటియు కార్యదర్శి రొంగలి దేముడు నాయుడు కోరారు ఈ సందర్భంగా సిఐటయు ఆధ్వర్యంలో ఎంఈఓ కు మధ్యాహ్నం భోజనం పథకం నిర్వాహకులు బుధవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది అనంతరం సి ఐ టి యు మండల కార్యదర్శి ఆర్ దేముడు నాయుడు మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన పథకం కార్మికులు అతి తక్కువ గౌరీ వేతనంతో పేద పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలు కాలేజీల్లో గత 23 సంవత్సరాలుగా వండి పెడుతున్న మధ్యాహ్నం భోజనం పథకం కార్మికులను పొట్ట కొట్టి ప్రైవేట్ సంస్థలకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ మధ్యాహ్నం భోజనం పథకం కార్మికులు వచ్చి వారి యొక్క సమస్యల మీద మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ గారికి వినతి పత్రం ఇచ్చారు. ఈ మధ్యాహ్నం భోజనం పథకాన్ని కేంద్ర బిజెపి రాష్ట్ర కూటమి ప్రభుత్వాలు స్మార్ట్ కిచెన్ పేరుతో ఒకే చోట వండి స్కూలుకు పంపాలని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది ప్రభుత్వం ఇచ్చే మెనూ చార్జీలు చాలాకపోయినా సమయానికి బిల్లులు రాకపోయినా అప్పులు చేసి పిల్లలకి వండి పెట్టాలని వేడివేడిగా ఆహారం అందిస్తున్నారు సంవత్సరాల తరబడి జీతాలు పెరగలేదు అయినా మధ్యాహ్నం భోజనం పథకాన్ని నిర్వహిస్తున్నారు కేంద్రం బిజెపి రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వాలు మధ్యాహ్నం భోజనం పథకాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించాలని ప్రైవేట్ పరం చేయాలని ప్రతి మండలంలో స్మార్ట్ కిచెన్ చేయాలని నిర్ణయించింది అక్షయపాత్ర నవ ప్రవేశ ఇస్కాన్ వంటి సంస్థలకు స్కూల్ పిల్లలకు పోషకాహారం కలిగించే స్కూల్లో మధ్యాహ్నం భోజనం పథకం ఉండడంవల్ల పిల్లల సంఖ్య పెరుగుతుంది డ్రాపోర్ట్స్ తగ్గితాయని బాలికల్లో చదువుకున్న వారి సంఖ్య పెరుగుతుందని ప్రభుత్వమే చెబుతుంది అటువంటి పేదలకు విద్యార్థులకు విద్యను దూరం చేయాలని చూస్తుంది స్మార్ట్ కిచెన్లు వ్యతిరేకిస్తూ చీడికాడ మండలం ఎంఈఓ ఆఫీస్ వద్ద ఆందోళన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజనం పథకం కార్మికుల సంఘం నాయకులు లక్ష్మి వరలక్ష్మి దేవి పైడితల్లమ్మ కార్మికులు పాల్గొన్నారు

## దేశంలో ఎక్కడా గ్యాస్ కొరత లేదు : ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**యలమంచిలి , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** దేశంలో ఎక్కడా గ్యాస్ కొరత లేదని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ స్పష్టం చేశారు. గురువారం యలమంచిలి జిల్లా పరిషత్ అతిథి గృహంలో గ్యాస్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్యాస్ కొరత అంటూ వస్తున్న వదంతులను నమ్మవద్దన్నారు. గ్యాస్ డెలివరీ బాయ్స్ అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలిస్తే తన దృష్టికి తీసుకురావాలన్నారు. గ్యాస్ బ్లాక్ మార్కెట్ను ప్రోత్సహించవద్దన్నారు. కొందరు రెండు, మూడు గ్యాస్ సిలిండర్లు బుక్ చేసుకోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ గ్యాస్ డీలర్లు పాల్గొన్నారు.

## కేంద్ర కార్యదర్శి డా. సౌరభ్ గార్గ్..జాతీయ గణాంక కార్యాలయ సందర్శన



**విశాఖ సిటీ , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** భారత ప్రభుత్వ కేంద్ర గణాంక, కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ కార్యదర్శి డా. సౌరభ్ గార్గ్ బుధవారం విశాఖపట్నంలోని జాతీయ గణాంక కార్యాలయాన్ని సందర్శించారు. దేశవ్యాప్తంగా ఏప్రిల్ నుంచి ప్రారంభం కానున్న నేషనల్ హౌస్‌హోల్డ్ ఇన్‌కమ్ సర్వే ఫీల్డ్ వర్క్‌ను క్షేత్ర స్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించి, అమలు విధానంపై అధికారులతో సమీక్షించారు. సర్వే నిర్వహణలో ఖచ్చితత్వం, సమగ్రత, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. దేశవ్యాప్తంగా చేపట్టనున్న ఈ సర్వే విజయవంతం కావడానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొంటూ, ప్రతి కుటుంబం సర్వేలో పాల్గొని నిజమైన సమాచారం అందించాలని ఈ సందర్భంగా సౌరభ్ గార్గ్ కోరారు. డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డి.సతీష్, జాయింట్ డైరెక్టర్ రజత్, అసిస్టెంట్ డైరెక్టర్ పి. రాజశేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## పచ్చదనం జీవన ప్రమానానికి ధీర్ఘ వాయుష్షు

- పచ్చదనానికి కొత్త అడుగులుకు ట్రీ గార్డుల శ్రీకారం



**మందస , ఏప్రిల్ 08 (మనసులో మాట) ప్రొఫెసర్ మోహనచారి :** మందస హైస్కూల్ నుండి కొత్తవీధి చివర వరకు గల ప్రధాన రహదారి మధ్య డివైడర్‌పై పచ్చదనాన్ని పెంపొందించేందుకు చేపట్టిన కార్యక్రమం మరింత విస్తరించనుంది. గో గ్రీన్ / ఎస్.ఎమ్.ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత సంవత్సరం నుంచి వందకు పైగా మొక్కలను నాటి, వాటి సంరక్షణకు వెదురుతో తయారు చేసిన ట్రీ గార్డులను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇటీవల కొన్ని వెదురు ట్రీ గార్డులు పాడవుతుండటంతో, వాటి స్థానంలో బలమైన లోహపు (ఇనుప జాలీ) ట్రీ గార్డులను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఎస్.ఎం.ఆర్. ఫౌండేషన్ ముందుకు వచ్చి ఐదు లోహపు ట్రీ గార్డులను విరాళంగా అందించింది. ఈ నెలలో (తేదీ నిర్ణయించాల్సి ఉంది) మందస బస్ స్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో, రోడ్డు డివైడర్‌పై ఐదు వేర్వేరు ప్రదేశాలలో ట్రీ గార్డులను ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి సభ్యులు, శ్రేయోభిలాషులు హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు. ట్రీ గార్డులను విరాళంగా ఇవ్వాలనుకునే వారు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విరాళంగా ఇచ్చే గార్డులపై దాతల పేర్లు రాసి, వారిఅభిరుచికి అనుగుణంగా ప్రదేశాలలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా చెట్ల సంరక్షణతో పాటు మందస పట్టణాన్ని మరింత అందంగా, పచ్చదనంతో నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమాన్ని మందసకు చెందిన మోహన్ రావు ఆచారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఆయన అమెరికాలో వైద్యుడిగా సేవలందిస్తున్నారు.

## కంచరపాలెంలో పోలీస్ అవుట్ పోస్టును ప్రారంభించిన ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, సీపీ



**కంచరపాలెం , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** కంచరపాలెంలోని కప్పరాడలో నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ అవుట్ పోస్టును బుధవారం మధ్యాహ్నం ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి విష్ణుకుమార్ రాజు, సీపీ శంఖబ్రత బాగ్చి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న ఈ ప్రాంతంలో ప్రమాదాలు నివారణకై ఈ అవుట్ పోస్ట్ దోహద పడుతుందని అన్నారు. సీపీ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణకే కాకుండా, అసాంఘిక కార్యక్రమాల కట్టడికి, నేరాల నివారణకు ఉపయోగపడుతుందన్నారు. స్థానికులు పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డిసిపి మేరీ ప్రశాంతి, కంచరపాలెం సిఐ కె రవికుమార్, కూటమి పార్టీ శ్రేణులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విశాఖ రేంజ్ పరిధి లోని జిల్లాల ఏఎస్ఐలు / హెడ్ కానిస్టేబుల్స్ కు సబ్ ఇన్స్పెక్టర్ పదోన్నతి కి ఎంపిక పరీక్షలు



**శ్రీకాకుళం , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** విశాఖపట్నం రేంజ్ ఐజీ గోపినాథ్ జట్టి, ఐపీఎస్ అధ్యక్షతన గత రెండు రోజులుగా జరుగుతున్న హెడ్ కానిస్టేబుల్ మరియు ఏఎస్ఐల ఎస్సై అర్హత పరీక్షలు నేటితో విజయవంతంగా ముగిశాయి. కైలాసగిరిలోని జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ మైదానంలో నిర్వహించిన ఈ పరీక్షల్లో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం సిటీ మరియు అనకాపల్లి జిల్లాలకు చెందిన అభ్యర్థులు తమ వృత్తిపరమైన నైపుణ్యాన్ని చాటుకున్నారు. మొదటి రోజు వ్రాత పరీక్షలు పూర్తి చేసుకున్న 45 మంది అభ్యర్థులకు, నేడు అత్యంత కీలకమైన అవుట్-డోర్ మరియు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు. పోలీసు క్రమశిక్షణకు అద్దం పట్టే డ్రిల్ ప్రదర్శనతో పాటు, వివిధ రకాల ఆయుధాలను అమర్చడం, వాటిని ప్రయోగించే విధానంపై అభ్యర్థుల సామర్థ్యాన్ని బోర్డు సభ్యులు పరిశీలించారు.

**నేర స్థల పరిశీలన**

ఒక నేరం జరిగినప్పుడు క్షేత్రస్థాయిలో సాక్ష్యాధారాలను ఎలా సేకరించాలి, వేలిముద్రలు మరియు పాదముద్రలను శాస్త్రీయంగా ఎలా భద్రపరచాలి అనే అంశాలపై ప్రత్యక్ష పరీక్ష నిర్వహించారు. ఐజీ గోపినాథ్ జట్టి మరియు బోర్డు సభ్యులు అభ్యర్థుల నిర్ణయాత్మక శక్తిని, చట్టాలపై అవగాహనను మౌఖిక పరీక్ష ద్వారా పరీక్షించారు. ఇందులో మూడు నూతన చట్టాల నుండి ప్రశ్నలు అడిగారు. పరీక్షా ప్రక్రియను పర్యవేక్షించిన ఐజీ గారు మాట్లాడుతూ.. "పోలీస్ శాఖలో పదోన్నతి అనేది కేవలం హోదా పెరగడం మాత్రమే కాదు, బాధ్యత పెరగడం. నూతన చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండటం ప్రస్తుత కాలంలో అత్యవసరం" అని పేర్కొన్నారు. ఈ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన వారు త్వరలోనే ఎస్సై శిక్షణ నిమిత్తం ఎంపిక కానున్నారని బోర్డు సభ్యులు అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ మరియు 16వ బెటాలియన్ కమాండెంట్ శ్రీ ఎం.అరుణ్ బోస్ తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణారావు, మన్మధరావు, రేంజ్ కార్యాలయ మేనేజర్ ఎం.బి.సూర్యారావు, ఏఏఓ ఎస్.నాగలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ జి.ఉషాశ్రీ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత క్రిస్టియన్ లకు రిజర్వేషన్ తొలగించడం అన్యాయం

- జై భీమ్ రావు భారత్ పార్టీ నాయకులు టి.నరసయ్య కె. శ్రీనివాస్ ఆవేదన



**నెల్లిమర్ల , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** దళిత క్రిస్టియన్ లకు ఎస్సీ రిజర్వేషన్ తొలగించడం అన్యాయమని జైభీం రావు భారత్ పార్టీ నాయకులు టొంపల నరసయ్య, కనిగిరి శ్రీనివాస రావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం వారు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ దళిత క్రిస్టియన్ లకు సుప్రీం కోర్టు ఒక కేసు విషయం లో రిజర్వేషన్ తొలగించాలని చెప్పినట్లు తెలిపారు. అయితే అదే విషయాన్ని మొత్తం దళిత క్రిస్టియన్ లకు ఆపాదించడం సరికాదన్నారు. అలాగే కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టడానికి ఆర్టికల్ 25 ప్రకారం మత స్వేచ్ఛను హరించే విధంగా ఉందన్నారు. అంతే కాకుండా తీర్పు రాజ్యాంగ బద్దంగా లేదని, రాజకీయ తీర్పుగా అభివర్ణించారు. కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళిత క్రిస్టియన్ లకు రిజర్వేషన్ లు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో చిన్నం అరుణ్ కుమార్ పాల్గొన్నారు. దళిత క్రిస్టియన్ లకు రిజర్వేషన్ తొలగించడం అన్యాయం నెల్లిమర్ల, దళిత క్రిస్టియన్ లకు ఎస్సీ రిజర్వేషన్ తొలగించడం అన్యాయమని జైభీం రావు భారత్ పార్టీ నాయకులు టొంపల నరసయ్య, కనిగిరి శ్రీనివాస రావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ దళిత క్రిస్టియన్ లకు సుప్రీం కోర్టు ఒక కేసు విషయం లో రిజర్వేషన్ తొలగించాలని చెప్పినట్లు తెలిపారు. అయితే అదే విషయాన్ని మొత్తం దళిత క్రిస్టియన్ లకు ఆపాదించడం సరికాదన్నారు. అలాగే కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టడానికి ఆర్టికల్ 25ప్రకారం మత స్వేచ్ఛను హరించే విధంగా ఉందన్నారు. అంతేకాకుండా తీర్పు రాజ్యాంగ బద్దంగా లేదని, రాజకీయ తీర్పుగా అభివర్ణించారు. కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళిత క్రిస్టియన్ లకు రిజర్వేషన్ లు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో చిన్నం అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

## రాధాకృష్ణ బహిరంగ క్షమాపణలు చెప్పాలి

- మహిళలు, వైసీపీ నేతలపై అనుచిత వ్యాఖ్యలు తగదు
- 'ఆంధ్రజ్యోతి' కార్యాలయాన్ని ముట్టడించిన వైఎస్సార్సీపీ శ్రేణులు



**శ్రీకాకుళం , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** ఆంధ్రజ్యోతి ఎడిటర్ ఇన్ చీఫ్ వేమూరి రాధాకృష్ణ తన 'కొత్త పలుకు' కాలమ్ మహిళల పట్ల, వైఎస్సార్సీపీ నాయకుల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలపై జిల్లా వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. బుధవారం ఎచ్చెర్లలో ఆంధ్రజ్యోతి పబ్లికేషన్ సెంటర్ వద్ద వైఎస్సార్సీపీ శ్రేణులు భారీ ఎత్తున ముట్టడి కార్యక్రమం చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్, వైఎస్సార్సీపీ యువ నాయకులు ధర్మాన కృష్ణ చైతన్యల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చారు. ముట్టడి పిలుపు నేపథ్యంలో పోలీసులు ముందుగానే ఆంధ్రజ్యోతి కార్యాలయం వద్ద భారీగా బలగాలను మోహరించారు. బారికేడ్లు ఏర్పాటు చేసి నిరసనకారులను అడ్డుకునే ప్రయత్నం చేయడంతో పోలీసులకు, కార్యకర్తలకు మధ్య తీవ్రస్థాయిలో తోపులాట జరిగింది. ఈక్రమంలో అక్కడ గందరగోళం, ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసు వలయాన్ని ఛేధించుకుని కార్యాలయ లోపలికి వెళ్లేందుకు యత్నించిన వైఎస్సార్సీపీ శ్రేణులు.. రాధాకృష్ణకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా గొర్లె కిరణ్ కుమార్, ధర్మాన కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. జర్నలిజం ముసుగులో రాధాకృష్ణ నీచమైన రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ విమర్శలు చేయాల్సింది పోయి, మహిళలను కించపరిచేలా, కుటుంబ సభ్యుల వ్యక్తిత్వ హననం చేసేలా రాతలు రాయడం ఆయన అహంకారానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. పిచ్చి పలుకులతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తే సహించేది లేదని, రాధాకృష్ణ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నుంచి తరలివచ్చిన నియోజకవర్గ సమన్వయకర్తలు, అనుబంధ విభాగాల నేతలు పాల్గొన్నారు.

## తక్షణమే ఫుడ్ కోర్టు తెరిపించాలి

15 వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్ష



**కంచరపాలెం , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** విశాఖ విచ్చేయనున్న ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ రోడ్డున పడ్డ ఫుడ్ కోర్ట్ చిరు వ్యాపారులను ఆదుకొని వెంటనే తెరిపించాలని సెంట్రల్ పార్క్ ఫుడ్ ట్రక్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన ఫుడ్ కోర్ట్ చిరు వ్యాపారుల రిలే నిరాహార దీక్ష గురువారానికి 15వ రోజుకు చేరుకుంది. దీక్షలో శ్రీకాంత్ మాట్లాడుతూ సెప్టెంబరు 19, 2025న మహిళా కళాశాల ఎదురుగా ఉన్న ఫుడ్ కోర్ట్ ను జీవీఎంసీ అధికారులు తొలగించడంతో తామంతా వీధిన పడ్డామన్నారు. ఉపాధి లేకపోవడంతో బ్యాంకు వడ్డీలు, ఫైనాన్సు, ఇళ్ళ అద్దెలు కట్టుకోలేక ఫుడ్ కోర్ట్ నరకయాతన అనుభవిస్తున్నామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఇప్పటికే ముగ్గురు చిరు వ్యాపారులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవీఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు, జోన్ కమిషనర్ తొలగించిన ఫుడ్ కోర్ట్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదని బాధను వ్యక్తం చేశారు. ఏయూ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం సాయంత్రం ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్లో జరగనున్న స్టూడెంట్స్ ఫెస్ట్ కు ముఖ్యఅతిథిగా విచ్చేయనున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలుగజేసుకొని రోడ్డున పడ్డ తమను ఆదుకుని ఫుడ్ కోర్ట్ తెరిపించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే తొలగించిన షాపులను తిరిగి యథా స్థానంలో కొనసాగించి తమకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. నిరాహార దీక్షలో అసోసియేషన్ కార్యదర్శి ఎం.లలిత కుమారి, సభ్యులు దుంగ శ్రీను, బొగ్గ శ్యామ్ ,లక్ష్మీ, అధిక సంఖ్యలో చిరు వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాల తొలగింపుకు గిరిజన యువకుడి నిరసన దీక్ష



**కొయ్యూరు , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం రత్నంపేట పంచాయతీ గ్రామంలో గ్రామ కంఠం భూమిలో గిరిజనేతరులు చేపడుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని కోరుతూ అదే గ్రామానికి చెందిన గిరిజన యువకుడు పాటి చంద్రశేఖర్ నిరసన దీక్షకు దిగారు. అధికారులు స్పందించకపోవడంతో బుధవారం కొయ్యూరు ఎమ్మార్వో కార్యాలయం ఎదుట శాంతియుతంగా దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ, రత్నంపేటలో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలపై పీజీఆర్ఎస్ ద్వారా, అలాగే ఎమ్మార్వో కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రారంభంలో ఎమ్మార్వో స్పందించి అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని నోటీసులు జారీ చేసినప్పటికీ, ప్రస్తుతం గ్రామ కంఠం భూమిపై తమకు అధికారం లేదని అధికారులు మాట మార్చి చెప్పడం విచారకరమన్నారు. అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ, అక్రమ నిర్మాణాలను పూర్తిగా నిలిపివేసి, వాటిని తొలగించి, అక్రమ నిర్మాణాలు చేస్తున్న గిరిజనేతరులపై క్రిమినల్ కేసులు నమోదు చేసే వరకు ఎమ్మార్వో కార్యాలయం ముందు టెంట్ వేసి నిరవధిక ధర్నా కొనసాగిస్తానని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. ఈ న్యాయపోరాటానికి గిరిజనులు, గిరిజన సంఘాలు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు నర్సి పాపారావు, సరుమూర్తి సూరిబాబు, తిరుపతి, గిరిజన యువకులు పాల్గొన్నారు.

## ఎండల వేడిలో చల్లని సేవ..తామరం సెంటర్‌లో చలివేంద్రం ప్రారంభం




**మాకవరపాలెం , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు మరోసారి తమ సేవాభావాన్ని చాటిచెప్పారు. మండలంలోని తామరం సెంటర్‌లో టిడిపి సీనియర్ నాయకుడు కోసూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. వేసవి ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రయాణికులు, కూలీలు, స్థానిక ప్రజలు ఎండలో ఇబ్బందులు పడకుండా చల్లని తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీంతో ఆ ప్రాంత ప్రజలకు గణనీయమైన ఉపశమనం లభించనుంది. ఈ సందర్భంగా కోసూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉండటం ప్రతి నాయకుడి కర్తవ్యం అని పేర్కొన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ, కోసూరు శ్రీనివాసరావు ఎప్పుడూ ప్రజల కోసం ముందుండి పనిచేస్తారని కొనియాడారు. ఇలాంటి చలివేంద్రాల ద్వారా ప్రజలకు తాగునీరు అందించడం నిజంగా అభినందనీయమైన సేవ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు కార్మిక చట్టాలు అమలు చేయాలి

- ఏపీ గ్రామపంచాయతీ అండ్ స్వచ్ఛభారత్ వర్కర్స్ యూనియన్ డిమాండ్



**కంచరపాలెం , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** జిల్లాలోని భీమిలి,ఆనందపురం, పద్మనాభం, పెందుర్తి మండలాల్లో ఉన్న గ్రామ పంచాయితీలలో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు కార్మిక చట్టాలు అమలు చేయాలని ఏపీ గ్రామ పంచాయతీ అండ్ స్వచ్ఛభారత్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా గౌరవ అధ్యక్షులు పడాల రమణ డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం బుధవారం పడాల రమణ మీడియాతో మాట్లాడుతూ పంచాయితీ కార్మికులు ప్రభుత్వం జీవో 680 ను అమలుపరచి పది వేల జీతం, డిపిఓ ద్వారా కాని ఎంపిడివో ద్వారా కాని గుర్తింపు కార్డులు వెంటనే ఇవ్వాలని కోరారు. ప్రమాదం, సహజ మరణం పొందిన కార్మికులకు ఖర్చులు యిచ్చివారి కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం అవకాశంకల్పించాలన్నారు. మేజర్ పంచాయితీ లో పనిచేస్తున్న కార్మికులకు కార్మిక చట్టాలు అములు చేసి పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పంచాయతీలో జరుగుతున్న టెండర్లకు కార్మికులకు అవకాశం కల్పించాలన్నారు. పంచాయతీల్లో పెరుగుతున్న జనాభా గ్రామాల ప్రాతిపదికన కార్మికులను నియమించాలని కోరారు. అలాగే కార్మికులకు మాస్కులు, గౌజులు, శానిటైజర్లు, బూట్లుతో పాటు నూనెలు, బట్టలు, సబ్బులు అందజేయాలన్నారు. ప్రభుత్వమే పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ ద్వారా జీతాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కొండపు ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పిల్లి వీర్రాజు. నాయకులు సంతోష్.సత్యనారాయణ, వెంకటేష్, రాజు, జాన్, అంజిబాబు, బంగారమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించండి..నూతనగుంటపాలెం లో ఉపాధ్యాయులు ఇంటింట ప్రచారం



**కశింకోట , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** కశింకోట మండలం నర్సింగబిల్లి జెడ్ పి హైస్కూల్ ఉపాధ్యాయులు నూతనగుంటపాలెంలో బుధవారం ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని కరపత్రాలను పంచుతూ ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నమోదు చేశారు. పాఠశాలలో చేరిన విద్యార్థులకు యూనిఫామ్, మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, డిజిటల్ భోధన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు చే భోధన వగైరా సౌకర్యాలు ఉన్నట్టు ప్రచారం జరిపారు. దీంతో పిల్లల తల్లదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి సమ్మతించారు. ఈ కార్యక్రమం లో నర్సింగబిల్లి జెడ్పి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఎం.వి సుజాత, ఆర్ నాగమణి, బి. వి లక్ష్మి, జి. కాశి తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## ఆఫ్షోర్ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తాం

- జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పీరికట్ల విఠల్
- ప్రాజెక్ట్ నేపథ్యం మరియు ప్రాముఖ్యత నీటి పంపిణీ



**పలాస , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** ఆఫ్ షోర్ రిజర్వాయర్ ద్వారా మూడు నియోజకవర్గాల్లోని ఐదు మండలాలకు చెందిన 26,000 ఎకరాలకు సాగునీరు అందడమే కాకుండా, పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీకి త్రాగునీరు కూడా సరఫరా అవుతుంది. ఈ ప్రాజెక్టును 2009 ఎన్నికల కంటే ముందే అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కేవలం ?120 కోట్ల వ్యయంతో శంకుస్థాపన చేసి వదిలేశారు. అనంతరం 2014లో గౌతు శివాజీ ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత, ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలనే పట్టుదలతో అప్పటి ప్రభుత్వంపై గెడ్డం దీక్ష చేపట్టి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చారు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని ఒప్పించి ?465 కోట్ల నిధులను మంజూరు చేయించారు. ఇందులో సుమారు ?290 కోట్లు నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసమే కేటాయించారు. దురదృష్టం 2019లో వచ్చిన ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పట్టించుకోలేదని, కనీసం నిధులు కూడా కేటాయించలేదని, ప్రగల్భాలకు తప్ప ఆచరణ సన్యుడిగా అప్పలరాజు మిగిలిపోయాడని విఠల్ పేర్కొన్నారు. అనంతరం 2024 లో అధికారం చేపట్టిన ఎమ్మెల్యే గౌతు శిరీష , మంత్రివర్యులు అచ్చెన్నాయుడు సహకారంతో మళ్ళీ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అదనంగా ?130 కోట్లను మంజూరు చేయించారని పేర్కొన్నారు .ప్రస్తుతం పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయని, వచ్చే ఏడాది కల్లా నీరు అందించాలనే లక్ష్యంతో ఉన్నామని తెలిపారు. పలాస-కాశీబుగ్గ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన ఈ ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం ద్వారా ఎమ్మెల్యే శిరీష పూర్తి చేయబోతున్నారని ప్రాజెక్టు పనులు వైసిపి నాయకులు పరిశీలించ వచ్చని ఆయన వివరించారు.

## ప్రజా ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**యలమంచిలి , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** ప్రజా ఆరోగ్యమే కూటమి ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. బుధవారం పట్నంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో టొయోత్సు రేర్ ఎర్త్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు సిఎస్ఆర్ ఫండ్స్ తో నిర్మించిన ఓపి భవనాన్ని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ హయాంలో సరైన ప్రణాళిక లేకుండా ఊరి చివరిన నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి సమస్యను తాను ఎమ్మెల్యేగా పదవి స్వీకరించిన్నప్పటి నుంచి అనేక సార్లు శాసనసభలో లేవనెత్తానని అన్నారు. అదే విధంగా రాష్ట్ర నారా చంద్రబాబు నాయుడు కి కూడా తెలియజేశానన్నారు. ఏది ఏమైనప్పటికీ యలమంచిలికి జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాదాల సమయంలో బాధితులకు సరైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశ్యం, దానితో పాటుగా యలమంచిలి పరిసర ప్రాంతాల ప్రజలు ఆసుపత్రికి వస్తుంటారు కనుక వారికి వీలుగా ఉండేటట్లు టొయోత్సు రేర్ ఎర్త్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు సిఎస్ఆర్ ఫండ్స్ తో ఓపి భవనాన్ని నిర్మించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇందుకు గాను కంపెనీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజాన శేషు, కూటమి నాయకులు శ్రీను, నానాజీ, అన్నం బాబ్జి, కర్రీ ఝాన్సీ, కొటారు సాంబ, సోమి నాయుడు, నరేష్, రమేష్ నాయుడు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

## కోణం సంత వేలం పాట లక్ష 3వేలు



**చీడికాడ , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** మండలంలో కోణం సంత 2026 -27 సంవత్సరానికి గానను వేలంపాట సచివాలయంలో బుధవారం నిర్వహించారు డిప్యూటీ ఎంపీడీవో గుర్రం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ సంత వేలంపాట జరిగింది ప్రతి గురువారం కోనాంలో సంత జరుగుతుంది ఈ ఏడాది మంచాల గ్రామానికి చెందిన పుట్టా కామేష్ లక్ష 3 వేలకు వేలంపాట ద్వారా దక్కించుకున్నారనిపంచాయతీ కార్యదర్శి సింహాచలం తెలిపారు

## విశ్రాంతి ఉద్యోగుల నూతన ఆరోగ్య భీమా పై సమావేశం



**గాజువాక , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉక్కు విశ్రాంతి ఉద్యోగులకు నూతన ఆరోగ్య భీమా పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు తిప్పల నాగిరెడ్డి , గాజువాక నియోజకవర్గం పరిశీలకులు పసుపులేటి బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారాన్ని స్ట్రాటిజికల్ సేల్ పేరుతో 100% ప్రైవేటీకరణ ప్రకటించిన దగ్గర నుండి ఉక్కు ఉద్యోగులను భయభ్రాంతులకు గురి చేస్తూ దేశంలో ఎక్కడా లేని వివక్ష చూపిస్తున్నారని, ఆ వివక్షలో భాగమే ఉక్కు విశ్రాంతి ఉద్యోగులుకు నూతన భీమా పథకం వందల్లో ఉండే భీమాను వేలల్లోకి పెంచేశారనీ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన దగ్గర నుండి విశాఖ అభివృద్ధిపై కక్ష కట్టి ప్రజలను భయాలకు గురిచేసి ఏ విధమైన నోటీసులు లేకుండా 6 వేల మంది కాంట్రాక్టు కార్మికులను తొలిగించడం, స్వచ్ఛంద ఉద్యోగ విరమణ ప్రకటించి 3 వేల మంది ఉద్యోగులను తీసివేయటం, 99 పైసలుకే రియల్ ఎస్టేట్ బినామీలకు భూ పంపిణీ చేస్తున్నారని అన్నారు. ఉద్యోగ విరమణ చేసిన తరువాత వచ్చిన డబ్బులు అప్పులు తీర్చుకొని చాలీచాలని పెన్షన్ తో జీవితం గడుపుతున్న విశ్రాంతి ఉద్యోగులకు ఉక్కు యాజమాన్యం నూతన ఆరోగ్య భీమా పథకాన్ని ప్రకటించిన 1300/ వందలు రూపాయలు ఉన్న భీమానీ 8512/రూపాయలకు పెంచడం ఈ పథకాన్ని పూర్తిగా వ్యతిరేకీస్తూ విశ్రాంతి ఉద్యోగులకు అండగా ఉంటామని,అలాగే ఉద్యోగ సంఘాలు చేపట్టే ప్రతీ కార్యక్రమంలో పాల్గొనీ పూర్తి మద్దతుగా ఉంటామని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ కరణ అడ్డుకోవటానికి అసెంబ్లీ తీర్మానం, జివిఎంసీ తీర్మానం, జివిఎంసీ ఆఫీస్ నుండి స్టీల్ ప్లాంట్ మెయిన్ గేట్ వరకు సుమారుగా 30 కిలోమీటర్లు పాదయాత్ర, 123 ఎంపీలతో సంతకాలు సేకరణ వంటి వాటి ద్వారా ప్రైవేటీకరణ నిలుపుదల చేయటం జరిగింది అని అన్నారు. కానీ కూటమి వచ్చిన వెంటనే ప్రైవేట్ కరణకు అన్నీ మార్గాలు ద్వారా నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్డుపూడి పరదేశీ, గోందేశీ మహేశ్వర రెడ్డి, గంట్యాడ గురుమూర్తి, మంత్రి శంకర్ నారాయణ, సంపంగి ఈశ్వర్ రావు, పిట్టా రెడ్డి, గోందేశీ శ్రీనివాస్ రెడ్డి, గోందేశీ పెదరెడ్డి, గంగుళూరి రోజరాణి, ఎన్నేటి రమణ, మంత్రి గోపి, ధర్మపురి చక్రి, ములకలపల్లి వెంకటేష్, కాకినాడ పెంటరావు, ఇండిపిల్లి ప్రకాష్, నంబలా రాము, మార్డుపూడి రాములు,ములకలపల్లి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి విద్యా సదస్సును విజయవంతం చేయండి




**చీడికాడ , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** మండలంలో కోణం సంత 2026 -27 సంవత్సరానికి గానను వేలంపాట సచివాలయంలో బుధవారం నిర్వహించారు డిప్యూటీ ఎంపీడీవో గుర్రం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ సంత వేలంపాట జరిగింది ప్రతి గురువారం కోనాంలో సంత జరుగుతుంది ఈ ఏడాది మంచాల గ్రామానికి చెందిన పుట్టా కామేష్ లక్ష 3 వేలకు వేలంపాట ద్వారా దక్కించుకున్నారని పంచాయతీ కార్యదర్శి సింహాచలం తెలిపారు గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల రాష్ట్రస్థాయి విద్యా సదస్సును విజయవంతం చేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రం డుంబ్రిగుడలో ఆ సంఘం నాయకులతో కలిసి ఆయన మాట్లాడ్తారు గిరిజన ప్రాంత చిన్నారుల విద్యా ప్రగతికి గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ, గిరిజన ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పని చేస్తున్నారన్నారు. ఆశ్రమ వసతి గృహాల్లో నెలకొన్న విద్యా, విద్యార్థులు, ఉపాధ్యాయుల సమస్యలపై జీపు జాతతో అధికారులకు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. భోజన మెనూలో మార్పులు చేసినప్పటికి కొన్ని సంస్కరణలతో ఉపాధ్యాయులు మానసికంగా ఇబ్బందులుల పడుతున్నారని చెప్పారు. ఈనెల 12న పోలవరం జిల్లా రంపచోడవరంలో నిర్వహిస్తున్న సదస్సుకు ఉపాధ్యాయులు తరలి రావాలని ఆయన కోరారు. ఆ సంఘం జిల్లా కార్యదర్శి కన్నయ్య, మండల అధ్యక్షుడు బాలక్రిష్ణ, కోశాధికారి దుక్కు, కార్యదర్శి మేఘనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే విజయ్ కుమార్




**యలమంచిలి , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** కూటమి ప్రభుత్వం ప్రజా రంజకపాలనగా అడుగులు వేస్తూ ఉందని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. బుధవారం జెడ్ పి గెస్ట్ హౌస్ లో జనవాని కార్యక్రమం నిర్వహించారు. జనవాణిలో ప్రజల నుంచి సమస్యలపై అర్జీలను స్వీకరించారు. వాటిని పరిశీలించిన ఎమ్మెల్యే అర్జీదారులతో మాట్లాడారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఎంతో మందికి చేయూతనిస్తున్నట్లు యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. బుధవారం యలమంచిలిలో పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 211 మందికి రూ. 1.10 కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ అందజేశామని ఎమ్మెల్యే తెలిపారు. మరో 112 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజాన శేషు, కూటమి నాయకులు శ్రీను, అన్నం బాబ్జి, కర్రీ ఝాన్సీ, కొటారు సాంబ, సోమి నాయుడు, నరేష్, రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జలధార – జలహారతి కార్యక్రమం : ఎంపీపీ రాజాన శేషు



**యలమంచిలి , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** బుధవారం జలధార – జలహారతి కార్యక్రమంలో భాగంగా వంద రోజుల కార్యాచరణను కార్యక్రమాన్ని మండల పరిషత్ సమావేశ మందిరంలో సమావేశాన్ని నిర్వహించారు. భూగర్భ జలాల పరిరక్షణపై ప్రజల్లోనూ చైతన్యం కలిగించాలని అప్పుడే భవిష్యత్ తరాలకు భరోసా కలుగుతుందని ఎంపీపీ రాజాన శేషు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ రాజాన సూర్య చంద్ర శేష గిరి రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని చెరువులలో పూడికతీత పనులు, షట్టర్ల మరమ్మతులను గుర్తించి, వాటిని సక్రమంగా చేపట్టి పూర్తిచేయడం అవసరమని తెలిపారు. ఈ చర్యల ద్వారా చెరువుల్లో నీటి నిల్వ సామర్థ్యం పెరిగి, భూగర్భ జలాల పెరుగుదలకు దోహదపడుతుందని అన్నారు. ఈ సమావేశానికి ఎంపీడీఓ శ్రీ కె.ఎస్. కొండలరావు, ఇరిగేషన్ ఇంజనీర్ ప్రేమ్ కుమార్, మండల స్థాయి అధికారులు, 11 మంది నీటిసంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, అలాగే గ్రామ పంచాయతీలకు నియమిత ప్రత్యేక అధికారులు హాజరయ్యారు.

## గుత్తేందార్లు స్పందన లేక ఆసీలు వసూలు వేలంపాట వాయిదా సూపర్డెంట్ -టి సత్యవేణి



**గాజువాక , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** అగనంపూడి జోన్ లో ఆసీలు వసూళ్లు కు వేలంపాట కు గుత్తేందర్లు స్పందన లేకపోవడంతో వేలంపాట వాయిదా వేయడం జరిగినది అని అగనంపూడి జోనల్ సూపర్డెంట్ అన్నారు. మరల వేలంపాట డేటు ప్రకటిస్తామని అన్నారు. ఏడీసీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ అగనంపూడి జోన్ ఏర్పడిన తర్వాత ప్రప్రదమ వేలంపాట దేశపాత్రుని పాలెం చేపల చెరువు, కొబ్బరి చెట్లు, దేశపాత్రునిపాలెం కళ్యాణ మండపం,మార్కెట్ షాపులు వేలం ను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గుత్తేందర్లు శనివాడ చిన్నారావు, అజయ్ కుమార్, జీవీఎంసీ సిబ్బంది శివ పాల్గొన్నారు.

# అమరావతి ఒక అంతులేని దోపిడీ

### - రాజధానిగా 'మావిగన్' మాత్రమే ఆచరణ సాధ్యం : మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం



**శ్రీకాకుళం , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** ఆచరణ సాధ్యం కాని హామీలతో ప్రజలను భ్రమల్లో ముంచుతూ, అమరావతి పేరుతో చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేస్తున్నారని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ధ్వజమెత్తారు.బుధవారం శ్రీకాకుళంలో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..చంద్రబాబు అవలంబిస్తున్న విధానాలు కేవలం దోపిడీ కోసమే తప్ప రాష్ట్రాభివృద్ధి కోసం కాదని విమర్శించారు 2014లో 50 వేల ఎకరాలు చాలని చెప్పిన బాబు, ఇప్పుడు లక్ష ఎకరాలు కావాలని అడగడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని,లక్ష ఎకరాల్లో మౌలిక సదుపాయాల కోసమే రూ. 2 లక్షల కోట్లు ఖర్చవుతాయని,రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఇది ఇప్పట్లో పూర్తయ్యే పని కాదని ఆయన స్పష్టం చేశారు.అమరావతి నిర్మాణ వ్యయంపై తమ్మినేని సంచలన గణాంకాలు బయటపెట్టారు.దేశ రాజధాని ఢిల్లీ 10,500 ఎకరాల్లో విస్తరించి ఉంటే, అక్కడ చదరపు అడుగుకు రూ. 4 వేలు ఖర్చు చేశారని.. కానీ అమరావతిలో చదరపు అడుగుకు రూ.14 వేలు ఎందుకు ఖర్చు చేస్తున్నారని నిలదీశారు తెలంగాణ సచివాలయం 28 ఎకరాలలో 10 లక్షల ఎస్ ఎఫ్ టీ 615 కోట్లు ఖర్చు చేస్తే దేశ పార్లమెంట్ 970 కోట్లు ఖర్చు చేశారన్నారు. ఆ భవనాలు కంటే అమరావతి అసెంబ్లీ భవనానికి 1449 కోట్లు భవనాల అంచనాలు భారీగా పెంచి చూపడం ఎవరి జేబులు నింపడానికని ప్రశ్నించారు. 2014 - 19 పోలవరం ప్రాజెక్టును ఏ టీ ఏం కార్డులా వాడుకున్నారని ఇప్పుడు అమరావతిని ఏ టి ఎం లా వాడుతున్నారని ఎద్దేవ చేశారు. కేవలం గత ఏడు ఏళ్లలో అమరావతి నిర్మాణానికి రూ. 8 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, ఈ లెక్కన రాజధాని పూర్తి కావడానికి ఎన్ని దశాబ్దాలు పడుతుందో చంద్రబాబు సమాధానం చెప్పాలన్నారు. కేవలం ఈ 22 నెలల్లో 3లక్షల55 వేల కోట్లు అప్పు చేశారని ఈ పరిస్థితుల్లో రెండు లక్షల కోట్లతో రాజధాని నిర్మాణం ఆచరణ సాధ్యమా అని ఈ రెండు లక్షల కోట్లు ఎక్కడి నుంచి తెస్తారో ప్రజలకు తెలియజేయాలని ఆయన నిలదీశారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి ప్రతిపాదించిన 'ప్లాన్-బి' (మావిగన్ - మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు కారిడార్) ప్రాముఖ్యతను ఆయన వివరించారు.110 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఈ ప్రాంతంలో ఇప్పటికే మచిలీపట్నం పోర్టు, గన్నవరం అంతర్జాతీయ ఎయిర్పోర్ట్, విజయవాడ గుంటూరు రైల్వే జంక్షన్లు మరియు కృష్ణానది అటు పోలవరం కుడి కాలువ ద్వారా పుష్కలమైన నీటి వనరులు, ఎన్ టి టి పి ఎస్ ధర్మల్ తో పాటు పోలవరంలో 960 మెగావాట్ల జల విద్యుత్ కావలసినంత ఇశీదన వనరులు ఉన్నాయని అమరావతికి పెట్టే ఖర్చులో కేవలం 10 శాతం ఇక్కడ పెడితే ఇది ప్రపంచస్థాయి నగరంగా మారుతుందని తెలిపారు. పోర్టు అనుసంధానంగా ఉన్న వేగంగా అభివృద్ధి చెందిన చెన్నై ముంబై నగరాలు సరసన మావిగన్ చేరుతుందని హైదరాబాద్ చెన్నై బెంగళూరు వంటి నగరాలతో వేగంగా పోటీపడి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు . అదేవిధంగా మావిగన్ నమూనాలో నాలుగు కార్పొరేషన్లు రెండు మున్సిపాలిటీలు ఉండడమే కాకుండా 60 లక్షల పైగా జనాభా ఉండడం వలన ఈ ప్రాంతం వేగవంతంగా అభివృద్ధి చెందుతుం దన్నారు. శివరామకృష్ణ కమిటీ సూచనల మేరకు వికేంద్రీకరణే సరైనదని, అందుకే జగన్ గారు మూడు రాజధానుల నిర్ణయం తీసుకున్నారని.. కానీ బాబు అండ్ కో విషప్రచారంతో దానిని అడ్డుకున్నారని మండిపడ్డారు అమరావతి నిర్మాణంలో ఎక్కడా లేని విధంగా చదరపు అడుగు కి 14 వేలు ఖర్చు చేస్తున్నారు అదే విధంగా దేశంలో ఆరు లైన్ల జాతీయ రహదారి కిలోమీటర్ కు 20 కోట్లు చొప్పున నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా నిర్మిస్తుంటే అమరావతిలో కిలోమీటర్ కి 53 కోట్లు చొప్పున ఖర్చు చేస్తున్నారని అదేవిధంగా రాజధానిలో గవర్నమెంట్ కాంప్లెక్స్ లో సచివాలయం టవర్లు, అసెంబ్లీ, హైకోర్టు భవనాల డిజైన్లకు 401 కోటి ఖర్చు చేశారని దేశంలో ఎక్కడైనా డిజైన్లకు ఇశీత ఖర్చు చేసిన దాఖలాలు ఉన్నాయా అని ప్రశ్నించారు మావిగన్ ప్రజల్లో మంచి స్పందన రావడంతో దానిని డైవర్ట్ చేయడం కోసం ఏబీఎన్ రాధాకృష్ణ వైయస్సార్ పార్టీ నాయకులు పై మహిళలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు అత్యంత జుగుస్తాకరం బాధాకరంగా ఉన్నాయన్నారు ఇది ఆయన దిగజారుడుతనానికి నిదర్శనం అని తమ్మినేని సీతారాం అన్నారు చివరగా ఉత్తరాంధ్రలో జరుగుతున్న భూ కుంభకోణాలపై కూడా తమ్మినేని తీవ్రంగా స్పందించారు.మూలపేట పోర్టుకు జగన్ గారు అన్ని అనుమతులతో 70 శాతం పనులు పూర్తి చేస్తే, ఇప్పుడు 'బాబాయ్-అబ్బాయిలు' మరో 15 వేల ఎకరాల భూసేకరణ పేరుతో కొత్త దోపిడీకి తెరలేపారని ఆరోపించారు.

శ్రీకాకుళం జిల్లా ఉద్యమాల పురిటిగడ్డ అని,రైతుల భూములతో ఆడుకుంటే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. అమరావతి ముసుగులో జరుగుతున్న ఈ దోచుకో-పంచుకో-తినుకో విధానాన్ని ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే దీనికి తగిన మూల్యం చెల్లించుకుంటారని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దుంపల లక్ష్మణరావు రణస్థలం ఎంపీపీ పిన్నింటి సాయి కుమార్ శ్రీకాకుళం ఎంపీపీ అంబటి శ్రీను రాష్ట్ర ఇంటలెక్చువల్ కార్యదర్శి పిల్లల రామకృష్ణ హెచ్చర్ల జడ్పీటీసీ సనపల నారాయణ రావు కొత్తూరు మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ సీనియర్ న్యాయవాది సింగుపురం మోహనరావు ఆమదాల వలస మాజీ జడ్పీటీసీ బొడ్డేపల్లి నారాయణరావు జిల్లా వైఎస్ఆర్ పార్టీ యువత అధ్యక్షులు మార్పు పృద్వి ద్వారపూ అజిత్, సీపాన వెంకట్రావు తదితరులు పాల్గున్నారు

## రాజ్యాంగ పరిరక్షణకై 14న జరుగు అంబేద్కర్ జయంతి బహిరంగ సభను జయప్రదం చేయండి



**కంచరపాలెం , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** ఈ నెల 14న భారత రాజ్యాంగ పరిరక్షణకై జరుగు అంబేద్కర్ జయంతి ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని జె వి ప్రభాకర్ పిలుపు పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బుధవారం ఇసుకతోట అంబేద్కర్ కాలనీలో కరపత్రాల ప్రచార కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జె వి ప్రభాకర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా ఈ నెల 14న సాయంత్రం నాలుగు గంటలకి డాబా గార్డెన్, ఎల్ఐసి జంక్షన్లో గల అంబేద్కర్ విగ్రహం నుండి రామ టాకీస్ దగ్గర ఉన్న అంబేద్కర్ భవనం వరకు భారీ ప్రదర్శన, అనంతరం బహిరంగ సభ జరగనుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సోదరులు, పేద ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు భారత రాజ్యాంగ కల్పించిన హక్కులను నేడు కేంద్రంలోని పాలకులు హరిస్తున్నాయని మండిపడ్డారు. హక్కుల సాధనకై పోరాడండి భారత రాజ్యాంగం హక్కుల పరిరక్షణకై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఈశ్వరరావు, విజయ్, లక్ష్మణరావు, ఏఐటీయూసీ నాయకులు జి. వామనమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఈదురుగాలులకు స్వల్పంగా దెబ్బతిన్న పంటలు

**మునగపాక , ఏప్రిల్ 08 (మనసులో మాట) :** మునగపాక మండలంలో పలుచోట్ల మంగళవారం వీచిన ఈదురు గాలులకు చోడి, నువ్వు, పొద్దు తిరుగుడు పంటలు స్వల్పంగా దెబ్బతిన్నాయి. వాడ్రా పెల్లి గ్రామంలో చొడి పంట కోత దశలో మంగళవారం వేసిన గాలులకు నేలకొరిగింది. అలాగే మునగపాక ప్రాంతంలో పువ్వు దశలో ఉన్న నువ్వు పంట గాలికి ఒరిగిపోయి నేలమట్టం అయింది. వ్యవసాయ అధికారులు దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులను ఆదుకోవాలని పలు రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
|---|---|---|
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |
గురువారం 9 ఏప్రిల్ 2026 



# రబీ ధాన్యం కొనుగోళ్లకు పూర్తి ఏర్పాట్లు

- పంట మార్పిడిపై కలెక్టర్ కీర్తి చేకూరి పిలుపు
- కొనుగోలు కేంద్రం ప్రారంభం
- మండలంలో కోతలు 50 శాతం పూర్తి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 8:** తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ప్రారంభించారు. అనంతరం పీహెచ్సీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రబీ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్ల కోసం జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. తాళ్లపూడి మండలంలో ఇప్పటికే 50 శాతం కోతలు పూర్తయ్యాయని, మిగిలిన పంటలు కూడా కోతలకు సిద్ధంగా ఉన్నాయన్నారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో తేమ శాతం సమస్యలు తలెత్తవని వెల్లడించారు. బుధవారం మలకపల్లి గ్రామంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుతో కలసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు.

**పంట మార్పిడిపై దృష్టి - ఆయిల్ పామ్‌కు ప్రోత్సాహం..**

మెట్ట ప్రాంతాల్లో రైతులు వరి బదులు ఆయిల్ పామ్ సాగు వైపు మళ్లాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. వరి సాగులో వర్షాల వల్ల తేమ శాతం పెరగడం, పెట్టుబడి నష్టం వంటి సమస్యలు ఎదురవుతాయని, ఆయిల్ పామ్ సాగుతో అలాంటి ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు. పంట మార్పిడి వల్ల భూసారం పెరుగు తుందని, ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు.

**జలధార జల హారతి ద్వారా చెరువుల నింపుదల..**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జలధార కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా చెరువులను నింపి సాగు, త్రాగునీటి అవసరాలు తీర్చేలా చర్యలు తీసుకుంటు న్నామని కలెక్టర్ తెలిపారు. గ్రామస్థులు తమ అనుభవాలను పంచుకుంటూ చెరువుల నింపుదలకు సూచనలు ఇవ్వాలని కోరారు. ఇంటర్‌లింక్ ట్యాంకులు లేదా పంపింగ్ ద్వారా చెరువులు నింపే చర్యలకు ప్రజల భాగస్వామ్యం కీలకమన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా పూడిక తీత, ఇతర పనులను స్థానికులతోనే చేపడతామని చెప్పారు.

**కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి..**

కొవ్వూరు నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. సరిపడా సంచులు, సిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

**ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ– టీబీ అవగాహన..**

మలకపల్లి గ్రామ పర్యటనలో భాగంగా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ అందుతున్న వైద్య సేవలు, శానిటేషన్‌పై సమీక్షించారు. టీబీ వ్యాధిపై అవగాహన కల్పించే గోడ ప్రతులను ఆవిష్కరించారు. ముందస్తు పరీక్షలు, సరైన చికిత్సతో టీబీని పూర్తిగా నయం చేసుకోవచ్చని, ప్రభుత్వం ఉచితంగా మందులు అందిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ సీఎస్‌బీ గణేష్ కుమార్, ఎలక్ట్రికల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కే తిలక్ కుమార్, ఇంచార్జి తహసీల్దార్ డీ దుర్గాప్రసాద్, ఎంపీడీఓ చక్రపాణి రెడ్డి, మండల వ్యవసాయ అధికారి రుచిత, టుమెన్ కమిటీ సభ్యుడు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, మద్దిపాటి ప్రకాష్, సిద్దా దుర్గాప్రసాద్, నామన పరమేష్, బేతిన నారాయణ, ఇందుగుల రామకృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు గెడ్డం జగన్, బోడపాటి గంగరాజు, కోడి శంకర్రావు, తీగిరిపల్లి గోపి, బూరయ్య, అన్నమరెడ్డి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



## రాజముద్ర పట్టాదారు పాస్ పుస్తకాలతో

# రైతన్నలకు భరోసా

- తోలేరు గ్రామంలో భూ హక్కు పత్రాల జారీ కార్యక్రమం
- రైతులకు పాస్ పుస్తకాలను అందించిన ఎమ్మెల్యే అంజిబాబు

**భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 8 :** తప్పులను సరిదిద్ది భూ వివాదాలు లేకుండా చేయడమే కూటమి ప్రభుత్వ కర్తవ్యమని, రాజముద్ర పట్టాదారు పాస్ పుస్తకాలతో రైతన్నలకు భరోసా అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. వీరవాసరం మండలం తోలేరు గ్రామంలోని రైతు సేవ కేంద్రం వద్ద బుధవారం గ్రామ సభ ద్వారా పునః సర్వేలో భాగంగా నూతన భూ హక్కు పత్రాల జారీ కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను ఎమ్మెల్యే అంజిబాబు అందించి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రీసర్వే ప్రాజెక్టు ద్వారా రీసర్వే పూర్తయిన గ్రామాల్లో నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రైతుల భూ హక్కులకు పూర్తి భద్రత కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తుందన్నారు. ట్యాంపరింగ్ కు తావు ఉండదని, రికార్డులు సురక్షితమని, తప్పులు లేకుండా కొత్త పాస్ పుస్తకాలు అందిస్తున్నామని అన్నారు. కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల ద్వారా తమ భూమి భద్రంగా ఉందా.. లేదా.. అనే విషయాన్ని రైతులు ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చునని, రికార్డుల్లో ఏమైనా మార్పులు చేర్పులు చేస్తే కచ్చితంగా భూ యజమాని అనుమతితోనే జరగాల్సి ఉంటుందని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు, అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.



# వీసీ పొరపాటు చేస్తున్నారా? తడబడుతున్నారా??

- ప్రెస్ మీట్లంటే ఎందుకు భయపడుతున్నారు?
- స్నాతకోత్సవం వివరాలు కూడా..ఎడాపెడా ప్రెస్ నోట్లే
- సాక్షాత్తూ గవర్నర్ వస్తున్నా..ప్రెస్ నోట్ తోనే మీడియాకు సమాచారమా?!
- మీడియా అంటే చులకనా..భయమా??



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 8:** రాజమహేంద్రవరంలో ఎంతో పేరు గాంచిన ఆదికవి 'నన్నయ' విశ్వవిద్యాలయం స్నాత కోత్సవ నిర్వహణ అంటే ఎంత అట్టహాసంగా నిర్వహించాలి?.. అందులోనూ స్నాతకోత్సవానికి విశ్వ విద్యాలయ ఛాన్సలర్ హోదాలో రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ వస్తున్నారంటే..ఉప కులపతి ఎస్ ప్రసన్నశ్రీ ఎంత ప్రతిష్ఠాత్మకంగా కార్యక్రమాన్ని చేపట్టాలి. ఇంత పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న స్నాతకోత్సవ వివరాలను మీడియా ముందుకు వచ్చి తెలియజేయటానికి ఆమె ఎందుకంత ఇబ్బంది పడుతున్నారు?..కేవలం తమ యూనివర్సిటీ వాట్స్ యాప్ గ్రూప్ ద్వారా ఒక 'ప్రెస్ నోట్'..ఈ నెల 10న ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో 16, 17 సంయుక్త కన్వొకేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నర్ వస్తున్నారని వర్తమానం. మీడియాకు యూనివర్సిటీ స్నాతకోత్స వం వివరాలు, ఆహ్వానం ఇలాగేనా పంపేది..ఇప్పుడు ఇదే అంశం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

**మీడియా అంటే భయమా..చులకనా?!**

ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం ఉప కులపతి ఎస్ ప్రసన్నశ్రీ కి మీడియా అంటే భయమా..లేక చులకనా?. ఈమె వీసీగా వచ్చిన నాటి నుండి మీడియాతో అంటీ అంటన్నట్టుగానే వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఏదైనా సమాచారం ఇవ్వాలంటే..తమ యూనివర్సిటీ వాట్స్ యాప్ గ్రూప్ ల ద్వారా రోజుకు ఒకటీ రెండు వార్తలు పీఆర్వో పంపిస్తూనే ఉంటారు. అవి అన్ని పత్రికలూ ప్రచురిస్తునే ఉంటాయి. అయితే..నేరుగా మీడియా ముందుకు వచ్చి..తమ విశ్వ విద్యాలయం ఘనత ఇదీ, అభివృద్ధి ఇదీ..సాధించిన విజయాలివిగో..అని మనసు విప్పి చెప్పిన సందర్భాలు తక్కువే. కనీసం.. విశ్వ విద్యాలయంలో స్నాతకోత్సవం శుభ సందర్భంలో అయినా..యూనివర్సిటీ ఛాన్సలర్ హోదాలో గవర్నర్ వస్తున్నప్పుడు మీడియాను సగౌరవంగా ఆహ్వానించి.. కార్యక్రమ విశేషాలు వివరించడానికే సమయం లేకపోయిందా అనేది మీడియా ప్రశ్న.

**మీడియా విషయంలో తడబడుతున్నారు..**

మీడియా విషయంలో యూనివర్సిటీ వీసీగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన వైస్ ఛాన్సలర్..'ఎందుచేతనో' తడబడుతున్నట్లే అనిపిస్తోంది. లేక ఎవరైనా కావాలని మీడియాను దూరం పెట్టమని వత్తిడి తేవడం వల్ల..దూరం పెడుతున్నారా?. ఇదేమీ వ్యక్తిగత కార్యక్రమం కాదు. విశ్వ విద్యాలయ స్నాతకోత్సవం. పట్టాల పండుగ. చదువుల పండుగ. ఏటా ప్రతీ యూనివర్సిటీ ఎంతో అట్టహాసంగా..ఒక పండుగ వాతావరణంలో నిర్వహిస్తుంది. అదే మాదిరిగా నన్నయ యూనివర్సిటీ నిర్వహిస్తోంది. పీహెచ్‌డీ, పీజీ డిప్లొమా, యూజీ అండ్ పీజీ ప్రొఫెషనల్ కోర్సులు పూర్తి చేసిన వారికి పట్టాలు, గోల్డ్ మెడల్స్ గవర్నర్ చేతుల మీదుగా అందుకునే అద్భుతమైన కార్యక్రమం. ఇదేమీ సాదాసీదా కార్యక్రమం కాదు. పెద్ద ఎత్తున ఈ ఉత్సవం నిర్వహించాలంటే..గత అయిదారు నెలల నుంచి ఎంత నెట్వర్క్ ఉండాలి?, టీమ్ వర్క్ చేయాలి?..వీరందరినీ సమన్వయపరచడానికి యూనివర్సిటీ వీసీ ఎంత కష్టపడాలి?..కానీ..మీడియా విషయంలోనే..ఆమె పొరపడుతున్నారో..తడబడుతున్నారో అర్థం కావడం లేదు.

**అవినీతి ఆరోపణలు.. నిజమేనా?!**

నన్నయ విశ్వ విద్యాలయంలో గత కొన్నాళ్లుగా 'అవినీతి' ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ విషయంలో ఇప్పటి వరకూ వీసీ ప్రసన్నశ్రీ తెలిసీ తెలియనట్టుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు వీసీ వ్యవహార తీరుపైనా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. విశ్వవిద్యాలయంలోని కొన్ని విభాగాలలో అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు వెంటనే వీసీ స్పందిస్తే బాగుండేది. లేదా విచారణకు ఆదేసించి, నివేదికలు అందగానే మీడియాకు వివరాలు అందజేసినా పారదర్శకత కనిపించేది. ఇటువంటి చర్యలేమీ లేకుండా.. మౌనంగా ఉండటం, మీడియాకు దూరంగా ఉండటం..కారణాలేమైనా మరిన్ని అనుమానాలకు అవకాశం కల్పించినట్లే అవుతోందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే యూనివర్సిటీ స్వర్ణోత్సవాలు గురించి తెలియజేసేందుకు మీడియా సమావేశం నిర్వహిస్తే..ఇబ్బందులు తప్పవనే ఉద్దేశంతో కొందరు సూచనల మేరకు మీడియా సమావేశం ఏర్పాటు చేయలేదని అంటున్నారు. పాలనాదక్షత నిరూపించుకోవాలంటే..ఇటువంటి సమయంలోనే నీతి, నిజాయితీలను ప్రదర్శించాలి. లేదంటే అవినీతి బురదను కావాలని అంటించుకున్నట్లే అవుతుంది.

**21మంది పీహెచ్‌డీ, 14 మందికి గోల్డ్ మెడల్స్..**

ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం 16, 17వ స్నాతకోత్సవ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ హాజరవుతున్నారని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ తెలియజేశారు. గవర్నర్ కార్యాలయంలో వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ ను మర్యాదపూర్వకంగా కలసి, స్నాతకోత్సవ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. అనంతరం స్నాతకోత్సవానికి సంబంధించిన వివరాలను వీసీ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో 2022-23, 2023-24 విద్యా సంవత్సరానికి చెందిన పీహెచ్.డీ, పీజీ, పీజీ డిప్లొమా, యూజీ అండ్ పీజీ ప్రొఫెషనల్ కోర్సులు పూర్తి చేసిన వారికి పట్టాలు అందిస్తామన్నారు. ఈ 16,17వ స్నాతకోత్సవానికి వివిధ కోర్సులకు చెందిన 722 మంది విద్యార్థులు అప్లై చేసుకున్నారని చెప్పారు. ఈ 722 మందిలో పీహెచ్.డీ 21, గోల్డ్ మెడల్స్ 14, ప్రైజ్ 10, మిగిలిన వారు పీజీ కోర్సులు ఎంఏ, ఎంకామ్, ఎంబీఏ, ఎల్.ఎల్.ఎం, ఎంఎస్సీ, ఎంసీఏ, ఎంఈడీ, ఎల్.ఎల్.బీ., బీఈడీ వంటి కోర్సులు పూర్తి చేసిన వారు ఉన్నారని తెలిపారు. రెండు విద్యా సంవత్సరాలలో విశ్వ విద్యాలయం, అనుబంధ కళాశాలల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 6113 మంది, అండర్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 45337 మంది విద్యార్థుల పట్టాలు ఆమోదిస్తారని తెలియజేశారు. యూనివర్సిటీ ఛాన్సలర్, గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా పీహెచ్.డీ. గోల్డ్ మెడల్స్ పట్టాల ప్రదానం జరుగుతుందని తెలిపారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ విద్యావేత్త, భారతదేశంలోని సిక్కిం విశ్వ విద్యాలయం వ్యవస్థాపక వైస్ ఛాన్సలర్, జె.ఎన్.యూ సీనియర్ ప్రొఫెసర్ మహేంద్ర పీ లామా హాజరవుతున్నారని ఆ ప్రకటనలో వీసీ తెలిపారు.

## అంగన్‌వాడీ, పాఠశాలల్లో కలెక్టర్ హరేంధిర ప్రసాద్

# ఆకస్మిక తనిఖీ..



**పిఠాపురం,(మనసులో మాట) ఏప్రిల్ 08:** పిఠాపురం మండల పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎస్. హరేంధిర ప్రసాద్ బుధవారం జల్లూరు, కుమారపురం గ్రామాల్లోని విద్యా సంస్థలను సందర్శించారు. క్షేత్రస్థాయిలో అందుతున్న సేవలను, వసతులను ఆయన స్వయంగా పరిశీలించారు. జల్లూరులోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, అక్కడి వంటగది, స్టోర్ రూమ్‌లను తనిఖీ చేశారు. నిల్వ ఉన్న సరుకుల నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులతో ముచ్చటించి, వారు నేర్చుకుంటున్న కృత్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా అందించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం కుమారపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు కల్పిస్తున్న తాగునీరు,ఇతర మౌలిక సదుపాయాల గురించి అధికారులతో చర్చించారు. రానున్న పరీక్షల దృష్ట్యా, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని మండల విద్యాధికారిని, ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాడా పీడీ శివరామ్ ప్రసాద్, ఎంపీడీవో స్వప్న, విద్యాశాఖ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రజా దర్బార్ చక్కని వేదిక

**ప్రతి ఫిర్యాదును అత్యంత బాధ్యతతో పరిశీలించి అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలి - రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి**



**ఏలూరు/ చాట్రాయి, ఏప్రియల్ 08(మనసులో మాట)..** చాట్రాయి మండలం బూరుగుగూడెం గ్రామంలో బుధవారం మండల స్థాయి ప్రజా దర్బార్ ను రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, సంబంధిత అధికారులతో కలసి నిర్వహించారు. ప్రజలు నుండి అర్జీలను స్వీకరించి, సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అధికారులకు ఫోన్లో మాట్లాడి పరిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ప్రజాదర్బార్ లో వచ్చిన అర్జీలు సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రజాపాలనలో ప్రజలు భాగస్వామ్యం చాలా అవసరం అని, ప్రజలతో నేరుగా మమేకమై సమస్యలు తెలుసుకోవడం ద్వారా వారికి సంతృప్తికరమైన పరిష్కారం జరుగుతుందని అన్నారు. అధికారులు అంతా సహకరించాలని,ఎప్పుటి కప్పుడు సమస్యలను పరిష్కరిస్తే అర్జీలు సంఖ్య తగ్గుతుందని అన్నారు.ప్రజా సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు క్రమం తప్పకుండా ప్రజాధర్బార్ లు నిర్వహించడం ద్వారా రికార్డు స్థాయిలో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని అన్నారు.



రేపు 'తూర్పు'లో పర్యటించనున్న

# రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 8:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ ఈ నెల 10వ తేదీ శుక్రవారం తూర్పు గోదావరి జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇందుకు సంబంధించి గవర్నర్ కార్యాలయం ద్వారా పర్యటన వివరాలు తెలియ చేయడం జరిగిందన్నారు.

ఈ నెల 10 వ తేదీ ఉదయం 9.40 గంటలకు విజయవాడలోని లోక్ భవన్ నుండి బయలుదేరి 10 గంటలకు విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారు. హెలికాప్టర్ ద్వారా అక్కడి నుంచి ఉదయం 10.05 గంటలకు బయలుదేరి ఉదయం 10.45 గంటలకు రాజమహేంద్రవరం లోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ప్రాంగణంలోని హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. స్వల్ప విరామం తరువాత ఉదయం 11 గంటలకు ఆదికవి నన్నయ యూనివర్సిటీకు చేరుకుని, 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.05 గంటల వరకు నిర్వహించే 16 , 17 సంయుక్త కన్వొకేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 12.15 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి మధ్యాహ్నం 12.20 గంటలకు గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ హెలిప్యాడ్ కు చేరుకుని అతిథి గృహంలో స్వల్ప విరామం తీసుకుంటారు. మధ్యాహ్నం 12.55 గంటలకు హెలికాప్టర్ ద్వారా విజయవాడకు మధ్యాహ్నం 1 గంటకు బయలుదేరుతారు. మధ్యాహ్నం 13.40 గంటలకు విమానాశ్రయానికి చేరుకుని, 1.50 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 2.10 గంటలకు లోక్ భవన్‌కు చేరుకుంటారు.

# గడువు తీరిపోయినా వసూళ్లా

- అశీలుదారుని తీరుపై వ్యాపారుల ఆగ్రహం




రంపచోడవరం మనసులో మాట ఏప్రిల్ 8 అడ్డతీగల మండలంలోని గ్రామపంచాయతీలో అసీలు (పన్ను/ఫీజు వసూళ్లు) వ్యవహారం వివాదాస్పదంగా మారింది. ఈ సంవత్సరం మార్చి నెలాఖరుతో అసీలు వసూళ్లకు సంబంధించిన కాంట్రాక్ట్ గడువు ముగిసినప్పటికీ, కొందరు పాటదారులు ఇంకా వసూళ్లను కొనసాగిస్తున్నట్లు వ్యాపారస్తులు ఆరోపిస్తున్నారు. ఈ పరిణామం స్థానికంగా చర్చనీయాంశంగా మారి, పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.గ్రామస్థుల సమాచారం ప్రకారం, గడువు ముగిసిన తర్వాత కూడా వసూళ్లు కొనసాగడం సాధారణ పరిపాలనా లోపం కాదని, ఇది అధికారులుపాటదారుల మధ్య కుమ్మక్కు ఉన్నదనే అనుమానాలకు దారితీస్తోందని పలువురు విమర్శిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ చర్యలు గ్రామ పంచాయతీ ఆదాయానికి నష్టం కలిగించే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే నిధుల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామపంచాయతీకి ఈ అక్రమ వసూళ్లు మరింత భారంగా మారుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. గడువు ముగిసిన తర్వాత వసూళ్లు కొనసాగితే, ఆ ఆదాయం అధికారికంగా ఖాతాల్లోకి చేరకపోవచ్చనే సందేహం వ్యక్తమవుతోంది. దీంతో గ్రామ అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు తగ్గే అవకాశముంది.ఈ విషయంపై స్పష్టత కోసం గ్రామ పంచాయతీ సెక్రటరీని సంప్రదించడానికి ప్రయత్నించినప్పటికీ, ఆయన స్పందించకపోవడం పరిస్థితిని మరింత అనుమానాస్పదంగా మార్చింది. ప్రజలకు సమాధానం ఇవ్వాల్సిన అధికారులు స్పందించకపోవడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది.గ్రామస్థులు తక్షణమే అసీలు పాటను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే గడువు ముగిసినందున కొత్త టెండర్ ప్రక్రియ చేపట్టి, పారదర్శకంగా వసూళ్లను నిర్వహించాలని వారు కోరుతున్నారు.

ఈ నేపథ్యంలో పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ వెంటనే స్పందించి, గడువు ముగిసిన తర్వాత జరుగుతున్న వసూళ్లపై విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే, గ్రామస్థుల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు సూచించారు.

ఆంధ్రజ్యోతి ఎడిటర్ రాధాకృష్ణ వ్యాఖ్యల తీరు

# పత్రిక విలువలకు విరుద్ధం

స్థానిక ఆంధ్రజ్యోతి కార్యాలయం ఎదుట వైసీపీ శ్రేణులు నిరసన ప్రదర్శన






**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 8:** పత్రికా రంగంలో ఆంధ్రజ్యోతి ఎడిటర్ రాధాకృష్ణ అంత దుర్మార్గుడు ఎవరు ఉండరని, అతని తీరు పత్రికా రంగానికే కళంకం అని వైఎస్ఆర్సీపీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ తీవ్రంగా విమర్శించారు. ఆంధ్రజ్యోతి ఎడిటర్ రాధాకృష్ణ తన పత్రికలో కొత్త పలుకు శీర్షికన అమరావతి పై వ్యాసంలో ఆంధ్రప్రదేశ్లోని వైఎస్ఆర్సీపీ మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. రాధాకృష్ణ వ్యాఖ్యలను నిరసిస్తూ స్థానిక ఆంధ్రజ్యోతి కార్యాలయం వద్ద బుధవారం వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన ప్రదర్శనలో రాష్ట్ర, దేశం మహిళలకు రాధాకృష్ణ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని, రాధాకృష్ణ దుర్మార్గపు వ్యాఖ్యలు ఖండిస్తున్నాం, మీడియా ముసుగులో రాధాకృష్ణ కొత్త పలుకు కాదు చెత్త పలుకు, మహిళలను కించపరిచిన పచ్చ మీడియా విలన్ అని వైసీపీ ఆందోళనకారులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా భరత్ రామ్ మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాదులో ఆంధ్రజ్యోతి కార్యాలయం ఎదుట వేలాది మంది వైసీపీ శ్రేణులు ఆందోళన చేశారంటే రాధాకృష్ణ కృష్ణ సిగ్గుపడాలి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో గత ఎన్నికల్లో కోటీ 30 లక్షల మంది వైసీపీకి ఓట్లు వేశారని గుర్తుంచుకోవాలన్నారు. చంద్ర బాబుకు, లోకేష్ కు రాధాకృష్ణ డప్పు కొట్టుకున్నా తమకు ఏమీ అభ్యంతరం లేదని, వైసీపీ నేతలు, మహిళల జోలికి వస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. పత్రికా స్వేచ్ఛ ముసుగులో అనుచితమైన, దుర్మార్గ రాతలతో మహిళలను కించపరచడం, వైసీపీలోని , భార్యలను చెల్లెళ్ల తో పోల్చి పెళ్లిళ్లు చేయాలని చెత్త రాతలు రాయడం మహిళల మనోభావాలను కించపరచడమేనని మండిపడ్డారు. రాధాకృష్ణ తక్షణం రాష్ట్ర మహిళలకు, దేశ మహిళలకు , భేషరతుగా బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండు చేశారు. భవిష్యత్తులో ఇటువంటి చెత్త రాతలు రాసిన, వైసీపీ మహిళలను కించపరిచిన ఖబడ్దార్ రాధాకృష్ణ.. జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఆంధ్రజ్యోతి కార్యాలయం దగ్గర వైసీపీ శ్రేణులు నిరసన ప్రదర్శన ఉద్రిక్తతకు దారి తీయకుండా సెంట్రల్ జోన్ డీఎస్పీ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ, అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే తలారి వెంకటరావు, డాక్టర్ గూడూరు శ్రీనివాస్, జక్కంపూడి విజయలక్ష్మి, మేడపాటి షర్మిలారెడ్డి, గిరజాల బాబు, నక్కా రాజబాబు, గుర్రం గౌతం, వాసంశెట్టి గంగాధరరావు, మార్గాని సురేష్, దాసి వెంకటరావు, కాటం రజనీకాంత్, దూలం ప్రసాదరావు, మార్తి లక్ష్మి, పోలు విజయలక్ష్మి, సంకిస భవాని ప్రియ, వట్టికూటి కృష్ణ వేణి, అనురాధ , పార్వతీ, తిరగాటి దుర్గారావు, బిల్డర్ చిన్నా, రొక్కం త్రినాథ్, సప్ప ఆదినారాయణ, అరే చిన్ని, వార్డ్ ఇంచార్జీలు, వివిధ విభాగాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# సోలార్ మోడల్ విలేజ్‌గా మలకపల్లి ఎంపిక

- కేంద్రం నుంచి రూ. కోటి గ్రాంట్ -68 గృహాల్లో సోలార్ యూనిట్ల ఏర్పాటు
- జిల్లాకు తొలి మోడల్ విలేజ్ గా గుర్తింపు - పీహెచ్సీ, పాఠశాలలు, వీధి దీపాలకు సోలార్ విద్యుత్తు
- ఎస్సీ, ఎస్టీ లకు ఉచితంగా 2 కిలోవాట్ యూనిట్లు, ఇతరులకి 78 వేల సబ్సిడీ
- కలెక్టర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు





**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 8:** జిల్లాలోని మలకపల్లి గ్రామం సోలార్ మోడల్ విలేజ్‌గా ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. కోటి ప్రత్యేక గ్రాంట్ మంజూరు కావటం ద్వారా గ్రామ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందన్నారు. బుధవారం మలకపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రధాన మంత్రి ఎస్సీ–ఎస్టీ సూర్య ఘర్ యోజన ఉత్సవ్‌లో కలెక్టర్ కీర్తి చేకూరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం రెండు గృహాలలో ఏర్పాటు చేసిన సోలార్ యూనిట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ గ్రామంలోని 68 గృహాలపై సోలార్ పవర్ యూనిట్లు ఏర్పాటు చేయటం వల్ల జిల్లాలో తొలి సోలార్ గ్రామంగా గుర్తింపు పొందిందన్నారు. గ్రామానికి వచ్చిన గ్రాంట్‌తో పీహెచ్సీ, పాఠశాలలు, వీధి దీపాలు, త్రాగునీటి పంపింగ్ వంటి అవసరాలకు సోలార్ విద్యుత్తు అందించే మౌలిక వసతులు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. దీని వల్ల భవిష్యత్తులో విద్యుత్తు ఖర్చు గణనీయంగా తగ్గి, ఆ నిధులతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పథకం అమలు చేస్తున్నదని, అందులో భాగంగా ఉచితంగా 2 కిలోవాట్ సోలార్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రూఫ్‌టాప్ ఉన్న ఇళ్ల యజమానులు ముందుకు వచ్చి ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్తు పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. కొవ్వూరు నియోజకవర్గంలో ఇప్పటికే 4704 మంది దరఖాస్తు చేసుకున్నారని, దశల వారీగా యూనిట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. బీసీ, ఇతర వర్గాలకు రూ.78 వేల సబ్సిడీతో పాటు బ్యాంకు రుణం సదుపాయం కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కే తిలక్ కుమార్, ఇంచార్జి తహసిల్దార్ డీ దుర్గా ప్రసాద్, ఎంపీడీఓ చక్రపాణి రెడ్డి మండల వ్యవసాయ అధికారి రుచిత, టుమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, మద్దిపాటి ప్రకాష్, సిద్దా దుర్గాప్రసాద్, నామన పరమేష్, బేతిన నారాయణ, ఇందుగుల రామకృష్ణ, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు గెడ్డం జగన్, బోడపాటి గంగరాజు, కోడి శంకర్రావు, తీగిరిపల్లి గోపి, బూరయ్య, అన్నమరెడ్డి సత్తిబాబు విద్యుత్తు శాఖ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ కు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి

- ఐజీ ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 8:** విద్యార్థులు ర్యాగింగ్ కు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఉన్నత ఆలోచనలతో ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని ఐజీ ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీలో బుధవారం ర్యాగింగ్, ఆల్కహాలిజం అండ్ డ్రగ్ అబ్యూజ్ అనే అంశంపై ఓరియెంటేషన్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. యూనివర్సిటీ సెమినార్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ, ఐజీ ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐజీ రవికృష్ణ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థులు అందరూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కు ఈగల్ కృషి చేస్తుందని, సుమారు 40 వేల విద్యా సంస్థల్లో ఈగల్ కమిటీలు నియమించి అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాకు ఒక సైబర్ క్రైం పోలీసు స్టేషన్ ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. సైబర్ స్పేస్ నేరాలపై అందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. నేటి టెక్నాలజీ యుగంలో భయం, దురాశ, వ్యామోహం, అవమానం వంటివి సైబర్ నేరాల పెరుగుదలకు కారణాలు అవుతున్నాయని చెప్పారు. ఎక్కువ మంది నేరగాళ్ళు సైబర్ స్పేస్ లో ఉన్నారని యువత అవగాహన కలిగి తల్లిదండ్రులకు, పెద్దలకు సమాజానికి అవగాహన కల్పించాలని చెప్పారు. సైబర్ నేరాలకు సంబంధించిన ఏ సమాచారం వచ్చిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు సమాచారం అందించాలన్నారు. బెట్టింగ్ యాప్స్, లోన్ యాప్స్ బారినపడి ఆత్మహత్యలు చేసుకున్నవారు అనేక మంది ఉన్నారని ఉదాహరణలతో వివరించారు. విశ్వ విద్యాలయంలోని విద్యార్థులంతా గ్రంథాలయాన్ని పూర్తిగా ఉపయోగించుకోవాలని, అధ్యాపకుల మార్గదర్శకంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.

వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ మాట్లాడుతూ సత్యాన్ని అనుసరించి జీవించాలని, రవికృష్ణ రాష్ట్రంలోని నేరాలకు అడ్డాగా ఉన్న ఒక గ్రామాన్ని దత్తత తీసుకుని గత 10 సంవత్సరాల నుండి నేరాలు లేకుండా అరికట్టి గ్రామంలో కార్యక్రమాలు నిర్వహించి, వారందరిని అభ్యున్నతికి కృషి చేస్తున్న మంచి మనిషి రవికృష్ణ అని కొనియాడారు. విద్యార్థులంతా ఇటువంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం కేవలం వ్యక్తిగత విషాదం కాదని, ఇది కలలను, కుటుంబాల భవిష్యత్తులను క్షీణింపజేసే సామాజిక అంటువ్యాధి అని అభివర్ణించారు. మాదక ద్రవ్యాలు స్వర్గంలా మారువేషంలో నరకానికి తీసుకెళ్తాయని, ఆనందాన్ని, ఆరోగ్యాన్ని, గౌరవాన్ని దూరం చేసి ఖాళీ షెల్‌ను వదిలివేస్తుందన్నారు. మీ విద్య కోసం త్యాగం చేసిన తల్లిదండ్రుల గురించి, మిమ్మల్ని గౌరవించే తోబుట్టువుల గురించి ఆలోచించాలన్నారు. మాదక ద్రవ్యాలు బాధను చంపవని, అవి కలలను చంపుతాయని తెలిపారు. ఆ బలహీనత క్షణం మీ సామర్థ్యాన్ని, మీ కెరీర్‌ను, మీరు నిర్మించుకోవాల్సిన వారసత్వాన్ని తుడిచిపెడుతుందన్నారు విద్యార్థులతో డ్రగ్స్, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటామని, వాటి జోలికి పోమని ప్రతిజ్ఞ చేయించారు. అలాగే ఈగల్ ఆంధ్రప్రదేశ్ రూపొందించిన డ్రగ్స్, సైబర్ నేరాల అవగాహన పోస్టర్ లను ఆవిష్కరించారు. అనంతరం అతిథులను సన్మానించి అభినందించారు. అంతకు ముందు తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిశోర్ హాజరై ఐజీ ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణను వీసీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కేవీ స్వామి, స్టూడెంట్ అఫర్స్ డీన్ ఆచార్య ఎన్ ఉదయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




అమలాపురంలో ఆంధ్రజ్యోతి కార్యాలయం వద్ద కు దూసుకొచ్చిన

# వైసీపి నాయకులు అడ్డుకున్న పోలీస్‌లు

**అమలాపురం( మబసులోమాట) ఏప్రిల్ 8:** ఆంధ్ర జ్యోతి ఎండి రాధాకృష్ణ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిపై తన పత్రిక లో వైఎస్ ఆర్సిపి నాయకులు కార్యకర్తల పట్ల అనుచిత వ్యాఖ్యలు వ్రాయడంపట్ల నిరసిస్తూ అమలాపురం లో ఆంధ్రజ్యోతి కార్యాలయం ముట్టడికోసం కోనసీమ జిల్లా అధ్యక్షుడు చిర్లజగ్గిరెడ్డి జిల్లాలో గల నియోజకవర్గాల కో ఆర్డినేటర్లు,నాయకులు కార్యకర్తలతో బుధవారం స్థానిక గడియారస్థంభం సెంటర్ కు చేరుకున్నారు. దీంతో పోలీసులు వారిని అడ్డు కోవడంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీంతో పోలీసులకు వైఎస్ఆర్సిపి నాయకుల మధ్య కొంత సేపు పెనుగులాట జరిగింది. జగ్గిరెడ్డి పోలీస్ అధికారులతో మాట్లాడుతూ కొద్ది సేపు ఇక్కడ నిరసన కార్యక్రమాలు చేసి వెళ్ళి పోతామని చెప్పినా పోలీస్ అధికారులు అందుకు నిరాకరించడంతో వారంతా అక్కడ నుండి వెళ్ళిపోయారు. ఈ కార్యక్రమం లో వైసీపీ జిల్లా అధ్యక్షులు జగ్గిరెడ్డి, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రామచంద్రపురం ఇంచార్జి పిల్లి సూర్య ప్రకాష్, రాజోలు ఇంచార్జి పాముల రాజేశ్వరి దేవి, గన్నవరం ఇంచార్జి గన్నవరపు శ్రీను తోట చిన బాబు, రెడ్డి నాగేంద్ర మణి, వంగా గిరిజ, చెల్లుబోయిన శ్రీను, కటకంశెట్టి ఆదిత్య, కుడుపూడి భరత్ భూషణం, జున్నూరు బాబీ, మట్టపర్తి నాగేంద్ర కొల్లాటి దుర్గా భాయి తదితరులు పాల్గొన్నారు.

# మీడియా పై దాడులా సిగ్గు.. సిగ్గు

కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో జర్నలిస్టుల నిరసన



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 8..** వాస్తవాలు వార్తల రూపంలో ప్రజలకు చేరవేస్తే సహించలేని వైసీపీ పార్టీ నేతలు కార్యకర్తలు మీడియాపై దాడులు చేయడం సిగ్గుచేటని బుధవారం పాత్రికేయులు నిరసన వ్యక్తం చేశారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి హైద్రాబాద్ కార్యాలయం పై వైసీపీ శ్రేణులు చేసిన దాడులు నిరసిస్తూ కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఏబీఎన్ కాకినాడ బ్యూరో అప్పారావు మాట్లాడుతూ రాజధాని అంశంపై జగన్ ద్వంద వైఖరి పై వేమూరి రాధాకృష్ణ చేసిన వ్యాఖ్యలపై దాడులు చేయడం సిగ్గుచేటని,నచ్చకపోతే న్యాయపోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ ప్రతినిధి శివన్నారాయణరెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాజేష్ మాట్లాడారు. అనంతరం మానవహారం ఏర్పాడి నిరసన తెలియచేస్తూ నినాదాలు చేసారు. అధిక సంఖ్యలో పాత్రికేయులు పాల్గొన్నారు.

రీ సర్వే పనుల్లో పారదర్శకతకు

# ప్రాధాన్యం ఇవ్వాలి

- రైతుల సమక్షంలోనే రీ సర్వే కొలతలు చేపట్టాలి
- గ్రౌండ్ ట్రూతింగ్ పనులను పరిశీలించిన కలెక్టర్
- సచివాలయ సేవల్లో జవాబుదారీతనం, పారదర్శకత అవసరం
- రైతులతో ముఖాముఖి -రీ సర్వేపై వివరాలు తెలుసుకున్న కలెక్టర్ కీర్తి చేకూరి





**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 8:** ఉండ్రాజవరం మండలం తాడిపర్రు గ్రామంలో జరుగుతున్న రీ–సర్వే, గ్రౌండ్ ట్రూతింగ్ పనులను జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ప్రత్యక్షంగా పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియను సమగ్రంగా పరిశీలించి, మార్గదర్శకాల ప్రకారం పనులు సక్రమంగా జరుగుతున్నాయా అనే అంశంపై అధికారులను వివరంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించిన కలెక్టర్ కీర్తి చేకూరి, రీ–సర్వే సమయంలో వారికి ముందస్తు సమాచారం అందుతున్నదా, కొలతలు వారి సమక్షంలోనే తీసుకుంటున్నారా, ఎలాంటి సమస్యలు ఎదురవుతున్నాయి వంటి విషయాలను ప్రశ్నించారు. దీనిపై రైతులు సానుకూలంగా స్పందిస్తూ, అధికారులు పారదర్శకంగా సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ భూముల రీ–సర్వే ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా జరగాలని స్పష్టం చేశారు. ప్రతి రైతుకు సరైన సమాచారం అందించడంతో పాటు, వారి సమక్షంలోనే కొలతలు చేపట్టాలని, ఎటువంటి అనుమానాలకు తావులేకుండా విధులు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. అలాగే గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలపై కూడా సమీక్ష నిర్వహించారు. గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న 11 మంది కార్యదర్శుల విధులు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా చూడాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి నుంచి డిజిటల్ అసిస్టెంట్ వరకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ, గ్రామ ప్రజలకు అవసరమైన సేవలను సమయానికి అందించాలని చెప్పారు. సచివాలయ వ్యవస్థ ద్వారా అందిస్తున్న పౌర సేవలపై ప్రభుత్వం ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నదని పేర్కొంటూ, ప్రతి ఉద్యోగి విధి నిర్వహణలో జవాబుదారీతనం, పారదర్శకత పాటించాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట కొవ్వూరు ఆర్డీవో కే ఆనందరావు, జిల్లా సర్వే అధికారి బీ లక్ష్మీ నారాయణ, తహసీల్దార్ ప్రసాద్, సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## అమలాపురంలో ఆంధ్రజ్యోతి కార్యాలయం పై దాడికి యత్నం వైసీపీ విష సంస్కృతికి తార్కాణం

**- ఎంపీ హరీష్ బాలయోగి**

**అమలాపురం (మనసులోమాట) ఏప్రిల్ 8 :** అమలాపురంలోఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడికి ప్రయత్నించిన వైసీపి నాయకులపై అమలాపురం ఎంపి ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇలాంటి చర్యలు పత్రికా స్వేచ్ఛను హరించడమేనన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా సంస్థలు స్వేచ్ఛగా, నిర్భయంగా పనిచేయడం అత్యంత కీలకమని, ఇటువంటి దాడులు పత్రికా స్వేచ్ఛపై దాడిగా పరిగణించబడతాయన్నారు.
ఈ ఘటనలో సంబంధిత వ్యక్తులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం బాధాకరమని, హింసకు పాల్పడటం సమాజానికి హానికరమన్నారు. అమలాపురంలో ఆంధ్రజ్యోతి కార్యాలయం పై దాడి చెయ్యాలని ప్రయత్నం జిల్లాలో వైసీపీ విష సంస్కృతికి అద్దం పడుతోందన్నారు.ప్రజలంతా ఈ ఘటనలను చూస్తున్నారని, అలాగే, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని అందరూ కోరుకుంటున్నారన్నారు. పత్రికా రంగం భద్రతను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఈ సంఘటనపై చట్టం తన పని తాను చేసుకుపోతుందని ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు.

## యుద్ధ కారణాలతో రూ. లక్ష కోట్లతో ఆర్థిక స్థిరీకరణ నిధి ఏర్పాటు హర్షణీయం



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 8..** ఇరాన్ అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం భారత దేశ ప్రజల మీద తీవ్ర ప్రభావం చూపుతున్న నేపథ్యంలో దానికి అనుగుణంగా ప్రధాని మోడీ ముందు చూపుతో రూ, లక్ష కోట్ల రూపాయలతో ఆర్థిక స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి ప్రజా ప్రయోజనాల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత నివ్వడం అభినందనీయమని రమణయ్యపేట మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో జరిగిన ఒక కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన బుధవారం మాట్లాడారు.ప్రపంచవ్యాప్త ఆర్థిక సవాళ్లను ఎదుర్కోవడానికి తగిన ఆర్థిక వెసులు బాటును కల్పించే ఉద్దేశంతో ప్రధాని ఈ నిధిని ఏర్పాటు చేశారని హర్షం వ్యక్తం చేసారు. పశ్చిమాసియా యుద్ధ పరిణామాలతో అన్ని రంగాలలో ఒడిదుడుకులు ఏర్పడనున్నాయని అన్నారు. చమురు ధరల పెరుగుదల దేశ ఆర్థిక వ్యవస్థపై పెను భారంగా మార నుందన్నారు. దేశంలో ఇంధన కొరత రాకుండా, వస్తు సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రస్తుతానికి ప్రధాని మోడీ తీసుకుంటున్న చర్యలు దేశవ్యాప్తంగా ప్రశంసలు లభిస్తున్నాయని అన్నారు. యుద్ధ కారణాలతో ఎగుమతులు, దిగుమతులు తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయని దీంతో కొనుగోలు, అమ్మకాలు తగ్గడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ అమలు పై తీవ్ర ప్రభావం పడనుందని అన్నారు. ఇప్పటికే కేంద్రం రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులలో 60 శాతం మాత్రమే విడుదల చేసిందన్నారు. రానున్న రోజుల్లో కేంద్రం నుండి రావాల్సిన నిధులలో మరింత కోత తప్పేటట్లు లేదని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ఖజానా లోటు 183 శాతం ఉందని ఇది మరింత పెరగనుందని అన్నారు. యుద్ధం వలన ఎదురవుతున్న సవాళ్లను అటు కేంద్రంలో ప్రధాని మోడీ, ఇటు రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు వంటి దృఢమైన నాయకత్వం అధిగమిస్తుందని అడబాల వ్యాఖ్యానించారు.

## చట్టం పై కనీస పరిజ్ఞానం అవసరం...సీఐ దొరరాజు...



**కపిలేశ్వరపురం (మనసులో మాట) ఏప్రిల్ 8..** కపిలేశ్వరపురం మండలం అద్దంకి వారి లంక గ్రామం లొ ప్రజలకు అంగర పోలీస్ ల ఆధ్వర్యంలో చట్టంపై అవగాహన,, సైబర్ నేరాలు, దొంగతనాలు, రోడ్డు సేఫ్టీ, డైల్ 112,శక్తి యాప్ ఆవశ్యకత, యాప్ డౌన్లోడ్, తదితర అంశాలపై అవగాహన కలిగించారు. చట్టలు తెలియదు అనడం అంటే అదీ నేరమేనన్నారు. అవగాహనా కార్యక్రమం లో అద్దంకి వారి లంక గ్రామంలో మండపేట జ× దొరరాజు తో పాటు అంగర ా× హరీష్ కుమార్ అవగాహనా కార్యక్రమం లో వివిధ అంశాలపై గ్రామ ప్రజలతో చర్చించడం జరిగింది, ఈ కార్యక్రమం లో స్థానిక పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంచి విత్తనాలు నాటితే మంచి ఫలాలు

**- మనలో మంచి ఆలోచనలే మన ఉన్నతికి దోహదపడతాయి**

**- గోదావరి గ్లోబల్ యూనివర్సిటీలో ర్యాగింగ్, మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహనా కార్యక్రమంలో ఏపీ ఈగల్ ఐజీపీ ఆకే రవికృష్ణ**





**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 8:** ప్రతి వ్యక్తి తన భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవటానికి వెదురు చెట్టును ఆదర్శంగా తీసుకోవాలని ఏపీ ఈగల్ ఐజీపీ ఆకే రవికృష్ణ అన్నారు. స్థానిక గోదావరి గ్లోబల్ యూనివర్సిటీలో నిర్వహించిన యాంటీ ర్యాగింగ్, ఆల్కహాలిజం, డ్రగ్ అబ్యూజ్ ఓరియంటేషన్, సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈగల్ ఐజీపీ ఆకే రవి కృష్ణ విచ్చేశారు. ఐజీపీని జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ఛైర్మన్ చైతన్య రాజు అధ్యక్షతన నిర్వహించిన ఈ చైతన్య కార్యక్రమం ఐజీపీ ఆకే రవికృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుమారు 1000 మంది వరకు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఐజీపీ ఆకే రవికృష్ణ మాట్లాడుతూ వెదురు తన వేర్లను భూమి లోపలికి ఎంత బలంగా విస్తరించుకుని పైకి ఎదుగుతుందో, దానివలె మనిషి తన వ్యక్తిత్వాన్ని స్థిరపరచుకుని, భవిష్యత్తులో దానివలె ఉన్నత స్థానానికి ఎదగాలని అన్నారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తులో తాను ఏ స్థాయికి ఎదగాలనుకుంటున్నాడో, ముందుగానే నిర్దేశించుకుని ఒక పేపర్ మీద రాసుకుని నిత్యం దాన్ని చూసుకుంటూ దాని ప్రకారం తన భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని అన్నారు. తాను రాజమండ్రి ఆర్ట్ కాలేజీలో డిగ్రీ చదువుకుని అనంతరం వైజాగ్ ఆంధ్ర యూనివర్సిటీలో పీజీ లో చేరిన తర్వాతే తన జీవితం ప్రారంభమైందని తెలిపారు. మంచి విత్తనాలు నాటితే మంచి ఫలాలు వస్తాయని, మన జీవితంలో పైకి ఎదగాలంటే మనలో మంచి ఆలోచనలు నాటాలని, తద్వారా తన భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని విద్యార్థులకు సూచించారు.
అబ్దుల్ కలాం కూడా పేపర్లు వేస్తూ, చదువుకుని, తన భవిష్యత్తును తీర్చిదిద్దుకుని, రాష్ట్రపతి స్థాయికి ఎదిగారని, ప్రతి వ్యక్తిలోనూ అంతర్లీనంగా ఒక శక్తి దాగి ఉంటుందని, దాన్ని గుర్తించి సాధన చేసి, సద్వినియోగం చేసుకుంటే బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందన్నారు. ఈ విషయంలో స్వామి వివేకానందని ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు తెలియపరిచారు. యువతను మత్తు పదార్థాల వైపు వెళ్లకుండా, ఇప్పటి వరకు అనేక కాలేజీల్లోనూ, యూనివర్సిటీల్లోనూ అవేర్నెస్ ప్రోగ్రాం కండక్ట్ చేసి, సుమారు 20 లక్షల మంది వరకు విద్యార్థులను కలసి వారిని చైతన్యపరిచానని తెలియజేశారు. మత్తు పదార్థాలు సేవించడం వలన వ్యక్తి మంచి చెడుల విచక్షణ కోల్పోతాడని, ఒక్కసారి మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితం నాశనం అయిపోతుందన్నారు. విద్యార్థులు, విద్యార్థి దశలోనే అలాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి తన భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని ఐజీపీ ఆకే రవికృష్ణ కోరారు. దేశం సాంకేతికంగా ఎంతో ముందుకు వెళ్తోందని, ఎప్పటికప్పుడు సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను అవగాహన చేసుకుంటూ, తమ జీవితాలను బంగారు మయం చేసుకోవాలనే తన ఆకాంక్షను తెలియజేశారు.
తమ పిల్లలు ఉన్నత స్థాయిలో ఉండాలని ప్రతి తల్లిదండ్రులు కోరుకుంటారని, వారి ఆశలను, ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత విద్యార్థులైన మీ పైనే ఆధారపడి ఉన్నదని, మీ కోసం మీ తల్లిదండ్రుల పడే కష్టాన్ని గుర్తించి చదువుపై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలకు చేరాలని ఐజీ సూచించారు. మత్తు పదార్థాలు, మనం కొనడం వలన, మన భవిష్యత్తు నాశనం అవ్వడమే కాకుండా, మత్తు పదార్థాలు విక్రయించేవారు ఆ ధనాన్ని, వారు దేశ వినాశనానికి ఉపయోగిస్తారని తెలియజేస్తూ, ఢిల్లీ, ముంబై దాడుల గురించి వివరించారు. అలాంటి వాటిని ప్రోత్సహించడం వలన మన దేశ భవిష్యత్తును మనమే నాశనం చేసిన వాళ్లమవుతామని, ప్రతి ఒక్కరూ ఆ విధంగా కాకుండా, మంచి పౌరులుగా దేశానికి ఉపయోగపడేలా తన భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని అన్నారు. భవిష్యత్తులో మనం ఏం కావాలను కోరుకుంటామో బలంగా అనుకోవాలని, నేను ఆ విధంగానే బలంగా అనుకుని ఈ స్థాయికి వచ్చానని, ప్రతి ఒక్కరూ కూడా అలా బలంగా అనుకుని ముందుకు సాగి, మంచి భవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలని సూచించారు.
మత్తు పదార్థాల గురించి ఏ సమాచారం తెలిసిన 1972 కాల్ చేసి తెలియజేయాలని సూచించారు. డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కు ఈగల్ కృషి చేస్తుందని, సుమారు 40 వేల విద్యా సంస్థల్లో ఈగల్ కమిటీలు నియమించి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాకు ఒక సైబర్ క్రైం పోలీసు స్టేషన్ ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. సైబర్ స్పేస్ నేరాలపై అందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. నేటి టెక్నాలజీ యుగంలో భయం, దురాశ, వ్యామోహం, అవమానం వంటివి సైబర్ నేరాల పెరుగుదలకు కారణాలు అవుతున్నాయని చెప్పారు. ఎక్కువ మంది నేరగాళ్ళు సైబర్ స్పేస్ లో ఉన్నారని యువత అవగాహన కలిగి తల్లిదండ్రులకు, పెద్దలకు సమాజానికి అవగాహన కల్పించాలని చెప్పారు.
సైబర్ నేరాలకు సంబంధించిన ఏ సమాచారం వచ్చిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు సమాచారం అందించాలన్నారు. బెట్టింగ్ యాప్స్, లోన్ యాప్స్ బారినపడి ఆత్మహత్యలు చేసుకున్నవారు అనేక మంది ఉన్నారని ఉదాహరణలతో వివరించారు. విశ్వ విద్యాలయంలోని విద్యార్థులంతా గ్రంథాలయాన్ని పూర్తిగా ఉపయోగించుకోవాలని, అధ్యాపకుల మార్గదర్శకంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఐజీ రవికృష్ణ సూచించారు. కార్యక్రమం అనంతరం మత్తు పదార్థాల జోలికి వెళ్ళనని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి, ప్లకార్డులు ప్రదర్శింపజేశారు. ఈ కార్యక్రమంలో ఈగల్ సీఐ లు పీవీ సూర్య మోహన్, వెంకటేశ్వరరావు, ఆర్ఎస్ఐ నరేష్, రాజానగరం ఇన్చార్జి సీఐ నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి రాజధానిగా చట్టబద్ధత కల్పించడం చారిత్రాత్మకం

**మార్నింగ్ కాఫీ క్లబ్ ఆధ్వర్యంలో అమరావతి విజయోత్సావం - రాజధాని చట్టబద్ధతపై హర్షం - స్వీట్స్ పంపిణీ**



**భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 8 :** అమరావతి రాజధానిగా చట్టబద్ధత కల్పించడం చారిత్రాత్మకమని బిజెపి జిల్లా కార్యదర్శి కలిదిండి వినోద్ వర్మ అన్నారు. భీమవరం తాడిమళ్ల వారి కాంప్లెక్స్ లో బుధవారం మార్నింగ్ కాఫీ క్లబ్ అధ్వర్యంలో రాజధాని చట్టబద్ధతపై హర్షం, అమరావతి విజయోత్సావం.. స్వీట్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వినోద్ వర్మ మాట్లాడుతూ రాజధాని అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దడంతోపాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు.రాష్ట్ర జనసేన నాయకులు వబిలిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు అనుకూలమైన ప్రదేశం అమరావతి మహా నగరమని, ఏప్రిల్ 2వ తేదీ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన చారిత్రాత్మక రోజుగా కలకాలం నిలిచిపోతుందన్నారు. క్లబ్ ఫౌండర్ & కన్వీనర్ బొండా రాంబాబు, కో కన్వీనర్ ఓలేటి శ్రీనివాస్, పిఆర్ఓ భట్టిప్రోలు శ్రీనివాసరావు, కారుమూరి సత్యనారాయణ, కనగర్ల రామకృష్ణ మాట్లాడుతూ ఆంధ్రుల కలల రాజధాని అమరావతికి రాజముద్ర పడిందని, ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజల విజయమన్నారు. కురిశెట్టి నాని,గుండు సుమూర్తి , బొండా హనుమంతరావు, కంచర్ల భాస్కరరావు మాట్లాడుతూ అమరావతి రైతుల గౌరవానికి, వారి దీర్ఘకాల పోరాటానికి లభించిన న్యాయమన్నారు. ఆంధ్రప్రదేశ్ ఇక రాజధాని లేని రాష్ట్రం కాదని, ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఏప్రిల్ 6వ తేది గొప్పరోజుగా నిలిచి పోతుందన్నారు. అనంతరం బాటసారులకు స్వీట్స్ పంచిపెట్టారు. కార్యక్రమంలో సన్నిధి గుప్త, తటవర్తి బదరి, వబిలిశెట్టి వెంకటేష్, కారుమూరి కిరణ్, తటవర్తి నారాయణ, బాయ్స్ శ్రీనివాస్, బంగారు రాము, రేపాక మణి మోహన్, బీజేపీ, జనసేన నాయకులు వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

**జిల్లాలో పారి శ్రామికాభివృద్ధితో**

# యువతకు స్వయం ఉపాధి అవకాశాలు



**అమలాపురం (మనసులోమాట) ఏప్రిల్ 8..** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పారి శ్రామికాభివృద్ధికి పెద్దపీట వేస్తూ, యువతకు స్వయం ఉపాధి అవకాశాలు మెరు గుపరచడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లో నిర్వహించిన 19 వ జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశం కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించి సమావేశంలో ఆయన పలు కీలక నిర్ణ యాలు తీసుకున్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్వాయర్ (కొబ్బరి పీచు) ఆధారిత ఉత్పత్తుల తయారీ కోసం నిర్మిస్తున్న ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఎంఎస్ఎంఈ పార్క్ పను లు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఏపీఐఐసీ పంచాయ తీరాజ్ విభాగాలు సమన్వయంతో మౌలిక వసతుల ను కల్పించాలన్నారు. కొబ్బరి పీచు ద్వారా క్వాయర్ బోర్డు సహకారంతో జిల్లాలో అంతర్జాతీయ స్థాయి ఉత్పత్తుల తయారీ సాధ్యసాధ్యాలపై అధ్యయనం చేయాలన్నారు. క్వాయ ర్ జియో-టెక్స్టైల్స్ మ్యాట్లు, ఫైబర్ ఫిట్స్ రబ్బరైజ్డ్ క్వాయర్ మెట్రెస్సులు, కుండీలు అలంకరణ వస్తువులు తయారీ విధానాలను ప్రోత్సహిం చాలన్నారు.
విస్తరాకుల తయారీకి ప్రోత్సాహం
పర్యావరణ హితమైన ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇస్తూ,వక్క, అరటి ఆకులతో విస్తరాకులు తయారీ యూనిట్లను నెలకొల్పేలా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని కమిటీ సభ్యులకు సూచించారు. దీనివల్ల ప్లాస్టిక్ వాడకం తగ్గడమే కాకుండా స్థానిక రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద సముద్రపు నాచు పెంపకం ప్రాసెసింగ్ కొరకు 200 మంది లబ్ధిదారులను ఎంపిక చేయాలని మత్స్య శాఖ జిల్లా గ్రామీణ అభివృ ద్ధి సంస్థ అధికారులు ఆదేశించారు. వీరికి సబ్సిడీతో కూడిన రుణాలు శిక్షణ అందించి, సముద్ర తీర ప్రాంత ప్రజల ఆర్థికాభి వృద్ధికి తోడ్పాటునశీదిం చాలన్నారు. స్థానికంగా ఉత్పత్తి అయ్యే ఖాదీ ఉత్ప త్తుల విక్రయాలకు విస్తృత అవకాశాలు కల్పించే దిశగా జిల్లాలోని ఖాదీ చేనేత ఉత్పత్తులను ప్రజలకు చేరువ చేసేందుకు ఆర్టీసీ డిపోలు, రైతు బజా ర్లు ప్రధాన కూడళ్లలో ప్రదర్శన/విక్రయ కేంద్రాల ఏర్పాటుకు ఆయాశాఖల అధికారుల సమన్వయం కోరాలని ఆదేశించా రు. వీఐపీ స్టోర్స్ లో ప్రత్యేక కౌంటర్ల ద్వారా వీటి మార్కె టింగ్ను బలోపేతం చేయడానికి పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. నూతన పరిశ్రమల స్థాపనకు ఎటు వంటి జాప్యం లేకుండా, సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అన్ని రకాల పరిశ్రమలకు నిర్ణీత గడువులోగా అనుమతులు మంజూరు చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.పారిశ్రామిక వేత్తలకు, స్వయం ఉపాధి పొందే అభ్యర్థులకు జిల్లా యంత్రాంగం అన్ని వేళలా అండగా ఉంటుందని కలెక్టర్ మహేష్ కుమార్ ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డిప్యూటీ జనరల్ మేనేజర్ రాధా మణి జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ అరుణ ఎమ్ ఎస్ ఎం ఇ డైరెక్టర్ అంబటి భూలక్ష్మి, డిపిఓ డి శ్రీనివాసరావు ఎల్ డి ఎం కేశవ్ వర్మ, డిహెచ్ఓ బి వి రమణ పంచాయతీరాజ్ ఎస్ఈ పులి రామకృష్ణారెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కేజీఆర్ఎల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో డా. గోపే ఎడ్వర్డ్ రాజుకు ఘన సన్మానం

భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 8 : కేజీఆర్ఎల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీకి చెందిన పూర్వ విద్యార్థి మరియు అధ్యాపకుడు అయిన డా. గోపే ఎడ్వర్డ్ రాజుకు నేషనల్ సైన్స్ డే ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఫార్మస్యూటికల్ సైన్సెస్ విభాగంలో పి.హెచ్.డీ డిగ్రీను విజయవంతంగా పొందిన సందర్భంగా కాలేజ్ డైరెక్టర్, బోధనా సిబ్బంది మరియు బోధనేతర సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డా. కవల నాగేశ్వరరావు మాట్లాడుతూ,ప్రిన్సిపాల్ డా.డి.రాఘవ, డా. గోపే ఎడ్వర్డ్ రాజు కృషి, పట్టుదల విద్యార్థులకు ఆదర్శమని పేర్కొన్నారు. మరియు కేజీఆర్ఎల్ కాలేజ్ ఆఫ్ ఫార్మ తరపున ఇది నాలుగవ పిహెచ్డీ సాధన కావడం గర్వకారణమని తెలిపారు. తదుపరి, సిబ్బంది అందరూ కలిసి డా. గోపే ఎడ్వర్డ్ రాజుకి శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా. కవల నాగేశ్వరరావు , ప్రిన్సిపాల్ డా.డి.రాఘవ, వైస్ ప్రిన్సిపాల్ డా.కె.నిర్మలా, అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ వీర సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో ఘనంగా గందమ్మ అమావాస్య జాతర




**అన్నవరం మనసులో మాట ఏప్రిల్ 8..** కాకినాడ జిల్లా అన్నవరం పుణ్యక్షేత్రంలో కనకదుర్గమ్మ జాతర సంబరాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రత్నగిరి సత్యదేవుని ఉపాలయమైన కొండ దిగువన వెలసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి గంధమఅమావాస్య జాతర మహోత్సవాలు బుధవారం ఉదయం వైభవంగా అంకురార్పణ జరుపుకున్నాయి. ఉత్సవాల తొలిరోజుఉదయం 8 గంటలకు ప్రధాన ఆలయం నుండి పట్టుచీర, పసుపు, కుంకుమలతో కూడిన 'సారె'ను మంగళ వాయిద్యాల నడుమ వేదమంత్రాలతో అమ్మవారికి సమర్పించారు. జాతరను పురస్కరించుకుని ఆలయమంతటినీ వివిధ రకాల సుగంధ భరిత పుష్పాలతో అత్యంత శోభాయమానంగా అలంకరించారు. నేడు మూలా నక్షత్రం కావడంతో ఆలయ ప్రాంగణంలో లోక కళ్యాణార్థం 'చండీ హోమం' నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణల నడుమ అర్చక బృందం ఈ హోమాన్ని శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. ఈ నెల 17వ తేదీ వరకు పది రోజుల పాటు జాతర కొనసాగుతుందని, ప్రతిరోజూ అమ్మవారికి లక్ష కుంకుమార్చన, నీరాజన సేవలు ఉంటాయని ఆలయ అధికారులు తెలిపారు. తొలిరోజే భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దామోర కృష్ణారావు, టెంపుల్ సూపరింటెంట్ చెక్కుల రమణ, పిఆర్వో గణపతి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కి అభినందనలు తెలిపిన ఏపిఎస్ఆర్ఎం అసోసియేషన్



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 8..** నూతన కాకినాడ జిల్లా కలెక్టరుగా పదవీ భాద్యతలు స్వీకరించిన హరేందిర ప్రసాద్ ను ఏపీఎస్ఆర్ఎమ్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు బుధవారం తెలిపారు. అలాగే జిల్లా రెవెన్యూ అధికారి తిప్పేన్నాయక్ ను కూడా కలిసి అభినందించారు.కార్యక్రమంలో కాకినాడ జిల్లా అధ్యక్షులు కె. పద్మనాభం, జనరల్ సెక్రటరీ టి. నూకరాజు కోశాధికారి శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## 2027 మార్చి వరకు ఉద్యోగుల బదిలీలు బంద్...




**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 8..** దేశవ్యాప్తంగా జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ ప్రారంభం కావడంతో ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీలపై కేంద్ర హోం శాఖ నిషేధం విధించింది. 2027 మార్చి 31 లోగా రెండు దశల కార్యక్రమాలను పూర్తి చేయాలని స్పష్టమైన గడువుని విధించిందినట్లు ఒక ప్రకటన లో బుధవారం తెలిపింది . ఇందులో భాగంగా తెలంగాణలో 85 వేల మంది ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమాలు మొదలయ్యాయి. మొదటి దశలో ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించేందుకు జూన్ 9 వరకు సమయం కేటాయించారు.

మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



ఉండి నియోజకవర్గంలో

## లోవోల్టేజ్ అధికమించడానికి 130 ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు

- ఏడి.వీ.శ్రీనివాసరావు

**ఆకివీడు, (మనసులో మాట) ఏప్రిల్. 8 :** ఉండి నియోజకవర్గంలో వోల్టేజ్ అధిగమించడానికి నియోజకవర్గంలో మొత్తం 130 ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు ఏడి వీ శ్రీనివాసరావు తెలిపారు. న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా నియోజకవర్గంలో ఏసీలు, కూలర్లు, వంటివి అధిక వినియోగం ఉంటుందని, వినియోగదారులు విద్యుత్తును అధికంగా వినియోగించడం వల్ల లో వోల్టేజ్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని. లో వోల్టేజ్ ప్రాంతాలను గుర్తించి విద్యుత్ వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విద్యుత్తు అందించాలని ఆకాంక్షతో నియోజకవర్గంలో పలు ప్రాంతాలను గుర్తించి లో వోల్టేజ్ ను అధిగమించి ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ముందస్తు తగు ఏర్పాట్లు చేసామని ఈ సందర్భంగా తెలిపారు. నియోజకవర్గంలో కాళ్ల మండలం కోలనపల్లి గ్రామంలో ఏ.పీ.ఈ.పీ.డీ.సీ.ఎల్ సంస్థ సారథ్యంలో సబ్ స్టేషన్ మూడుకోట్ల 94 లక్షల రూపాయలతో నిర్మాణం జరుగుతుందని,త్వరలోనే పని పూర్తి చేస్తామని సబ్ స్టేషన్ వినియోగంలోకి వస్తే కొంతమేర కోతలు లేని విద్యుత్తును వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి వి.శ్రీనివాసరావు, ఆకివీడు ఎలక్ట్రికల్ ఏఈ లారెన్స్, మరియు నాగేశ్వరావు, ఆఫీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

ఉండి లో రోజురోజుకు అంతరించిపోతున్న

## వేపచెట్లు స్థానికులు ఆందోళన



**ఉండి, (మనసులో మాట) ఏప్రిల్. 8 :** ఉండిలో మండల వ్యాప్తంగా ఉన్న పలు వేపచెట్ల సంఖ్య రోజురోజుకు తగ్గుతూ ఉండటం ఆందోళన కలిగిస్తోంది. వైరస్‌లు, ఫంగస్ వ్యాధుల ప్రభావంతో అనేక వేపచెట్లు ఆకస్మికంగా ఎండిపోతున్నాయి. వాతావరణ మార్పులు, నీటి కొరత కూడా ఈ సమస్యను మరింత తీవ్రమయ్యేలా చేస్తున్నాయి. అదనంగా వ్యవసాయంలో రసాయనాల అధిక వినియోగం చెట్ల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. ప్రస్తుతం ఉండి మండలం తో పాటు జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి కనిపిస్తుందని వేపచెట్టు ఔషధ గుణాలు కలిగిన అమూల్యమైన వనరుగా ప్రసిద్ధి చెందింది. ఇది గాలి శుద్ధి చేయడంలో ముఖ్య పాత్ర పోషించడంతో పాటు సహజ కీటకనాశినిగా కూడా ఉపయోగపడుతుందనీ స్థానిక నిమ్మల పేటకు చెందిన కిలారి శివ న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతు,హిందువులు దేవత వృక్షంగా భావించి పూజలు చేస్తారు ఇవి ఇలా ఎండి పోవడం అపచారంగా భావిస్తున్నామంటూ ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు, నిపుణులు ఈ వైరస్ గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని,ప్రజలు కోరుతున్నారు.అలాగే వేప మొక్కల నాటకం పెంచడం, చెట్ల సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడం, రసాయనాల వినియోగాన్ని తగ్గించడం వంటి చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో వేపచెట్లు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని పర్యావరణవేత్తలు గ్రామస్తులు తదితరులు హెచ్చరిస్తున్నారు.

## అన్నవరం దేవస్థానం పాలకవర్గ సభ్యురాలిగా లోవ కుమారి

- అభినందించిన ఎమ్మెల్యే దివ్య



**తుని, (మనసులో మాట) ఏప్రియల్ 08..** కాకినాడ జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం పాలకవర్గ సభ్యురాలుగా తొండంగి మండలం, గోపాలపట్నం గ్రామానికి చెందిన దళిత మహిళ ఇండుగపల్లి లోవ కుమారుని నియమించారు. ఈమెకు దేవస్థానం పాలకవర్గంలో చోటు కల్పించినందుకు దళిత సంఘాలు, మహిళా సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా లోవ కుమారి మాట్లాడుతూ దేవస్థానం పాలక వర్గం కమిటీలో చోటు కల్పించడానికి సిఫార్సు చేసిన ఎమ్మెల్యే యనమల దివ్య కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, పార్టీలో అంకితభావంతో పనిచేసే వారికి గుర్తింపు పొందడానికి ఇదొక ఉదాహరణ అని తెలియజేశారు. లోవ కుమారిని మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు మరియు తుని నియోజకవర్గంలో ఉన్న కూటమి కార్యకర్తలు, అభిమానులు, నాయకులు అభినందించారు.

కోటిలింగేశ్వర స్వామి ఆలయానికి

# మహిమాన్విత ఆర్చ్ నిర్మాణం

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, చైర్మన్ కొయ్యల రమణ

- రూ. 20 లక్షలతో నిర్మాణం పనులకు శంకుస్థాపన - హాజరైన ప్రముఖులు







**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 8:** గోదావరి గట్టు కోటిలింగాల రేవులో కొలువైన కోటిలింగేశ్వర స్వామి ఆలయానికి మహిమాన్వితమైన ఆర్చ్‌ను నిర్మిస్తున్నట్టు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే అన్నారు. స్థానిక కోటిలింగాలపేట రోడ్డు ప్రారంభం వద్ద రూ. 20 లక్షలతో నిర్మించతలపెట్టిన ఆర్చ్ నిర్మాణం పనులకు ఆలయ చైర్మన్ కొయ్యల రమణ శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ తన హయాంలో కోటిలింగేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే ప్రధాన మార్గంలో ఆర్చ్ నిర్మాణానికి అంకురార్పణ జరగటం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. “అభివృద్ధి మన భవిష్యత్తు అయితే... ఆధ్యాత్మికత మన మూలాలన్నారు. ఈ రెండూ కలిసినప్పుడే సమాజం సంపూర్ణంగా ముందుకు సాగుతుంది” అన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు.

**రూ. 20 లక్షలతో ఆర్చ్ నిర్మాణం - అద్భుత డిజైన్..**

ఆలయ చైర్మన్ కొయ్యల రమణ... దాతల సహకారంతో సుమారు రూ. 20 లక్షల వ్యయంతో ఈ ఆర్చ్ నిర్మాణం చేస్తున్నట్టు తెలిపారు. రెండు నెలల్లో పనులు పూర్తవుతాయని వెల్లడించారు. ఇప్పటికే రూపొందించిన డిజైన్ భక్తులను ఆకట్టుకునే విధంగా ఉందని ఎమ్మెల్యే వాసు అభినందించారు.

**ఏప్రిల్ 12న భారీ అభివృద్ధి పనుల ప్రారంభం..**

ఈ నెల 12న ఎండోమెంట్స్ మంత్రి నగరానికి వస్తున్నారని ఆ సందర్భంగా రూ. 7 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతారని తెలిపారు. మొత్తంగా రూ. 9 కోట్ల 10 లక్షల నిధులు నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి తమ కూటమి ప్రభుత్వం కేటాయించినట్లు వెల్లడించారు.

**ఇది వాగ్దానం కాదు... అమలు..**

గతంలో పుష్కరాల పనులపై వచ్చిన ప్రశ్నలకు సమాధానంగా... “రోడ్లు, జంక్షన్లు అభివృద్ధి చేస్తాం... కానీ దేవాలయాల మహిమాన్వితను పెంచటం మా మొదటి ప్రాధాన్యత” అని ఎమ్మెల్యే వాసు స్పష్టం చేశారు.

**15 ఏళ్ల కల నెరవేరింది: పంతం కొండలరావు..**

పంతం ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ పంతం కొండలరావు మాట్లాడుతూ ఈ ఆర్చ్ నిర్మాణం కోసం 15 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నామని, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సహకారంతో ఈ కల సాకారమైందని తెలిపారు. దాతలు, వ్యాపారవేత్తలు అందరూ చూపిన సహకారం అభినందనీయమన్నారు.

**ఆలయ అభివృద్ధికి మరిన్ని ప్రణాళికలు : చైర్మన్ కొయ్యల రమణ..**

దేవస్థానం చైర్మన్ కొయ్యల రమణ మాట్లాడుతూ తమ కమిటీ ప్రమాణ స్వీకారం చేసిన రోజునే ఆర్చ్ నిర్మాణం సంకల్పించామని, దాతల సహకారంతో ఆ సంకల్పం కార్యరూపం దాలుస్తోందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. దేవాలయాల అభివృద్ధి ద్వారా సంస్కృతి, సంప్రదాయాలు కాపాడబడతాయన్నారు. దేవాలయం ఉన్న చోట ధర్మం ఉంటుందని, ధర్మం ఉన్న చోట అభివృద్ధి తప్పకుండా ఉంటుందన్నారు. కాగా ఈ కార్యక్రమానికి స్థానిక వ్యాపారవేత్తలు, భక్తులు విరాళాలు అందించారు. ముఖ్యంగా బిక్కిన రవి అనే వ్యక్తి రూ. 1,01,118లు విరాళం అందించడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గన్ని కృష్ణ, కాశీ నవీన్ కుమార్, వర్రే శ్రీనివాసరావు, అత్తి సత్యనారాయణ, నందివాడ దినేష్, కంటిపూడి శ్రీను, రెడ్డి మణేశ్వరరావు బుడ్డిగ రవి, బంగారు నాగేశ్వరరావు, జవ్వాది మురళి, బొర్రా చిన్ని, ఆలయ డైరెక్టర్లు తోట కిరణ్, గుబ్బల గంగాభవాని, జొన్నా సత్యవేణి, వంగండ త్రివేణి, సంపంగి లక్ష్మీదుర్గ, అలజంగి దేవుడు, జీవీఆర్ రెడ్డి, నిమిష కవి, పిల్లి ప్రసాద్, మద్దుకూరి అనురాధ, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల వసూళ్లలో సిబ్బంది పాత్ర అభినందనీయం

- కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 8:** ఆస్తి పన్ను రికార్డు స్థాయి వసూళ్లలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయమని కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. నగర పాలక పీజీఆర్ఎస్ హాల్ లో రెవెన్యూ యంత్రాంగంతో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. 2025-26 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 82.41 శాతం పన్ను వసూళ్లు సాధించడం వెనుక రెవెన్యూ అధికారులు, సిబ్బంది కృషి ఎంతో దాగి ఉందని ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇదే ఉత్సాహాన్ని రానున్న రోజుల్లోనూ కొనసాగించాలని సూచించారు. అలాగే సకాలంలో పన్ను చెల్లించేవారిని ప్రోత్సహించడానికి 2026-27 ఆర్థిక సంవత్సరపు ఆస్తి పన్ను మొత్తాన్ని ఏకకాలంలో చెల్లించిన యజమానులకు రాష్ట్ర ప్రభుత్వం 5 శాతం రాయితీని కల్పించిందన్నారు. ఒకే సారి ఆస్తి పన్నులు చెల్లించడం ద్వారా యజమానులకు కూడా ఐదు శాతం రాయితీతో పాటు వడ్డీ భారం తగ్గుతుందన్నారు. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్నుకు సంబంధించి 50 శాతం వడ్డీ రాయితీని ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సదావకాశాన్ని పన్ను చెల్లింపుదారులు సద్వినియోగం చేసుకునేలా రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడంలో ఇటువంటి స్కీంలు ఎంతో దోహదపడతాయని.. కావున ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పీవీ రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్ వెంకటరమణ, రెవెన్యూ అధికారి సీహెచ్ శ్రీనివాసరావు, మేనేజర్ ఎండీ అబ్దుల్ మలిక్, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# వాడపల్లి వెంకన్నకు 4టన్నుల కూరగాయలు

- మొక్కు తీర్చుకున్న నాళం రోశయ్య, సుజాత దంపతులు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 8:** కలియుగ ప్రత్యక్ష దైవం ద్వారకాతిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి డైరెక్టర్‌గా పనిచేసిన నాళం సుజాత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నాళం లక్ష్మి సూర్యనారాయణ (రోశయ్య) దంపతులు 4 టన్నుల కూరగాయలను అన్నదాన కార్యక్రమం నిమిత్తం వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి పంపించి మొక్కు తీర్చుకున్నారు. ఆలయ ధర్మకర్తల మండలి డైరెక్టర్‌గా సేవ చేసే భాగ్యాన్ని కల్పించిన స్వామి వారికి అన్నదానం నిమిత్తం కూరగాయలు అందిస్తామని నాళం రోశయ్య, సుజాతలు మొక్కుకున్నారు. ఈ మేరకు మొక్కు తీర్చుకుంటూ 4 టన్నుల కూరగాయలతో బుధవారం బయలుదేరిన వాహనాన్ని పాలచర్ల గ్రామంలోని కోదండ రామాలయం వద్ద నుండి సూర్య ఉపాసకులు వడలి కుమార శర్మ, కొత్తూరి అన్నపూర్ణయ్యశర్మ (అనిల్ శర్మ)లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాళం రోశయ్య, సుజాత దంపతులు చేస్తున్న ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను అభినందించారు. స్వామి వారికి మరింతగా సేవచేసే అవకాశం భగవంతుడు నాళం దంపతులకు కల్పించాలని ఆకాంక్షించారు. వీరి ఆధ్మాత్మిక సేవా కార్యక్రమాలు కారణంగా వారి కుటుంబంతో పాటు, గ్రామం సస్యశ్యామలం కావాలని ఆకాంక్షించారు. నాళం రోశయ్య మాట్లాడుతూ ద్వారకాతిరుమలలో స్వామి వారి సేవ చేసుకునే భాగ్యం లభించడం పూర్వ జన్మ సుకృతం అన్నారు. ఆ భాగ్యం కల్పించిన స్వామి వారికి అన్నదానం నిమిత్తం కూరగాయలు అందించాలన్న మొక్కును తీర్చుకుంటూ గత నెలలో ద్వారకాతిరుమలకు 4టన్నుల కూరగాయాలను పంపించామని, ఇప్పుడు వాడపల్లి వెంకన్నకు అన్నదాన నిమిత్తం కూరగాయాలు పంపుతున్నామని తెలిపారు. స్వామి వారికి మరింతగా సేవ చేసి తరించే భాగ్యం కల్పించాలని స్వామి వారిని కోరుకుంటున్నామన్నారు. రాజానగరం మండలం వైసీపీ నాయకుడు గంగిశెట్టి సోమేశ్వరరావు మాట్లాడుతూ నాళం రోశయ్య, సుజాత దంపతులు ద్వారకాతిరుమల ట్రస్టు డైరెక్టర్‌గా చేసిన సేవలు అభినందనీయం అన్నారు. ద్వారకాతిరుమలలో శ్రీవారిని ఎంతోమంది భక్తులు దర్శించుకోవడానికి సహకరించారని, బస్సులను ఏర్పాటు చేసి ఎంతో మంది భక్తులకు దర్శన భాగ్యం కల్పించారని తెలిపారు. దేవుని సేవ చేసేందుకు వీరికి మరిన్ని అవకాశాలు దక్కాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మిద్దే వీర్రాజు, మంచినీడి వీరబాబు, పిల్లా సత్య, సిద్ధిరెడ్డి బాబి, పిల్లా శ్రీను, వేముల తాతారావు, వేమగిరి కృష్ణ, వేముల శ్రీను, కామిరెడ్డి వీరపండు, పిల్లి లక్ష్మీనారాయణ, బోయిడి గణపతి, దేవాబత్తుల దుర్గాప్రసాద్, కోసూరి భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## జి పాట్ ఫలితాల్లో శశాంక్ కు 926 ర్యాంక్ - సత్కరించిన ఫార్మసీ కళాశాల ప్రతినిధులు





**తాళ్లరేవు (మనసులో మాట ఏప్రిల్ 8:** ఆల్ ఇండియా స్థాయిలో నిర్వహించిన జీ పాట్-2026 ఫలితాలలో కోరింగా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థి దోమ శశాంక్ 926వ ర్యాంకును సాధించాడు. ఈ నేపథ్యంలో కళాశాలలో జరిగిన ఫేర్వెల్ కార్యక్రమంలో శశాంక్ ను కళాశాల చైర్మన్ దున్నా జనార్ధనరావు, సెక్రటరీ ప్రగళ్లపాటి కనకరాజు, డైరెక్టర్ లు చిట్టూరి కలికిమూర్తి, ప్రగళ్లపాటి నాగమణి, దున్నా ఉమ, ప్రిన్సిపాల్ సువర్ణజ్యోతి, ఏఓ, నాగ రత్నమాల తదితరులు దుశ్శాలువాతో సత్కరించి అభినందించారు. జాతీయ స్థాయిలో 926వ ర్యాంకు సాధించి కళాశాల ప్రతిష్ఠను ఇనుమడింపజేసాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దున్నా శ్రీకాంత్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## ఎస్సీ, ఎస్టీలు ‘ఉచిత సూర్య ఘర్’ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ హరేంద్ర ప్రసాద్

**పిఠాపురం( మనసులో మాట) ఏప్రిల్ 8:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ‘ఉచిత సూర్య ఘర్‘ పథకాన్ని జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారులు అందిపుచ్చుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం పిఠాపురం మండలం జల్లూరు గ్రామంలో ఈ ఉచిత సోలార్ పథకాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా గ్రామంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కలెక్టర్ ఘనంగా నివాళులర్పించారు. అనంతరం లబ్ధిదారుల ఇళ్ల వద్ద ఏర్పాటు చేసిన సోలార్ యూనిట్లను నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పేద కుటుంబాలపై, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలపై విద్యుత్ బిల్లుల భారం పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వినియోగం ద్వారా ఆర్థికంగా లబ్ధి పొందవచ్చని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, ఫైవ్ మాన్ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, ఓదూరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు. వీరు సోలార్ విద్యుత్ ప్రాముఖ్యతను, దానివల్ల కలిగే దీర్ఘకాలిక ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలఅధికారులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## టెన్త్ స్పాట్ లో ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించండి

- ఆర్జేడీ కి వినతి పత్రం అందజేసిన యూటీఎఫ్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 8:** ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి మూల్యాంకనం (స్పాట్ వాల్యుయేషన్)లో ప్రవేశపెట్టిన కొత్త విధానం ఉపాధ్యాయులను తీవ్ర ఒత్తిడికి గురించేస్తోందని యూటీఎఫ్ ప్రతినిధులు ఆర్జేడీ జీ నాగమణి, డీఈవో కే వాసుదేవరావు దృష్టికి తీసుకువచ్చారు. టాబ్ ల ద్వారా మార్కులను ఆన్ లైన్ చేయడంలో తీవ్ర జాప్యం జరగటంతో విపరీతమైన ఒత్తిడికి గురవుతున్నారు అన్నారు. ఒక స్పెషల్ అసిస్టెంట్ రోజుకి 80 జవాబు పత్రాలను ఒక్కొక్కటీ మూడు సార్లు స్కాన్ చేయడం చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. కనుక రోజుకి 30 జవాబు పత్రాలనే దిద్దేలా చూడాలని, లేదా.. గత సంవత్సరం మాదిరిగానే మాన్యువల్ పద్ధతిలో మూల్యాంకనాన్ని నిర్వహించాలని ఆ వినతి పత్రంలో కోరారు. అలాగే స్పెషల్ అసిస్టెంట్లకు కూడా టేఏ, డీఏలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పీ జయకర్, జిల్లా అధ్యక్షుడు ఈవీఎస్ఆర్ ప్రసాద్, గౌరవ అధ్యక్షుడు వెంకటరమణ, జిల్లా కార్యదర్శులు మొండ్రేటి నరేష్, కే రమేష్ బాబు, శ్రీనివాసన్ లు పాల్గొన్నారు.

## ద్వారకాతిరుమల వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ట్రస్ట్ బోర్డు మెంబరుగా పల్లె శ్రీనివాస్ రెడ్డి






**అనపర్తి (మనసులో మాట) ఏప్రిల్ 8:** ద్వారక తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ గా బిక్కవోలు గ్రామానికి చెందిన, పల్లె శ్రీనివాసరెడ్డి (వాసు గారు) నియతులైన సందర్భంగా, పల్లె శ్రీనివాసరెడ్డిని సత్కరించిన శుభాకాంక్షలు తెలిపిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.

## కొప్పవరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**అనపర్తి,( మనసులో మాట) ఏప్రిల్ 8 :** అనపర్తి మండలం కొప్పవరం గ్రామంలో రైతు సేవా కేంద్రం లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. అనంతరం అమరావతి ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాశ్వత రాజధానిగా గెజిట్ నోటిఫికేషన్ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన సందర్భంగా కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, కూటమి నాయకులు కర్రి వెంకటరామారెడ్డి, తమలంపూడి సుధాకర్ రెడ్డి, రావాడ నాగు, మరియు అధికారులు ఎంపీడీవో ఎం రామకృష్ణారెడ్డి తాసిల్దార్ అనిల్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి సురేష్, కొప్పవరం గ్రామ ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



# దూసుకొస్తున్న సూపర్ ఎల్నినో

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 8..** ఈ ఏడాది భూమిపై అత్యంత శక్తిమంత మైన సూపర్ ఎల్నినో ఏర్పడే అవకాశం ఉందని భారత శాస్త్రవేత్తలు బుధవారం హెచ్చరించారు. ఈ ఆర్థిక సంవత్సరం జూన్ నుంచి ప్రారంభమై ఆగస్టు నాటికి ఇది తీవ్రరూపం దాల్చవచ్చని ఈసీఎండబ్ల్యూఎఫ్ అంచనా వేసింది. దీని ప్రభావంతో ప్రపంచ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు భారీగా పెరిగి, రుతుపవనాల్లో అసాధారణ మార్పులు సంభవించే ప్రమాదం హెచ్చరించింది. స్ట్రాంగ్ ఎల్నినో ఏర్పడేందుకు 80 శాతం అవకాశాలు న్నాయని నిపుణులు పేర్కొన్నారు.

## అత్తింటి వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య



**గండేపల్లి (మనసులో మాట) ఏప్రిల్ 8:** గండేపల్లి పోలీసులు వివరాల మేరకు గండేపల్లి మండలం యల్లమిల్లి గ్రామానికి చెందిన మందనక్క స్వర్ణకుమారి ( 19) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గత మూడు సంవత్సరాల క్రితం రంగంపేట మండలం ముకుందవరం గ్రామానికి చెందిన ప్రసాద్ కుమార్ తో వివాహమైంది. వివాహం అయినప్పటినుండి భార్యాభర్తల మధ్య వివాదం నెలకొంటుంది. అయితే బేధింపులు తాళలేక స్వర్ణ కుమారి ఈ ఏడాది జనవరిలో పుట్టింటికి తల్లిదండ్రులు వద్దకు వచ్చింది. మంగళవారం ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కేసు గండేపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఏలూరులో ప్రకృతి వ్యవసాయంపై జిల్లా స్థాయి శిక్షణ

**- ఎల్నినో ప్రభావానికి ముందస్తు చర్యలపై అవగాహన**




**ఏలూరు, ఏప్రిల్, 8(మనసులో మాట) ..** ఎల్నినో ప్రభావంతో పంటల దిగుబడులు తగ్గకుండా ఉండేందుకు రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించి ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా చెప్పారు. ఐఏడీపీ హాల్లో బుధవారం ప్రకృతి వ్యవసాయ అమలుపై 3వ రోజున 154 మంది కేడర్కు విస్తృత స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. . ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి ఎస్కే అబ్బైబ్ బాషా మరియు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ బి. వెంకటేష్ ఎల్నినో ప్రభావంతో పంటల దిగుబడులు తగ్గకుండా ఉండేందుకు రైతులకు అవగాహన కల్పిస్తూ ఇది పసిఫిక్ మహాసముద్రంలో సముద్రపు నీటి ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల ఏర్పడి భారతదేశంలో వర్షపాతం తగ్గించి ఎండలు పెరగడానికి కారణమవుతుందని వివరించారు. ఈ పరిస్థితుల్లో ముఖ్యంగా డ్రౌట్ ప్రూఫింగ్ మోడల్, హాఫ్ మూన్ మోడల్ వంటి పద్ధతులు అమలు చేయడంతో పాటు ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ (ృవీఱూ) విధానాన్ని విస్తృతంగా అమలు చేయాలని, ప్రతి రైతుకు నవధాన్యాలు విత్తన కిట్లు అందించి అవగాహన పెంచాలని తెలిపారు. నవధాన్యాలు ద్వారా సంవత్సరం పొడవునా పచ్చదనం నిలిచి కలుపు నియంత్రణ, నేలలో కార్బన్ శాతం పెరుగుదల, పురుగులు మరియు వ్యాధుల నియంత్రణ, సూక్ష్మజీవుల చురుకుదనం, నీటి నిల్వ సామర్థ్యం మెరుగుదల వంటి ప్రయోజనాలు లభిస్తాయని వివరించారు. అదనంగా నవధాన్యాల పంటలు పశు వులకు పోషకమైన పచ్చిమేతగా ఉపయోగపడటంతో పాటు వానపాముల సంఖ్య పెరిగి నేల సారవంతం అవుతుందని, రసాయనాల వినియోగం తగ్గుతుందని తెలిపారు. ప్రస్తుతం రసాయన మరియు ప్రకృతి వ్యవసాయం రెండింటినీ అనుసరిస్తున్న రైతులను పూర్తిగా సీడ్ టు సీడ్ ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించాలని తెలిపారు, కేడర్ ఱవెతీజూ లా ను సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకొని వ్యవసాయ కార్యకలా పాల పర్యవేక్షణలో ఊర్వి యాప్ ను సమర్థంగా వినియోగించాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండే ఆహారం రసాయన అవశేషాలు లేకుండా ఆరోగ్యకరంగా ఉండటంతో పాటు జీవ వైవిధ్యం పెరిగి పర్యావరణ సమతుల్యత కాపాడబడుతుం దని, ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు ఇది కాలానుగుణ అవసరమని పేర్కొన్నారు.

# ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో..

**- లీగల్ ఎయిడ్ సేవలను వినియోగించుకోవాలి - డీఎల్ఎస్ఏ కార్యదర్శి ఎన్ శ్రీలక్ష్మి**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 8:** తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్ శ్రీలక్ష్మి రాజమహేంద్రవరం కేంద్ర కారాగారం, మహిళా కారాగారాన్ని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కారాగారాలలో ఆహార ప్రమాణాలు, ఇతర సదుపాయాలను పరిశీలించారు. అనంతరం ఖైదీలతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఖైదీల తరపున ఉచితంగా వాదించేందుకు న్యాయవాదులు అవసరమైనా, బెయిల్ పిటిషన్లు దాఖలు చేయాలన్నా, పై కోర్టుల్లో అప్పీలు చేయాలన్నా లేదా మరే ఇతర న్యాయ సహాయం కావాలన్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సేవలను పొందేందుకు సంస్థ నియమించిన పారా లీగల్ వాలంటీర్ల ద్వారా తమ అర్జీలను సమర్పించాలని సూచించారు. అలాగే ముద్దాయిలు, ఖైదీల కోసం పనిచేస్తున్న లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# ఎయిర్టెల్ టవర్ ఉన్నా ప్రయోజనం లేదు

**- రూ.350 రీఛార్జ్ వృథా సిగ్నల్ కోసం పక్కగ్రామాల దారి భరతనాపల్లి**



**రంపచోడవరం (మనసులో మాట) ఏప్రిల్ 8..** టవర్ ఉంది, సిగ్నల్ లేదు, రూ. 350 రీఛార్జ్ ఉంది, ఫోన్ మాత్రం పనిచేయదు. భరతనాపల్లి గ్రామ గిరిజనుల పరిస్థితి ఇదే. తమ చేతులతోనే ప్రతి నెల రూ. 350 ఖర్చు పెట్టుకుంటూ కూడా సేవలు పొందలేని పరిస్థితిలో ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గత రెండురోజులుగా గ్రామంలో సిగ్నల్ పూర్తిగా లేకపోవడంతో కాల్స్ వెళ్లడం లేదు, రావడం లేదు. ఎప్పుడు సిగ్నల్ వస్తుందో, ఎప్పుడు పోతుందో ఎవరికి తెలియని అనిశ్చితి నెలకొంది. చివరకు ఫోన్ మాట్లాడుకోవాలంటే రెండు మూడు కిలోమీటర్లు దూరంలోని పక్క గ్రామాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

పీసా చట్టం ఉపాధ్యక్షుడు గొల్లపూడి సత్తిబాబు మాట్లాడుతూ టవర్ ఏర్పాటు సమయంలో ఎయిర్టెల్ సిమ్‌లు తీసుకోవాలని విస్తృతంగా ప్రచారం చేసి గ్రామస్తులను మార్చుకున్నారని తెలిపారు. ఇప్పుడు అదే గ్రామంలో సిగ్నల్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ఎవరూ స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కరెంటు నిలిచిపోయిన వెంటనే టవర్ పనిచేయడం ఆగిపోతుంది. ఏర్పాటు చేసిన జనరేటర్ సక్రమంగా నడవడం లేదు. ఫైబర్ లైన్లు దెబ్బతిన్నా మరమ్మతులు చేయడానికి సిబ్బంది కనిపించడం లేదు. ఒకసారి సిగ్నల్ పోతే గంటలు కాదు రోజులు గడిచినా తిరిగి రావడం లేదు.

రూ. 350 రీఛార్జ్ చేస్తే సేవలు రావాలి, కానీ ఇక్కడ డబ్బులు మాత్రమే వెళ్తున్నాయి, సేవలు మాత్రం రావడం లేదు. టవర్ ఉన్నా ఉపయోగం లేకపోతే ఆ టవర్ ఎందుకు అనే ప్రశ్న గ్రామంలో వినిపిస్తోంది.

సిగ్నల్ లేకపోవడంతో అత్యవసర సమయంలో కూడా ఫోన్ ఉపయోగించలేని పరిస్థితి నెలకొంది. వైద్య అవసరాలు, అత్యవసర సమాచారం అందుబాటులో లేక ప్రజలు ఆందోళనలో జీవిస్తున్నారు.

ఎవరిని సంప్రదించాలో తెలియక గిరిజన ప్రజలు ఆంధ్ర సింహం పత్రిక ముందుకు వచ్చి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. తమ సమస్యను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లాలని మీడియాను ఆశ్రయించారు.

ఈ పరిస్థితిపై పీసా ఉపాధ్యక్షుడు గొల్లపూడి సత్తిబాబు గళమెత్తి వెంటనే టవర్ లోపాలను సరిచేసి నిరంతర సిగ్నల్ అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఇప్పటికైనా ఎయిర్టెల్ యాజమాన్యం స్పందించి భరతనాపల్లి గ్రామంలో ప్రతి రోజు సిగ్నల్ ఉండేలా చూడాలని, లేదంటే ఎయిర్టెల్ వినియోగాన్ని పూర్తిగా నిలిపివేస్తామని గిరిజనులు హెచ్చరించారు.

ఆంధ్ర సింహం ద్వారా విజ్ఞప్తి.

భరతనాపల్లి గ్రామ గిరిజనుల సమస్యను వెంటనే పరిష్కరించి టవర్ ను పూర్తి స్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను, ఎయిర్టెల్ యాజమాన్యాన్ని ఆంధ్ర సింహం పత్రిక ద్వారా ప్రజలు కోరుతున్నారు.


## ఏలేశ్వరం మండలం లోని పలు సమస్యలపై

# సిపిఐ (ఎం. ఎల్) వినోద్ మిశ్రా పార్టీ ఆధ్వర్యంలో ధర్నా




**ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 8..** సంవత్సరాలు గడుస్తున్న ప్రజా సమస్యలు పరిష్కరించడం ప్రభుత్వ అధికారులు పరిష్కరం చూపడం లేదంటూ సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కొసిరెడ్డి గణేశ్ ఆరోపిస్తూ బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తో కూడిన ధర్నా చేసారు. ఏలేశ్వరం మండలం.జే అన్నవరం గ్రామంలోయార్లగడ్డ సత్యనారాయణ చౌదరి ఆక్రమణలో ఉన్న 26 ఎకరాల ప్రభుత్వ సీలింగు అసైన్మెంట్ భూమి ఉండగా ఒక సంస్థపేరు పెట్టి దానిని ప్రత్తిపాడు సబ్ రిజిస్ట్రీ ఆఫీసు నందు తన భార్య కుమారుల పేర్లు తో రిజిస్ట్రేషన్ చేయించుకొని ఆ భూమి ని అమ్మకానికి సిద్ధం చేశారనీ గణేశ్వర రావు ఆరోపించారు. జే. అన్నవరం గ్రామంలో మాజేటి వలస భూస్వామి కుటుంబీకులు అక్రమణా లో.సర్వే నెంబర్ 246/1-246/2-256 లలో మొత్తం 909 సెంట్లు భూమిని ఆక్రమించి తన సొంత భూమిలో కలుపుకొని ప్రత్తి పాడు సబ్ రిజిస్టర్ కార్యాలయం లో వాళ్ల కుటుంబ సభ్యులకు రిజిస్ట్రేషన్ చేయించు కున్నారని ఆయన ఆరోపించారు. అలాగే ఏలేశ్వరం మండలం రమణయ్య పేట గ్రామం ఏలేశ్వరం పట్టణం మధ్యలో ఏలేరు స్టీల్ ప్లాంట్ కి వెళ్లే ఎడమ కాలవ బ్రిడ్జి వద్ద రక్షణ గోడ లేక అల్లూరి సీతారామ రాజు జిల్లా, పోలవరం జిల్లా మన్యం ప్రాంతాల నుంచి ప్రతిరోజు వచ్చి వెళ్లే గిరిజనులు, గిరిజనేతరులు అనేక వందల మంది ఈ ప్రధాన రహదారి గుండానే వారి వారి వాహనాలలో ప్రయాణిస్తూ ఉంటారు. ఆ బ్రిడ్జి వద్ద రక్షణ గోడ లేక ఎంతో మంది ప్రమాదానికి గురై కాలువలో పడి మరణినించ్చారని కోసిరెడ్డి ఆరోపించారు. ఏలేరు ప్రాజెక్ట్ అధికారులు గాని విశాఖపట్నం ఉక్కు కర్మాగారం అధికారులు గాని ఆర్ అండ్ బ్ అధికారులు గాని పట్టించుకోవటంచు కొనకపోవడం అనేక మంది మృత్యువు వాత పడుతున్నారని ఆయన ఆరోపించారు. తక్షణమే అక్కడ రక్షణ గోడ నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారుల అయన డిమాండ్ చేసారు. ఏలేశ్వరం నగర పంచాయతీ లో ఏలేరు ప్రాజెక్టు ముంపు బాధిత కుటుంబాలు నివసిస్తున్నవారు ఇండ్ల స్థలాల కొరకు వై ఆర్ సి మిగులు భూమి సర్వే నెంబర్79/3, 79/4-80/1 లో మొత్తం 919 సెంట్లు భూమిపై ఏపీ హైకోర్టు డబ్ల్యూ నెంబర్2994 80 ఆఫ్ 2017 లో ఇండ్ల స్థలాలు ఇవ్వమని డైరెక్షన్ ఇవ్వడం జరిగిందని అప్పట్లో జగన్ ప్రభుత్వం అధికారం లోకి రావడంతో అందులో 40 మందికి మాత్రమే ఇండ్లు స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు. మిగతా వారి లిస్టు గ్రామంలో లేరని చెప్పడం జరిగిందన్నారు. దీనిని దర్యాప్తు చేయమని అప్పటి కాకినాడ జిల్లా కలెక్టర్ కి పెద్దాపురం ఆర్డీవో లకు పిర్యాదు చేసినప్పటికి వారు స్పందించ లేదన్నారు. ఈ సమస్య పరిష్కరించాలని వారికి పట్టినట్టు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. పైన తెలిపిన సమస్యలపై తక్షణం ప్రభుత్వ ఉన్నంతధికారులు స్పందించి త్వరితగతిన న్యాయం చేయాలని కోరుతూ సిపిఐ ఎంఎస్ వినోద్ మిశ్ర ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమం ఏలేశ్వరం తాసిల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించి ఆర్ ఐ జి. రాజారావు కి వినతి పత్రాన్ని అందించామని సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ ఆర్గనైజింగ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వర రావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం ఎల్ వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు మండల కమిటీ కార్యదర్శి గండేటి నాగమణి సహాయ కార్యదర్శి కందుల ప్రసాద్ గిరిజన సంఘం నాయకులు నాగులపల్లి అర్జునుడు సోమల కొసల,కందుల క్రాంతి కుమార్, వల్లి కొండలరావు, మసిరపు రాజారావు, ఎద్దు బుజ్జమ్మ. పాకా లోవబాబు నాగులపల్లి సంకూర్. తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి మూల్యాంక నం సజావుగా నిబద్ధతతో నిర్వహించాలి - కలెక్టర్



**అమలాపురం (మనసులోమాట) ఏప్రిల్ 8:** పదో తరగతి మూల్యాంకనం సజావుగా నిబద్ధతతో నిర్వహించాలని ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి అనేది అత్యంత కీలకమైన మలుపు అని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మూల్యాంకన ఉపాధ్యాయు లకు సూచించారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాల నందు నిర్వహి స్తున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల సమాధాన పత్రాల మూల్యాంకన కేంద్రాన్ని ఆయన సందర్శించి, అక్కడ జరు గుతున్న మూల్యాంకన ప్రక్రియను జిల్లా కలెక్టర్ డీఈవో స్పాట్ మూల్యాంకన అధికా రులతో కలిసి పరిశీ లించారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల మూల్యాంకన విధుల్లో నిమగ్నమై ఉన్న విద్యాశాఖ అధికారులు, ప్రధానాచార్యులు ఉపాధ్యాయుల ను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో పదో తరగతి అనేది అత్యంత కీలకమైన మలుపు అని అందుకే, ఈ మూల్యాంకన ప్రక్రియను మీరు ఒక పవి త్రమైన బాధ్యతగా స్వీకరించాలన్నారు. ప్రతి సమాధాన పత్రాన్ని చాలా జాగ్ర త్తగా, నిశితంగా పరిశీలిం చాలన్నారు. మీ చిన్న పొరపాటు వల్ల ఒక విద్యార్థి తన అర్హతకు తగిన మార్కులను కోల్పో యే ప్రమాదం ఉందన్నారు. అది వారి ఉన్నత చదువు లపై ప్రభావం చూపుతుందన్నారు. మూ ల్యాంకనంలో పూర్తి నిబద్ధతను పారద ర్శకతను పాటించా లన్నారు. బోర్డు వారు అందించిన కీ ప్రకారం మార్కులు కేటా యించాలన్నారు ఎక్కడా పొరపాట్లకు తావుండకూడ దన్నారు. ఫలితాలను సకా లంలో విడుదల చేయడం విద్యా ర్థుల భవిష్యత్తుకు చాలా ముఖ్యమని, సమయపాలన పాటించాలని సూచించారు. నాణ్యతతో పాటు నిర్ణీత సమయంలోగా ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఉపాధ్యాయులు ఎంతో బాధ్యతతో, పారదర్శకంగా నిష్పక్షపాతంగా సమాధాన పత్రాలను మూల్యాంకనం చేయాలని కలెక్టర్ సూచించారు. స్థానికంగా విధులు నిర్వ హిస్తున్న ఉపాధ్యా యులకు ఎటువంటి ఇబ్బం దులు కలగకుండా త్రాగునీరు, విద్యుత్, భోజన వసతులను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఎండలను సైతం లెక్కచేయ కుండా, ఈ క్లిష్టమైన బాధ్యతను సమర్థవంతంగా నిర్వ హిస్తు న్నందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి పి నాగేశ్వరరావు, ఏ సి హను మంతరావు డిప్యూటీ క్యాంప్ అధికారులు కే వెంకటే శ్వరరావు పి రామలక్ష్మణ మూర్తి తాహ సిల్దార్ దివాకర్ తదితరులు పాల్గొన్నారు.



# రాధాకృష్ణా.. నీది జర్నలిజం కాదు - ముమ్మాటికీ బ్రోకరిజమే

**- కూటమి ప్రభుత్వానికి కొమ్ముఖస్తూ వైసీపీ పై విషం చిమ్ముతున్నావు**

**- ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ కార్యాలయం వద్ద వైసీపీ శ్రేణుల నిరసనలో చెల్లుబోయిన**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 8:** "రాధాకృష్ణా..నీది జర్నలిజం కాదు..ముమ్మాటికీ బ్రోకరిజమే..కూటమి ప్రభుత్వానికి కొమ్ము కాస్తూ వైసీపీపై విషం చిమ్మడమే నీ లక్ష్యం" అని మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక కంబాల చెరువు సెంటర్ వద్ద ఉన్న ఏబీఎన్- ఆంధ్రజ్యోతి కార్యాలయం వద్ద బుధవారం వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ కార్యక్రమం తూర్పు గోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చెల్లుబోయిన మాట్లాడుతూ మహిళలను అసభ్యంగా మాట్లాడితే అన్నం తినేవాడు ఎవడైనా ఖండిస్తాడు. అలాంటిది ఖండించకపోగా రాధాకృష్ణ బురద వ్యాఖ్యలు చేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లు మాత్రం మద్దతు పలుకుతున్నారని, దీన్ని బట్టి చూస్తే ఆ చెత్త పలుకులు రాసింది రాధాకృష్ణే అయినా అందులో మీరు భాగస్వాములు అయినట్టే అని అన్నారు. బురద మాటలు రాసిన రాధాకృష్ణ వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపేందుకు రాగానే బాత్రూంలో దాక్కోవడం రాష్ట్రంలోని ప్రజలు అందరూ చూశారని అన్నారు. అనంతరం జిల్లా నాయకులతో కలసి ఆంధ్రజ్యోతి డౌన్ డౌన్, రాధాకృష్ణ డౌన్ డౌన్.. అంటూ నినాదాలు చేస్తూ ఆంధ్రజ్యోతి పత్రికలను మంటలో వేసి దహనం చేశారు. రాధాకృష్ణ రాష్ట్రంలోని మహిళలు అందరికి తక్షణమే భేషరతుగా క్షమాపణ చెప్పాలంటూ డిమాండు చేశారు. ఈ కార్యక్రమశీలో పార్లమెంట్ మాజీ సభ్యుడు మార్గాని భరత్ రామ్, అమలాపురం పార్లమెంట్ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, మాజీ ఎమ్మెల్యేలు సత్తి సూర్యనారాయణ రెడ్డి, తలారి వెంకట్రావు, రాజమండ్రి పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ గూడూరు శ్రీనివాస్, హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడపాటి షర్మిళా రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు గోందేశీ శ్రీనివాస్ రెడ్డి, నక్క రాజబాబు, గిరిజాల బాబు, పోలు విజయలక్ష్మి, అడపా అనిల్, పెద్దఎత్తున నాయకులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం నగర పంచాయతీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో ముద్రగడ భేటీ



**ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 8..** ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు బుధవారం ఏలేశ్వరం నగర పంచాయతీలో పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణం లోని పార్టీ ముఖ్య నాయకులు, నగర మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలతో కలిసి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఏలేశ్వరం పట్టణం లో పార్టీ బలోపేతానికి గానూ వివిధ కమిటీల నియామకం పై వారితో కీలక చర్చలు జరిపారు. పార్టీ శ్రేణుల ఐడి కార్డుల వెరిఫికేషన్ ప్రక్రియను సమీక్షించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఐడి కార్డుల వెరిఫికేషన్ ప్రక్రియను అత్యంత త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు, నాయకులకు దిశానిర్దేశం చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని, అందరం ఐక్యమత్యంతో ముందుకు సాగాలని ముద్రగడ గిరి బాబు ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు.

## ఖతార్ దేశంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళను స్వదేశానికి రప్పించిన మైగ్రేషన్ అధికారులు



**అమలాపురం(మనసులోమాట) ఏప్రిల్ 8:** ఖతార్ దేశంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉప్పలగుప్తం మండలం సన్నవిల్లి గ్రామానికి చెందిన జగడం విజయలక్ష్మి (37)ని జిల్లా కలెక్టర్ డా. మహేష్ కుమార్ రావిరాల చొరవతో సురక్షితంగా భారతదేశానికి చేరవేయడం జరిగింది. రెండుసార్లు కువైట్ దేశంలో పని చేసుకుని ఇంకా అప్పుల ఉండటంతో సన్నవిల్లి గ్రామానికి చెందిన మొల్లి సత్యనారాయణ అనే ఏజెంట్ ద్వారా విజయలక్ష్మి 2025 నవంబర్ 15 న ఖతార్ దేశానికి వెళ్లారు. అయితే అక్కడికి వెళ్లిన తర్వాత వెంకీ అనే ఏజెంట్ ఒక ఇంట్లో పనికి పెట్టడం జరిగిందని, అక్కడ రెండు నెలలు పని చేసి జీతం కూడా తీసుకోవడం జరిగిందన్నారు. తదుపరి ఆరోగ్యం క్షీణించడం వల్ల కుడి చేయి వాచిపోయి నొప్పితో బాధపడుతూ పనిచేయలేని స్థితిలో ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఇంటి యజమాని ఆసుపత్రికి తీసుకువెళ్లి మందులు ఇప్పించడం జరిగిందన్నారు . అయినా సరే తనకున్న చెయ్యి నొప్పి ఎక్కువ అయ్యి మందుల వాడినా ప్రయోజనం లేక చాలా భయంకరమైన నొప్పి అనుభవించిందని అప్పుడు ఏజెంట్ తో మాట్లాడగా ఆయన లక్ష రూపాయలు కడితే గాని పంపే ప్రసక్తి లేదు అని చెప్పినప్పుడు వెంటనే లక్ష రూపాయలు అప్పు చేసి ఆ ఏజెంట్ కి ఇవ్వగా లక్ష రూపాయలు తీసుకుని సుమారు నెలరోజులు దాటిన ఏ విధమైనటువంటి సమాధానం లేకపోవడంతో మేము చాలా ఆందోళన గురై జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేసిన కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ ఆశ్రయించగా జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల వారి ఆదేశాల మేరకు . ఫిర్యాదు అందుకున్న వెంటనే కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ బృందం స్పందించి సంబంధిత ఏజెంట్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించి విజయలక్ష్మిని సురక్షితంగా భారతదేశానికి తీసుకురావడం జరిగిందని మైగ్రేషన్ కేంద్రం సమన్వయ అధికారి గోళ్ళ రమేష్ తెలిపారు . ఈ కార్యక్రమంలో కడియాల సత్తిబాబు, షేక్ బీబి సఫియా తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలపై పోలీసుల సమీక్ష



**పిఠాపురం, (మనసులో మాట) ఏప్రిల్ 08 :** న్యూ కొత్తపల్లి మండలంలోని కొత్త మూలపేట అంబేద్కర్ విగ్రహం వద్ద కాకినాడ అడిషనల్ ఎస్పీ పాటిల్ దేవరాజ్ మనీష్, పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాసు, కొత్తపల్లి సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశు కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 14వ తేదీన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల నిర్వహణపై వీరు తగిన సూచనలు, మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. జయంతి ఉత్సవాల నిర్వహణ తీరుపై పలు సూచనలు చేశారు . ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




## ప్రెస్టేజ్ ఏడవ సౌత్ ఇండియా అడ్వకేట్ క్రికెట్ టోర్నమెంట్ లో ఘన విజయం సాధించిన ఆంధ్రప్రదేశ్ జట్టు

**అభినందనలు తెలిపిన కాకినాడ అడ్వకేట్స్**

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 8..** ప్రెస్టేజ్ 7వ సౌత్ ఇండియా అడ్వకేట్ క్రికెట్ టోర్నమెంట్ బెంగళూరులో ఏప్రిల్ 3 నుంచి 5 వరకు ఘనంగా జరిగింది. ఈ టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, ధార్వాడ్, తెలంగాణ, పాండిచ్చేరి జట్లు పాల్గొని పోటీ పడ్డాయి. ఫైనల్ మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ క్రికెట్ జట్టు, తమిళనాడు అడ్వకేట్స్ జట్టు తలపడగా, ఆంధ్రప్రదేశ్ జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచింది. కాకినాడకు చెందిన యువ న్యాయవాదులు క్రికెటర్లు మణికంఠ, విప్లవ జ్యోతి తమ ప్రతిభతో జట్టు విజయానికి ముఖ్య కారణ మయ్యారు. కోచ్‌గా వ్యవహరించిన జి. సునీల్ కాంత్ జట్టును సమిష్టిగా నడిపించి, సమర్థవంతమైన మార్గదర్శకత్వం అందించారు. ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ క్రికెట్ జట్టు విజయానికి కారకు అయినారు , అలాగే మేనేజర్ ఎస్.వి. రాధాకృష్ణారావు జట్టును విజయపథంలో నడిపించారు. కాకినాడ బార్ అసోసియేషన్‌కు మంచి పేరు తీసుకొచ్చిన ఈ నలుగురిని సీనియర్, జూనియర్, మహిళా న్యాయ వాదులు, కాకినాడ మహిళా అడ్వకేట్స్ క్రికెట్ జట్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సెక్రటరీ కమిటీ సభ్యులు హృదయ పూర్వకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారిని అభినందించారు.

**మహిళామణులను ఆటబొమ్మాల్లా చిత్రీకరిస్తూ ఏబీఎన్ రాధకృష్ణ చేసిన వాక్యలు సభ్య సమాజం తలదించికునేలా ఉన్నాయి**

## మహిళలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి

**వైయస్సార్ సి పి రాష్ట్ర నాయకుడు కండెల్ల పెద్దిరాజు**



**గోకవరం (మనసులో మాట), ఏప్రిల్ 8 :** ఏబీఎన్ రాధకృష్ణ మహిళామణులను ఆటబొమ్మాల్లా చిత్రికరిస్తూ చేసిన వాక్యలు చాలా దిగుత్సాకరమైన మాటలని, సభ్య సమాజం తలదించికునేలా ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మాదిగ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్, వైయస్సార్ సి పి పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ ఉద్యోగుల రాష్ట్ర కార్యదర్శి కండెల్ల పెద్దిరాజు అన్నారు. రాష్ట్రంలో కూటమి పాలన వలన రాష్ట్రంలో ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని, మహిళలని కూడా చూడకుండా దాడులు జరుగుతున్నాయని ఆయన వాపోయారు. గోకవరం మండలం గుమ్మల్లదొడ్డి గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అభిప్రాయాలను వక్రీకరిస్తూ వై సి పి కార్యకర్తలను, మహిళలనుద్దేచించి ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ చీఫ్ రాధకృష్ణ చేసిన వాక్యలు వ్యంగ్యమైన ధోరణిలో ఉన్నాయన్నారు. వైయస్సార్ సి పి అధినేత జగన్ మోహన్ రెడ్డి ఏదంటే అదే నమ్ముతారన్నట్టు, వారి వారి భార్యలను వారి భర్తలతో వారు మీ భార్యలు కారు, మీకు చెల్లెల్లు అవుతారు అని అంటే వారు అదేవిధంగా అనుచరిస్తారని రాధకృష్ణ అనడంలో వారి యొక్క అంతర్యమేమిటో చెప్పాలన్నారు. అంటే వారి వారి భర్తలు వారి భార్యలను వేరే వాళ్లకు వివాహాలు చేయడానికి కూడా వెనకడుగు వెయ్యరనే ఆలోచనా ధోరణిగా ఉందని ఇది సరైనది కాదన్నారు. మహిళలను దేవతల్లా పూజించే ఈ దేశంలో మహిళలను అసభ్యంగా మాట్లాడటం సరైన పద్దతి కాదని, మహిళలను కించపరచడమేనని, మహిళల పై వివక్షతని, మాటలు వెనక్కు తీసుకుని మహిళలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఆయన హెచ్చరించారు. సభ్య సమాజంలో ప్రతీ ఒక్కరికీ పత్రికా మాట్లాడే స్వేచ్ఛా హక్కులు రాజ్యాంగం కల్పించిందని, అలాగని హక్కులకు భంగం కలిగే విధంగా ప్రవర్తిస్తే ఎవ్వరూ చూస్తూ ఊరుకోరని, నోరు ఉందికదా అని ఇష్టారాజ్యంగా నోరు అదుపు తప్పితే తగు మూల్యం చెలించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు

# యానాంలో పోలింగ్ కు సర్వం సిద్ధం

**- 42 పోలింగ్ కేంద్రాలు...- 37,972 మంది ఓటర్లు - ఎన్నికల బరిలో 13 మంది అభ్యర్థులు**
**- ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్**
**- 600 మంది పోలీసులతో భారీ భద్రత నడుమ పోలింగ్**






**యానాం (మనసులో మాట) ఏప్రిల్ 08:** యానాం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కు సర్వ సిద్ధమైంది. నేడు జరుగనున్న ఎన్నికలకు సంబంధించి అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. యానాం నియోజకవర్గానికి సంబంధించి నియమితులైన అధికార యంత్రాంగం స్థానిక ఎస్ఆర్ కె డిగ్రీ కళాశాలనుంచి బుధవారం ఎన్నికల సామాగ్రిని తీసుకుని ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. యానాం నియోజకవర్గంలో 37,972 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. యానాం పరిధిలో 42 పోలింగ్ కేంద్రాలు ఉండగా, దాదాపు 230 మంది సిబ్బంది ఎన్నికల విధులను నిర్వహించనున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ప్రాంతీయ పరిపాలనాధికారి శివరాజ్ మీనా తెలిపారు. ఒక్కొక్క పోలింగ్ కేంద్రంలో పీఓ, ఏపీఓ, ఓపీఓలతోపాటు సెక్టార్ ఆఫీసర్. రూట్ ఆఫీసర్, బిఎల్ ఓలు సేవలందించనున్నారు. పోలింగ్ సిబ్బందితోపాటు 14 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించారు. 42 ఈవీఎంలు, 42 వీవీపాట్లను వినియోగించనున్నారు. అదేవిధంగా నాలుగు కంపెనీల కేంద్ర బలగాల భద్రత నడుమ కట్టుదిట్టమైన ఏర్పాట్లను పోలింగ్ ప్రక్రియను నిర్వహించనున్నారు. ఉదయం 5.30 గంటల నుండి మాక్ పోలింగ్ ప్రారంభమవుతుంది. అనంతరం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. నియోజకవర్గ పరిధిలో 13 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ప్రధానంగా గిరియాంపేట, సావిత్రినగర్, మెట్టకుర్రు, అయ్యన్ననగర్, కురసాంపేట, కనకాలపేట కేంద్రాలను అత్యంత సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించి వెబ్కాస్టింగ్ విధానం ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని ఆర్ తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఓటర్లంతా స్వేచ్ఛగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సిందిగా కోరుతున్నారు. పోలింగ్ పరిసర ప్రాంతాలలో ఎటువంటి ప్రచారం నిర్వహించడం, ప్రలోభాలకు గురిచేయడం చట్టరీత్యా నేరమన్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు.

**ఫలితాన్ని నిర్ణయించేది మహిళా మణులే...!**

యానాం అసెంబ్లీ నియోజకవర్గంలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు అధిక సంఖ్యలో ఉన్నారు. మొత్తం 37,972 మంది ఓటర్లకు గానూ 18443 మంది పురుష ఓటర్లు ఉండగా, 19529 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. దీంతో మహిళా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు విస్తృత ప్రయత్నాలు చేసారు.

**ఎస్ఐఆర్ ఎవరి కొంప ముంచనుందో..!**

భారత ఎన్నికల శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఎస్ఐర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమం ఎవరి కొంప ముంచనుందనే చర్చ తీవ్రంగా జరుగుతోంది. 2024 నాటికి యానాంలో 39,355 మంది ఓటర్లు ఉండగా, ఇటీవల నిర్వహించిన ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో సుమారు 1383 మంది ఓటర్లు వివిధ సాంకేతిక కారణాలు, ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిపోవడం, కొందరు మృతి చెందడం, తదితర కారణాలతో ఆయా ఓట్లను తొలగించారు. ఓటర్ల జాబితా సవరణకు ముందు 40 వేలకు పైగా ఓటర్లు ఉండగా ప్రస్తుతం గణనీయంగా తగ్గింది. దీంతో తొలగించిన ఓట్ల వల్ల ఎవరికి నష్టం కలుగుతుందని అనేదానిపై చర్చించుకుంటున్నారు. సుమారు 30 ఏళ్లపాటు ఏకఛత్రాధిపత్యంగా పాలించిన మల్లాడి కృష్ణారావుకు చెందిన వారు ఆటు ఆంధ్రాలోనూ, ఇటు యానాంలోనూ ఓటు హక్కు కలిగి ఉన్నారని పలువురు పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసారు. ఈ నేపథ్యంలో తొలగించిన ఓట్లు కారణంగా ఎన్డీఏ అభ్యర్థి మల్లాడి కృష్ణారావుకే నష్టం కలుగుతుందని అంటున్నారు.

# విద్యుత్ పొదుపు చేయాలి...

**సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి.. - ఎస్సీఎస్టీలకు ఉచితంగా సోలార్ విద్యుత్ కనెక్షన్లు...**



**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 8..** విద్యుత్ ను పొదుపు చేయాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట 8 వ వార్డు లోఎస్సీ ఎస్టీ ఉచిత సోలార్ విద్యుత్ పథకాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ఉచితంగా సూర్య ఘర్ పథకం అమలు చేస్తుందని పేర్కొన్నారు .8వ వార్డ్ లో లబ్ధిదారుడు కందుకూరు తొక్కయ్య ఇంటి వద్ద ఈ సూర్యఘర్ పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ
కూటమి ప్రభుత్వం పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందన్నారు. విద్యుత్ భారం తగ్గించి ప్రతి పేద ఇంటికి ఆర్థిక ఉపశమనం కలిగించాలనే లక్ష్యంతో ఈ సూర్యఘర్ పథకంను ప్రారంభించామన్నారు.
ఈ పథకం ద్వారా సౌరశక్తి వినియోగం పెరుగుతుంది చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. భవిష్యత్తులో ప్రతి ఇంటి మీద సౌర ప్యానెల్స్ ఏర్పాటు చేయడం ద్వారా 'స్వయం సమృద్ధి పట్టణం గా మండపేటను తీర్చిదిద్దుతామన్నారు.
ప్రజలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వంతో కలిసి ముందుకు రావాలన్నారు. అభివృద్ధే లక్ష్యం ప్రజల సంతోషమే బలమని పేర్కొన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎలక్ట్రికల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ ఇ)బొల్లినేని రాజేశ్వరి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు పీఎం సూర్య ఘర్ పథకం కింద ఉచితంగా 2 కిలోవాట్ల రూఫ్‌టాప్ సోలార్ ప్యానెల్స్ అమర్చుతారన్నారు. నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడేవారు అర్హులనీ తెలిపారు. ఈ పథకం ద్వారా విద్యుత్ బిల్లుల భారం తగ్గడమే కాకుండా, అదనపు విద్యుత్‌ను గ్రిడ్‌కు పంపడం ద్వారా ఆదాయం కూడా పొందవచ్చన్నారు. 2 కిలోవాట్ల సోలార్ ప్యానెల్స్ ఉచితంగా అమర్చడం 5 ఏళ్ల నిర్వహణ చేస్తారన్నారు.సొంత ఇల్లు కలిగి ఉండాలన్నారు. నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడకం ఉండాలన్నారు. అదే ఇతరులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీతో కలిపి 3 కిలోవాట్ల వరకు రూ. 78,000 వరకు రాయితీ లభిస్తుందన్నారు. నిరంతర విద్యుత్, సున్నా విద్యుత్ బిల్లు, అదనపు విద్యుత్‌ను విక్రయించే అవకాశం ఉందన్నారు. పి ఎం సూర్య ఘర్ పోర్టల్ ద్వారా లేదా స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చనీ చెప్పారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు తమ ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవడానికి అంగీకారం తెలపాలన్నారు. మండపేట లో మండపేట లో సర్వే చేసిన ఎస్ సి, ఎస్ టి సర్వీసులు 7122 ఉన్నాయన్నారు. వీటిలో సోలార్ ఏర్పాటు కు అనుకూలంగా 3806 ఇళ్ళు ఉన్నాయని చెప్పారు.అనుగుణంగా లేనివి 3316 ఉన్నాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో 8వ వార్డ్ టిడిపి ప్రెసిడెంట్ పెందుర్తి కిషోర్, 8వ వార్డ్ టిడిపి ఇంచార్జ్ పెందుర్తి ప్రదీప్ కుమార్, టిడిపి ప్రధాన కార్యదర్శి పల్లి వెంకటరావు, 7వ వార్డ్ టిడిపి ఇంచార్జ్ చాపల వీరబాబు, ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి ధూళి జయరాజు, మోరంపూడి సూరిబాబు, మాజీ కౌన్సిలర్ సవరపు సతీష్, జనసేన నాయకుడు పైడిమళ్ళ సతీష్, బి ఎల్ ఏ ముమ్మిడివరపు నారాయణరావు, బొమ్మ గంగాధర్, దూలి ప్రవీణ్, కందుకూరు గంగరాజు, మచ్చ రాంబాబు, గోసాల ప్రేమ్ కుమార్, సాధనాల చక్రపాణి, టౌన్ క్లస్టర్ టిడిపి ఇంచార్జ్ ఉంగరాల రాంబాబు, మండపేట టౌన్ టిడిపి ప్రెసిడెంట్ మాత్స నాగబాబు,పిట్ట రాజబాబు, మాజీ ఏ ఏం సి చైర్మన్ చేకూరి రమేష్ రాజు,పాలచర్ల శిరీష్, ధూళి అన్నవరం, రామచంద్రపురం డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బీర మల్లిక , మండపేట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ శ్రీధర్ , అసిస్టెంట్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ ఎం. ముని , జూనియర్ ఇంజనీర్ పి.వి. సత్యనారాయణ, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

**తండ్రి జ్ఞాపకార్థం తనయుడు వైసీపీ నేత బదిరెడ్డి గోవిందు బాబు**

# కైలాస ధామం నకు ఫ్రీజర్ బాక్స్ వితరణ

**- ప్రత్తిపాడు వైసిపి ఇన్చార్జ్ ముద్రగడ గిరి చేత అప్పగింత**



**ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 9..** ఏలేశ్వరం పట్టణంలో స్థానిక కైలాస ధామం ( స్మశాన వాటిక) నకు తన తండ్రి స్వర్గీయ బదిరెడ్డి వెంకన్న దొర పేరిట, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి, ఏలేశ్వరం నగర పంచాయతీలోని మూడో వార్డు మాజీ కౌన్సిలర్ బదిరెడ్డి గోవిందు బాబు ఫ్రెజ్ వితరణ అందచేశారు. ఈ వితరణ కార్యక్రమాన్ని ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు చేతిలో మీదుగా జరిపించడం విశేషం. ఈ సందర్భంగా బదిరెడ్డి గోవింద్ మాట్లాడుతూ, ఏలేశ్వరం నగర పంచాయతీలో మరణించిన వారి పార్థివ దేహాన్ని, వేరే గ్రామాల నుంచి లేదా రాష్ట్రాల నుంచి వచ్చే బంధువుల సందర్శనార్థం ఇంటి వద్ద ఉంచుకోవడానికి ఫ్రీజర్ బాక్స్ ఎంతో ముఖ్యమని, ఆ సౌకర్యం ఈ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎక్కడా లేకపోవడం, దానిని తెప్పించుకోవాలంటే కాకినాడ గాని రాజమండ్రి లేక సామర్లకోట ఇలాంటి పట్టణాల నుంచి తెప్పించు కోవాలని పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ అవి ఖాళీ ఉంటే దొరుకుతాయి. లేదంటే దొరకవని దుస్థితి. ఇటువంటి పరిస్థితుల్లో వాసవి క్లబ్ వారు తనను సంప్రదించారని, దాంతో తమ కుటుంబ సభ్యులంతా కలిసి తమ తండ్రిగారైన బదిరెడ్డి వెంకన్న దొర పేరిట వితరణ చేస్తున్నామని మాట ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. అంతే కాకుండా ఏలేశ్వరంలో మరో పెద్ద సమస్య ఉందని ఏలేశ్వరం లో ప్రభుత్వ ఆసుపత్రి లో పోస్టుమార్టం సౌలభ్యం లేదని, అందువలన ప్రత్తిపాడు ప్రభుత్వ హాస్పిటల్ కి ప్రమాదాలు జరిగి మృతి చెందిన శవాలను తరలించి అక్కడ పోస్టార్టం కావించి రిపోర్టు తీసుకోవడం కొరకు వేచి చూడాల్సి వస్తుందని, దాతలు ఎవరైనా ఉంటే ఏలేశ్వరం గవర్నమెంట్ హాస్పిటల్ లోనే గదులు నిర్మించి, పోస్ట్ మార్టం సౌకర్యం కల్పించడానికి అవకాశం ఉంటుందని, అవకాశం ఉన్న దాతలు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు వైసిపి ఇన్చార్జ్ ముద్రగడగిరి బాబు, పైలా అబ్బు, గొల్లపల్లి కాశి, జువ్విన వీర్రాజు, సామంతుల సూర్య కుమార్, కోరాడ ప్రసాద్, బదిరెడ్డి శ్రీను, రాచర్ల రమేష్, సిరి పురపు రాజేష్, 8 వ వార్డు కౌన్సిలర్ దేగల రమణ, చంద్ర మౌళి, వాసవి క్లబ్ సభ్యులు ప్రగళ్లపాటి కామేష్, పిరాట్ల సాయి, వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానుల తో పాటు కైలాస గ్రామం మెయింటైనర్ ఆకుల గంగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఐ కాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు వేడుక

**రౌతులపూడి, (మనసులో మాట) ఏప్రియల్ 08:** ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా అమర్ తూర్పుగోదావరి జిల్లా అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ కార్యదర్శి విజయ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రౌతులపూడి మహాలక్ష్మి థియేటర్లో అల్లు అర్జున్ అభిమానుల కోరిక మేరకు రేసుగుర్రం సినిమాను రిలీజ్ చేశారు. అనంతరం సినిమా హాలు ఆవరణంలో అభిమానుల మధ్యలో కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రౌతులపూడి మండలం అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ. శ్రీను మరియు మండల అల్లు అర్జున్ అసోసియేషన్ సభ్యులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## వాడపల్లి ఆలయ నిత్య అన్నదాన పథకానికి రూ. లక్ష విరాళం



**కొత్తపేట (మనసులో మాట) ఏప్రిల్ 8..** కోనసీమ తిరుమల గా పేరుగాంచిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ నిత్య అన్నదాన భవన నిర్మాణానికి రావులపాలెం చెందిన సత్తి సాయి, వైష్ణవి ఆలయ చైర్మన్ ముదునూరు వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు లకు అందజేశారు. దాతలకు స్వామివారి ప్రత్యేక దర్శనం చేయించి స్వామివ తీర్థ ప్రసాదాలు, వేద ఆశీర్వచనం అందజేశారు ఆలయ అధికారులు స్వామి చిత్రపటాన్ని దాతలు అందజేశారు.

## వానపల్లిలో బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**కొత్తపేట మనసులో మాట ఏప్రిల్ 8..** వానపల్లి గ్రామంలో జరిగిన రెండు విషాద ఘటనలు స్థానికంగా తీవ్ర కలకలం రేపాయి. గ్రామానికి చెందిన అడపా రామకృష్ణ పాము కాటుకు గురై మరణించగా, అదే గ్రామానికి చెందిన బద్రి పల్లలమ్మ గతంలో బండారు పేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, చికిత్స పొందుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి. ఈ ఘటనలపై స్పందించిన కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## కాకినాడలో రీచ్ మై స్టోర్ ప్రారంభించిన కొండబాబు

**- మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు ప్రోత్సాహం...**
**- కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండ బాబు**



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 8..** కాకినాడ నగరంలో స్థానిక మహిళల ఆత్మనిర్భరతను పెంపొందించేందుకు మరో ముఖ్యమైన ముందడుగు అడుగు పడింది. బుధవారం నగరంలోని కరణం గారి కూడలి వద్ద ఏర్పాటు చేసిన రీచ్ మై స్టోర్ను సిటీ శాసన సభ్యుడు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని నగర పాలక సంస్థ పరిధిలో మెప్మా, రిచ్ మై స్టోర్ వారి సహకారంతో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా శాసన సభ్యుడు వనమాడి కొండబాబు మాట్లాడుతూ మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా తయారు చేస్తున్న ఉత్పత్తులు మార్కెట్లోకి చేరేలా ఇలాంటి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కేంద్రంలో స్వయం సహాయక సంఘ సభ్యులు తయారు చేసిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఉత్పత్తులతో పాటు, పిల్లల ఆట వస్తువులు, గృహ వినియోగ వస్తువులు, బహుమతి వస్తువులు అందుబాటులో ఉన్నాయని ప్రజలు ఈ కేంద్రాన్ని వినియోగించు కోవాలని ఎమ్మెల్యే వనమాడి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టి. పి.ఆర్. ఓ శైలజ, సిటీ మిషన్ మేనేజర్ డి. వెంకట్రాజు, టిడిపి నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, రీచ్ మై స్టోర్ ప్రతినిధి సాయి కృష్ణ , మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ లు తదితరులు పాల్గొన్నారు.



# దేశ చరిత్రలో తొలిసారిగా గృహ జనగణన ప్రక్రియను పూర్తిగా డిజిటల్ విధానంలో

- జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

ఉండి, (మనసులో మాట) ఏప్రిల్ 8 : ఉండి మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు రెండు రోజులపాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. గృహ మరియు జనగణన డేటా సేకరణకు సంబంధించి నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న వారికి పలు సూచనలు, మార్గదర్శకాలు అందించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, దేశ చరిత్రలో తొలిసారిగా గృహ జనగణన ప్రక్రియను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించడం ఒక ముఖ్యమైన ముందడుగు అని తెలిపారు. ఈ విధానం ద్వారా ఖచ్చితమైన, విశ్వసనీయమైన డేటా సేకరణ సాధ్యమవుతుందని అన్నారు.

శిక్షణలో పాల్గొన్న ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు మాస్టర్ ట్రైనర్లు అందించే మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకుని, తమ పరిధిలోని సిబ్బందికి క్షేత్రస్థాయిలో సమగ్రంగా తెలియజేయాలని సూచించారు. డేటా సేకరణలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. డేటా సేకరణలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, సంబంధిత వ్యక్తుల ఫోన్ నంబర్లతో సహా అన్ని వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. అనంతరం పట్టాదారు పాస్ పుస్తకాల తయారీ ప్రక్రియను సమీక్షించారు. ఈ ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని, అన్ని వివరాలు సరిగ్గా నమోదు అయిన తరువాత మాత్రమే రైతులకు పాస్ పుస్తకాలు అందజేయాలని సూచించారు. ఏప్రిల్ నెలాఖరులోపు ఈ ప్రక్రియ పూర్తి చేసి, మే మొదటి వారంలో రైతులకు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్.ఆర్.పి అగ్రహారం, యండగండి గ్రామాలను ప్రయోగాత్మకంగా ఎంపిక చేసి, కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి కె.నాగార్జున, మండల సర్వే అధికారులు, గ్రామ సర్వే అధికారులు, వీఆర్వోలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



కాజులూరు (మనసులో మాట) మార్చి 8.. కాకినాడ ద్రాక్షారామ రహదారిలో గొల్లపాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గండి ఏసురత్నం (50) మృతి చెందాడు. స్థానికులు గొల్లపాలెం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కరప మండలం గ గొర్రిపూడికి చెందిన కూరగాయల వ్యాపారి గండి ఏసురత్నం కూరగాయలు అమ్ముకునేందుకు గొల్లపాలెం సలపాక సెంటర్ వద్దకు వచ్చేసరికి హైదరాబాద్ నుండి కాకినాడ వెళ్లే అంజన ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో తీవ్ర గాయాలు అవ్వగా స్థానికులు 108 వాహనంలో చికిత్స నిమిత్తం యేసు రత్నం ను కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఏసురత్నం సాయంత్రం నాలుగు గంటలకు మరణించినట్లు వారు తెలిపారు. మృతి చెందిన యేసురత్నంకు భార్య ,కుమారుడు ,కుమార్తె ఉన్నారు .ఈ కేసును గొల్లపాలెం ఎస్సై ఎం మోహన్ కుమార్ దర్యాప్తు చేస్తున్నట్లు గొల్లపాలెం పోలీసులు తెలిపారు.

# అర్హులందరికీ టిడ్కో ఇల్లు కేటాయిస్తాం

- వర్షాకాలం నాటికి మెయిన్ డ్రెయినేజీ నిర్మాణాలు పూర్తి చేస్తాం..
- నగర వార్డుల్లో ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలన్న ఎమ్మెల్యే గోరంట్ల..



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 8:** ఇళ్లు లేని అర్హులందరికీ త్వరలోనే టిడ్కో ఇళ్లు కేటాయిస్తామని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. బుధవారం ఉదయం గోరంట్ల ఆయన కార్యాలయంలో మున్సిపల్, రెవెన్యూ అధికారులతో పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఆ సందర్భంగా డీ బ్లాక్ లో నివాసముంటున్న ఒరియా పేట, టవర్ లైన్ వారికి టిడ్కో ఇళ్లు కేటాయించాలని అలాగే రాజమండ్రి నుండి ధవళేశ్వరం సాయిబాబా ఆలయం వద్ద పంపు హౌస్ కు మురుగునీరు చేరుకునే కాలువపై అనేక ఆక్రమణలు ఉన్నాయని, సర్వే చేసి వాటన్నిటిని తొలగించాలని, వాటిలో అర్హులైన వారందరికీ టిడ్కోలో ఇల్లు కేటాయించాలని తెలిపారు. వర్షా కాలం వచ్చే నాటికి కోటిపల్లి బస్టాండు నుండి ధవళేశ్వరం వరకు మెయిన్ డ్రెయినేజీ నిర్మించాల్సి ఉందని, రైల్వే శాఖ వారితో అనుసంధానం చేసుకుంటూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నగర వార్డుల్లో అనేక చోట్ల ఆక్రమణలను ప్రోత్సహిస్తున్నారని, వాటి వల్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి ఇబ్బందులు పడుతున్నారని, ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకుని ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ పీవీ రామలింగేశ్వరరావు, తహసీల్దారు శ్రీనివాస్, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## మిస్సింగ్ కేసును రెండు గంటల్లోనే ఛేదించిన...

# టూ టౌన్ పోలీసులు బాధితురాలు సురక్షితం



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 8..** కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఆదేశాల మేరకు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఒక మిస్సింగ్ కేసును కాకినాడ టూ టౌన్ పోలీసులు కేవలం రెండు గంటల వ్యవధిలోనే ఛేదించారు. ఈ కేసుకు సంబంధించి టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఎస్.అప్పలనాయుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.కాకినాడ శారదాదేవి గుడి సమీపం లోని కనక మహాలక్ష్మి గుడి వీధికి చెందిన ర్యాలి విజయదుర్గ (27), కుటుంబ కలహాల కారణంగా బుధవారం తెల్లవారుజామున 4 గంటలకు ఇంటి నుండి బయటకు వెళ్లిపోయారు. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో, ఉదయం 9 గంటలకు ఆమె భర్త రాంకిశోర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

**సాంకేతిక పరిజ్ఞానంతో వేగవంతమైన గుర్తింపు**

ఫిర్యాదు అందిన వెంటనే స్పందించిన టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం. అప్పలనాయుడు, ఎస్పీ సూచనల మేరకు ప్రత్యేక బృందాన్ని రంగంలోకి దించారు. సాంకేతిక పరిజ్ఞానం (టెక్నికల్ ఎనాలిసిస్ అండ్ ట్రాకింగ్ ) మరియు సిబ్బంది సమన్వయంతో బాధితురాలు ఎక్కడ ఉన్నారో కేవలం రెండు గంటల్లోనే గుర్తించి, ఆమెను సురక్షితంగా రక్షించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. తమ ఫిర్యాదుపై తక్షణమే స్పందించి బాధితురాలిని అప్పగించినందుకు ఆమె కుటుంబ సభ్యులు జిల్లా ఎస్పీ కి టూ టౌన్ పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కేసులో చురుగ్గా వ్యవహరించిన ఇన్‌స్పెక్టర్ అప్పల నాయుడున్ని సిబ్బందిని కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఏఎస్పీ పాటిల్ దేవరాజ్ మనీష్ ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రతీ వర్షపు చుక్కని ఒడిసి పట్టాలి

- నీటి వనరులన్నీ నిండుజలాలతో కళకళలాడాలి
- భీమడోలు మండలంలో 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో చెరువులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి



**ఏలూరు/ ఉంగుటూరు , ఏప్రిల్, 8 (మనసులో మాట) ..** జిల్లాలో కురిసిన ప్రతీ వర్షపు చుక్కని ఒడిసిపట్టాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. 'నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమం అమలులో భాగంగా భీమడోలు మండలం పొలసానిపల్లి గ్రామంలోని ఎర్ర చెరువును బుధవారం ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజుతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో నీటి సంరక్షణ పనులు చేపట్టి, భూగర్భజల మట్టాలను పెంచడం, ప్రతీ వర్షపు చుక్కని ఒడిసి పట్టి, నీటి వనరులన్నీ నిండుజలాలతో కళకళలాడేలా చేయడమే 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. జిల్లాలో గ్రామ, మండలాల వారీగా ఉన్న చెరువులు, కాలువలు, ఫీడర్ చానెల్స్ లను గుర్తించి వాటికి నీటి ప్రవాహం, నీటి నిల్వ సామర్థ్యాన్ని గుర్తించి నీటి ప్రవాహానికి తూడు, గుర్రపుడెక్క వంటిని అడ్డంకులు తొలగించడానికి, చెరువులలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు పూడికతీత, పునర్నిర్మాణం, ఆక్రమణల తొలగింపు తదితర పనులపై వెంటనే ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. . పనుల గుర్తింపులో సాగునీటి వినియోగదారు సంఘాల ఛైర్మెన్ లు సభ్యుల సూచనలను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ప్రతిపాదనలు అందిన వెంటనే పరిపాలనా ఆమోదం మంజూరు చేయడం జరుగుతుందని, వెంటనే పనులు ప్రారంభించి నిర్ణీత సమయంలోగా పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉద్యానవన పంటల రైతులు తమ క్షేత్రంలో తప్పనిసరిగా ఫామ్ పాండ్స్ ఏర్పాటుచేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

# రవ్వ ప్లాంట్ ను ముట్టడించిన నిరుద్యోగులు

- రెండు రోజులుగా కార్యకలాపాలు నిలిపివేత - స్పందించకపోతే ఉద్యమం ఉధృతం



**అమలాపురం(మనసులో మాట) ఏప్రిల్ 8:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం ఎస్ యానం గ్రామంలో ఉన్న వేదాంతం ఆయిల్ కంపెనీ (రవ్వ ప్లాంట్ ) 100 ఉద్యోగాలు ఇస్తామని గత సంవత్సరం యాజమాన్యం స్థానిక నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తెల్లవారుజాము నుండి గత రెండు రోజులుగా రవ్వ ప్లాంట్ ముట్టడించి కార్యకలాపాలు నిలిపివేశారు. కార్మికులను కూడా వెళ్ళనీయకుండా అడ్డుకొని నిరసన ప్రదర్శన నిర్వహించి నిరవధిక ధర్నా చేపట్టారు రాత్రి వేళ కూడా ఆందోళనకారులు రవ్వ ప్లాంట్ వద్ద నిద్రాహారాలు చేశారు. ఈ సందర్భంగా ధర్నాకి నాయకత్వం వహించిన నాయకులు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా గ్రామస్తులకు ఒక్క ఉద్యోగం కూడా కల్పించకుండా ఇతర రాష్ట్రాల నుండి వందలాది మంది కార్మికులను దిగుమతి చేసుకుంటున్నారని 30 సంవత్సరాలుగా లక్షా 50 వేల కోట్ల రూపాయల సంపద తరలించకపోయి ఇప్పటికీ నడుస్తున్న రవ్వ ప్లాంట్లో గ్రామస్తులకు కేవలం 200 చిన్న స్థాయి ఉద్యోగాలు మాత్రమే కల్పించారని ప్లాంట్ లో 700 మంది పైగా కార్మికుల పనిచేస్తున్నారని మెజారిటీ శాతం ఇతర రాష్ట్రాల నుండి తీసుకొచ్చిన కార్మికులే ఉన్నారని ఆరోపించారు. 15 సంవత్సరాలుగా గ్రామంలో ఉన్న నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని కోరుతూ అనేక సందర్భాలలో ఆందోళన నిర్వహించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ , ఆర్డీవో సమక్షంలో గ్రామస్తులతో చర్చలు జరిపి అనేక హామీలు ఇచ్చారని వాటిని అమలు చేయకుండా గ్రామ ప్రజల పట్ల నిరుద్యోగుల పట్ల వేదాంత యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రవ్వ ప్లాంట్ వలన గ్రామంలో అన్ని రకాలుగా కాలుష్యం పెరిగి పంట భూములు నాశనం చేశారని గ్రామస్తులకు ఉపాధి లేకుండా కొల్లగొట్టారని ఇక్కడి నుండి వేలకోట్ల రూపాయల సంపద దోచుకుంటూ ఈ ప్రాంతాన్ని ప్రాంత ప్రజలను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేదాంత ఆయిల్ కంపెనీ విడుదల చేస్తున్న కాలుష్యం వలన అనేకమంది గ్రామ ప్రజలు భయంకరమైన వ్యాధులకు గురవుతున్నారని ఎస్ యానం గ్రామాన్ని స్మశానంలా చేశారని తెలిపారు. గత సంవత్సరం ఫిబ్రవరిలో స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అమలాపురం ఆర్డీఓ సమక్షంలో వేదాంత ముఖ్యమైన అధికారులు గ్రామ ప్రజలతో చర్చలు జరిపి 2025 సెప్టెంబర్ లో 25 ఉద్యోగాలు 2026 మార్చి లో మరో 25 ఉద్యోగాలు కల్పిస్తామని చిరయానం ప్లాంటు అభివృద్ధిలోకి వస్తే మరో 50 ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని 2026 ఏప్రిల్ నెల వచ్చిన ఆ హామీలు ఇప్పటివరకు అమలు చేయలేదని దీనికి కారణం ప్లాంట్ లో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాలకు చెందిన ఉన్నత స్థాయి అధికారులే ఈ ప్రాంతం పట్ల తెలుగువారి పట్ల వివక్ష చూపుతూ నిర్లక్ష్యంగా ఉంటున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో దంగేటి చిట్టిబాబు లంకె భీమరాజు అయితా బత్తుల రాజశేఖర్ పి డి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ యానం గ్రామస్తులు రేవు తిరుపతిరావు జిల్లా దళిత ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి ఇసుకపట్ల రఘుబాబు చిలుకూరి రాంబాబు రాపాక నాగేశ్వరరావు పులిశెట్టి దొరబాబు పలచోళ్ళ పద్మనాభం జోగి రాజు పినిశెట్టి నరసింహారావు పెట్ట అప్పారావు ఉండ్రు సామ్యూల్ రేవు రాజేష్ ఉడుము కిషోర్ రేవు మనోహర్ బాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులను రైతులు అందిపుచ్చుకోవాలి

## కిసాన్ మేళాకు తరలి వెళ్తున్న బస్సును జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**కొత్తపేట మనసులో మాట ఏప్రిల్ 8..** వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులు లాభసాటి పంటల వైపు మళ్లాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచించారు. జిల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ, ఆత్మ సౌజన్యంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మార్టేరు లో జరుగుతున్న కిసాన్ మేళాకు తరలి వెళ్తున్న బస్సును ఆయన రావులపాలెం క్యాంప్ కార్యాలయం నుండి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో వస్తున్న నూతన సాంకేతికతను రైతులు అందిపుచ్చుకోవాలని సూచించారు. అందుకు ఇటువంటి విజ్ఞాన యాత్రలు దోహదం చేస్తాయన్నారు. రైతులు ఈ విజ్ఞాన యాత్రను సద్వినియోగం చేసుకొని, తమ క్షేత్రాల్లో ఆధునిక పద్ధతులు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, ఆత్మ కమిటీ చైర్మన్ జక్కంపూడి బాలాజీ, ఆత్మ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'టెన్త్' మూల్యాంకన తీరును పరిశీలించిన కలెక్టర్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 8:** స్థానిక లలితా నగర్ బాల విజ్ఞాన్ మందిర్ స్కూల్లో పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకన తీరును జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పరిశీలించారు. బుధవారం సాయంత్రం స్థానిక బాల విజ్ఞాన మందిర్ స్కూల్ ను ఆకస్మికంగా సందర్శించారు. మూల్యాంకన నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి వెంట జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కే వాసు దేవరావు తదితరులు ఉన్నారు.

# ఆత్రేయపురంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు



**కొత్తపేట (మనసులో మాట ) ఏప్రిల్ 8..** ఆత్రేయపురంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా ఫుడ్ సేఫ్టీ డైరెక్టర్ వై. రామయ్య, జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోల్ ఆఫీసర్ జి ఏ బి నందజి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు అనంతరం ఆత్రేయపురం పూతరేకులు, దుకాణ యజమానులు, హోటల్ యజమానులు, వ్యాపారస్తులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో వ్యాపారస్తులకు సూచనలు చేసారు అలాగే వ్యాపారస్తులు బ్రాండెడ్ నెయ్యిని వినియోగిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం షాపులు యజమానులు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ కమిటీలే పార్టీకి పునాది



**కాజులూరు (మనసులో మాట) మార్చి 8..** గ్రామ కమిటీలే పార్టీకి పునాది అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారాయణమూర్తి అన్నారు. బుధవారం కాజులూరు మండలంలోని కోలంక, పెదలంక గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ప్రమాణస్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు చవ్వాకుల నారాయణమూర్తి గ్రామ కమిటీల ప్రాముఖ్యతపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కమిటీ అధ్యక్షుడిగా దాట్ల బుచ్చి వెంకటపతి రాజు ఉపాధ్యక్షుడిగా బూరెల గణేష్ ప్రధాన కార్యదర్శి గా గుబ్బల అర్జున్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వరదా వెంకటేశ్వరరావు వేలువలి సూర్యనారాయణ శీలం నాగేశ్వరరావు కంబాల సూరిబాబు మహేంద్రవాడ విజయ్ కుమార్ తొగరు వీరబాబు మరో పదిమంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నారాయణమూర్తి మాట్లాడుతూ, పార్టీ బలపాటుకు గ్రామ స్థాయి కమిటీలే అసలు పునాది అని స్పష్టం చేశారు. గ్రామాల్లో పార్టీ కార్యకలాపాలు చురుకుగా కొనసాగాలంటే, ప్రతి కార్యకర్త బాధ్యతతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ముందుండే నాయకత్వం గ్రామ కమిటీల ద్వారా రావాలని అన్నారు. గ్రామ కమిటీలు కేవలం పేరుకు మాత్రమే కాకుండా, ప్రజలకు సేవ చేసే వేదికలుగా మారాలని నారాయణమూర్తి సూచించారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావడానికి కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అలాగే యువత, మహిళలు కూడా పార్టీలో చురుకుగా పాల్గొని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కొత్త కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.





## గౌరీచౌక్ రామాలయం అన్నసమారాధన లో పాల్గొన్న కంబాల

**- అన్న సమారాధనకి కంబాల 15 బస్తాలు బియ్యం విరాళం**

**గోకవరం (మనసులో మాట), ఏప్రిల్ 8 :** కోరుకొండ మండలం శ్రీరంగ పట్నం గ్రామంలోని గౌరీచౌక్ రామాలయం వద్ద బుధవారం నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలిత ఆయనకు కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికి, పూలమాలలతో సత్కరించారు. ఆలయంలో సీతారాముల వారిని కంబాల శ్రీనివాసరావు దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, భక్తులకు వడ్డించారు. అన్నసమారాధనకి కంబాల శ్రీనివాసరావు 15 బస్తాలు, సుమారు 400 కిలోల బియ్యం విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయ అన్నదాన పథకానికి రూ, 10, వేలు విరాళం



**కొత్తపేట( మనసులో మాట) ఏప్రిల్ 8..** జగన్మోహిని కేశవ స్వామి ఆలయ అన్నదాన పథకానికి శ్రీకాకుళం జిల్లా, మందస మండలం కుంటికోట కు చెందిన కంచరాన రోహన్ కుమార్, ఝాన్సీ దంపతులు రూ.10,116 విరాళం ఆలయ ఈఓ భాగవతుల వెంకటరమణమూర్తి, చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, కు అందజేశారు. దాతలకు ఆశీర్వచనం చేయించి, స్వామి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేద పండిట్ ఫణిశర్మ, అర్చకులు శేషు తదితరులు పాల్గొన్నారు.

## 14 ఏళ్ల బాలికలు హెచ్పీవీ వ్యాక్సిన్లు వేయించుకోవాలి

**తాళ్లరేవులో చురుగ్గా వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమం**



**తాళ్లరేవు (మనసులో మాట) ఏప్రిల్ 8:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హెచ్పీవీ వ్యాక్సిన్ కార్యక్రమంలో భాగంగా 14 ఏళ్లు నిండిన బాలికలందరూ విధిగా వ్యాక్సిన్లు వేయించుకోవాలని హెల్త్ విజిటర్ విజయలక్ష్మి కోరారు. స్థానిక సామాజిక ఆస్పత్రిలోని ప్రత్యేక విభాగంలో వ్యాక్సిన్ల పంపిణీ కార్యక్రమం చురుగ్గా సాగుతోంది. గత నెల 28వ తేదీన ఈ కార్యక్రమం ప్రారంభం కాగా పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో నత్తనడకగా సాగింది. అయితే ఈ నెల 2వ తేదీతో పరీక్షలు ముగియడంతో బాలికలు వ్యాక్సిన్లను వేయించుకుంటున్నారు. ఈ సందర్భంగా హెచ్ వీ విజయలక్ష్మి మాట్లాడుతూ గర్భాశయ ముఖద్వార (సర్వైకల్) క్యాన్సర్ నివారణకు ఈ వ్యాక్సిన్ వేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు 14 ఏళ్లు నిండి 15 ఏళ్ల లోపు బాలికలు మండలంలో 360 మంది ఉన్నట్లుగా గుర్తించి వారికి వ్యాక్సిన్లు ఇస్తున్నట్లు తెలిపారు. మండలంలోని తాళ్లరేవు, గాడిమొగ కేంద్రాలలో ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఎటువంటి అపోహలు పెట్టుకోకుండా విధిగా తమ పిల్లలకు వ్యాక్సిన్లు వేయించాలని అధికారులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఐ బిజిఎల్ఎస్ కుమార్, ఏఎన్ఎంలు నాగమణి, స్వాతి, రోజా తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మేలు చేసేలా కూటమి ప్రభుత్వం చర్యలు - ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 8 : గత ప్రభుత్వ హయాంలోని 22ఏ నిషేధిత భూముల జాబితాలోని తప్పిదాలను సరిచేస్తూ, రైతులకు మేలు చేసేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. కొణితివాడ గ్రామంలో 22 ఏ రిజిస్టర్ లో నమోదు కాబడిన నిషేధిత భూములపై గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ అనవసరంగా 22ఏ లో పెట్టిన పట్టా భూములను తొలగించి, రైతులకు పూర్తి హక్కులు కల్పించడమే లక్ష్యంగా గ్రామ సభల్లో వచ్చిన ఫిర్యాదులను వ రి శీ లి న్తు న్నా వం న్నా రం. కార్యక్రమంలో అధికారులు, గ్రామస్థులు, కార్పోరేషన్ డైరెక్టర్లు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రంలో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన సదస్సు



**రంపచోడవరం మనసులో మాట ఏప్రిల్ 8..** వరల్డ్ హెల్త్ డే సందర్భంగా అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఈరోజు న్యాయ అవగాహనా సదస్సు మరియు సీజనల్ వ్యాధులు పట్ల అవగాహనా కార్యక్రమం డాక్టర్ పి. మహేష్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ముందుగా మండల లీగల్ సర్వీస్ కమిటీ,శ్యామ్ సుందరం,,టి బాబురావు ఇతర సిబ్బంది కలిసి చట్టాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ఎవరికైనా ఎటువంటి అవసరం వచ్చిన మా యొక్క లీగల్ టీం ను సంప్రదిస్తే మీకు ఉచితంగా మా యొక్క సేవలు మీకు అందిస్తామని తెలిపారు.. అలాగే డాక్టర్ మహేష్ రెడ్డి మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రేపు పదో తారీకు జరుగు పి ఎం ఎస్ ఎం ఏ కార్యక్రమంలో మీకు తెలిసిన వారికి మీ చుట్టుపక్కల గ్రామంలో ఉన్న గర్భిణీ స్త్రీలు ఎవరైతే ఉన్నారో, వారు మన హాస్పిటల్ కి వస్తే ఉచితంగా పరీక్షలు మరియు మందులు,ఇచ్చి వారికి భోజన సదుపాయం కూడా కల్పిస్తామని చెప్పారు. అలాగే డాక్టర్ అనూష మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బయట చిన్నచిన్న ఆర్ఎంపీలు పీఎంపీలు, వద్దకు వెళ్లకుండా దగ్గరలో ఉన్న హాస్పిటల్ ని సంప్రదించాలని కోరారు. ఎటువంటి హెల్త్ ఇష్యూస్ ఏమన్నా ఉన్నప్పటికీ కూడా వెంటనే హాస్పిటల్కి వచ్చి సంప్రదిస్తే మీకు ఫస్ట్ ఎయిడ్ చేసి దానికి తగిన ట్రీట్మెంట్ చేస్తామని చెప్పారు. అలాగే హాస్పిటల్ కౌన్సిలర్ నారె వాసు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఈ యొక్క ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి చెప్పారు. ముఖ్యంగా ఎప్పుడూ వాటర్ బాటిల్, అలాగే జ్వరం, దగ్గు ,కళ్ళు తిరిగి పడిపోవడం, నోరు ఆరిపోవడం, ఆవేశం రావడం, గుండెల్లో నొప్పి, వంటి వస్తే వెంటనే హాస్పిటల్ సంప్రదించాలని చెప్పారు. మీకు ఎటువంటి అవసరం వచ్చిన వెంటనే,దగ్గరలో ఉన్న హాస్పిటల్ నీ సంప్రదిస్తే మీకు వారు ట్రీట్మెంట్ చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమం లో హాస్పిటల్ ఆయుర్వేదం వైద్యులు డాక్టర్ రేష్మ,దేవుడు, లక్ష్మి,సునీత, ఊహ, విజయ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు సహాయం చేసే అవకాశం కల్పించారు : కంచర్ల బాబి



**రాజోలు ఏప్రిల్ 8 మనసులోమాట:** పదో తరగతి విద్యార్థులకు సహాయం చేసే అవకాశాన్ని కల్పించిన యుటిఎఫ్ నాయకులకు ధన్యవాదాలని ఉమ్మడి జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కంచర్ల వెంకటరావు(బాబి) అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం కడలి గ్రామంలో ఉన్న శ్రీమతి కాదంబరి సుందరమ్మ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థుల పరీక్షలకు యుటిఎఫ్ సమకూర్చిన టెస్ట్ పేపర్స్ అందించుటలో ఆర్థిక సహాయం చేసిన ఉమ్మడి జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కంచర్ల వెంకటరావు(బాబి) ని ప్రధానోపాధ్యాయులు కడలి వెంకటేశ్వర్లు అధ్యక్షతన కృతజ్ఞతగా బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కంచర్ల బావి మాట్లాడుతూ విద్యార్థులకు ఇటువంటి సేవ చేయడానికి అవకాశం కల్పించిన యుటిఎఫ్ వారికి ధన్యవాదాలు తెలియచేస్తూ, ప్రతి సంవత్సరం కడలి హై స్కూల్ కి ఎంత మంది విద్యార్థులు ఉన్నా టెస్ట్ పేపర్స్ కి ఆర్థిక సహాయం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ వడ్లమూడి ప్రకాష్, యుటిఎఫ్ జిల్లా కుటుంబ సంక్షేమ డైరెక్టర్ ఉండవల్లి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు అప్పారి దుర్గాప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి కట్టా రవికుమార్, దొంగ సత్యనారాయణ, కె.వి.ఎస్ ఎన్ బాబు, ఎరుబండి నాగేశ్వరరావు, కడలి శ్రీనివాసు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర చేయబోయే ఆమరణ దీక్షకు మద్దతుగా**

## ఏలేశ్వరం లో గొంప శివ రిలే నిరాహార దీక్ష



**ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 8..** భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ బీసీ సింహగర్జన సభలో కూటమి ప్రభుత్వానికి ఐదు డిమాండ్లను డిమాండ్ చేసిన సందర్భంగా వాటిని నెరవేర్చకపోతే ఈ నెల 11వ తేదీన ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని చెప్పడం జరిగింది.ఆ ఆమరణ నిరాహార దీక్షకు మద్దతుగా, బోడె రామచంద్ర యాదవ్ ఆదేశాల మేరకు, బీసీవై పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జి గొంప శివకుమార్ యాదవ్ బుధవారం ఏలేశ్వరం పట్టణం లోని స్థానిక బస్ స్టేషన్ ప్రక్కన రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ బీసీలే వెన్నుముక అయిన తెలుగుదేశం పార్టీ బి సి లేకపోతే ఆ పార్టీ యే లేదని , అలాంటి తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలంతా బీసీలే అని ఆ బి సి వర్గానికి చెందిన వారిని ఎప్పుడు ప్రగల్భాలు పలికే కూటమి ప్రభుత్వం, బీసీల అభ్యున్నతి కొరకు , బీసీల రక్షణ కొరకు, బీసీవై పార్టీ అధినేత బోడే రామచంద్ర యాదవ్ చేసిన ఐదు డిమాండ్లను నెరవేర్చకపోగా కనీసం స్పందన కూడా తెలియజేయలేదని, ఇదేనా బీసీలపై ఉన్న కూటమి ప్రభుత్వం ఉన్న ప్రేమ అని ప్రశ్నించారు. బీసీల పట్ల ఇదే విధానం కొనసాగిస్తే బీసీల యొక్క ఆగ్రహానికి ఖచ్చితంగా గురవుతా రని బీసీలు తలచుకుంటే ప్రభుత్వాలు కుప్ప కూలిపోతాయ నీ ఈ సందర్భంగా గొంప శివ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో, గొంప శివ కుమార్ తో పాటు శ్రీరామవరం మాజీ సర్పంచ్ దేవర శ్రీను, ఏగుపాటి అర్జున్ రావు, సానబోయిన ఆది బాబు, పల్ల గంగ బాబు, బొడ్డు అనిల్ కుమార్, గొంప శివ, శరణం హరీష్, వమ్మి సురేంద్ర, మానబాల నాని, కోర్ని ప్రసాద్, పి అప్పయ్యమ్మ, ఎం చిలకమ్మ, కె దయామణి తదితరులు పాల్గొన్నారు.

## లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పునరుద్ధరించి రైతులకు ఉపయోగపడలా మార్పు చేయాలి: ఎమ్మెల్యే దేవా



**రాజోలు ఏప్రిల్ 8 మనసులోమాట:** లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని పునరుద్ధరించి రైతులకు ఉపయోగపడే విధంగా ప్రతిపాదనలు చేయాలని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అధికారులకు సూచించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం చింతలమోరి గ్రామంలో ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీ రైతుల ప్రయోజనాల కోసం రూ.30 కోట్ల వ్యయంతో 3000 ఎకరాల ఆయకట్టు లక్ష్యంగా నిర్మించిన ఈ పథకం ప్రస్తుతం పూర్తిస్థాయిలో ఉపయోగంలో లేకపోవడంతో రైతులకు ప్రయోజనం లేదన్నారు. ఈ పథకాన్ని పునరుద్ధరించి రైతులకు ఉపయోగపడే విధంగా మార్పులు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. కేశనపల్లి స్కీమ్ ద్వారా కాలువ నుంచి నీటిని తీసుకువచ్చే అవకాశాలను అధికారులు సాంకేతికంగా పరిశీలించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే ఈ పథకం ద్వారా ప్రస్తుతం ఎంతమంది రైతులు లబ్ధి పొందుతున్నారో, ఇంకా ఎవరెవరికి ప్రయోజనం కల్పించవచ్చో పూర్తిగా పరిశీలించాలని ఆదేశించారు. అవసరమైతే పైప్లైన్ల ద్వారా నీటిని సరఫరా చేసి మరింత మంది రైతులకు సాగునీరు అందించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. వర్షాకాలంలో కొన్ని గ్రామాల్లో ఇళ్ల చుట్టూ నీరు నిల్వ ఉండే సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చోట లిఫ్ట్ సదుపాయాలను ఏర్పాటు చేసే అంశాన్ని కూడా పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, ఏపీ ఎస్పై డిసి గురవయ్య రెడ్డి, డ్రైన్స్ డీఈఈ మోహన్ కృష్ణ, రాష్ట్ర మార్కుఫెడ్ కార్పొరేషన్ డైరెక్టర్ గుండుబోగుల పెద్దకాపు, రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గుబ్బల పణి కుమార్, రాజోలు డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ ఆకన బాబ్జి నాయుడు, జిల్లా అధికార ప్రతినిధి అడబాల యుగంధర్, క్లస్టర్-2 ఇంచార్జ్ ముప్పర్తి నాని, శంకరగుప్తం మాజీ సర్పంచ్ రాపాక ఆనందరావు, అంతర్వేది ఎల్ ఎఫ్ ఛానల్ అధ్యక్షులు యెనుముల సింహాచలం, యెనుముల తాతాజీ, బెల్లంకొండ ఏసుబాబు, బెల్లంకొండ సత్యనారాయణ, కిషోర్, సుబ్బారావు, యానుముల శ్రీధర్, ఉండపల్లి అంజీ, కడలి మోహన్, రాక్షక్, పోలిశెట్టి గణేష్, పవన్ కన్న, యేరుబండి చిన్ని, ఇరిగేషన్ ఏఈఈ రమేష్ బాబు , డ్రైన్స్ ఏఈ ఆనందకుమార్, రేష్మ , రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పిఠాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధికి ఆమోదం

**- ప్రధాని మోదీ, అశ్విని వైష్ణవ్‌లకు బిజెపి ధన్యవాదాలు**



**గొల్లప్రోలు, (మనసులో మాట) ఏప్రిల్ 08:** అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పిఠాపురం రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేసేందుకు సానుకూలంగా స్పందించి ఆమోదం తెలిపినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌లకు గొల్లప్రోలు బిజెపి నాయకులు ధన్యవాదాలు తెలిపారు. బుధవారం గొల్లప్రోలు బిజెపి పట్టణ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో బిజెపి నాయకుడు చిట్టా మధు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలోనూ, ప్రయాణికుల సౌకర్యాలను మెరుగుపరచడంలోనూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఒక ముఖ్యమైన మైలురాయి అని ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గానికి ఇది ఒక వరమని కొనియాడారు. ఆధ్యాత్మిక గమ్యస్థానమైన పిఠాపురం స్టేషన్ అభివృద్ధి చెందడం వల్ల భక్తులకు, ప్రయాణికులకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మలిరెడ్డి నారాయణరావు, కర్రి సత్యనారాయణ, బుర్రా సీతారామాంజనేయ, ఓబీసీ కోశెట్టి అడవి రాజు, తంగెళ్ళ బాబురావు, మేడసాని కామరాజు తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## పండూరు పీహెచ్సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 8..** కాకినాడ రూరల్ మండలం పండూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అకస్మకంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సదుపాయాలు, అందుబాటులో ఉన్న వైద్యాధికారులు, ఆపరేషన్ థియేటర్, లేబర్ రూమ్, ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్ వివరాలు మెడికల్ అధికారిణిని అడిగి తెలుసు కున్నారు. వైద్య సదుపాయం నిమిత్తం పీహెచ్సీకి వచ్చిన ప్రజలతో మాట్లాడి వారు పొందిన వైద్య సేవలు వివరాలను ఆరా తీశారు. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా మలేరియా అధికారి డా. ఐ.ప్రభాకర్, పండూరు వైద్య అధికారి డాక్టర్ కె.మాధవి ఇతర ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఉన్నారు.

**ఆంధ్రజ్యోతి కార్యాలయంలో**

## జర్నలిస్టుల సంఘీభావం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 8:** ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణ వ్యాఖ్యలకు నిరసనగా వైసీపీ శ్రేణులు రాజమహేంద్రవరం ఆంధ్రజ్యోతి కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న ఏపీయూడబ్ల్యూజే, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు అసోసియేషన్, ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ తరపున పలువురు జర్నలిస్టులు ఏబీఎన్, ఆంధ్రజ్యోతి కార్యాలయానికి వెళ్ళి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండేల శ్రీరామమూర్తి,కే పార్థసారథి,జీ వేణుగోపాలస్వామి తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఆత్మజ్ఞానంతో శాశ్వతమైన తృప్తి

**శ్రీ దత్త సాయి జ్ఞాన ప్రచారకులు పి ఎస్ ఆర్ విజయ భాస్కర్..**



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 8..** భగవంతునిపై భక్తితోపాటు పాటు శాశ్వతమైన తృప్తి, శాంతి, ఆనందం పొందడానికి ఆత్మజ్ఞానం దోహదపడుతుందని శ్రీ దత్త సాయి జ్ఞాన ప్రచారకులు పి ఎస్ ఆర్ విజయభాస్కర్ పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీ లయన్స్ క్లబ్ మల్టీ సర్వీసెస్ సెంటర్ లో లయన్స్ క్లబ్ కాకినాడ స్టార్స్, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ విశ్రాంతి ఉద్యోగుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. శ్రీ సచ్చిదానంద సమర్థ సద్గురు సాయినాథ్ మహారాజ్ యొక్క దివ్య అనుగ్రహం కోసం పారాయణలు, అర్చనలు, అభిషేకాలు, హారతులు, నామ జపములు, భజనలు, పల్లకి సేవలు ,విష్ణు సహస్రనామం, లలితా సహస్రనామ స్తోత్ర పారాయణం వంటి అనేక కార్యక్రమాలు చక్కగా చేసుకుంటామని అన్నారు. అయితే వీటితో పాటు ఆత్మజ్ఞానాన్ని కూడా పొందాలని అన్నారు. బ్రహ్మజ్ఞానం లేదా ఆత్మ జ్ఞానం వలన విశ్వ ప్రేమ, సమైక్యత, విశ్వ కుటుంబ భావనలతో మన జీవితాలను సుసంపన్నం చేసుకుని విశ్వమానవులుగా ఎదుగుతామని అన్నారు. తద్వారా విశ్వశాంతి నెలకొని సనాతన ధర్మం వర్ధిల్లుతుందని విజయ భాస్కర్ తెలిపారు. క్లబ్ అధ్యక్షులు ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రభాకర్ ,వెంకటేష్, రమణమూర్తి, వడ్డాది మూర్తి, వడ్డాది నాగిని, సత్యనారాయణ రాజు,ఓం నమశ్శివాయ, చింతపల్లి సుబ్బారావు,సాయి సేవకులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ప్రధాన ముఖ ద్వారం స్థాపన మహోత్సవం

**- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గోరంట్ల..**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 8:** రాజమహేంద్రవరం రూరల్ శాటిలైట్ సిటీ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ప్రధాన ముఖ ద్వారం స్థాపన మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పాల్గొన్నారు. అలాగే గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన సీనియర్ దళిత నాయకుడు దిగుమర్తి బెంజిమెన్ అనారోగ్యానికి గురై హాస్పిటల్‌లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతిలో ఉన్న సందర్భంగా వారిని ఎమ్మెల్యే గోరంట్ల పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయనతో పాటు నిచ్చినకోళ్ళ సత్తిబాబు, కురుకూరు కిషోర్, వాసిరెడ్డి బాబి, ఎమ్మెస్సార్ శ్రీను, దారా అన్నవరం, బండారు సత్తిబాబు, ఆలయాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
గురువారం 9 ఏప్రిల్ 2026


# వి.కోటలో ఎమ్మెల్యే అమర్
# విస్తృత పర్యటన





- ▶▶ రూ. 2 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే
- ▶▶ ఘన స్వాగతం తెలియజేసిన గ్రామస్తులు
- ▶▶ అభివృద్ధి పనులు ప్రారంభిస్తూ సమస్యలను తెలుసుకుంటూ సాగిన పర్యటన

**పలమనేరు ఏప్రిల్ 8 (మనసులో మాట):** పలమనేరు నియోజకవర్గం వీ.కోట మండలంలో శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి బుధవారం విస్తృతంగా పర్యటించారు. మండలంలోని గోనమోకుల పల్లె, కృష్ణాపురం పంచాయతీల పరిధిలోని గ్రామాలలో ఆయన పర్యటించి ఇప్పటిదాకా రూ. 2 కోట్లతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. అందులో భాగంగా కృష్ణాపురం టోల్ గేట్ వద్ద జనసైనికులు భారీ గజమాలతో ఆయన సత్కరించి అపూర్వ స్వాగతం తెలియజేశారు. అక్కడినుంచి తొలుత గోనమాకుల పల్లె ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. గోనమాకుల పల్లె నుంచి ఎస్. బండపల్లి వరకు 31 లక్షలతో రూ. 15 లక్షలతో గ్రామంలో నిర్మించిన సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. అనంతరం మరిమాకులపల్లిలో రూ. 15 లక్షలతోనూ గోమాకులపల్లి నుంచి తెట్టు వరకు 58 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. ఇక అదే పంచాయతీలోని నామాల వంకలో 12 లక్షల తోనూ చిన్న శ్యామలో రూ. 26.60 లక్షలతో, నాగిరెడ్డి పల్లిలో 16 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ఆయన నాయకులతో కలిసి ప్రారంభించారు. మధ్యాహ్నం కృష్ణాపురం పంచాయతీలోని వెంకటపల్లిలో 10 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును మోట్లపల్లిలో 26 లక్షల తోనూ కృష్ణాపురంలో 10 లక్షల తోనూ మద్దిరాలలో 8 లక్షలు, ఎడగురికి నందు 13 లక్షలు, దానమయ్య గారి పల్లెలో 8 లక్షలతో ఏర్పాటుచేసిన సిసి రోడ్లకు శిలాఫలకాల ను వేసి ఆయన ప్రారంభించారు. ఇలా రెండు పంచాయతీల పరిధిలో సుమారు రెండు కోట్ల రూపాయల అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. గ్రామాల్లో సమస్యలపై ఆరా....

గోనమాకులపల్లి,కృష్ణాపురం పంచాయతీల పరిధిలోని అన్ని గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యే స్థానిక సమస్యలపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గోనమాకుల పల్లె పాఠశాలలో ఆర్వో ప్లాంట్ తో పాటు గేటు ఏర్పాటు చేయించాలని విద్యార్థులు ఎమ్మెల్యేను కోరి వినతిపత్రం అందజేశారు. బండపల్లి గ్రామంలో స్వయం సహాయక సంఘ సమావేశాలకు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయించాలని మహిళలు ఆయనకు విజ్ఞప్తి చేశారు. తెట్టు గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటు చేయించాలని, దెబ్బతిన్న డ్రైనేజీని బాగు చేయించాలని గ్రామస్తులు కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని మండల అధికారులను ఆయన ఆదేశించారు. తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన గ్రామస్తులకు వివరించారు. దీంతో ప్రతి ఇంటికి శుద్ధ జలాలతో పాటు గ్రామ గ్రామానికి రోడ్లను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామని వివరించారు. ఇంకా గ్రామాల్లో ఏదైనా సమస్యలు ఉంటే తప్పక వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు రామచంద్ర నాయుడు, రాంబాబు, రంగనాథ్, కిషోర్ గౌడ, విష్ణువర్ధన్ రెడ్డి, కుట్టి, ఈశ్వర్ గౌడు, సుబ్రమణ్యం శెట్టి, గిరిబాబు, గజేంద్ర, చౌడప్ప, ధీరజ్,శబరీష్, సతీష్, మురుగేష్, లక్ష్మణ్ లతో పాటు గోనమాకుల పంచాయితీ నాయకులు నేతాజీ నాయుడు వెంకటేష్, రవీంద్ర, శివ, శేషారెడ్డి సురేష్, కృష్ణాపురం పంచాయతీ నాయకులు శ్రీరాములు రెడ్డి,, ప్రకాష్, సుబ్బన్న, సురేష్, మూర్తి మరియు జనసేన నాయకులు దిలీప్ కుమార్, బాబు, నాగరాజు రెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

# గొట్లూరులో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు

## - మంత్రి సత్య కుమార్ యాదవ్ తక్షణ స్పందన



**ధర్మవరం ఏప్రిల్ 08 (మనసులో మాట)..** ధర్మవరం నియోజకవర్గంలోని గొట్లూరు గ్రామ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ తక్షణ చర్యలు తీసుకోవడం జరిగింది. గొట్లూరు గ్రామ ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని గ్రామ ప్రజలు, బీజేపీ నాయకుడు ,సింగిల్ విండో డైరెక్టర్ గొడ్డిటి వెంకటేష్ కలిసి మంత్రి కు వినతిపత్రం సమర్పించారు. ముఖ్యంగా ఆ రహదారిపై శివాలయం ఉండడం, అలాగే ఒక ప్రముఖ కార్పొరేట్ పాఠశాల ఉండడం వల్ల నిత్యం భారీగా ప్రజల రద్దీ ఉండటంతో ప్రమాదాల అవకాశాలు అధికంగా ఉన్నాయని వారు తెలియజేశారు. గతంలో కూడా ఆ ప్రాంతంలో పలు ప్రమాదాలు చోటు చేసుకున్నట్లు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల, బీజేపీ నాయకుడు గొడ్డిటి వెంకటేష్ విజ్ఞప్తిని సానుకూలంగా స్వీకరించిన మంత్రి సత్య కుమార్ యాదవ్ వెంటనే స్పందించి ఆర్ & బి (రోడ్లు & భవనాలు) శాఖ అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఆదేశాల మేరకు అధికారులు వేగంగా చర్యలు చేపట్టి, గొట్లూరు గ్రామ ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు బీజేపీ నాయకుడు గొడ్డిటి వెంకటేష్ మంత్రికు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



# బార్ అసోసియేషన్ బాధ్యతలు అప్పగింత

**పలమనేరు ఏప్రిల్ 8 (మనసులో మాట):** పలమనేరు బార్ అసోసియేషన్ పాత కార్యవర్గం నూతన కార్యవర్గానికి బుధవారం బాధ్యతలు అప్పగించారు. బుధవారం బార్ అసోసియేషన్ హాల్ నందు జరిగిన న్యాయవాదుల సమావేశంలో గత ఏడాది ఎన్నికైన కార్యవర్గం తాము చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ బార్ అసోసియేషన్ కు కు సంబంధించిన రిజిస్టర్లు అకౌంట్స్ తదితర విరాలను ఇటీవల నూతనంగా ఎన్నికైన కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా పాత కమిటీ సభ్యులకు ఘనంగా వీడ్కోలు పలుకుతూ నూతన కమిటీకి ఆహ్వానం పలికారు. పాత, నూతన అధ్యక్షులను, ఉపాధ్యక్షులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు ఎల్. భాస్కర్, నూతన అధ్యక్షుడు ఇర్షద్ అలీ ఖాన్, సీనియర్ న్యాయవాదులు జె. సుబ్రహ్మణ్యం, డి. వి.ప్రకాష్, పి.పరమశివప్ప, కె. లక్ష్మీపతి, బి. రాజారెడ్డి, బి. మోహన్ రెడ్డి, ఎస్. రెడ్డప్ప శెట్టి,సయ్యద్ ఇస్మాయిల్, షేక్ షరీఫ్, లక్ష్మణ్ రెడ్డి, జి.కృష్ణమూర్తి, కె.జగదీష్, పి. ఆర్.లోకేష్, ఫామిద్, మునిరాజులు, ఆరి పుల్లా ఖాన్, మాధవి, ఈ కృష్ణప్ప, సయ్యద్ మోహిద్దిన్, చంద్రశేఖర్, కృష్ణమూర్తి, ఇబ్రహీం,తదితరులు పాల్గొన్నారు.

# స్కిల్ హబ్ లో విద్యార్థులకు ఉచిత కోర్సులకు శిక్షణ



**పలమనేరు ఏప్రిల్ 8 ( మనసులో మాట) :** నియోజకవర్గ పరిధిలోని పలమనేరు ఎస్ వి సి ఆర్,డిగ్రీ కళాశాల" లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ఏర్పడిన " స్కిల్ హబ్" లో వివిధ ఉచిత కోర్సుల్లో శిక్షణ పొంది, ఉత్తీర్ణులు అయినటువంటి వారికి బుధవారం అనగా 08-04-2025 నాడు కళాశాలలో సర్టిఫికెట్లను ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.... "డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ " కోర్సు లో 74 మందికి మూడు నెలల శిక్షణ పొందిన తర్వాత సర్టిఫికెట్లు పొందినట్లు చెప్పారు.ఈ ఉచిత కోర్సులో నేర్చుకున్న నైపుణ్యాలతో ఉపాధి అవకాశాలను పొందవచ్చుని.ఈ స్కిల్ హబ్ లో తరచూ కొత్త ఉచిత కోర్సులను ప్రారంభిస్తామని తెలిపారు. తరువాత సైబర్ సెక్యూరిటీ అండ్ సోషియల్ మీడియా కోర్సు స్టార్ట్ అవుతుంది అని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు రిజిస్ట్రేషన్ కొరకు ఈ నంబరును సంప్రదించగలరు,రసూల్ (+91 6300954441)ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.ఎం.వెంకటేశులు,కాలేజీ స్కిల్ హబ్ ఇంచార్జి కే.సి.హెచ్.వి. సుబ్బయ్య నాయుడు,కళాశాల స్కిల్ హబ్ కోఆర్డినేటర్ లు వి.సిసింద్రీ,ఎస్.రసూల్,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




## హత్య కేసులో 5 మందికి
# జీవిత ఖైదు

**నెల్లూరు బ్యూరో(మనసులో మాట) ఏప్రిల్ 08:** గూడూరు రూరల్ పరిధిలోని చవట పాలెం గ్రామంలో 2020 సంవత్సరం జనవరి 5 వతేదిన మానసిక దివ్యాంగురాలు షేక్ పర్వీన్ ను హత్యాచారం చేసి హత్య చేసిన సంఘటన చోటు చేసుకుంది. జనవరి 6 వ తేదీ 2020 లో గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. ఈ ఘటనలో నిందితులైన దుగ్గన బోయిన సాయి శివ కుమార్ , గోవింద స్వామి వెంకటేష్ , ము ద్దూరు శరత్, సుబ్రమల్లి వినోద్ కుమార్ , చల్లా కృష్ణయ్యలకు బుధవారం నెల్లూరు 8 వ జిల్లా న్యాయస్థానం 5 మందికి జీవిత ఖైదు మరియు ప్రతి నిందితుడు 6 వేల రూపాయలు జరిమానాను విధిస్తూ తీర్పు ను వెల్లడించింది. దీనిలో ఏ2 2 గోవింద స్వామి వెంకటేష్ అనారోగ్యంతో మరణించాడు.

## ఆపదలో ఉన్నవారికి
# అభయహస్తం

**- డాక్టర్ మురుగన్**



పలమనేరు ఏప్రిల్ 8 ( మనసులో మాట) : గంటాపూర్ కాలనీకి చెందిన సుబ్రహ్మణ్యం కుమారుడు రమేష్ ఇటీవల మృతి చెందినాడు. ఈ విషయాన్ని శ్రీ తిరుపతి గంగమ్మ గుడి చైర్మన్, స్వర్ణ నంది అవార్డు గ్రహీత డాక్టర్ మురుగన్ కు, గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్ కు తెలపడంతో బుధవారం దినాలు నిర్వహించుకోవడానికి నిత్యవసర సరుకులను ఆయన అందించడం జరిగింది. ఈ సందర్భంగా మృతుని తండ్రి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ... తాను అడిగిన తక్షణమే ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం డాక్టర్ మురుగన్ లక్ష్యం అన్నారు. ఎవరైనా ఆపదలో ఉంటే తాను అన్నానంటూ వారిని పలకరించి సహాయ సహకారాలు అందిస్తారు. ఆయనకు తాను జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు.

# నీరు ఉంటేనే అభివృద్ధి సాధ్యం.. నీటిని కాపాడుకుందాం

- ముఖ్యమంత్రి చంద్రబాబు వలనే రాయలసీమకు నీరు అందుతోంది
- జలధార కార్యక్రమంలో ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్
- బత్తలపల్లి మండలం ఈదుల ముష్టూరులో జలధార-నీటి భద్రత కార్యక్రమం
- త్వరలోనే పీఏబీఆర్ కుడి కాలువ-హంద్రీనీవా కాలువల అనుసంధానమన్న శ్రీరామ్



**ధర్మవరం ఏప్రిల్ 08 (మనసులో మాట)..** నీరు ఎక్కడ ఉంటే అక్కడ వ్యవసాయం మాత్రమే కాదు అభివృద్ధి కూడా కనిపిస్తుందని.. అందుకే ఆ నీటిని మనం జాగ్రత్తగా కాపాడుకుందామని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. బత్తలపల్లి మండలం ఈదుల ముష్టూరు గ్రామంలో జలధార-నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన శ్రీరామ్ కు టిడిపి నాయకులు, రైతులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జలధార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్, ఎంపిడిఓ, జల వనరుల శాఖ అధికారులు, సాగునీటి సంఘాల సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామంలో చెరువుని ఎలా అభివృద్ధి చేసుకోవాలన్న అంశం గురించి సాగునీటి సంఘాల సభ్యులు, రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గతంలో రాయలసీమలో నీటి వనరులు చాలా తక్కువగా ఉండేవని... చెట్ల పెంపకం కూడా తక్కువగా కనిపించేదన్నారు. అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన నీరు - చెట్టు వంటి కార్యక్రమాలతో కొంతవరకు ఈ పరిస్థితుల్లో మార్పు వచ్చిందన్నారు. ఆ తర్వాత హంద్రీనీవా కాలువను పూర్తి చేయడం ద్వారా అనేక ప్రాంతాలకు నీరు అందిందన్నారు. ఇప్పుడు కాస్తయినా నీటి సమస్య తీరిందంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి వలనేనన్నారు. హంద్రీనీవా నీరు మన వరకు చేరాలంటే ఎంతో ఖర్చుతో కూడుకున్నదని.. ఇలాంటి సమయంలో ఆ నీటిని మనం చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలని శ్రీరామ్ సూచించారు. అలాగే వర్షపు నీటిని కూడా మనం జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నడిచే నీటిని పరిగెత్తించి... దానిని భూమిలో ఇంకే విధంగా చేసుకోవాలని శ్రీరామ్ సూచించారు. ఒక చెరువుకి, ఒక కాలువకు నీరు చేరాలంటే మార్గమధ్యంలో ఉన్న అడ్డంకులన్నీ తొలగిస్తూ పనులు చేపట్టాలన్నారు. ఇందుకోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు, వందరోజుల యాక్షన్ ప్లాన్ ని సిద్ధం చేసినట్లు తెలిపారు. కేవలం చెరువులు మాత్రమే కాకుండా..మన ప్రాంతంలో ఉన్న వాగులు వంకలు ఇలాంటివన్నిటిని నీరు పారే విధంగా మనం పనులు చేపట్టాలన్నారు. ఇందులో అధికారులతో పాటు సాగునీటి సంఘాలు, రైతులు, ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని శ్రీరామ్ సూచించారు. పీఏబీఆర్ కుడికాలు కింద ఉన్న 49 చెరువులకు నీరు అందించేందుకు... హంద్రీనీవా కాలువతో అనుసంధానం చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అది కూడా మనకు సాకారమైతే చెరువులకు పూర్తిస్థాయిలో నీరు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన శ్రీరామ్..**

జలధార కార్యక్రమం అనంతరం బత్తలపల్లి మండలం కి చెందిన ఇద్దరికి పరిటాల శ్రీరామ్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. రామాపురం గ్రామానికి చెందిన రామలక్ష్మికి రూ.41.50వేలు, నెత్తివారంపల్లికి చెందిన ఆనంద్ కు రూ.37.34 మొత్తం రూ.78.84వేలు విలువైన చెక్కులను అందజేశారు. ఆరోగ్యం విషయంలో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పుడు ఎన్టీఆర్ వైద్య సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని.. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని శ్రీరామ్ అన్నారు....

# బీజేపీ నేత చిట్టా రమణ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సతీమణి త్రివేణి



**ధర్మవరం మార్చి 08 (మనసులో మాట)..** పట్టణంలోని చంద్రబాబు నగర్కు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు, చేనేత చిట్టా రమణ అకాల మరణం పట్ల స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సతీమణి త్రివేణి చిట్టా రమణ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె, చిట్టా రమణ చిత్రపటానికి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి దుఃఖాన్ని పంచుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ చిట్టా రమణ పార్టీ కోసం చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆయన నిబద్ధత, ప్రజలతో ఆయన కలసికట్టుగా పనిచేసిన తీరు ఎప్పటికీ గుర్తుండిపోతుందని తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ కఠిన సమయంలో మనోధైర్యంతో ఉండాలని సూచించారు. అలాగే, మంత్రి సత్య కుమార్ యాదవ్ వారి కుటుంబం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటారని హామీ ఇస్తూ, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని చిట్టా రమణ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని భరించే శక్తి కలగాలని కోరుకున్నారు.

## వైకాపా నాయకులను ఎక్కడికక్కడ అడ్డుకుని అరెస్టులు చేయడం
# ప్రజాస్వామ్యానికి విరుద్ధం





**కడప, ఏప్రిల్ 8 ( మనసులో మాట) :** మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ భాష, సిఇసి సభ్యులు కే సురేష్ బాబు, మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి లను పోలీసులు దౌర్జన్యంగా అరెస్టు చేయడం తీవ్రంగా ఖండించదగిన విషయం. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎక్కడికక్కడ అడ్డుకుని అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. మహిళలు ఉన్నారనే కనీస గౌరవం కూడా లేకుండా పోలీసులు వ్యవహరించడం అత్యంత దురదృష్టకరం,. ఎబిఎన్ రాధాకృష్ణ దిగజారిన వ్యాఖ్యలకు నిరసనగా ఆంధ్రజ్యోతి కార్యాలయం ఎదుట నిర్వహించిన శాంతియుత నిరసన కార్యక్రమాన్ని అణిచివేయడానికి ప్రభుత్వం పోలీసులను ఉపయోగించడం దారుణం. "కొత్త పలుకు" పేరుతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి గారిని, నాయకుల కుటుంబ సభ్యులను అవమానించడం అసహ్యం. తప్పు చేసిన మీడియా సంస్థ క్షమాపణలు చెప్పాల్సిన చోట, మరింతగా దూషణలకు దిగజారడం జర్నలిజం విలువలను తాకట్టు పెట్టినట్లే. దీనిపై ప్రశ్నించిన వారిని అణగదొక్కడానికి పోలీసులు దౌర్జన్యంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి. కడప నగరంలో భారీగా పోలీస్ బలగాలను మోహరించి, ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగించడం ద్వారా ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టంగా చూపిస్తుంది. పోలీసు శాఖ తీరు పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సింది పోయి, దానిని అణిచివేయడానికి ప్రయత్నించడం దుర్మార్గం. కడప చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పోలీసులు ఈ రీతిలో ప్రవర్తించడం అత్యంత విడ్డూరం, అంగీకరించలేని విషయం. నాయకులను అరెస్టు చేసి కడప నగరంలోని వన్ టౌన్ పిఎస్ కు తరలించారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## భారీగా సెల్‌ఫోన్ల రికవరీ చేసిన కడప జిల్లా పోలీసులు

**" 8 "వ విడతలో భాగంగా రూ. 70 లక్షలు విలువైన 505 మొబైల్స్ బాధితులకు తిరిగి అందజేత.**

---

**థాంక్యూ ఎస్పీ సార్.. అంటూ జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపిన బాధితులు**

**కడప, ఏప్రిల్ 8 ( మనసులో మాట) :**బాధితులకు మొబైల్ ఫోన్లు అప్పగించటంలో ప్రత్యేక చొరవ చూపిన కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, Operation Mobi Track ద్వారా కడప జిల్లా సైబర్ క్రైమ్ టీం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నెట్‌వర్క్ నిఘా, మరియు డేటా విశ్లేషణా పద్ధతులు ఉపయోగించి భారీ మొబైల్ ఫోన్ రికవరీ ఆపరేషన్‌లో సఫలమయ్యారు.

పోర్టల్ ద్వారా వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా, మొత్తం 505 మొబైల్ ఫోన్లు రికవరీ చేయబడినవి, వీటి విలువ సుమారు రూ. 70,00,000/-.

ఇప్పటి వరకు " 8 " విడతల్లో మొత్తం రూ.11,76,00,000/- విలువైన 5877 మొబైల్ ఫోన్లు రికవరీ చేయబడ్డాయి. విజయవంతమైన ఆపరేషన్‌కు అధునాతన డిజిటల్ ఫోరెన్సిక్స్, ట్రేసింగ్, మరియు సైబర్ నిఘా టూల్స్ కారణమని జిల్లా ఞా గారు తెలియజేసినారు.వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ టీం ఉపయోగించిన సైబర్ నిఘా టూల్స్ ట్రేసింగ్ ద్వారా ఫిర్యాదుల పరిష్కారంలో మంచి ఫలితాలను చూపిస్తుంది.

జిల్లాలో "మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు జజు×= పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడం వల్ల ఆధారిత ట్రాకింగ్ మరియు డేటా అనలిటిక్స్ పద్ధతుల ద్వారా ఫోన్లు త్వరితగతిన రికవరీ చేశారు. మొబైల్ రికవరీ విషయంలో రాష్ట్ర స్థాయిలో కాకినాడ జిల్లా మంచి ప్రగతి సాధించినట్లు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ తెలిపారు. సైబర్ మోసాల భారిన పడకుండా ఉండేందుకు పోలీసు వారి సూచనలు:

సైబర్ మోసాల నుండి రక్షణ కోసం, అపరిచిత వీడియో కాల్స్ లేదా ఫిషింగ్ కాల్స్ / ఇమెయిల్స్‌కు ప్రతిస్పందించ వద్దు.

సైబర్ నేరగాళ్ల మోసాలకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 లేదా సమీపంలో గల పోలీస్ స్టేషన్ సంప్రదించాలి లేదా చీజఞా ( https://cyber-crime.gov.in) వెబ్సైట్ లో ఫిర్యాధు చేయండి.

మొబైల్ మిస్ అయినప్పుడు ( లేదా) దొంగతనం జరిగినప్పుడు తక్షణ కర్తవ్యంగా చేయవలసినవి:

బ్యాంకు ఖాతాలను తక్షణమే బ్లాక్ చేయించాలి.

సిమ్ కార్డ్ నెంబర్‌ను ఆలస్యం చేయకుండా డిసేబుల్ చేయించుకోవాలి.

యాప్‌లకు/ అప్లికేషన్ లను 2-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ లేదా బయోమెట్రిక్ సెక్యూరిటీ వినియోగించాలి.

మొబైల్ పోయిన తక్షణమే గూగుల్ / ఆపిల్ ×ణ, బ్యాంకింగ్ యాప్స్, వాట్సాప్, మెయిల్, సోషల్ మీడియా వంటి వాటి యొక్క పాస్‌వర్డ్లు మార్చండి.

ఆండ్రాయిడ్ ఫోన్లకు: Find My Device, ఐఫోన్‌లకు: Find My iPhone (iCloud) ద్వారా ఫోన్‌ను ట్రాక్ చేయడం, రింగ్ చేయడం, లాక్ చేయడం, లేదా డేటా డిలీట్ చేయడం చేయొచ్చు.

Ceir.gov.in పోర్టల్ ద్వారా పోయిన మొబైల్ ఫోన్ యొక్క వివరములతో ఫిర్యాదు చేయవచ్చు.

**సెకండ్ హ్యాండ్ ఫోన్లు కొనేటప్పుడు జాగ్రత్తలు:**

ఫోన్ బిల్లు, సెల్ ఫోన్ బాక్స్ మరియు ఫోన్ అమ్మే వ్యక్తి గురించి సరిగా పరిశీలించాలి.

అపరిచితుల నుండి ఫోన్లు కొనుగోలు చేయడం ద్వారా సైబర్ నేరాలకు గురయ్యే ప్రమాదం ఉంది.

జిల్లా లో సైబర్ క్రైమ్ బృందం ఆధ్వర్యంలో మొబైల్ ఫోన్ల రికవరీకి సంబంధించిన డిజిటల్ ఫోరెన్సిక్స్ ఆధారిత సాంకేతికతను ఉపయోగించడంతో జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, సైబర్ క్రైమ్ టీం - ఇన్స్పెక్టర్ మధు మల్లేశ్వర రెడ్డి, మరియు సంభందిత సిబ్బంది అందరిని అభినందించడం జరిగింది.

## నేడు జన గణ న 2027 గణకులకు శిక్షణ ఇన్చార్జ్ తాసిల్దార్ విజయ్

**సర్వేపల్లి/ వెంకటాచలం (ఏప్రిల్ 8)..** మనసులో మాట నేటి నుండి అనగా ఏప్రిల్ 9వ తేదీన జన గణన 2027 గణకులకు శిక్షణ తరగతుల నిర్వహించడం జరుగుతుందని వెంకటాచలం ఇంచార్జ్ తాసిల్దార్ విజయ్ ఓ ప్రకటనలో తెలియజేశారు. భారత ప్రభుత్వం చేపట్టబోయే జన గణన 2027 గృహ గణన 2026 మే ఒకటి నుంచి 31 వరకు జరుగుతుంది. ఈ ఘననకు సంబంధించి నియమించిన గనకులచే గృహ, కుటుంబాలను ఘనన చేయడం జరుగుతుంది. ఈ గణనాలకు మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల నుండి సిబ్బంది నియమించడం జరుగుతుందన్నారు. మండల స్థాయి అధికారులు పర్యవేక్షకులుగా నియమించడం జరిగిందన్నారు. వీరందరికీ మూడు బ్యాచ్లుగా శిక్షణ తరగతుల నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణా తరగతులు వెంకటాచల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు మొదటి బ్యాచ్,15 వ తేదీ నుండి 17వ తేదీ వరకు రెండో బ్యాచ్, 21 నుండి 23 వరకు మూడవ బ్యాచ్ ల కు శిక్షణా తరగతులు జరుగుతాయని తెలియజేశారు. శిక్షణ తరగతులు అనంతరం గృహ గణన మే 1 నుంచి 31 వరకు నిర్వహిస్తారని వారందరికీ ప్రజలు గణ నకుకు సంబంధించిన ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇచ్చిసహకరించాలని ఆయన తెలియజేశారు.

**ప్రైవేటు టీచర్లను అడ్మిషన్ల పేరుతో ఇంటింటికి తిప్పుతున్న కార్పొరేట్ విద్యా సంస్థలైన నారాయణ,చైతన్య**

## యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలి

**- డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ డిమాండ్**

**కడప, ఏప్రిల్ 8 ( మనసులో మాట) :**జిల్లా లో కార్పొరేట్ విద్యా సంస్థలైన నారాయణ,చైతన్య విద్యా సంస్థలు అడ్మిషన్ల పేరుతో అందులో పని చేస్తున్న ప్రైవేటు టీచర్లను ఇబ్బందులు ఎదుట వేధిస్తున్న యాజమాన్యాల పై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ప్రైవేటు టీచర్లు ను కార్పొరేట్ విద్యా సంస్థలు బానిసలుగా చూస్తున్నారని అన్నారు.ఇంటర్, పదవ తరగతి పరీక్షలు ముగిశాయి అని ప్రైవేటు టీచర్ల మెడపై కత్తి లాగా అడ్మిషన్ల ఒత్తిడి తెస్తున్నారని అన్నారు.వేసవిలో ఎండలు విపరీతంగా ఉంటే వారి ఆరోగ్యాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా అడ్మిషన్ల కోసం ఇంటింటికి తిప్పుతున్నారని టార్గెట్ లు పెడుతున్నారని అన్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ఒంటి కూడా బడులు నిర్వహించాలని చెబుతుంటే కార్పొరేట్ విద్యాసంస్థలైన నారాయణ



యాజమాన్యం మధ్యాహ్నం పూట అందులో పనిచేసే ప్రైవేట్ టీచర్లకు సెలవు ఇవ్వకుండా అడ్మిషన్ టార్గెట్ ఇస్తున్నారని ఒకవేళ మధ్యాహ్నం రాకపోతే జీతంలో కట్ చేస్తామని బెదిరిస్తున్నారన్నారు. అడ్మిషన్లు తీసుకురాకపోతే వచ్చే విద్యా సంవత్సరం ఉద్యోగం ఉండదని,జీతం ఇవ్వమని ఇంక్రిమెంట్ పెంచమని బెదిరిస్తున్నారని అన్నారు.కార్పొరేట్ విద్యా సంస్థ ల ఒత్తిడికి రాష్ట్రంలో ప్రైవేటు టీచర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు.బి. ఎడ్,పిజి వంటి చదువులు చదివిన యువత ఉద్యోగాలు లేక బ్రతుకుదెరువు కోసం కడుపు కుటికోసం ప్రైవేటు,కార్పొరేట్ విద్యా సంస్థలలో నిరుద్యోగ యువత చేరుతున్నారని అన్నారు.ప్రభుత్వం ప్రైవేటు టీచర్ల కు ఉద్యోగ భద్రత కోసం చట్టం తేవాలని అన్నారు.ప్రైవేటు టీచర్ల కృషితో ర్యాంకులు సాధించి లక్షలు ఆర్జిస్తున్న యాజమాన్యాలు అందులో పని చేస్తున్న వారికి చాలి చాలని జీతాలు ఇస్తున్నారని అన్నారు.అధికారులు ప్రైవేటు టీచర్ల పై ఒత్తిడి తగ్గించాలని అడ్మిషన్ల పేరుతో వేధిస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలు నారాయణ,చైతన్య యాజమాన్యాల పై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని చర్యలు తీసుకోవాలని లేకుంటే విద్యా సంస్థల ముందు నిరుద్యోగుల తో కలిసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

**తాత్కాలిక ఉద్యోగుల రెగ్యులరైజేషన్ హైకోర్టు**

## తీర్పును వెంటనే అమలు చేయాలి

**కడప, ఏప్రిల్ 8 ( మనసులో మాట)** :సంవత్సరాల తరబడి తాత్కాలిక ప్రాతిపదికగా తక్కువ వేతనాలతో పని చేయించుకోవడం శ్రమ దోపిడీ అని మున్సిపల్ శాఖల్లో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పునివ్వడాన్ని ఏఐటియుసి జిల్లా సమితి స్వాగతిస్తున్నదనీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేసి బాదుల్లా తెలిపారు.




బుధవారం స్థానిక హోచిమిన్ భవన్ యందు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు జీ. వేణుగోపాల్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాత్కాలిక ప్రాతిపదికపై రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పని చేయించుకుంటూ తక్కువ వేతనాలు ఇవ్వడంపై హైకోర్టు ఘాటుగా స్పందించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న వివిధ తాత్కాలిక ఉద్యోగులైన మూడు లక్షల మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులను, వివిధ శాఖలు. సంస్థలు, ప్రభుత్వ పథకాల్లో పనిచేస్తున్న లక్ష మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను, దాదాపు 40 వేల మంది ఎన్ఎంఆర్, కంటింజెంట్, పార్టైమ్ కంటింజెంట్, డైలీవేజ్, హాస్టల్ డైలీవేజ్ తదితర తాత్కాలిక ఉద్యోగులందర్నీ వెంటనే రెగ్యులర్ చేయాలని రెగ్యులరైజేషన్లోగా రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లకు గౌరవ వేతనం తదితర పేర్లతో అంగన్వాడీలను, ఆశాలను, మధ్యాహ్నభోజన పథక కార్మికులను, వెలుగులో వివోఏ లతో, మెప్మాలో ఆర్పీలతో, గిరిజన ప్రాంతాల్లో కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్తో నామమాత్రపు వేతనాలతో రాష్ట్ర ప్రభుత్వం ఏళ్ల తరబడి పని చేయించుకుంటోందనీ వీరందర్నీ కూడా రెగ్యులరైజ్ చేసి ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించాలని కోరారు. ఏప్రిల్ 26న ఏఐటియుసి 18వ రాష్ట్ర మహాసభలు తిరుపతిలో ర్యాలీ బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో కార్మికులను తరలించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తారక రామారావు ఉపాధ్యక్షులు ఈశ్వరయ్య సాయి చైతన్య కోశాధికారి వెంకటాద్రి నాయకులు అశోక్ లు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యానికి మంత్రి సత్య కుమార్ కృషి

**- ధర్మవరం లో ఉచిత కంటి శిబిరం - మంత్రి భార్య త్రివేణి**

**ధర్మవరం ఏప్రిల్ 08 (మనసులో మాట)..** ధర్మవరం నియోజకవర్గ ప్రజల ఆరోగ్య సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ నిరంతరం చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పును తీసుకొస్తున్నాయని మంత్రి సతీమణి త్రివేణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య సేవలు ప్రతి ఇంటికీ చేరాలనే మంత్రి దృఢ సంకల్పం, ప్రజలపట్ల ఉన్న అంకితభావం ఫలితంగానే ధర్మవరం ప్రాంతంలో అత్యాధునిక కంటి వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని



తెలిపారు. సంస్కృతి సేవా సమితి సహకారంతో, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ ద్వారా ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించబడింది అని తెలిపారు. ధర్మవరం పోతుకుంట ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఈ ఉచిత కంటి శిబిరాన్ని మంత్రి సతీమణి త్రివేణి ప్రారంభించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎప్పుడూ ప్రజల ఆరోగ్యాన్ని ముందుగా ఉంచుతూ, అత్యుత్తమ వైద్య సేవలు అందించడంలో కృషి చేస్తున్నారు అని తెలిపారు.ఈ శిబిరం 14 వ తేదీ వరకు సాగుతుందన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల ప్రజలు ఎటువంటి ఖర్చు లేకుండా పెద్ద ఆసుపత్రుల స్థాయి వైద్య సేవలను పొందవచ్చని వారు వివరించారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి సమగ్ర పరీక్షలు నిర్వహించి, దృష్టి లోపాల నిర్ధారణ, కంటి వ్యాధుల గుర్తింపు, తగిన చికిత్సలు అందించబడుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా కంటి శుక్లం ఉన్న రోగులకు ఉచితంగా ఐ ఓ ఎల్ లెన్స్‌తో ఆధునిక పద్ధతిలో శస్త్రచికిత్సలు నిర్వహించబడుతున్నాయని, ఈ ఆపరేషన్లు 12వ తేదీ నుండి 16 వ తేదీ వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా బీపీ, షుగర్ వంటి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు కూడా నిర్వహిస్తూ, మైక్రోస్కోపిక్ స్మాల్ ఇన్సిజన్ విధానంతో సురక్షితమైన శస్త్రచికిత్సలు చేసి, అనంతర సంరక్షణతో పాటు అవసరమైన మందులు పూర్తిగా ఉచితంగా అందించబడుతున్నాయని తెలిపారు. ఈ ఉచిత కంటి శిబిరాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని తమ కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. మొదటి రోజున మొత్తం స్క్రీనింగ్ 196, కంటి శుక్లాం ఎంపిక 21 మంది, వీరికి ఈనెల 12వ తేదీ నుండి 16వ తేదీ వరకు కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామన్నారు. వివిధ దృష్టి లోపాలు ఉన్న 25 మందిని చెన్నైలోని బేస్ హాస్పిటల్కు పంపించడం జరుగుతుందన్నారు. మొత్తము అన్ని వైద్య చికిత్సలు పూర్తి ఉచితమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అనురాధ డిపిఎం.డిబిసిఎస్, దాసరి ఆనంద అడ్వైసర్ శంకర నేత్రాలయ, భాను ప్రకాష్ రెడ్డి, ఇన్చార్జ్ ఎం.ఈ.ఎస్.యు శంకర నేత్రాలయ ఆసుపత్రి సిబ్బంది, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, బిజెపి మండలాల అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## "ధర్మవరం అంబేద్కర్ విగ్రహం దుస్థితిపై ఆందోళన రేపటిలోపు మరమ్మతులు పూర్తి చేస్తామన్న మున్సిపల్ ఎంఈ హామీ"

**ధర్మవరం ఏప్రిల్ 08 (మనసులో మాట)..** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహం పరిసరాల దుస్థితిపై ఎమ్మార్పీఎస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. విగ్రహం చుట్టూ ఏర్పాటు చేసిన గ్రిల్



దెబ్బతినడం, ప్రహరీ గోడ పాడైపోవడంతో విగ్రహం రక్షణ లోపిస్తున్నదని వారు తెలిపారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ మెకానికల్ ఇంజినీర్ (ఎంఈ) సంఘటన స్థలానికి వచ్చిన సమయంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మరియు దళిత సంఘాల ప్రతినిధులు కలిసి వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. దీనిపై స్పందించిన మున్సిపల్ ఎంఈ గారు రేపటి రోజు (09-04-2026)లోపు గ్రిల్ మరియు ప్రహరీ గోడ మరమ్మతులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. అంబేద్కర్ గారి విగ్రహం దెబ్బతినే పరిస్థితి రాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని వారు అధికారులను డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ, "భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహం పట్ల నిర్లక్ష్యం అసహనీయమైంది. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు పనులు చేపట్టలేదు. ఇప్పుడు ఎంఈ గారు రేపటిలోపు పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు పనులు వెంటనే పూర్తి చేయాలి" అని తెలిపారు. అదేవిధంగా నిర్ణయించిన గడువులోపు పనులు పూర్తి చేయని పక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దళిత సంఘాలను కలుపుకొని అంబేద్కర్ విగ్రహం వద్ద భారీగా రాస్తారోకో నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి వివిధ దళిత సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు పూర్తి చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు.



## భూసేకరణ త్వరగా పూర్తి చేసి రైల్వే అండర్ బ్రిడ్జి పూర్తికి సహకరించండి

**- రైల్వే అండర్ బ్రిడ్జి సమస్యపై ఆర్డీఓను కలిసిన సిపిఎం నేతలు**

**కడప, ఏప్రిల్ 8 ( మనసులో మాట) :** కడప నగరం విశ్వనాథపురం వద్ద పెండింగ్లో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిపిఎం పార్టీ కడప నగర కార్యదర్శి రామమోహన్, రైల్వే అండర్ బ్రిడ్జి సాధన కమిటీ కన్వీనర్ నాగేళ్ల రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం నాడు కడప నగరంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రామమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి భూసేకరణ, పరిహారం సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎర్రముక్కపల్లి నుండి విశ్వనాథపురం వైపు వెళ్లేందుకు ప్రధాన రహదారి పెండింగ్లో ఉండడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు 35 గ్రామాలకు చెందిన ప్రజలు దాదాపు 50 వేల మంది ఈ రాకపోకల గుండా రవాణా సాగించే అవకాశం ఉందన్నారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన రైల్వే అండర్ బ్రిడ్జి పూర్తి చేసేందుకు భూసేకరణ పరిహారం త్వరగా చెల్లించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చింతకొమ్మదిన్నె మండల రెవెన్యూ అధికారులు ప్రతిపాదనలు తయారుచేసి ఆర్డిఓ కార్యాలయానికి పంపారని, దాన్ని తక్షణమే పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆర్డీవోను కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో సానుకూలంగా స్పందించి వారంలోగా ఆ ప్రాంతంలో పర్యటించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని రామమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే అండర్ బ్రిడ్జి సాధన కమిటీ నాయకులు నరసింహ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో పలువురు టిడిపిలో చేరిక



**పలమనేరు ఏప్రిల్ 8 (మనసులో మాట) :** కృష్ణాపురం గ్రామంలో పలువురు వైకాపా నాయకులు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన ఖాదర్ భాషా, రఫీ,బాబా,షానుల్లా, మాభాష, నవజ్ తదితరులు వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## జానపద పుస్తకాలను అందజేసిన డాక్టర్ చిగీచెర్ల కృష్ణారెడ్డి



**ధర్మవరం ఏప్రిల్ 08 (మనసులో మాట)..** హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాలయం మాజీ ప్రొఫెసర్ డాక్టర్ చిగీచెర్ల కృష్ణారెడ్డి తాను రచించిన జానపద పుస్తకాలను ధర్మవరం టూ టౌన్ ఎస్ఐ వీరేష్ కు, పట్టణ బిజెపి జాతీయ నాయకులు అంబటి సతీష్ కుమార్, పట్టణ బిజెపి అధ్యక్షులు జింక చంద్రశేఖర్కు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏప్రిల్ 12వ తేదీన ధర్మవరం మండలంలోని సుబ్బారావు పేట గ్రామంలో జానపద కళాకారుల యువజన సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న సాంస్కృతిక కార్యక్రమం సందర్భంగా ఈ పుస్తకాలను అందజేసినట్లు వారు తెలిపారు. కవి, రచయిత, జర్నలిస్ట్ ప్రపుల్ల చంద్ర పాల్గొన్నారు.

## గ్రామాలలో నీటి సమస్య



**పలమనేరు ఏప్రిల్ 8( మనసులో మాట):** పలమనేరు మండలంలోని జరవారిపల్లి.పి ఓడ్డురు. ఫకీర్ పల్లిగ్రామాలలో తాగునీటి సమస్యతో సతమతమవుతున్నామని గ్రామస్తులు తెలిపారు.మా గ్రామాల్లో నీరు లేక రెండు కిలోమీటర్ల ఆ పక్కనుండి నీళ్లు తీసుకుని వస్తున్నాము. మా ఊర్లో మోటర్లు పనిచేయడం లేదు ట్యాంకులో నీళ్లు రావడం లేదు మేము చాలా ఇబ్బంది పడుతున్నాము. మమ్మల్ని ఏ నాయకుడు పట్టించుకోవడం లేదు ఒకపక్క ఎండాకాలం రాకముందే ఎండలు మండిపోతున్నాయి. నీటితో చాలా సమస్యలు ఎదుర్కొంటున్నాము దయచేసి ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోండి అంటూ మీడియా ముందు విన్నవించుకున్నా మూడు గ్రామాల ప్రజలు సమస్య పరిష్కరించాలని అధికారులను కోరుతున్నాము.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



# గూడూరు వీఆర్వోల సంఘం అధ్యక్షుడిగా రాధాకృష్ణ రాజీనామా

**గూడూరు (మనసులో మాట) ఏప్రిల్ 08:** ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు మండలం వీఆర్వోల సంఘం అధ్యక్ష పదవికి వగ్గాల రాధాకృష్ణ రాజీనామా చేశారు. వీఆర్వోల సమస్యలు సకాలంలో పరిష్కరించలేకపోయినందున రాజీనామా చేసినట్లు ప్రకటించిన వీఆర్వోల సంఘం గూడూరు మండల అధ్యక్షులు వగ్గాల రాధాకృష్ణ.గూడూరుగ్రామ రెవిన్యూ అధికారి రాధకృష్ణ మాట్లాడుతూ,గూడూరు మండలం లోని వీఆర్వోల సమస్యలుపరిష్కారం కోసం, వారి సంక్షేమ అవసరాలకోసం నన్ను గూడూరు మండలఅధ్యక్షులు గా ఎన్నుకున్నారు అని, కానీ నేను ఆ సమస్యలు పరిష్కరించడం లో విఫలం అయ్యాను కాబట్టి నేను గూడూరు మండల గ్రామ రెవిన్యూఅధికారుల అసోసియేషన్ అధ్యక్షులుగా స్వచ్ఛందంగా పదవి నుండి తప్పుకుంటున్నాను అని, ఇంక వేరే ఎవరిని అయినా అధ్యక్షులు గా నియమించుకునుటకు నాకు ఎటువంటి అభ్యంతరం లేదు అని ఒక ప్రకటన ద్వారా తెలియజేసారు.

# పూలమాలలకు ఉన్న ఉత్సాహం.. మరమ్మత్తులకు ఏది?

## రాజకీయ నాయకులపై దళిత సంఘాల నిప్పులు“

- రాజ్యాంగ నిర్మాత విగ్రహం రిపేరుకు నిధులు లేవా? - ప్రభుత్వ తీరుపై దళిత సంఘాల నిప్పులు
- ప్రభుత్వం చేయలేకపోతే ప్రజలే చేస్తారు మున్సిపల్ ఇంజనీర్ గడువు ముగిస్తే “భిక్షాటన“ ఉద్యమం ఖాయం
- ఓట్ల కోసం అంబేద్కర్ పేరు.. రిపేరుకు మాత్రం నిధులు లేవా? అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం“
- పూలమాలల పోటీ తప్ప.. విగ్రహ పునరుద్ధరణ పట్టదా? ధర్మవరం అన్ని రాజకీయ నాయకులకు బహిరంగ హెచ్చరిక



**ధర్మవరం ఏప్రిల్ 08 (మనసులో మాట)//** పట్టణ కేంద్రమైన కళాజ్యోతి సర్కిల్లో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహం దెబ్బతిన్న తీరుపై ప్రభుత్వ యంత్రాంగం అనుసరిస్తున్న తీరు అత్యంత అవమానకరమని ఏపీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు లికేశగాళ్ల వెంకటేష్లి మరియు సామాజిక కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల బాధ్యతారాహిత్యం సాక్ష్యాలతో సహా బట్టబయలు:లి విగ్రహ పునరుద్ధరణ కోసం ధర్మవరం బియస్పాపీ సాకే వినయ్ కుమార్ గతంలోనే (గ్రీవెన్స్ నెం: గాయిూ202602061759, తేదీ: 06-02-2026)లి ద్వారా సోషల్ వెల్ఫేర్ శాఖకు ఫిర్యాదు చేశారు. అయితే, గత నెల 11వ తేదీన (11-03-2026) అధికారులు ఇచ్చిన అధికారిక సమాధానం చూసి అందరూ నివ్వెరపోయారు. విగ్రహ మరమ్మత్తులకు మా దగ్గర నిధులు లేవు అని సోషల్ వెల్ఫేర్ వారి యసి కార్పొరేషన్ ఈడీ కి లేఖ రాయడం, మున్సిపల్ కమిషనర్ కూడా స్పందించకపోవడం రాజ్యాంగ నిర్మాతను అవమానించడమేనని నాయకులు పేర్కొన్నారు.ప్రజా విరాళాల సేకరణ అధికారుల విన్నపం:లి ప్రభుత్వం చేతులెత్తేయడంతో, లిలి“ప్రభుత్వం చేయలేకపోతే ప్రజలే చేస్తారు!”అనే నినాదంతో నాయకులు స్వయంగా విరాళాల సేకరణకు శ్రీకారం చుట్టారు. అంబేద్కర్ ఆశయాలను గౌరవించే ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బుధవారం రోజున బహిరంగ విన్నపం చేశారు. అయితే, ఈ లోపు మున్సిపల్ ఇంజనీర్ సాయి కృష్ణ స్వయంగా వచ్చి, విగ్రహ పరిస్థితిని గమనించి.. “రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తాం“ అని గడువు కోరారు.

కేశగాళ్ల వెంకటేష్ హెచ్చరిక: అధికారుల విన్నపాన్ని మన్నించి ప్రస్తుతం విరాళాల సేకరణను నిలిపివేస్తున్నాం. కానీ, వారు కోరిన రెండు రోజుల గడువులోగా పనులు మొదలు కాకపోతే, మేము ధర్మవరం వీధుల్లో భిక్షాటన చేసి, ప్రజల నుంచి నిధులు సేకరించి మన విగ్రహాన్ని మనమే గౌరవంగా పునర్నిర్మించుకుంటాం. జాతి నిర్మాత గౌరవాన్ని కాపాడుకోవడంలో రాజీ పడే ప్రసక్తే లేదు“ అని స్పష్టం చేశారు. రాజకీయ నాయకులపై ధ్వజం: ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. “అంబేద్కర్ జయంతి, వర్ధంతి వస్తే చాలు.. అన్ని పార్టీల రాజకీయ నాయకులు, పలు సంఘాల వారు పోటీ పడి వచ్చి విగ్రహానికి పూలమాలలు వేసి ఫోటోలకు ఫోజులిస్తారు. కానీ, అదే విగ్రహం దెబ్బతిని దుస్థితిలో ఉంటే ఒక్క నాయకుడికి కూడా కనిపించడం లేదా? పూలమాలలు వేయడానికి ఉన్న ఉత్సాహం, విగ్రహం మరమ్మత్తు చేయించడంలో ఎందుకు లేదు?“ అని నిలదీశారు. ఓట్ల కోసం అంబేద్కర్ పేరు వాడుకునే వారు, విగ్రహ గౌరవాన్ని కాపాడటంలో విఫలమయ్యారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కేశగాళ్ల వెంకటేష్తో పాటు బుక్కపట్నం శ్రీనివాస్, వనమాల ఆనంద్, బాలకృష్ణ, కేశగాళ్ల ప్రదీప్, పథకాల ఓబిలేసు, మని, నారాయణస్వామి, ప్రభాస్ మరియు ఇతర సామాజిక కార్యకర్తలు మరియు సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# వందేమాతర గీతములో భారతదేశ గొప్పతనం తెలుస్తుంది

### - బ్రిలియంట్ హై స్కూల్ కరెస్పాండెంట్ సివి. శేషు

**ధర్మవరం ఏప్రిల్ 08 (మనసులో మాట)..** వందేమాతర గీతములో భారతదేశ గొప్పతనము తెలుస్తుందని బ్రిలియంట్ హై స్కూల్ కరెస్పాండెంట్ సివిశేషు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో బంకిం చంద్ర చటర్జీ వర్ధంతి వేడుకలను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చటర్జీ చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శేషు మాట్లాడుతూ పసిపిల్లల నుంచి వృద్ధుల దాకా గొప్ప స్ఫూర్తిని, ఉద్యమకాంక్షను వందేమాతరం రగిలించింది అని తెలిపారు. శక్తివంతమైన గీతాన్ని మన జాతీయగీతం గా అందించిన వ్యక్తి బంకించంద్రా చటర్జీ అని తెలిపారు. నరనరా నా దేశభక్తిని నింపిన వందేమాతరం గీతములో భారతదేశము యొక్క గొప్పతనం తెలుస్తుంది అని తెలిపారు. బ్రిటిష్ వారి మెడలు వంచినా సమర గోశే వందేమాతరం అని తెలిపారు. ఈ గీతాన్ని 1875 నవంబర్ 7వ తేదీన చటర్జీ రాశారు అని తెలిపారు. అంతేకాకుండా చటర్జీ బెంగాలీ కవి, వ్యాస రచయిత, సంపాదకుడు అని తెలిపారు. ఈ గీతం భారత స్వాతంత్ర సంగ్రామంలో సమర శంఖంగా పనిచేసింది అని తెలిపారు. అందుకే వందేమాతరం గీతమును 150వ వార్షికోత్సవాన్ని దేశ ప్రజలంతా జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 10 లక్షల వ్యయంతో ఇందిరమ్మ కాలనీలో సంస్కృతి సేవా సమితి ఆర్వో ప్లాంట్ ప్రారంభం



ధర్మవరం ఏప్రిల్ 08 (మనసులో మాట) పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ ప్రజల దశాబ్దాల తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం లభించింది. మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ స్థాపించిన సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో 10 లక్షల రూపాయల భారీ వ్యయంతో ఏర్పాటు చేసిన అత్యాధునిక ఆర్వోప్లాంట్ ఇప్పుడు ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని మంత్రి సతీమణి శ్రీమతి త్రివేణి స్వయంగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా త్రివేణి మాట్లాడుతూ.. కాలనీ ప్రజలు శుద్ధమైన తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులను గమనించిన మంత్రి వెంటనే స్పందించి, ప్రజల ఆరోగ్యమే ప్రాధాన్యంగా ఈ ప్లాంట్ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు,చిన్నారులు సురక్షితమైన తాగునీటిని పొందడం ద్వారా రోగాల బారి నుండి తప్పుకోవచ్చని, ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన నీరు అందించడమే మంత్రి లక్ష్యమని తెలిపారు. ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, ఇప్పటికే ఎన్నో గొప్ప సేవాకార్యక్రమాలను విజయవంతంగా చేపడుతున్న సంస్కృతి సేవా సమితి ఇప్పుడు ఇందిరమ్మ కాలనీ ప్రజల దాహార్తిని తీరుస్తూ తన సేవా నిరతిని మరోసారి చాటుకుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

# ధాత్రుత్వం మానవత్వంతో మహనీయుడైన కోటి సూర్యప్రకాష్ బాబు



**బత్తలపల్లి ఏప్రిల్ 08 (మనసులో మాట)..** మనిషిని మహనీయుడిగా నిలబెట్టేది అతని హోదా కాదు, అతని హృదయం అని మరోసారి నిరూపించిన వ్యక్తి బత్తలపల్లి మాజీ ఎంపీపీ కోటి సూర్యప్రకాష్ బాబు. 2014-2019 మధ్య కాలంలో ప్రభుత్వం నుంచి పెన్షన్కు అర్హత ఉన్నప్పటికీ, వివిధ కారణాలతో వాటిని పొందలేక ఇబ్బందులు పడుతున్న వృద్ధులు, వితంతువులు, వికలాంగుల దయనీయ పరిస్థితి చూసి ఆయన చలించిపోయారు. వారి బాధను తన బాధగా భావించి ముందుకు వచ్చారు. తన సొంత నిధులతో పాటు, బత్తలపల్లి ఎంపీపీగా పొందిన పూర్తి జీతాన్ని వినియోగిస్తూ, ప్రభుత్వ పెన్షన్లు కోల్పోయిన అర్హులైన పలువురికి స్వయంగా పెన్షన్లు అందజేశారు. అనేక సంవత్సరాల పాటు నిరంతరంగా ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తూ, అవసరమైన వారికి అండగా నిలిచారు. ఈ సేవా భావంతో కోటి సూర్యప్రకాష్ బాబు ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ముఖ్యంగా పేద ప్రజల దృష్టిలో ఆయన ఓ మహనీయుడిగా నిలిచారు. “ఆయన పేరు వింటేనే మాకు ఆశ, ఆనందం కలుగుతుంది” అని లబ్ధిదారులు భావోద్వేగంతో చెబుతున్నారు. ఆయన చూపిన మానవత్వం, ధాత్రుత్వం సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి.

## ఏబీఎన్ వ్యాఖ్యలకు నిరసన తెలియజేస్తుంటే

# సిబిఎన్ అడ్డుపడుతున్నాడు - కాకాణి

- నెల్లూరు ఏబీఎన్ కార్యాలయం వద్ద వైఎస్ఆర్ సీపీ ధర్నా
- భారీగా తరలివచ్చిన వైఎస్ఆర్ సిపి శ్రేణులు
- కాకాణి పూజిత ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు
- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను అడ్డుకున్న పోలీసులతో తీవ్ర వాగ్వాదం
- రాధాకృష్ణకు వ్యతిరేకంగా ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలియజేసిన వై ఎస్ ఆర్ సి పి మహిళా నాయకులు
- ఆంధ్రజ్యోతి యూనిట్ ఆఫీస్ వద్దకు వైయస్ఆర్ సీపీ శ్రేణులను వెళ్లనివ్వకుండా అడ్డుకున్న పోలీసులు
- ఒక దశలో మాజీ మంత్రి కాకాణి ని అరెస్ట్ చేసేందుకు తీవ్ర ప్రయత్నం చేసిన పోలీసులు
- కాకాణి పూజిత ను అడ్డుకొని, వాగ్వాదానికి దిగిన నెల్లూరు నగర అడిషనల్ ఎస్పీ దీక్ష ఐపీఎస్
- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తీవ్రంగా అడ్డుపడడంతో విధిలేక నిరసన కార్యక్రమాన్ని చేపట్టడానికి అనుమతించిన పోలీసులు
- ఏబీఎన్ రాధాకృష్ణపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసిన మహిళలు,నాయకులు
- యర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా దాదాపు రెండు గంటలసేపు, ఏబీఎన్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు
- ఆంధ్రజ్యోతి పత్రికలను తగులబెట్టి, నిరసన వ్యక్తం చేసిన నాయకులు కార్యకర్తలు






**సర్వేపల్లి /వెంకటాచలం (ఏప్రిల్ 8 )మనసులో మాట..** ఏబీఎన్ ఏబీఎన్ రాధాకృష్ణ వ్యాఖ్యలకు నిరసన తెలియజేస్తుంటే, సి బి ఎన్ అడ్డుపడుతున్నాడని మాజీ మంత్రి వర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు “డా“ కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. కాకాని ఆధ్వర్యంలో వై ఎస్ ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు, మహిళలు కలిసి పెద్ద ఎత్తున నెల్లూరు ఆంధ్రజ్యోతి ఏబీఎన్ యూనిట్ వద్ద బుధవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏబీఎన్, కార్యాలయం ముందు నిరసన అంటే, పోలీసులు సి బి ఎన్, కార్యాలయం ముందు నిరసన లాగా భావిస్తున్నారన్నారు .ఏబీఎన్ కు, సిబిఎన్ కు ఉన్న బంధం నేడు నిర్ధారణ అయిందన్నారు .సిబిఎన్ ఆదేశిస్తే, ఏబీఎన్ రాధాకృష్ణ ఆచరించడం ఆనవాయితీగా తయారైందని తెలిపారు.

మహిళలపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన రాధాకృష్ణకు, చెల్లికి, ఆలికి, తేడా తెలియదని భావిస్తున్నా మన్నారు.

రాధాకృష్ణకు వావి, వరసలు, ,నీతి, నిజాయితీ, లేవన్నారు . రాధాకృష్ణకు ఉన్నది చంద్రబాబు భజన మాత్రమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల వ్యక్తిగత జీవితాల గురించి మరొక్కసారి మాట్లాడితే, రాధాకృష్ణ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు .

రాధాకృష్ణ వ్యక్తిగతంగా మాపై ఎన్ని మాట్లాడిన, పట్టించుకోం కానీ కుటుంబ సభ్యుల జోలికి వస్తే మాత్రం, విడిచిపెట్టము న్నారు. రాధాకృష్ణ ఇకనైనా కుటుంబ సభ్యుల గురించి మాట్లాడడం మానుకోవాలని హితవు చెబుతున్నాన్నారు. జగన్మోహన్ రెడ్డి చెప్పిన “మావిగన్“ శంక రాభరణం సినిమా లాంటిదన్నారు.

శంకరాభరణం సినిమాకు రెండు వారాలపాటు కలెక్షన్ లు లేవు, శంకరాభరణం సినిమా రెండు వారాలు తర్వాత ,రెండు కిలోమీటర్ల మేర ప్రేక్షకులు టికెట్ల కోసం తాపత్రయపడ్డారు. జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన “మావిగన్“ విషయంలో కూడా విస్తృత చర్చ ప్రారంభమైందన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు “మావిగన్“ ప్రస్తావనతో చాలామంది ఆకర్షితులవుతున్నారన్నారు. చంద్రబాబు కేవలం అమరావతిని బంగారు బాతు లాగా భావించి, తన ఆర్థిక స్వప్రయోజనాల కోసం,ప్రాకులాడుతున్నాడు

రాష్ట్ర సమగ్ర అభివృద్ధిని గురించి ఆలోచన చేస్తున్నది, మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు.జగన్మోహన్ రెడ్డి కి రాష్ట్ర ప్రజల మద్దతు రోజురోజుకు “మావిగన్“ విషయంలో పెరుగుతుందన్నారు .జగన్మోహన్ రెడ్డి కి మావిగన్ విషయంలో ఆదరణ పెరుగుతుందని ముందుగానే పసిగట్టిన రాధాకృష్ణ ముఠా వ్యక్తిగత హననానికి పూనుకుందన్నారు . రాధాకృష్ణ తన మనసులో ఉన్న బాధ, ఆవేదనను, మాటల రూపంలో మహిళలను కించపరిచే విధంగా మాట్లాడితే, సంగతి తేలుస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. లిమండుటెండను సైతం లెక్కచేయకుండా అధిక సంఖ్యలో పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు ముఖ్యంగా మహిళలకు ఆయన పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు సభ్యులు గురుమూర్తి ,సూళ్లూరుపేట మాజీశాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య , వైఎస్ఆర్ సీపీ రూరల్ ఇంచార్జ్ ఆనం విజయ్ కుమార్ రెడ్డి ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పూజిత , వై ఎస్ ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు, మహిళలు కలిసి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
గురువారం 09 ఏప్రిల్ 2026


# భగ్గుమన్న పసిడి.. సామాన్యుడికి చుక్కలు!

## తులంపై రూ. 4 వేల వరకు భారీ పెంపు

## వెండి కూడా కిలోకు రూ. 10 వేలు పైకి



**హైదరాబాద్, ఏప్రిల్ 8 (మనసులో మాట):** యుద్ధానికి తాత్కాలికంగా విరామం దొరకడంతో పసిడి ప్రియులకు గట్టి షాక్ తగిలింది. బంగారం ధరలు భారీగా పెరిగాయి. మంగళవారం పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ. 1,49,840 వద్ద ఉండగా.. బుధవారం నాటికి రూ. 3,980 పెరిగి రూ. 1,53,820కి చేరింది. 22 క్యారెట్లపై రూ. 3,650 ఎగబాకి రూ. 1,41,000 వద్ద ట్రేడ్ అవుతోంది. 18 క్యారెట్ల బంగారం ధర కూడా రూ. 2,990 పెరగడంతో రూ. 1,15,370 వద్ద కొనుగోళ్లు సాగుతున్నాయి.

### వెండి ధరల్లోనూ అదే జోరు

బంగారంతో పోటీ పడుతూ వెండి ధరలు కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి. కిలో వెండిపై ఒకేసారి పది వేల రూపాయలు పెరిగి రూ. 2,65,000 వద్ద ట్రేడ్ అవుతోంది. వంద గ్రాముల వెండిపై వెయ్యి రూపాయలు భారమై రూ. 26,500కి చేరింది. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో దేశీయ మార్కెట్ లోనూ ధరలు భగ్గుమంటున్నాయి. పసిడి ధరలు లక్షా యాభై వేల మార్కును దాటడం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# చేనేతలో టెండర్ల విధానం వద్దు

## సీఎంకు ఎల్. రమణ లేఖ

## పాత పద్ధతిలోనే టీఎస్‌సీవో ద్వారా కొనుగోళ్లు జరపాలి

## నేతన్నల ఉపాధిని దెబ్బతీయొద్దని విన్నపం



**హైదరాబాద్, ఏప్రిల్ 8 (మనసులో మాట):** చేనేత రంగంలో ఏకీకృత టెండర్ల విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్. రమణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం సీఎంకు లేఖ రాశారు. గతంలో అమల్లో ఉన్న విధంగానే రాష్ట్ర చేనేత సహకార సంస్థ (టీఎస్‌సీవో) ద్వారా ప్రభుత్వానికి కావాల్సిన దుస్తులను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా మార్చి 11న ప్రభుత్వం జారీ చేసిన జీవోను యథాతథంగా అమలు చేయాలని, విద్యార్థుల యూనిఫామ్స్ తయారీకి సంబంధించిన 105 కోట్ల రూపాయల ఆర్డర్లను టీఎస్‌సీవోకే కేటాయించాలని ఆయన లేఖలో పేర్కొన్నారు.

### నేతన్నల జీవనాధారాన్ని కాపాడాలి

రాష్ట్రంలో చేనేత రంగం కేవలం ఒక పరిశ్రమ మాత్రమే కాదని, అది వేలాది కుటుంబాలకు జీవనాధారమని రమణ వివరించారు. ఉమ్మడి కరీంనగర్, వరంగల్, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని లక్షలాది నేతన్నలకు గత రెండు దశాబ్దాలుగా టీఎస్‌సీవో ద్వారానే నిరంతర ఉపాధి లభిస్తోందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు నేతన్నల సంక్షేమానికి ఎంతో తోడ్పడ్డాయని తెలిపారు. టెండర్ల విధానం వల్ల నేతన్నల ఉపాధికి గండి పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సంక్షేమ శాఖలకు అవసరమైన వస్త్రాలను నేరుగా చేనేత సంఘాల నుంచే సేకరించడం ద్వారా కళాకారుల కుటుంబాలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# సీఎం రేవంత్‌తో ఘనా రాయబారి, టాటా ఎండీ భేటీ

## విద్యా, వాణిజ్య రంగాల్లో సహకారానికి ఘనా విన్నపం

## రాష్ట్రంలో పెట్టుబడులకు టాటా ఏరోస్ట్రక్చర్ ఆసక్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 8 (మనసులో మాట):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రిపబ్లిక్ ఆఫ్ ఘనా హైకమిషనర్ క్వాసి ఒబిరి-డాన్సో మర్యాదపూర్వకంగా కలిశారు. హైకమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా హైదరాబాద్ కు వచ్చిన ఆయన ముఖ్యమంత్రి నివాసంలో భేటీ అయ్యారు. ఘనా, తెలంగాణ మధ్య మైత్రీ సంబంధాలు కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యంగా విద్య, శాస్త్ర సాంకేతిక రంగాలు, ఆరోగ్యం, వాణిజ్య విభాగాల్లో పరస్పర సహకారం ఉండాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సీఎం.. ఆయనను శాలువాతో గౌరవించి సన్మానించారు.



### రక్షణ రంగంలో భారీ పెట్టుబడులు

మరోవైపు టాటా ఏరో స్ట్రక్చర్ లిమిటెడ్ ఎండీ టిమ్ రైఫిల్ కూడా ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. దేశంలో సి-130 జె సూపర్ హెర్క్యులస్ ఫైనల్ అసెంబ్లీ లైన్ ఏర్పాటుకు లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ సిద్ధమవుతున్నట్లు వివరించారు. అంతర్జాతీయ అవసరాల కోసం టాటా సంస్థలో ఎఫ్-16 వింగ్స్ ను ఉత్పత్తి చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు ఎంతో ఆసక్తిగా ఉన్నట్లు ఈ సందర్భంగా టిమ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

# మీ బురద మాకు అంటించొద్దు

## నాదర్‌గుల్ భూముల్లో వాటా దక్కకనే విమర్శలు

## హరీశ్ ఆరోపణలపై మంత్రి పొంగులేటి ఫైర్

**హైదరాబాద్, ఏప్రిల్ 8 (మనసులో మాట):** నాదర్‌గుల్ భూముల విషయంలో మాజీ మంత్రి హరీశ్ రావు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కలతో కలిసి ఆయన మాట్లాడారు. సర్వే నంబర్ 613లోని భూములను 2014లోనే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేసిందని, 2016లో మ్యుటేషన్ జరిగినప్పుడు కూడా వారే అధికారంలో ఉన్నారని గుర్తు చేశారు. పదేళ్ల క్రితం జరిగిన రిజిస్ట్రేషన్లతో ప్రస్తుత ప్రభుత్వానికి ఏం సంబంధమని ప్రశ్నించారు. హరీశ్ రావు చెబుతున్న భూముల్లో 2022లోనే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, అప్పుడు నాలా కన్వర్షన్ పై వారు కోర్టుకు వెళ్తే బీఆర్ఎస్ ప్రభుత్వం కౌంటర్ కూడా వేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అవి ప్రభుత్వ భూములని గట్టిగా వాదనలు వినిపిస్తున్నామని తెలిపారు. ఆనాడు వాటాల ఒప్పందాలు చేసుకుని భూములు కట్టబెట్టి.. ఇప్పుడు నిందలు వేయడం సరికాదన్నారు. ఆ భూముల్లో వాటా దక్కకపోవడంతోనే హరీశ్ రావు విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.




### మంత్రులపై అసత్యాల ప్రచారమే అజెండా

హరీశ్ రావు ఆరోపిస్తున్న కంపెనీల్లో తన కుటుంబ సభ్యులు ఎవరూ లేరని, ఉంటే నిరూపించాలని పొంగులేటి సవాల్ విసిరారు. వట్టినాగులపల్లి భూముల విషయంలోనూ కావాలనే బురద జల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి విషయంలో డిప్యూటీ సీఎంపై, సన్న బియ్యం విషయంలో మంత్రి ఉత్తమ్ పై, మద్యం స్టిక్కర్లపై మంత్రి జూపల్లిపై అబద్ధాలు పుట్టిస్తున్నారని దుయ్యబట్టారు. రోడ్ల నిర్మాణం విషయంలోనూ మంత్రి కోమటిరెడ్డిని టార్గెట్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు తమకున్న బురదను ప్రభుత్వానికి అంటించి శుభ్రంగా ఉన్నామని భ్రమపడుతున్నారని.. కానీ ప్రజలు అన్ని గమనిస్తున్నారని స్పష్టం చేశారు. ఇలా ప్రతి మంత్రిపై అసత్యాలు ప్రచారం చేయడమే బీఆర్ఎస్ నేతలు పనిగా పెట్టుకున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ ఉనికి కోసమే ఇలాంటి నీచమైన ఆరోపణలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.

# కోర్టు తీర్పు వచ్చే వరకు ఆగలేరా?

## హైడ్రాపై మందకృష్ణ మాదిగ ఆగ్రహం

## ఐలాపూర్ రైతులకు ఎమ్మార్పీఎస్ బాసట

## పేదలను వేధిస్తే సహించేది లేదని హెచ్చరిక

**సంగారెడ్డి, ఏప్రిల్ 8 (మనసులో మాట):** ఐలాపూర్‌లోని సర్వే నంబర్ ఒకటి నుంచి రెండు వందల ఇరవై వరకు గల 1265 ఎకరాల భూవివాదంలో పేద రైతులను హైడ్రా ఇబ్బంది పెట్టడం సరికాదని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. కోర్టు పరిధిలో ఉన్న కేసుల్లో తీర్పు వచ్చేంతవరకు అధికారులు సంయమనం పాటించాలని సూచించారు. బుధవారం అమీన్ పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలో పర్యటించిన ఆయన.. బాధిత రైతులను పరామర్శించారు. వివాదంతో సంబంధం లేని రైతులను భయభ్రాంతులకు గురిచేయడం దారుణమని, కోర్టు పరిధిలో లేని భూములకు సంబంధించి రైతుల జోలికి రావద్దని అధికారులను కోరారు.

### ముఖ్యమంత్రి దృష్టి పెట్టాలి

రైతులకు ఉన్న చట్టబద్ధమైన హక్కులకు భంగం వాటిల్లితే సహించేది లేదని మందకృష్ణ హెచ్చరించారు. హైడ్రా తన పరిధిలో పనిచేస్తుందా లేక అతిక్రమిస్తుందా అనే అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించాలని కోరారు. భూ వివాదాల పరిష్కారానికి ప్రత్యేక కోర్టు అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. హైడ్రా అనవసర జోక్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని.. అధికారులు పేదల జోలికి రావద్దని ఆయన స్పష్టం చేశారు.



# ఆరోగ్యమే మహాభాగ్యం..

## ఫిట్‌నెస్ క్లబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే యాదయ్య

## శారీరక దృఢత్వానికి వ్యాయామం ఎంతో కీలకం

## ఆధునిక జీవనశైలిలో ఫిట్‌నెస్ సెంటర్లు అవసరం

**చేవెళ్ల, ఏప్రిల్ 8 (మనసులో మాట):** ఆరోగ్యమే మహాభాగ్యం అని.. యువతతో పాటు అన్ని వయసుల వారు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సూచించారు. చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన లారా ఫిట్‌నెస్ క్లబ్‌ను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజం బాగుంటుందని, శారీరక శ్రమను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని కోరారు.

### క్రమశిక్షణతో కూడిన జీవనం

ఆధునిక జీవనశైలిలో ఫిట్‌నెస్ ఎంతో అవసరమని.. ఇలాంటి కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లో అందుబాటులోకి రావడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యువత వ్యాయామంతో పాటు క్రమశిక్షణతో కూడిన జీవన విధానం అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామీణ క్రీడాకారులకు, యువతకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# పీసీ ఘోష్ కమిషన్ నివేదిక కొనసాగుతున్న ఉత్కంఠ!

## తీర్పును 22కు వాయిదా వేసిన హైకోర్టు

## కాళేశ్వరం విచారణ కమిషన్ చెల్లుబాటుపై విచారణ

**హైదరాబాద్, ఏప్రిల్ 8 (మనసులో మాట):** కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక భవితవ్యంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కమిషన్ ఏర్పాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు తీర్పును ఈ నెల 22కు వాయిదా వేసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణల్లో అవకతవకలపై విచారణ నిమిత్తం ప్రభుత్వం 2024 మార్చి 14న జీవో 6ను జారీ చేసింది. దీన్ని సవాలు చేస్తూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారులు స్మితా సభర్వాల్, ఎస్.కె.జోషి పిటిషన్లు దాఖలు చేశారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం వీటిపై సుదీర్ఘ విచారణ చేపట్టింది.

### ఇరుపక్షాల వాదనలు.. కోర్టు నిర్ణయం

విచారణ ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని, సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా విచారణ సాగుతోందని పిటిషనర్లు కోర్టుకు విన్నవించారు. తమపై అభియోగాలు మోపే ముందు కనీసం తమ వాదనలను కమిషన్ పరిగణనలోకి తీసుకోలేదని ఆరోపించారు. కాగా, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలను వెలికితీసేందుకే కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. అందుబాటులో ఉన్న రికార్డులు, నోటీసుల ఆధారంగానే విచారణ సాగుతోందని, పిటిషన్లను కొట్టివేయాలని కోరింది. ఇరుపక్షాల వాదనలను విన్న ధర్మాసనం, బుధవారం వెలువరించాల్సిన తీర్పును ఈ నెల 22వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో ఈ కమిషన్ భవిష్యత్తు ఏమిటన్నది ఇప్పుడు సర్వత్రా ఆసక్తికరంగా మారింది.



# హరీష్ రావు సభకు అనుమతి నిరాకరణ

**హైకోర్టును ఆశ్రయిస్తామన్న నిరంజన్ రెడ్డి**

**ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతల ఆగ్రహం**

**హైదరాబాద్, ఏప్రిల్ 8 (మనసులో మాట):** కాంగ్రెస్ సర్కార్ ప్రజాపాలనలో అప్రజాస్వామిక విధానాలు కొనసాగుతున్నాయని బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. పరిగి రైతుల పరామర్శకు వెళ్లిన బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలను అక్రమంగా అరెస్టు చేసిన ప్రభుత్వం, ఇప్పుడు వనపర్తిలో హరీష్ రావు బహిరంగ సభకు అనుమతులను రద్దు చేసింది. వనపర్తి నియోజకవర్గం రేవల్లి మండలంలో గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి వ్యతిరేకంగా గత వంద రోజులుగా రైతులు దీక్షలు చేస్తున్నారు. వారికి మద్దతుగా ఈ నెల 9వ తేదీన హరీష్ రావు బహిరంగ సభను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ముందుగా అనుమతి రావడంతో రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు సభ కోసం అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. కానీ అకస్మాత్తుగా అనుమతులను రద్దు చేయడంపై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టుకు వెళ్లి సభకు అనుమతులు తెచ్చుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు, రైతాంగం తరఫున ప్రశ్నిస్తున్న ప్రతిపక్షం గొంతు నొక్కేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీకి ఉద్యమాలు కొత్త కాదని, కేసులు, బెదిరింపులకు తాము భయపడేది లేదని నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.



# వనపర్తి పర్యటనకు హరీష్‌కు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

**ఎస్పీ ఆంక్షలు రద్దు.. సభకు అనుమతి**

**గొల్లపల్లి రైతుల పోరాటానికి మద్దతు**

**హైదరాబాద్, ఏప్రిల్ 8 (మనసులో మాట):** సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు వనపర్తి పర్యటనకు తెలంగాణ హైకోర్టు అనుమతి ఇచ్చింది. గొల్లపల్లి రిజర్వాయర్‌కు వ్యతిరేకంగా రైతులు చేపట్టిన ఆందోళనకు మద్దతుగా అక్కడ భారీ బహిరంగ సభ నిర్వహించాలని ఆయన నిర్ణయించారు. ఈ సభకు తొలుత అనుమతినిచ్చిన జిల్లా ఎస్పీ, బుధవారం అకస్మాత్తుగా దాన్ని రద్దు చేశారు. పోలీసుల నిర్ణయంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ హరీశ్ రావు హైకోర్టును ఆశ్రయించగా.. విచారణ చేపట్టిన ధర్మాసనం సభ నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

**పోలీసుల వాదనలు.. కోర్టు ఉత్తర్వులు**

శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందనే కారణంతోనే అనుమతి నిరాకరించినట్లు పోలీసుల తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే ముందస్తు అనుమతి తీసుకున్నాక చివరి నిమిషంలో రద్దు చేయడంపై హరీశ్ రావు తరఫు న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం ఎస్పీ ఆదేశాలను తోసిపుచ్చుతూ సభకు అనుమతినిచ్చింది. దీంతో హరీశ్ రావు వనపర్తి పర్యటనకు సిద్ధమయ్యారు.

# ధర్పల్లి ఏరియా ఆసుపత్రి పనులపై కలెక్టర్ సీరియస్!

**సెప్టెంబర్ నెలాఖరుకల్లా పూర్తి చేయాలని గడువు**

**క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నిజామాబాద్, ఏప్రిల్ 8 (మనసులో మాట):** ధర్పల్లి మండల కేంద్రంలో కొత్తగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ముప్పై పడకల సామర్థ్యం గల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను వంద పడకల స్థాయికి పెంచుతూ ప్రభుత్వం ఏరియా ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసింది. ఇందుకోసం ముప్పై మూడు కోట్ల పదిహేను లక్షల రూపాయలను ఖర్చు చేస్తున్నారు. బుధవారం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పరిశీలించారు. ఇప్పటివరకు జరిగిన పనుల నాణ్యతను తనిఖీ చేసి.. పెండింగ్ పనులపై అధికారులను ఆరా తీశారు. పనులు మందకొడిగా సాగడంపై అసహనం వ్యక్తం చేశారు.

**సెప్టెంబర్ నాటికి పూర్తి కావాలి**

వచ్చే సెప్టెంబర్ నెలాఖరు నాటికి ఆసుపత్రి నిర్మాణం పూర్తి కావాలని అధికారులకు కలెక్టర్ గడువు విధించారు. వర్షాకాలం మొదలైతే పనులకు ఆటంకం కలిగే ప్రమాదం ఉందని.. అందుకే యుద్ధ ప్రాతిపదికన పనులు జరిపించాలని సూచించారు. భవనంతో పాటు అవసరమైన వైద్య పరికరాలు, మౌలిక వసతులు సిద్ధం చేయాలన్నారు. ఇసుక కొరత వంటి సాకులు చెప్పకుండా టీజీఎండీసీ నుంచి అనుమతులు పొంది నిల్వలు సమకూర్చుకోవాలని ఆదేశించారు. ఇసుక రవాణా కేవలం ఉదయం వేళల్లోనే జరగాలని.. రాత్రి పూట వాహనాలు తిరగకూడదని స్పష్టం చేశారు. ఆసుపత్రికి అప్రోచ్ రోడ్డును కూడా నిర్మించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ శాంత, టీజీఎంఐడీసీ ఏఈ ప్రవీణ్ ఉన్నారు.

# గిరిజన గురుకులానికి కంప్యూటర్ల వితరణ!

**వరద ముంపు బాధితులకు గ్రీన్ కో ఫౌండేషన్ ఆసరా**

**కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సమక్షంలో పంపిణీ**

**కామారెడ్డి, ఏప్రిల్ 8 (మనసులో మాట):** కామారెడ్డి జిల్లా సరంపల్లిలోని గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలకు గ్రీన్ కో ఫౌండేషన్ అండగా నిలిచింది. గతేడాది వచ్చిన భారీ వరదల వల్ల ఈ పాఠశాల తీవ్రంగా నష్టపోయింది. ముఖ్యంగా కంప్యూటర్ ల్యాబ్ పూర్తిగా నీట మునిగిపోవడంతో విద్యార్థుల చదువులకు ఆటంకం ఏర్పడింది. ఈ సమస్యను ప్రిన్సిపల్ బి. అమర్ సింగ్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన సానుకూలంగా స్పందించి తక్షణ సాయం అందేలా హామీ ఇచ్చారు.

**కలెక్టర్ చొరవతో చేకూరిన సాయం**

కలెక్టర్ ఆదేశాలతో గ్రీన్ కో ఫౌండేషన్ ముందుకు వచ్చి పాఠశాలకు అవసరమైన కంప్యూటర్లను అందజేసింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఫౌండేషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ విద్యా అవసరాలను గుర్తించి సాయం అందించిన జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కంప్యూటర్ల రాకతో మళ్లీ డిజిటల్ విద్య అందుబాటులోకి వస్తుందని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

# కాళేశ్వరం మోటర్లపై కుట్ర?

- మంత్రి ఉత్తమ్‌కు హరీశ్ రావు లేఖ
- అశాస్త్రీయ నిర్వహణతో పంపులు దెబ్బతినే ప్రమాదం
- రాజకీయాల కోసం ప్రాజెక్టులను పాడు చేయొద్దని హెచ్చరిక

**హైదరాబాద్, ఏప్రిల్ 8 (మనసులో మాట):** కాళేశ్వరానికి సంబంధించిన భారీ నీటిపారుదల మోటర్లను ధ్వంసం చేసే కుట్ర సాగుతోందంటూ మాజీ మంత్రి హరీశ్ రావు ధ్వజమెత్తారు. ప్రాజెక్టుల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై బీఆర్ఎస్ నేత ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. భారీ మోటర్లను నిబంధనలకు విరుద్ధంగా పదే పదే ఆన్, ఆఫ్ చేస్తూ అశాస్త్రీయంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇలా చేయడం వల్ల పంపుల పనితీరు దెబ్బతినే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.



**నిర్లక్ష్యమా.. కుట్రనా?**

పదే పదే మోటర్లను ఆపడం వల్ల వైబ్రేషన్స్ వచ్చి పంపులు, ఇంప్లర్స్ వంటివి పాడయ్యే ప్రమాదం ఉందని హరీశ్ రావు హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నెపం నెట్టేందుకే ఉద్దేశపూర్వకంగా మోటర్లను పాడు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఇది ప్రభుత్వ పాలనాపరమైన నిర్లక్ష్యమా లేక కావాలనే చేస్తున్న కుట్రనా అని నిలదీశారు. చందలాపూర్ సహా ప్యాకేజీ 6, 8, 10, 11, 12లలో మోటర్ల ఆపరేషన్ తీరు తీవ్ర అభ్యంతరకరమని తెలిపారు. వేల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టులను ఇలా నిర్లక్ష్యంగా వాడటం శోచనీయమని మండిపడ్డారు.

**ప్రాజెక్టులతో చెలగాటం వద్దు**

తక్షణమే మోటర్లను పదే పదే ఆన్, ఆఫ్ చేసే అశాస్త్రీయ విధానాన్ని ప్రభుత్వం మానుకోవాలని ఆయన సూచించారు. ఇంజనీరింగ్ నిబంధనల ప్రకారం, డిజైన్‌కు అనుగుణంగా నిరంతరాయంగా పంపులు నడిపించాలని తెలిపారు. రాజకీయాల కోసం తెలంగాణ రైతుల జీవనాడి అయిన ప్రాజెక్టులతో చెలగాటం ఆడవద్దని హెచ్చరించారు. భారీ మోటర్లు నిరంతరాయంగా నడిచేలా డిజైన్ చేసినవని, పదే పదే ఆపితే తీవ్ర నష్టం తప్పదని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# ప్రధాని వ్యూహాలు అమోఘం

- నితిన్ నబీన్ నియామకంపై లక్ష్మణ్ ఆసక్తికర వ్యాఖ్యలు
- వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గెలుపు మాదేనని ధీమా

**హైదరాబాద్, ఏప్రిల్ 8 (మనసులో మాట):** ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల అనంతరం తెలంగాణపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ ప్రకటించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పటికీ.. రేవంత్ రెడ్డి వైపు గాలి వీచిందని ఆయన పేర్కొన్నారు. బుధవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో జరిగిన ఇష్టాగోష్టిలో ఆయన పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ ఆలోచనలు ఎవరికీ అందవని, రెండో వ్యక్తికి కూడా తెలియని విధంగా ఆయన నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్‌ను ఎంపిక చేస్తారని ఎవరూ ఊహించలేదని, ఇది అందరినీ ఆశ్చర్యపరిచిన విషయమని లక్ష్మణ్ వివరించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ తిరిగి నిలబడటం అంత సులభం కాదని ఆయన అభిప్రాయపడ్డారు.

**కవిత ప్రశ్నలు.. హేట్ స్పీచ్ పై నిలదీత**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అడుగుతున్న ప్రశ్నలకు ఎవరూ సమాధానం చెప్పడం లేదని లక్ష్మణ్ గుర్తు చేశారు. అయితే ఆమె ఇప్పుడు ప్రస్తావిస్తున్న అంశాలను బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే మాట్లాడి ఉంటే బాగుండేదన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయాన్ని ఎవరూ ఊహించలేదని, తెలంగాణ ప్రజలు కూడా ఎంతో తెలివైన వారని కొనియాడారు. లోక్ సభ ఎన్నికల్లో ఎనిమిది సీట్లు రాగా.. ప్రజలు ముప్పై ఎనిమిది శాతం ఓట్లు కట్టబెట్టారని గుర్తు చేశారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీదే పైచేయి అవుతుందని జోస్యం చెప్పారు. మహిళా బిల్లు, డీలిమిటేషన్ తర్వాత దేశమంతా ఏకపక్షంగా మారుతుందని పేర్కొన్నారు. తమిళనాడులో విజయ్ పార్టీకి జనం వస్తున్నా.. ఐదారు సీట్ల కంటే ఎక్కువ రావని అన్నారు. హేట్ స్పీచ్ బిల్లు తెస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి.. ముస్లింలను రెచ్చగొట్టే వ్యాఖ్యలపై ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన నిలదీశారు. ఇది హేట్ స్పీచ్ కాదా అని సీఎంను సూటిగా ప్రశ్నించారు.



# కాంగ్రెస్‌కు తెలంగాణే ఏటీఎం!

**ఢిల్లీకి గులాంగిరీ చేస్తోన్న రేవంత్ ప్రభుత్వం**

**ఏప్రిల్ 25న చరిత్రను మారుస్తాం: కవిత**



**హైదరాబాద్, ఏప్రిల్ 8 (మనసులో మాట):** దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్‌కు తెలంగాణ ఒక ఏటీఎంగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరీ చేస్తోందని ఎద్దేవా చేశారు. బుధవారం తెలంగాణ జాగృతిలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్ తన అనుచరులతో కలిసి చేరిన సందర్భంగా ఆమె మాట్లాడారు. రాబోయే ఏప్రిల్ 25 ఈ గడ్డ చరిత్రను మార్చే రోజని.. కొత్త నెత్తురు, కొత్త రాజకీయాలను పరిచయం చేస్తామని ప్రకటించారు. రాహుల్ గాంధీ ఫోన్ చేస్తే తన కుర్చీ ఎక్కడ పోతుందోనన్న భయంతో రేవంత్ రెడ్డి నిలబడే మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.

**ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం**

రాష్ట్రంలో అధికార పక్షం కాంగ్రెస్, ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదని కవిత ఆరోపించారు. కేరళ ఎన్నికల కోసం తెలంగాణ నుంచి భారీగా నిధులు పంపిస్తున్నారని విమర్శించారు. అప్పర్ తుంగభద్రకు కేంద్రం జాతీయ హోదా ఇస్తే సీఎం ఎందుకు మౌనంగా ఉన్నారని.. దీనివల్ల ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా తీవ్రంగా నష్టపోతోందని నిలదీశారు. అంతర్జాతీయ నిపుణులతో కలిసి సామాన్యుల కోసం అద్భుతమైన అజెండాను రూపొందిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్, బీజేపీలు కలిసి ప్రజలను మోసం చేస్తున్నాయని.. కొత్త పార్టీ ద్వారా సామాన్యులకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. తమ రాజకీయాలు కేవలం ప్రజల బాగు కోసమే ఉంటాయని స్పష్టం చేశారు.




# తెలంగాణ భవన్ ముట్టడి.. ఉద్రిక్తత!

**బిఆర్ఎస్ ఆఫీస్ వద్ద ఉద్యమకారుల ఆందోళన**

**పోలీసులతో తోపులాట.. అదనపు బలగాల మోహరింపు**

**హైదరాబాద్, ఏప్రిల్ 8 (మనసులో మాట):** తెలంగాణ భవన్ వద్ద బుధవారం భారీ ఉద్రిక్తత చోటుచేసుకుంది. తమ సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యాలయం లోపలికి దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన ఆందోళనకారులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య గందరగోళం, తోపులాట జరగడంతో వాతావరణం వేడెక్కింది. పరిస్థితి అదుపు తప్పకుండా అధికారులు అదనపు బలగాలను అక్కడ మోహరించారు. పోలీసుల తీరుపై జేఏసీ నేతలు మండిపడ్డారు. ఉద్యమకారులను బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం దగ్గర తమ సమస్యల గురించి బిఆర్ఎస్ ఎందుకు గళం విప్పడం లేదని ప్రశ్నించారు. కార్యాలయం వద్ద బైఠాయించి ఆందోళన చేపట్టడంతో ఉత్కంఠ నెలకొంది. తమ ఇబ్బందులను పట్టించుకోని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఖచ్చితంగా తమ గోడు వినాలంటూ భవన్ వద్ద నినాదాలు చేశారు.

# ఏడు మోటార్లు సీజ్

**హైదరాబాద్, ఏప్రిల్ 8 (మనసులో మాట):** హైదరాబాద్ మహానగరానికి జలమండలి ఎంతో శ్రమించి సుదూర ప్రాంతాల నుంచి పైపులైన్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తోంది. అయితే కొందరు వినియోగదారులు తమ నల్లాలకు అక్రమంగా మోటార్లు బిగించడం వల్ల ఇతరులకు నీరు సరిగ్గా అందడం లేదు. ఇలాంటి చర్యల వల్ల నీటి పీడనం తగ్గిపోవడంతో సాధారణ వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో జలమండలి విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టి అక్రమంగా నీటిని తోడుతున్న మోటార్లను స్వాధీనం చేసుకుంటున్నారు. బుధవారం ఎస్ఆర్ నగర్ పరిధిలోని ఎస్ఆర్టీ కాలనీలో నల్లాలకు మోటార్లు బిగించి నీటిని లాగుతున్నట్లు అధికారులకు సమాచారం అందింది. దీంతో రంగంలోకి దిగిన విజిలెన్స్ బృందం నీటి సరఫరా సమయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. పైపులైన్లకు నేరుగా విద్యుత్ మోటార్లు బిగించి నీటిని తోడుతున్న ఏడు మోటార్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇతరుల హక్కులకు భంగం కలిగించేలా ఇలాంటి పనులు చేయడం చట్టరీత్యా నేరమని వారు హెచ్చరించారు. నల్లాలకు మోటార్లు బిగిస్తే మొదటిసారి వాటిని సీజ్ చేస్తామని అధికారులు తెలిపారు. రెండోసారి కూడా అదే తప్పు చేస్తే ఐదు వేల రూపాయల జరిమానా విధించడంతో పాటు కేసులు నమోదు చేస్తామని వెల్లడించారు. తాగునీటి సరఫరాలో ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత మేనేజర్ లేదా డీజీఎం, జీఎం అధికారులను సంప్రదించాలని కోరారు. అలాగే జలమండలి కస్టమర్ కేర్ నంబరు 155313 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. వినియోగదారులందరూ నిబంధనలు పాటించాలని జలమండలి విజ్ఞప్తి చేసింది.

# వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్‌పై రాళ్ల వర్షం

- పోలీసుల అప్రమత్తతతో తప్పిన ప్రమాదం
- ముఠాలోని ఇద్దరు మహిళలు అరెస్ట్



**హైదరాబాద్, ఏప్రిల్ 8 (మనసులో మాట):** ఒడిశా, బీహార్ రాష్ట్రాల తరహాలో తెలంగాణలో రైలుపై దాడి జరగడం కలకలం రేపింది. తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ సమీపంలో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ లక్ష్యంగా దుండగులు రాళ్లతో దాడికి తెగబడ్డారు. గస్తీలో ఉన్న పోలీసులు అప్రమత్తమవ్వడంతో దుండగులు పారిపోయారు. వారిని పట్టుకునేందుకు పోలీసులు సినీ ఫక్కీలో ఛేజ్ చేయగా 30 మంది గ్యాంగ్ తప్పించుకుంది. అయితే గ్యాంగ్‌లోని ఇద్దరు మహిళలు మాత్రం పోలీసులకు చిక్కారు.

## అర్ధరాత్రి వేళ భీభత్సం

సికింద్రాబాద్ నుంచి తిరుపతి బయల్దేరిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ గతరాత్రి తిమ్మాపూర్ దాటుతున్న సమయంలో ట్రాక్ పక్కన మాటు వేసిన 30 మంది గ్యాంగ్ ఒక్కసారిగా రాళ్ల వర్షం కురిపించింది. బోగీలకు రాళ్లు తగలడంతో ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. అదే సమయంలో గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆ గుంపు పోలీసులపైనే దాడికి యత్నించడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. అదనపు బలగాల రాకతో దుండగులు ఎన్‌సీఎల్ వెంచర్ గుండా పారిపోయారు.

## నిందితుల కోసం గాలింపు

పట్టుబడిన ఇద్దరు మహిళలు బీహార్, ఒడిశా లేక రాజస్థాన్‌కు చెందిన ముఠాగా పోలీసులు అనుమానిస్తున్నారు. వారు రుద్రాక్ష మాలలు అమ్ముకోవడానికి వచ్చామని చెబుతున్నా వారి ప్రవర్తనపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నందిగామ, తిమ్మాపూర్ పరిసర గ్రామాల్లో అపరిచితులకు ఆశ్రయం ఇవ్వకూడదని పోలీసులు సూచించారు. రైల్వే ట్రాక్ సమీపంలో అనుమానాస్పద కదలికలు ఉంటే డయల్ 100 కు కాల్ చేయాలని కోరారు. దొంగతనాల కోసం లేక ఏదైనా కుట్రతో ఈ దాడి చేశారా అనే కోణంలో దర్యాప్తు సాగుతోంది.

# రైల్వే బ్రిడ్జి పనుల్లో ప్రమాదం

**బాక్స్ బ్రిడ్జ్‌లో ఇరుక్కున్న కార్మికులు**

**పెద్దవాగు వద్ద థర్డ్ లైన్ పనుల్లో ఘటన**

**కొనసాగుతున్న సహాయక చర్యలు.. ఒకరి పరిస్థితి విషమం**

**కొమురం భీమ్ ఆసిఫాబాద్, ఏప్రిల్ 8 (మనసులో మాట):** కాగజ్‌నగర్ పెద్దవాగు రైల్వే బ్రిడ్జి థర్డ్ లైన్ పనులు చేస్తుండగా బుధవారం భారీ ప్రమాదం చోటుచేసుకుంది. పనుల్లో నిమగ్నమైన ఇద్దరు కార్మికులు ప్రమాదవశాత్తూ జారి బాక్స్ బ్రిడ్జ్‌లో ఇరుక్కుపోయారు. ఈ ఘటనతో అక్కడున్న తోటి కార్మికులు, అధికారులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. ఒక కార్మికుడిని వెంటనే సురక్షితంగా బయటకు తీసిన సిబ్బంది.. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

## కార్మికుడి కోసం ముమ్మర గాలింపు

బ్రిడ్జి మధ్యలో ఇరుక్కుపోయిన మరో కార్మికుడిని బయటకు తెచ్చేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఆ కార్మికుడి పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉన్నట్లు సమాచారం అందుతోంది. ప్రమాదానికి గల పూర్తి కారణాలు, క్షతగాత్రుల వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. సహాయక చర్యలు పూర్తయిన తర్వాతే ఘటనపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# నిజామాబాద్‌లో పులి కలకలం!

**అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారం**

**భయాందోళనలో సమీప గ్రామాల జనం**

**నిజామాబాద్, ఏప్రిల్ 8 (మనసులో మాట):** కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల మధ్య పెద్దపులి సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. మాచారెడ్డి అటవీ ప్రాంతంలో పులి ఉందన్న సమాచారం స్థానిక గ్రామాల ప్రజలను భయాందోళనలకు గురి చేస్తోంది. కొన్ని రోజులుగా దోమకొండ, బిక్కనూర్, మాచారెడ్డి పరిసరాల్లో పులి సంచరిస్తోంది. పశువుల కాపరులు గేదెలు, ఆవులను మేపేందుకు వెళ్లిన సమయంలో పులి వాటిపై ఒక్కసారిగా దాడి చేసి చంపేస్తోంది. భయంతో పరుగులు తీసిన కాపరులు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన అధికారులు మాచారెడ్డి అటవీ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నారు.



## నిరంతర నిఘా.. అప్రమత్తంగా ఉండాలి

పులి కదలికలను కనిపెట్టేందుకు అధికారులు అటవీ ప్రాంతంలో ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశారు. నిరంతర నిఘా పెట్టి పులిని పట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. కెమెరాలకు చిక్కితే బోను ద్వారా దాన్ని బంధిస్తామని అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరూ ఒంటరిగా తిరగవద్దని, వ్యవసాయ పనులకు వెళ్లాల్సి వస్తే గుంపులుగా వెళ్లాలని హెచ్చరించారు. పులిని పట్టుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలకు గ్రామస్థులు సహకరించాలని అధికారులు కోరారు.

# గోవుల అక్రమ రవాణా అడ్డుకున్న వ్యక్తిపై దాడి!

**మంద మల్లమ్మ చౌరస్తా వద్ద దుండగుల అరాచకం**

**కత్తులు, రాడ్లతో ఏడుగురు వ్యక్తుల దాడి.. బాధితుడికి గాయాలు**

**హైదరాబాద్, ఏప్రిల్ 8 (మనసులో మాట):** మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంద మల్లమ్మ చౌరస్తా వద్ద దారుణం జరిగింది. గోవుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రయత్నించిన ప్రేమ్ కుమార్ అనే వ్యక్తిపై కొందరు గుర్తుతెలియని వ్యక్తులు విచక్షణారహితంగా దాడి చేశారు. గోవులను అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో ప్రేమ్ కుమార్ వాటిని ఆపేందుకు యత్నించగా.. ఆ వాహనం వెంట కారులో వచ్చిన ఏడుగురు వ్యక్తులు ఒక్కసారిగా దాడికి దిగారు. కత్తులు, కర్రలు, రాళ్లతో అతనిపై దాడి చేయడంతో బాధితుడు తీవ్రంగా గాయపడ్డాడు.

## పోలీసులకు ఫిర్యాదు.. ఆస్పత్రికి తరలింపు

దుండగుల నుంచి అతికష్టమ్మీద తప్పించుకున్న ప్రేమ్ కుమార్.. గాయాలతోనే మీర్‌పేట్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. గోవుల అక్రమ రవాణా సాగిస్తున్న వారు, తమను అడ్డుకున్నందుకు చంపే ప్రయత్నం చేశారని పేర్కొన్నాడు. కేసు నమోదు చేసిన పోలీసులు బాధితుడిని చికిత్స కోసం స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఈ దాడికి పాల్పడిన వారిని గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. పశువుల అక్రమ రవాణా చేస్తున్న ముఠాను పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు.

# ఏసీబీ వలలో లంచగొండి హెడ్మాస్టర్!

- ఫైల్ క్లియర్ చేసేందుకు రూ. 15 వేల డిమాండ్
- ముడుపులు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టివేత




**మహబూబాబాద్, ఏప్రిల్ 8 (మనసులో మాట):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం అయోధ్యపురంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఇన్చార్జ్ ఎంఈఓగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రవికుమార్.. ఓ ఉపాధ్యాయుడి ఫైల్ క్లియర్ చేసేందుకు రూ. 15 వేలు లంచం డిమాండ్ చేశారు. పదవీ విరమణ చేయబోతున్న సదరు ఉపాధ్యాయుడు ఏసీబీని ఆశ్రయించగా.. పథకం ప్రకారం రవికుమార్ లంచం తీసుకుంటున్న సమయంలో అధికారులు దాడి చేసి పట్టుకున్నారు.

## విద్యాశాఖలో కలకలం

ఉపాధ్యాయుడి ఫైల్ కోసం డబ్బులు ఆశించిన హెడ్మాస్టర్ రెడ్ హ్యాండెడ్‌గా దొరకడంతో జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. బాధితుడి నుంచి రూ. 15 వేలు తీసుకుంటున్నప్పుడు అధికారులు ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు తదుపరి విచారణ కొనసాగిస్తున్నారు. విద్యాబుద్ధులు నేర్పాల్సిన గురువు స్థానంలో ఉండి ఇలా అవినీతికి పాల్పడటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# ఏసీబీ వలలో సీఐ, ఎస్సై!

**రూ. 2 లక్షలు లంచం తీసుకుంటూ పట్టివేత**

**శంషాబాద్ ఎయిర్‌పోర్టు పీఎస్ పరిధిలో కలకలం**



**శంషాబాద్, ఏప్రిల్ 8 (మనసులో మాట):** అవినీతి నిరోధక శాఖ అధికారులకు మరో ఇద్దరు పోలీసు అధికారులు చిక్కారు. శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఓ కేసులో నిందితుడిని అరెస్ట్ చేయకుండా, చార్జిషీట్ నుంచి తప్పించేందుకు లంచం తీసుకున్న ఇద్దరు అధికారులను ఏసీబీ పట్టుకుంది. విమానాశ్రయ అవుట్ పోస్టు సీఐగా పనిచేస్తున్న యు.కె. సిద్దేశ్వర్, ఎస్సై సంపతి కనకయ్య బాధితుడి నుంచి రూ. 2 లక్షలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. ఉదయం మహబూబాబాద్ జిల్లాలో విద్యాశాఖ అధికారులు దొరకగా.. తాజాగా శంషాబాద్ లో సీఐ, ఎస్సై పట్టుబడటం చర్చనీయాంశంగా మారింది.

## కేసు మాఫీకి రూ. 5 లక్షల డిమాండ్

ఓ కేసులో చార్జిషీట్ వేయకుండా ఉండాలని బాధితుడు కోరగా అధికారులు రూ. 5 లక్షలు డిమాండ్ చేశారు. ఇందులో మొదటి విడతగా రూ. 2 లక్షలు ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. ఆ మొత్తాన్ని తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన ఇద్దరు అధికారులను అరెస్టు చేసిన ఏసీబీ బృందం.. వారిని నాంపల్లి కోర్టులో హాజరుపరిచింది. విధి నిర్వహణలో అవినీతికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు.

# తాగుబోతు రాష్ డ్రైవింగ్.. ముగ్గురు బలి!

**హస్తినాపురం వద్ద కారు బీభత్సం**

**మృతుల్లో ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు**




**హైదరాబాద్, ఏప్రిల్ 8 (మనసులో మాట):** ఓ తాగుబోతు డ్రైవర్ సృష్టించిన బీభత్సం మూడు కుటుంబాల్లో తీరని కడుపుకోత మిగిల్చింది. హస్తినాపురం సాగర్ రోడ్డు వద్ద బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు దుర్మరణం పాలయ్యారు. మద్యం మత్తులో కారును అతివేగంగా నడుపుతూ ఓ ద్విచక్ర వాహనాన్ని, దారిలో వెళ్తున్న మరో యువకుడిని ఢీకొట్టాడు. ఢీకొట్టిన తర్వాత వంద మీటర్ల వరకు వారిని ఈడ్చుకెళ్లి కారు పల్టీ కొట్టింది. ఈ ఘోర ప్రమాదంలో మహావీర్ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు శివ, సందీప్ తో పాటు మరో యువకుడు ప్రాణాలు కోల్పోయారు.

## విద్యార్థుల ఆందోళన.. పోలీసుల రంగప్రవేశం

ప్రమాదంపై సమాచారం అందగానే తోటి విద్యార్థులు పెద్ద ఎత్తున రోడ్డుపైకి వచ్చి ఆందోళనకు దిగారు. నిందితుడైన డ్రైవర్ ను తమకు అప్పగించాలంటూ నినాదాలు చేయడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలీసులు రంగంలోకి దిగి విద్యార్థులను అదుపు చేసే ప్రయత్నం చేయగా.. ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. భారీగా మోహరించిన బలగాలు పరిస్థితిని చక్కదిద్ది నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేశారు. ఎంతో భవిష్యత్తు ఉన్న యువకులు ఇలా అసువులు బాయడం స్థానికంగా విషాదం నింపింది.

# పైలట్ శిక్షణలో దారుణం.. యువతిపై ఇన్ స్ట్రక్టర్ లైంగిక దాడి

**మాయమాటలతో లొంగదీసుకుని అఘాయిత్యం**

**వీడియోలతో బ్లాక్ మెయిల్.. నిందితుడు అరెస్ట్**




**హైదరాబాద్, ఏప్రిల్ 8 (మనసులో మాట):** బేగంపేటలోని ఏవికన్స్ పైలట్ శిక్షణ సంస్థలో విషాదకర ఘటన వెలుగు చూసింది. అక్కడ శిక్షణ పొందుతున్న ఓ యువతిపై ట్రైనీ ఇన్ స్ట్రక్టర్ నసీముద్దీన్ లైంగిక దాడికి పాల్పడ్డాడు. కేరళకు చెందిన ఇతడు బాధితురాలిని మాయమాటలతో లొంగదీసుకుని అఘాయిత్యం చేశాడు. ఈ నేరంలో దమ్మాయిగూడకు చెందిన మరో ఇన్ స్ట్రక్టర్ సల్మాన్ నిందితుడికి సహకరించాడు. 2025 జనవరి నుంచి పలుమార్లు లైంగిక దాడికి పాల్పడడమే కాకుండా, వీడియోలు, ఫోటోలు తీసి యువతిని భయభ్రాంతులకు గురిచేశాడు.

## ఫిర్యాదుతో నిందితుడు అరెస్ట్

నిందితుడి వేధింపులు మితిమీరడంతో బాధితురాలు తన పైలట్ శిక్షణను మధ్యలోనే ఆపేసింది. చివరకు ధైర్యం చేసి బేగంపేట పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రధాన నిందితుడు నసీముద్దీన్ ను అరెస్ట్ చేసినట్లు పోలీసులు ధ్రువీకరించారు. శిక్షణ కోసం వచ్చిన యువతిపై గురువు స్థానంలో ఉన్న వ్యక్తే ఇలా అఘాయిత్యానికి ఒడిగట్టడంపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది.

# జలవిహార్‌లో ఆర్వో ప్లాంట్ పేలుడు!

- ఇద్దరు సిబ్బందికి తీవ్ర గాయాలు.. ఒకరి పరిస్థితి విషమం
- సమ్మర్ రద్దీ వేళ తప్పిన పెను ప్రమాదం



**హైదరాబాద్, ఏప్రిల్ 8 (మనసులో మాట):** నగరంలోని జలవిహార్ వాటర్ పార్కులో బుధవారం ఆర్వో ప్లాంట్ పేలి ఒక్కసారిగా కలకలం రేగింది. నీటిని సరఫరా చేసే ప్లాంట్ ఒక్కసారిగా పేలడంతో సందర్శకులు భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదంలో ప్లాంట్ వద్ద పనిచేస్తున్న ఇద్దరు సిబ్బందికి తీవ్ర గాయాలయ్యాయి. పేలుడు ధాటికి అక్కడి పరికరాలన్నీ తునాతునకలు అయ్యాయి. ఫిల్టర్ లేదా కంప్రెషర్ లో అధిక ఒత్తిడి ఏర్పడటమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. గాయపడిన వారిని వెంటనే ఆస్పత్రికి తరలించగా, వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## పోలీసుల దర్యాప్తు.. ఊపిరి పీల్చుకున్న పర్యాటకులు

ప్రస్తుతం వేసవి కాలం కావడంతో జలవిహార్ కు పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉంటోంది. ఇలాంటి రద్దీ సమయంలో పేలుడు సంభవించడంతో సందర్శకులు ఉలిక్కిపడ్డారు. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో పర్యాటకులు ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, ప్రమాదం వెనుక గల సాంకేతిక కారణాలపై లోతుగా దర్యాప్తు జరుపుతున్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# కాలుష్య కాసారంగా బంజారా లేక్!

**ఎమ్మెల్యే దానం ఫిర్యాదుతో రంగనాథ్ తనిఖీ**

**ఆక్రమణలు తొలగించకుంటే హైడ్రా పంజా**



**హైదరాబాద్, ఏప్రిల్ 8 (మనసులో మాట):** బంజారాహిల్స్‌లోని బంజారా లేక్ ను హైడ్రా కమిషనర్ రంగనాథ్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తాజ్ బంజారా ముందున్న చెరువు తీవ్ర కాలుష్యంతో దుర్గంధభరితంగా మారిందంటూ ఎమ్మెల్యే దానం నాగేందర్ చేసిన ఫిర్యాదుతో కమిషనర్ రంగంలోకి దిగారు. చెరువులోకి మురుగు నీరు, ప్లాస్టిక్ వ్యర్థాలు చేరడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఒకప్పుడు మంచినీటి సరస్సుగా ఉన్న బంజారా లేక్ ఇప్పుడు కలుషితమైందని.. ఎఫ్ టీ ఎల్ పరిధిలో రోడ్డు నిర్మాణం దాని ఉనికికే ముప్పు తెచ్చిందని అన్నారు. ప్రభుత్వ భూమిని కాపాడుతూ చెరువు పునరుద్ధరణకు సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

**మామిడిపల్లిలో చెరువుల మాయంపై విచారణ**

అనంతరం శంషాబాద్ మామిడిపల్లిలో పలు చెరువులు మాయమయ్యాయన్న ఫిర్యాదులపై రంగనాథ్ తనిఖీలు చేపట్టారు. ఒంగోని కుంట, కనకయ్య కుంట వంటి జలవనరుల ఆక్రమణలపై సీరియస్ అయ్యారు. ఇరిగేషన్, రెవెన్యూ శాఖల నుంచి పూర్తి వివరాలు సేకరించాలని ఆదేశించారు. వరద కాలువలు మూసివేత వల్ల వర్షాకాలంలో ముంపు ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఆక్రమణదారులు స్వచ్ఛందంగా తమ నిర్మాణాలను తొలగించకపోతే హైడ్రా ద్వారా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. చెరువులు, కాలువలపై పూర్తి డేటా సేకరించాలని అధికారులకు సూచించారు.

# అక్రమ మట్టి తవ్వకాలపై పోలీసుల ఉక్కుపాదం

**గీసుగొండలో జేసీబీ, ఆరు ట్రాక్టర్లు స్వాధీనం**

**ఏడుగురిపై కేసులు నమోదు చేసిన పోలీసులు**

**గీసుగొండ, ఏప్రిల్ 8 (మనసులో మాట):** మండలంలోని చంద్రయ్యపల్లి శివారులో ప్రభుత్వ భూమిలో సాగుతున్న అక్రమ మట్టి తవ్వకాలను గీసుగొండ పోలీసులు అడ్డుకున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా జేసీబీ సహాయంతో మట్టి తవ్వుతున్నారన్న పక్కా సమాచారంతో ఇన్‌స్పెక్టర్ విశ్వేశ్వర్ నేతృత్వంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న ఏడుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. దాడుల్లో భాగంగా మట్టిని తరలిస్తున్న ఒక జేసీబీతో పాటు ఆరు ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో మనుగొండ, చంద్రయ్యపల్లి, మహేశ్వరం గ్రామాలకు చెందిన వ్యక్తులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ భూములను అక్రమంగా ధ్వంసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మట్టి అక్రమార్కుల ఆట కట్టిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# మంచినీటి కష్టాలకు చెక్.. ఎమ్మెల్యే మర్రి చొరవ

**రూ. 10 లక్షలతో అన్నపూర్ణ సొసైటీలో పైపులైన్ పూర్తి**

**ప్రజలకు తీరిన తాగునీటి తిప్పలు**



**మల్కాజ్ గిరి, ఏప్రిల్ 8 (మనసులో మాట):** మల్కాజ్ గిరి నియోజకవర్గంలో మంచినీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ సొసైటీలో పది లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన మంచినీటి పైపులైన్ నిర్మాణ పనులను బుధవారం బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆదేశాల మేరకు ఈ పర్యవేక్షణ జరిగింది. ఈ సందర్భంగా రాము యాదవ్ మాట్లాడుతూ.. సొసైటీలో ఎదురవుతున్న తాగునీటి ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఆయన స్పందించారని తెలిపారు. జలమండలి ఎండీ అశోక్ రెడ్డితో మాట్లాడి పది లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించారని పేర్కొన్నారు. పనులు సకాలంలో పూర్తి కావడంతో ప్రస్తుతం కాలనీలో రోజు విడిచి రోజు నీటి సరఫరా జరుగుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రఘురాం, సిద్ధి రాములు, అనిల్, వెంకటేష్, మల్లేష్, రాజా, భాను పాల్గొన్నారు.

# మద్యం మత్తులో కారు బీభత్సం.. ఇద్దరు విద్యార్థుల మృతి

**హైదరాబాద్, ఏప్రిల్ 8 (మనసులో మాట):** నగరంలో మద్యం మత్తులో డ్రైవింగ్ మరో ఇద్దరి ప్రాణాలను బలితీసుకుంది. హస్తినాపురం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మహావీర్ ఇంజినీరింగ్ కాలేజీలో రెండో సంవత్సరం ఈసీఈ చదువుతున్న శివ (19), సందీప్ జోయెల్ (19) అనే ఇద్దరు విద్యార్థులు దుర్మరణం పాలయ్యారు. బైక్‌పై వెళ్తున్న వీరిని వెనుక నుంచి అతివేగంగా వచ్చిన హోండా సిటీ కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు బైక్‌పై ఉన్న ఇద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. బైక్‌ను ఢీకొట్టిన అనంతరం కారు అదుపుతప్పి శ్రీధర్ (23) అనే పాదచారిని కూడా ఢీకొట్టింది. ఆ తర్వాత పలుమార్లు పల్టీలు కొట్టి రోడ్డుపై తలకిందులుగా పడిపోయింది. గాయపడిన శ్రీధర్‌ను చికిత్స నిమిత్తం సమీపంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కారు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

# దోమల నియంత్రణలో ప్రభుత్వం విఫలం

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి
- యువనేత చంద్రశేఖర్ రెడ్డి సేవా స్ఫూర్తి
- సొంత నిధులతో ఫాగింగ్ యంత్రాల కొనుగోలు



**హైదరాబాద్, ఏప్రిల్ 8 (మనసులో మాట):** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా యువనేత చంద్రశేఖర్ రెడ్డి మరోసారి తన సేవా స్ఫూర్తిని చాటుకున్నారు. ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సూచనల మేరకు "దోమలపై యుద్ధం" కార్యక్రమంలో భాగంగా చైతన్యపురి డివిజన్ యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి రెండు ఫాగింగ్ యంత్రాలు కొనుగోలు చేశారు. వీటిని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ దోమల నియంత్రణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజారోగ్యంపై దృష్టి పెట్టి దోమల నివారణకు కృషి చేయాలని కోరారు.

**సొంత నిధులతో ప్రజా సేవ**

చైతన్యపురి డివిజన్ ప్రజలు ఫాగింగ్ లేక ఇబ్బందులు పడుతున్నారని, అందుకే ఎమ్మెల్యే పిలుపుతో సొంత నిధులతో ఈ యంత్రాలను కొనుగోలు చేసినట్లు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. నేటి నుంచి సాయంత్రం వేళల్లో నిరవధికంగా ఫాగింగ్ కొనసాగుతుందని వివరించారు. ప్రభుత్వం కూడా మరిన్ని యంత్రాలు కొనుగోలు చేసి ప్రజలను దోమల బెడద నుంచి కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు తోట మహేష్ యాదవ్, శివ ప్రకాష్, లక్ష్మీ నారాయణ గౌడ్, విశ్వప్రేమ్, శ్రీహరి, తులసి కృష్ణ గౌడ్, జలంధర్, పులి కిరణ్, సాయి, నరేష్, గణేష్, శ్రీధర్, అఖిల్, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు మరో రెండు విమానాశ్రయాలు!

- మూడు నెలల్లో వరంగల్ ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన
- ఆదిలాబాద్‌లో రక్షణ, పౌర విమానాల రాకపోకలు

**హైదరాబాద్, ఏప్రిల్ 8 (మనసులో మాట):** తెలంగాణ ప్రజలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తీపి కబురు అందించారు. రాష్ట్రంలో త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో రెండు కొత్త విమానాశ్రయాలు నిర్మించనున్నట్లు ప్రకటించారు. వరంగల్ విమానాశ్రయానికి మరో మూడు నెలల్లోనే శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. ఆదిలాబాద్‌లో రక్షణ శాఖకు చెందిన 360 ఎకరాల్లో కొత్త ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని కేంద్రం సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ విమానాశ్రయాన్ని రక్షణ శాఖ నిర్మించేలా ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని.. అక్కడ శిక్షణ అవసరాలతో పాటు పౌర విమానాల కోసం ప్రత్యేక టెర్మినల్ నిర్మించుకోవచ్చని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అంగీకరించినట్లు పేర్కొన్నారు.

**17న క్షేత్రస్థాయి పరిశీలన**

ఈ నెల 17వ తేదీన అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించిన తర్వాత రక్షణ శాఖ తుది నిర్ణయం తీసుకుంటుందని మంత్రి వివరించారు. సుమారు 430 ఎకరాల భూమి ఉంటే ఎయిర్ బస్ రాకపోకలకు వీలుగా విమానాశ్రయం సిద్ధమవుతుందని చెప్పారు. దీనిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందిస్తూ.. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల విషయంలో కేంద్రం కీలక ముందడుగు వేసిందని తెలిపారు. ఆదిలాబాద్‌లో ఎయిర్ స్ట్రిప్ ఉన్న స్థలంలో పూర్తిస్థాయి ఎయిర్‌పోర్టు కట్టాలన్న డిమాండ్ ఎప్పటి నుంచో ఉందని.. ఈ విషయంపై రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడుతో చర్చలు జరిపినట్లు కిషన్ రెడ్డి వివరించారు. రాబోయే రోజుల్లో ఈ రెండు ప్రాంతాలకు విమాన సర్వీసులు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.



# 150 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యం!

**రైతులకు కలెక్టర్ కోయ శ్రీహర్ష దిశానిర్దేశం**

**లాభదాయక పంటతో దీర్ఘకాలిక ఆదాయం**



**పాలకుర్తి, ఏప్రిల్ 8 (మనసులో మాట):** వచ్చే ఖరీఫ్ నాటికి గ్రామంలో అదనంగా 150 ఎకరాల్లో ఆయిల్ పామ్ నాటడమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. బుధవారం పాలకుర్తి మండలం ఈసాల తక్కలపల్లి గ్రామంలో ఆయిల్ పామ్ సాగుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆయిల్ పామ్ రైతులకు దీర్ఘకాలికంగా అధిక ఆదాయాన్ని అందించే లాభదాయక పంటగా నిలుస్తుందని చెప్పారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలను వినియోగించుకుని సాగును విస్తరించాలని సూచించారు. గ్రామంలో 150 ఎకరాల్లో సాగుకు రైతులు సిద్ధంగా ఉన్నా.. గత రెండేళ్లుగా వివిధ కారణాల వల్ల నాటడం జరగలేదని, వచ్చే ఖరీఫ్ లో దీన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**అంతర పంటగా పత్తి.. సబ్సిడీల వెల్లువ**

గ్రామంలో ప్రస్తుతం 210 మంది రైతులు 312 ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నారని, ఆయిల్ పామ్ నాటిన మొదటి మూడేళ్లలో అంతర పంటగా పత్తిని వేసి అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. తక్కువ ఖర్చుతో డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. రైతులకు విద్యుత్ సరఫరా కల్పించడంతో పాటు.. 40 శాతం వ్యయాన్ని భరించే వారికి బోర్ వెల్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎకరాకు నాలుగేళ్ల పాటు సుమారు 52 వేల రూపాయల సబ్సిడీ అందుతుందని తెలిపారు. లబ్ధిదారులైన స్వప్న, చంద్రయ్యలకు 43 వేల రూపాయల విలువైన చెక్కులను కలెక్టర్ అందజేశారు. పంట సాగులో శాస్త్రీయ పద్ధతులు పాటించాలని, నాణ్యమైన మొక్కలను మాత్రమే నాటాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# ఆరోగ్యవంతమైన తల్లితోనే బలమైన సమాజం

**తల్లి ఆరోగ్యమే వ్యవస్థకు అద్దం: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామలో సురక్షిత మాతృత్వ దినోత్సవ వర్క్ షాప్**

**జనగామ, ఏప్రిల్ 8 (మనసులో మాట):** "ఆరోగ్యకరమైన తల్లి.. ఆరోగ్యకరమైన కుటుంబం, బలమైన సమాజానికి పునాది" అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య వారోత్సవాల కింద మూడో రోజు జిల్లా స్థాయి సురక్షిత మాతృత్వ దినోత్సవ వర్క్ షాప్ నిర్వహించారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**తల్లి ఆరోగ్యమే వ్యవస్థకు కొలమానం**



తల్లి ఆరోగ్యం అనేది కేవలం ఆరోగ్య సూచిక మాత్రమే కాదని, అది ప్రజారోగ్య వ్యవస్థ పనితీరుకు అద్దం పడుతుందని కలెక్టర్ అన్నారు. గత రెండు దశాబ్దాల్లో దేశంలో మాతా–శిశు మరణాల తగ్గింపులో పురోగతి సాధించినా.. ఇంకా మెరుగైన చర్యలు అవసరమని చెప్పారు. జిల్లాలో మాతా–శిశు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఆశాలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీల పాత్ర అత్యంత కీలకమని కొనియాడారు. ముఖ్యంగా హైరిస్క్ గర్భిణీలను త్వరగా గుర్తించి, వారికి నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. ప్రతి గర్భిణీ మహిళను ప్రారంభ దశలోనే నమోదు చేసి.. నియమిత ఏఎన్‌సీ పరీక్షలు, హీమోగ్లోబిన్, రక్తపోటు తనిఖీలు చేయాలని, పోషకాహార సలహాలతో పాటు ఐరన్, ఫోలిక్ ఆమ్ల మాత్రలు సరఫరా చేయాలని ఆదేశించారు.

**సాధారణ ప్రసవాల పెంపుపై దృష్టి**

జనని సురక్ష యోజన, లక్ష్య వంటి పథకాలను ప్రతి ఆరోగ్య కేంద్రంలో పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రసవం తర్వాత తొలి 48 గంటలు అత్యంత కీలకమని, ఆ సమయంలో తల్లి, బిడ్డపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో సాధారణ ప్రసవాల శాతాన్ని పెంచేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. ప్రసూతి మరణాలు, శిశు మరణాలు ఎక్కడా జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రుల్లో లేబర్ రూంలను పరిశుభ్రంగా ఉంచాలని, సిబ్బందికి నిరంతరం శిక్షణ ఇవ్వాలని సూచించారు. అంతకుముందు వైద్యాధికారులు మాతా–శిశు సంరక్షణ, పీసీ పీఎన్‌డీటీ చట్టం అమలుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ మల్లికార్జున రావు, డీసీహెచ్ఎస్ నరేందర్ శర్మ, వివిధ విభాగాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

# విరాళాలు ఇచ్చి అండగా నిలవాలి

- అధికారుల దృష్టికి ఎన్టీఆర్ నగర్ వాసుల సమస్యలు
- సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు, సరూర్నగర్ మండల కార్యదర్శి బాతరాజు నర్సింహా




**ఎల్బీనగర్, ఏప్రిల్ 8 (మనసులో మాట):** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఎన్టీఆర్ నగర్ శాఖ కార్యదర్శి మహమ్మద్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 1 నుంచి 10వ తేదీ వరకు ఇంటింటి సీపీఐ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు, సరూర్నగర్ మండల కార్యదర్శి బాతరాజు నర్సింహ హాజరై, ఇంటింటికి తిరిగి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా బాతరాజు నర్సింహ మాట్లాడుతూ, ఎన్టీఆర్ నగర్ ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను స్థానికులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, త్రాగునీరు రావడం లేదని, కలుషిత నీరు సరఫరా అవుతోందని వాపోయారు. రోడ్లను ఆక్రమించి కట్టడాలు నిర్మించిన కారణంగా పాదచారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. రోడ్లు ఆక్రమించి కట్టడాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పాడైపోయిన చేతిపంపులను వెంటనే బాగు చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. సీపీఐ కార్యకర్తలు తమ వంతుగా పార్టీకి విరాళాలు అందించారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, అవి పరిష్కారం అయ్యేంతవరకు ప్రజల పక్షాన నిలబడి పోరాడుతామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్, సీపీఐ రంగారెడ్డి జిల్లా సమితి సభ్యులు రమావత్ సక్రు నాయక్, భగత్ సింగ్ నగర్ ఫేస్ టూ శాఖ కార్యదర్శి ఉష భాగ్యమ్మ, సీపీఐ సీనియర్ నాయకులు వర్రీ ఇస్తారి, పద్మ, జమున, కమలమ్మ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# లోప్రెషర్ నీటి తిప్పలు తప్పించండి

- అధికారులకు సీపీఎం వినతిపత్రం
- పరిష్కరిస్తామని అధికారుల హామీ

**ఎల్బీనగర్, ఏప్రిల్ 8 (మనసులో మాట):** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సీపీఎం హయత్ నగర్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో హెచ్ఎం డబ్ల్యూ ఎస్ జనరల్ మేనేజర్ కు మంచినీటి సమస్యపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం హయత్ నగర్ సర్కిల్ కార్యదర్శి కీసరి నర్సిరెడ్డి మాట్లాడుతూ శారద నగర్, పరిసర కాలనీలలో మంచినీరు సక్రమంగా సరఫరా కావడం లేదని తెలిపారు. లోప్రెషర్ సమస్య కారణంగా స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## నెలల తరబడి నీటి కష్టాలు

గత ఐదారు నెలల నుండి ఈ ప్రాంతాల్లో నీటి సమస్య తీవ్రంగా ఉందని, లోప్రెషర్ ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఈ సమస్యను సీజీఎం నాగేంద్ర కుమార్, జనరల్ మేనేజర్ మహేంద్ర నాయక్ ల దృష్టికి తీసుకువెళ్లగా వారు సానుకూలంగా స్పందించారు. ప్రాంతాన్ని పరిశీలించి భవిష్యత్తులో నీరు సక్రమంగా సరఫరా అయ్యేలా తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ సర్కిల్ కమిటీ సభ్యులు ముషం నరహరి, శాఖ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఆ పిల్లలు.. మన పిల్లలే!

- జవహర్ నగర్ బస్తీల్లో విద్యా, వైద్యానికి పటిష్ట ప్రణాళిక
- డంపింగ్ యార్డు చెంతనే స్కూళ్ల ఏర్పాటుకు డిమాండ్
- బాలల హక్కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ గుండు కిష్టయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్



**హయత్ నగర్, ఏప్రిల్ 8 (మనసులో మాట):** మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ డంపింగ్ యార్డు బస్తీల పిల్లలకు మెరుగైన భవిష్యత్తు కోసం విద్యా, వైద్య సౌకర్యాలు కల్పించాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ గుండు కిష్టయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ డిమాండ్ చేశారు. ఆయా బస్తీలకు దగ్గరలోనే స్కూళ్లు ఏర్పాటు చేసేలా ప్రభుత్వ అధికారులు పటిష్ట ప్రణాళిక రూపొందించాలని కోరారు. ముఖ్యమంత్రే విద్యాశాఖను నిర్వహిస్తున్నందున జవహర్ నగర్ బస్తీ సమస్యలపై ప్రత్యేక ఆదేశాలివ్వాలని, అక్కడ ఎల్ కేజీ నుంచి ఇంటర్మీడియట్ వరకు పాఠశాలలు నిర్మించాలని విన్నవించారు.

## సమ్మర్ క్యాంపులు.. అధికారుల సమన్వయం

జవహర్ నగర్ బస్తీల్లో వెంటనే స్పెషల్ డ్రైవ్ చేపట్టి బడి ఈడు పిల్లలను గుర్తించాలని సంఘం నాయకులు కోరారు. ఈ వేసవిలో సమ్మర్ క్యాంపులు నిర్వహించి పిల్లలకు టిఫిన్, మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నాటికి వారిని సిద్ధం చేసేందుకు కార్మిక, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి, కలెక్టర్ కు లేఖలు రాశారు. స్త్రీ శిశు సంక్షేమ, సాంఘిక సంక్షేమ శాఖలన్నీ "ఆ పిల్లలు మన పిల్లలే" అనే భావనతో అంకితభావంతో పనిచేసి అక్కడి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## అసాంఘిక శక్తుల నుంచి రక్షణ.. ఆరోగ్య శిబిరాలు

స్కూళ్లు అందుబాటులో లేక దూర ప్రాంతాలకు వెళ్లలేక పిల్లలు బాలకార్మికులుగా మారుతున్నారని, వారు అసాంఘిక శక్తుల చేతుల్లో చిక్కుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి వారికి నిపుణులతో కౌన్సిలింగ్ ఇప్పించాలని సూచించారు. జవహర్ నగర్ లోని దుస్థితిని తులసీ చందు తన యూట్యూబ్ ద్వారా ప్రపంచానికి తెలియజేశారని గుర్తు చేశారు. యుద్ధ ప్రాతిపదికన అక్కడ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, ఆధార్, కుల ధ్రువీకరణ పత్రాల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని కోరారు. బాల్య వివాహాలు, డ్రాపౌట్ వంటి సమస్యలపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేశారు.

# కలెక్టర్ చేతుల మీదుగా 'సురక్షిత మాతృత్వం' ప్రారంభం!

- గర్భిణీల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యం
- ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా ప్రత్యేక కార్యక్రమం




**కామారెడ్డి, ఏప్రిల్ 8 (మనసులో మాట):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా ఐడీఓసీ సమావేశ మందిరంలో 'సురక్షిత మాతృత్వం' కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణే రాష్ట్ర అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య, ప్రసూతి సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ స్థాయిలో అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు గర్భిణీలను గుర్తించి వారికి అవసరమైన పరీక్షలు, పోషకాహారం, టీకాలు అందేలా చూడాలని ఆదేశించారు.

## సురక్షిత ప్రసవాలపై అవగాహన సదస్సు

ఈ సందర్భంగా నిర్వహించిన వర్క్‌షాప్‌లో గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. నిపుణులైన వైద్యులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ప్రసవానికి ముందు, తర్వాత ఎదురయ్యే సమస్యలు, వాటి నివారణ మార్గాలను వివరించారు. సురక్షిత ప్రసవం కోసం ఆసుపత్రుల్లోనే డెలివరీ జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ రవీందర్, వైద్య శాఖ అధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. సమాజంలో మాతృత్వంపై అవగాహన పెంచడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు.

# పోరాటాల పార్టీ సీపీఐకి అండగా నిలవండి

## జాఫర్ గూడాలో ఇంటింటికి సీపీఐ
## సామూహికంగా విరాళాల సేకరణ



**రంగారెడ్డి జిల్లా, ఏప్రిల్ 8 (మనసులో మాట):** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండలం జాఫర్ గూడా కాలనీ శాఖ ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఇంటింటికి సీపీఐ కార్యక్రమం చేపట్టింది. ప్రజా పక్షాన పోరాడే పార్టీకి ప్రజలందరూ చేయూతనివ్వాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా కాలనీలో సామూహికంగా విరాళాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్ పాల్గొన్నారు. మండల సహాయ కార్యదర్శి కేతరాజు నర్సింహ్మ, శాఖ కార్యదర్శి సైదులు ముదిరాజ్, ఆవుల యాదగిరి, మధు, నరసింగం సుధాకర్, భూక్యా క్రాంతి, వినోద్ నాయక్, మండల కౌన్సిల్ సభ్యులు, కార్యవర్గ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని పార్టీకి తమ మద్దతు తెలిపారు.

# కుమ్మరి కుంట కట్టపై రోడ్డు నిర్మాణం

## మంత్రి ఉత్తమ్‌కు గజ్జి భాస్కర్ యాదవ్ విన్నపం
## చెరువుల అభివృద్ధిపై మంత్రి సానుకూల స్పందన
## తక్షణమే నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశం



**ఎల్బీనగర్, ఏప్రిల్ 8 (మనసులో మాట):** ఉమ్మడి హయత్ నగర్ లోని బాతుల చెరువు, కుమ్మరి కుంటల అభివృద్ధి కోసం రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్ కలిశారు. ఎల్బీనగర్ ఇంచార్జ్ మధు యాష్కి గౌడ్ ఆదేశాల మేరకు జరిగిన ఈ భేటీలో వివిధ కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రికి వివరించారు. ముఖ్యంగా కుమ్మరి కుంట కట్టపై రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని కోరారు. గజ్జి భాస్కర్ యాదవ్ విన్నపంపై మంత్రి వెంటనే స్పందించారు. సంబంధిత ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ ఎ.ఎస్.ఎన్. రెడ్డితో ఈ విషయంపై మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో సచివాలయంలో చీఫ్ ఇంజనీర్ ను కలిసిన భాస్కర్ యాదవ్.. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎండోర్స్ చేసిన లేఖను అందజేశారు. దీనిపై స్పందించిన చీఫ్ ఇంజనీర్.. వెంటనే ఆయా చెరువులను సందర్శించి పూర్తి నివేదిక ఇవ్వాలని క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. నివేదిక అందిన వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ముల్కనూర్ పీఎస్‌లో సీపీ తనిఖీ!

## రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి
## డ్రగ్స్, సైబర్ నేరాలపై కఠినంగా ఉండాలని ఆదేశం



**ముల్కనూర్, ఏప్రిల్ 8 (మనసులో మాట):** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బుధవారం ముల్కనూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి.. పరిసరాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరును సమీక్షించారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని.. గ్రామీణ ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించాలని అధికారులను ఆదేశించారు. డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. "అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు. స్టేషన్ రికార్డులను పరిశీలించిన కమిషనర్.. గ్రామాల హిస్టరీ షీట్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని స్పష్టం చేశారు. అధికారులు, సిబ్బంది తరచుగా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్ఐ రాజు పాల్గొన్నారు. ముల్కనూర్ పీఎస్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సీపీ ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఎక్కువ శాతం మందికి బాత్ రూమ్‌లోనే ఎందుకు హార్ట్ ఎటాక్‌లు వస్తాయి..?

## అలా జరగకుండా ఉండాలంటే ఏం చేయాలి..?

నిత్యం ఉరుకుల పరుగుల బిజీ జీవితం కారణంగా చాలా మంది రోజూ అనేక సందర్భాల్లో ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారు. ఈ కారణంగా చాలా మంది గుండె పోటుతో అకస్మాత్తుగా మృతి చెందుతున్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అధిక శాతం మంది గుండె జబ్బుల కారణంగా మరణిస్తున్నారని గణాంకాలు చెబుతున్నాయి. అయితే ఎక్కువ శాతం మందికి హార్ట్ ఎటాక్ వస్తుండగా, అది కూడా వారు బాత్ రూమ్‌లో ఉండగానే అలా జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. చాలా మందికి బాత్ రూమ్‌లలోనే హార్ట్ ఎటాక్ వస్తుందని అంటున్నారు. అయితే దీని వెనుక బలమైన కారణాలే ఉంటున్నాయని, వీటిని గమనించి జాగ్రత్తగా ఉంటే హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.



**కారణాలు ఇవే..**

సాధారణంగా బాత్ రూమ్‌లో మల విసర్జన చేసినప్పుడు లేదా మూత్ర విసర్జన చేసినప్పుడు శరీరంపై కొన్నిసార్లు ఒత్తిడి బాగా పడుతుంది. అయితే అలాంటప్పుడు గుండె కొట్టుకునే వేగంలో మార్పులు వస్తాయి. దీని వల్ల ఒక్కసారిగా గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. దీంతో హార్ట్ ఎటాక్ వస్తుంది. బాత్‌రూమ్‌లో హార్ట్ ఎటాక్ వచ్చేందుకు ఇదొక కారణంగా చెప్పవచ్చు. అలాగే కొందరు మలం లేదా మూత్ర విసర్జన చేసేటప్పుడు శరీరంపై బాగా ఒత్తిడిని కలగజేస్తారు. మల విసర్జన చేసినప్పుడు బాగా ఒత్తిడితో చేస్తారు. అలాగే ఎక్కువ సేపు మూత్రాన్ని ఆపుకున్నా కూడా విసర్జించేటప్పుడు బాగా ఒత్తిడిని కలగజేస్తారు. దీని వల్ల వేగస్ నాడిపై ఒత్తిడి పడి భారం పెరుగుతుంది. ఇది గుండె కొట్టుకునే వేగాన్ని గణనీయంగా పెంచుతుంది. దీంతో హార్ట్ ఎటాక్ సంభవిస్తుంది.

**ఇవి కూడా కారణమవుతాయి..**

ఇక కొందరు మరీ చల్లగా లేదా మరీ వేడిగా ఉండే నీటితో స్నానం చేస్తుంటారు. ఇలా చేయడం మంచిది కాదు. దీనివల్ల శరీర ఉష్ణోగ్రతలో ఒక్కసారిగా భారీ మార్పులు వస్తాయి. దీని వల్ల గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. ఇది హార్ట్ ఎటాక్‌కు కారణమవుతుంది. కనుక ఈ పరిస్థితి రాకుండా ఉండేందుకు గాను గోరు వెచ్చని నీటితో స్నానం చేయాలి. అలాగే కొందరు బెడ్ మీద నుంచి లేచి వెంటనే హడావిడిగా బాత్‌రూమ్‌కు పరుగెత్తుతారు. కానీ ఇలా చేయడం వల్ల ఒత్తిడి ఒక్కసారిగా పెరుగుతుంది. దీని వల్ల కూడా గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. ఫలితంగా అది హార్ట్ ఎటాక్ కు దారి తీస్తుంది. కనుక బెడ్ మీద నుంచి లేచిన తరువాత వెంటనే కిందకు దిగకూడదు. నెమ్మదిగా పనులు చేసుకోవాలి. దీంతో హార్ట్ ఎటాక్ లు రాకుండా నివారించవచ్చు.

**ఈ విధంగా చేయండి..**

బాత్ రూమ్‌లో మూత్రం లేదా మల విసర్జన చేసేటప్పుడు ఎక్కువ ఒత్తిడి కలగజేయకూడదు. అలాగే మలం, మూత్రాన్ని ఎక్కువ సేపు బంధించకూడదు. ఇది గుండెపై భారం పడేయడం మాత్రమే కాదు, కిడ్నీలపై కూడా భారం కలిగేలా చేస్తుంది. దీని వల్ల మూత్రాశయ వ్యవస్థ కూడా దెబ్బ తింటుంది. కనుక మలమూత్రాలను ఎక్కువ సమయంపాటు బంధించి ఉంచకూడదు. అలాగే స్నానం చేసేటప్పుడు కాస్త గోరు వెచ్చగా ఉన్న నీటితోనే స్నానం చేయాలి. మరీ చల్లగా లేదా మరీ వేడిగా ఉన్న నీళ్లను స్నానానికి ఉపయోగించకూడదు. అలాగే తలస్నానం చేసేటప్పుడు ముందుగా నీళ్లను తలపై కాకుండా కొన్ని నీళ్లను పాదాలపై పోసుకోవాలి. తరువాత నీళ్లను తలపై పోసుకుని స్నానం చేయాలి. ఇలా చేయడం వల్ల బాత్ రూమ్‌లో హార్ట్ ఎటాక్‌లు రాకుండా అడ్డుకోవచ్చు. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

# రాత్రి పూట నిద్రలో దంతాలను కొరుకుతున్నారా..?

## అయితే అలా ఎందుకు చేస్తారు..? దాన్ని ఎలా తగ్గించుకోవాలి..?



చాలా మంది నిద్రించేటప్పుడు వివిధ రకాల భంగిమల్లో బెడ్‌పై పడుకుంటారు. గాఢ నిద్రలో ఉన్నా కూడా రకరకాల భంగిమల్లో నిద్రిస్తుంటారు. ఎవరి సౌకర్యానికి తగినట్లు వారు అలా చేస్తారు. అయితే కొందరు నిద్రలో ఉన్నప్పుడు దంతాలను కొరుకుతారు. ముఖ్యంగా పిల్లలు ఈ విధంగా ఎక్కువగా చేస్తారు. దీని వల్ల వారు నిద్రించేటప్పుడు దంతాలను కొరికితే ఆ శబ్దం బయటకు వినిపిస్తుంది. కానీ పిల్లలు లేదా పెద్దలు ఎవరైనా సరే దంతాలను కొరికితే అలా చేస్తున్నట్లు వారికి తెలియదు. కానీ పక్కన ఉన్న వారికి మాత్రం ఆ శబ్దం స్పష్టంగా వినిపిస్తుంది. అయితే ఎవరైనా ఇలా ఎందుకు చేస్తారు.. అనే విషయంపై ఇప్పటికీ వైద్య నిపుణులు స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. కానీ ఇందుకు పలు కారణాలు ఉంటాయని మాత్రం వారు చెబుతున్నారు.

**పెద్దలు, పిల్లలు..**

సాధారణంగా పెద్దల్లో ప్రస్తుతం ఆందోళన, ఒత్తిడి, కోపం, నిరాశ, ఉద్రిక్తత అధికంగా ఉంటున్నాయి. అందుకు అనేక అంశాలు కారణం అవుతున్నాయి. అయితే ఇలాంటి సమస్యలు ఎక్కువగా ఉన్నవారు నిద్రలో దంతాలను అధికంగా కొరుకుతారని వైద్య నిపుణులు చెబుతున్నారు. అలాగే మానసిక సమస్యలు మరీ తీవ్రంగా ఉన్నవారు కూడా నిద్రలో ఇలాగే చేస్తారని అంటున్నారు. ఇక చిన్నారులు మాత్రం దంతాలను కొరికేందుకు వేరే కారణాలు ఉంటాయి. చిన్నారుల పేగులు లేదా జీర్ణాశయంలో పురుగులు ఎక్కువగా ఉన్నా, వారిలో క్యాల్షియం, మెగ్నిషియం వంటి లోపాలు ఉన్నా అలాంటి వారు నిద్రలో దంతాలను కొరుకుతారని వైద్య నిపుణులు చెబుతున్నారు. కనుక చిన్నారులకు ఈ సమస్య తగ్గేందుకు గాను వారికి రోజూ పౌష్టికాహారం ఇస్తే సరిపోతుంది. అదే వారి జీర్ణవ్యవస్థలో పురుగులు ఉంటే మాత్రం వైద్యులను సంప్రదించాల్సి ఉంటుంది.

**వీటిని తినాలి..**

నిద్రలో దంతాలను కొరికే పెద్దలకు ప్రత్యేకంగా చికిత్స అంటూ ఏమీ ఉండదు. కానీ ఈ సమస్యకు కారణం అయ్యే అంశాల పట్ల దృష్టి సారించాల్సి ఉంటుంది. అంటే వారికి ఉండే ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ వంటి మానసిక సమస్యలను తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. దీని వల్ల నిద్రలో దంతాలను కొరికే సమస్య నుంచి బయట పడవచ్చు. అలాగే మెగ్నిషియం అధికంగా ఉండే ఆహారాలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. మెగ్నిషియం మనకు ఎక్కువగా పొద్దు తిరుగుడు విత్తనాలు, గుమ్మడి విత్తనాలు, అవిసె గింజలు, చియా సీడ్స్, బాదంపప్పు, నువ్వులు, ఓట్స్, జీడిపప్పు, పిస్తా, పల్లీలు, అరటి పండ్లు వంటి ఆహారాల్లో లభిస్తుంది. కనుక వీటిని తరచూ తింటే మెగ్నిషియం సమృద్ధిగా లభించి ఆ సమస్య తగ్గుతుంది.

**ఈ చిట్కాలు కూడా పనిచేస్తాయి..**

ఇక నిద్రలో దంతాలను కొరికే సమస్య ఉన్నవారు రాత్రి పూట పాలలో పసుపు లేదా మిరియాల పొడి కలిపి తాగుతుంటే ఉపయోగం ఉంటుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. కొందరు రాత్రి పూట చలికి వణికినట్లు ఫీలవుతారు. అలాగే చలికాలంలోనూ అలాంటి వారికి రాత్రి పూట వణుకు ఉంటుంది. ఈ కారణంగా కూడా కొందరు నిద్రలో దంతాలను కొరుకుతారని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. కనుక చుట్టూ ఉండే పరిసరాలను వేడిగా ఉంచుకోవాలి.

ఇందుకు అవసరం అయితే రూమ్ హీటర్లను వాడవచ్చు. లేదా శరీరాన్ని వెచ్చగా ఉంచే ఆహారాలను తినాలి. అలాగే రోజుకు 2 సార్లు ఏవైనా హెర్బల్ టీలను తాగుతున్నా ఉపయోగం ఉంటుంది. దీంతోపాటు యోగా, ధ్యానం వంటివి అనుసరించినా కూడా ఈ సమస్య నుంచి బయట పడవచ్చు.

# రోజులో డ్రై ఫ్రూట్స్ ను అసలు ఏ సమయంలో తినాలి..?

## ఎప్పుడు వీటిని తింటే మనకు ఎక్కువ మేలు జరుగుతుంది..?

మనల్ని అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంచడం కోసం అనేక రకాల పోషకాహారాలు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో డ్రై ఫ్రూట్స్ కూడా ఒకటి. కిస్మిస్‌లు, అంజీర్, ఆలుబుఖర వంటివి డ్రై ఫ్రూట్స్ జాబితాకు చెందుతాయి. అంజీర్, ఆలుబుఖరతోపాటు యాప్రికాట్స్ కూడా మనకు డ్రై ఫ్రూట్స్ రూపంలో అందుబాటులో ఉన్నాయి. ఇవే కాకుండా ఇంకా అనేక డ్రై ఫ్రూట్స్‌ను చాలా మంది తింటుంటారు. డ్రై ఫ్రూట్స్‌ను తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. వీటిల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందిస్తాయి. పలు వ్యాధులను నయం చేయడంలోనూ డ్రై ఫ్రూట్స్ మనకు సహాయం చేస్తాయి. అయితే డ్రై ఫ్రూట్స్ ను రోజులో అసలు ఏ సమయంలో తినాలి..? ఎప్పుడు వీటిని తింటే మనకు అధిక శాతం లాభాలు కలుగుతాయి..? అని చాలా మందికి ప్రశ్నలు తలెత్తుతుంటాయి. ఇక ఇందుకు పోషకాహార నిపుణులు సమాధానాలు చెబుతున్నారు.

**ఏ సమయంలో తినాలి..?**

డ్రై ఫ్రూట్స్ లలో మన శరీరానికి కావల్సిన పోషకాలు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా విటమిన్లు ఎ, బి కాంప్లెక్స్, సితోపాటు పొటాషియం, మెగ్నిషియం, జింక్ వంటి మినరల్స్‌ను మనం డ్రై ఫ్రూట్స్ ద్వారా పొందవచ్చు. ఈ క్రమంలో ఈ పోషకాలు మనకు ఎంతో మేలు చేస్తాయి. పలు వ్యాధులను నయం చేసేందుకు సహాయం చేస్తాయి. అయితే డ్రై ఫ్రూట్స్ ను ఉదయం తింటేనే అధిక మొత్తంలో లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఉదయం వీటిని బ్రేక్ ఫాస్ట్ తోపాటు కలిపి తీసుకోవాలని సూచిస్తున్నారు. దీని వల్ల అధిక మొత్తంలో పోషకాలు, ఆరోగ్యకర ప్రయోజనాలను పొందవచ్చని వారు అంటున్నారు.

**రోజంతా యాక్టివ్‌గా..**

రాత్రంతా మన శరీరానికి ఎలాంటి ఆహారం లభించదు. సుమారుగా 10 నుంచి 14 గంటల పాటు శరీరం ఉపవాస దశలో ఉంటుంది. కనుక ఉదయం పూట శరీరానికి పెద్ద ఎత్తున శక్తి అవసరం అవుతుంది. ఈ క్రమంలో డ్రై ఫ్రూట్స్ ను తినడం వల్ల ఆ శక్తిని చాలా వరకు భర్తీ చేయవచ్చు. పైగా ఉదయం నుంచి మనం పనుల్లో యాక్టివ్‌గా ఉంటాం. కొందరు శారీరక శ్రమ కూడా చేస్తుంటారు. కనుక ఉదయం మన శరీరానికి శక్తి అధికంగా అవసరం అవుతుంది. ఇలాంటి సమయంలో డ్రై ఫ్రూట్స్ ను తింటే కావల్సినంత శక్తి లభిస్తుంది. దీంతో రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. నీరసం, అలసట ఉండవు. బద్ధకం పోతుంది. కనుక డ్రై ఫ్రూట్స్ ను ఉదయం పూట తింటేనే మంచిదని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

**ఇలా కూడా చేయవచ్చు..**

అయితే ఉదయం పూట డ్రై ఫ్రూట్స్ ను తినేంత సమయం లేదని భావిస్తే వాటిని మీరు బాక్స్ లో పెట్టుకుని ఆఫీస్‌కు తీసుకెళ్లి తరువాత తినవచ్చు. ఇక అలా కూడా వీలు కావడం లేదని అనుకుంటే సాయంత్రం సమయంలో స్నాక్స్ రూపంలో తినాలి. కానీ ఆ సమయంలో మనకు పెద్దగా శక్తి అవసరం ఉండదు. కనుక డ్రై ఫ్రూట్స్ ను మోతాదుకు కాస్త తక్కువగా తినాలి. ఇలా డ్రై ఫ్రూట్స్ ను తింటే మన శరీరంలో శక్తి స్థాయిలు ఎల్లప్పుడూ అధికంగానే ఉంటాయి. దీంతో నీరసం, అలసట అసలు రావు. ఉత్సాహంగా ఉండి చురుగ్గా పనిచేస్తారు. డ్రై ఫ్రూట్స్ ను ఇలా తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.





# పాలక్, ముకేశ్‌కు స్వర్ణం

## ఐఎస్ఎస్ఎఫ్ రైఫిల్ అండ్ పిస్టోల్ వరల్డ్ కప్‌లో భారత్ బోణీ

**గ్రానాడ (స్పెయిన్) :** ఐఎస్ఎస్ఎఫ్ రైఫిల్ అండ్ పిస్టోల్ వరల్డ్ కప్‌లో భారత్ తొలిరోజే శుభారంభం చేసింది. 10 మీటర్ల ఎయిర్‌పిస్టోల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత యువ షూటర్లు పాలక్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముకేశ్ పసిడి గురిపెట్టారు. ఫైనల్‌లో భారత ద్వయం 487.7 పాయింట్లు స్కోరు చేసి స్వర్ణం గెలుచుకోగా చైనా (484.8)కు రజతం, హంగేరి (414.9) కాంస్యం దక్కించుకున్నాయి. క్వాలిఫికేషన్ రౌండ్‌లో చైనా ద్వయం క్వియాంజు యావో, కై హు (586)తో పోటీపడి 581 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచిన భారత జోడీ.. ఫైనల్‌లో మాత్రం సత్తాచాటింది. పాలక్, ముకేశ్ ప్రదర్శన జూనియర్ స్థాయిలో రికార్డు కావడం గమనార్హం.




# ఫైనల్‌కు మీనాక్షి, జైస్మీన్..

## పురుషుల విభాగంలో మరో ఇద్దరు

**ఉలన్‌బాతర్ (మంగోలియా) :** భారత యువ బాక్సర్లు మీనాక్షి హుడా, జైస్మీన్ లంబోరియా ఏషియన్ బాక్సింగ్ చాంపియన్‌షిప్స్‌లో ఫైనల్స్‌కు దూసుకెళ్లారు. మంగళవారం ఇక్కడ జరిగిన సెమీస్ బౌట్‌లలో ఈ ఇద్దరూ జోరును కొనసాగిస్తూ ప్రత్యర్థులను చిత్తు చేసి పసిడి పోరుకు అర్హత సాధించగా మెన్స్ క్యాటగిరీలోనూ విశ్వనాథ్ సురేశ్, సచిన్ సివాచ్ కూడా ఫైనల్ చేరారు. మహిళల 48 కిలలో సెమీస్‌లో మీనాక్షి.. 4-1తో తిప్సచ యొద్వరీ (థాయ్‌లాండ్)ని ఓడించగా జైస్మీన్ (57 కి.) 3-2తో నిగిన ఉక్తమొవ (ఉజ్బెకిస్థాన్)పై పోరాడి గెలిచింది. పురుషుల 60 కి. సెమీస్‌లో సచిన్.. 4-1తో సక్ద రౌమ్తమ్ (థాయ్‌లాండ్)ను చిత్తు చేయగా విశ్వనాథ్ (50 కి.) వరల్డ్ చాంపియన్, ప్రపంచ మొదటి ర్యాంకర్ అయిన కజకిస్థాన్ బాక్సర్ తష్కెంబెపై 5-0తో ఏకపక్ష విజయాన్ని నమోదుచేశాడు. తాజా ప్రదర్శనలతో ఈ టోర్నీలో ఫైనల్ చేరిన బాక్సర్ల సంఖ్య 8 (ఆరుగురు మహిళలు, ఇద్దరు పురుషులు)కు చేరింది. ఇదిలాఉండగా ఆకాశ్ (75 కి.), లోకేశ్ (85 కి.), నరేందర్ (90౦ కి.), హర్ష్ చౌదరి (90 కి.) సెమీస్ బౌట్‌లలో ఓడి కాంస్య పతకంతో సంతృప్తి పడ్డారు.

# స్మృతి మంధాన పెళ్లిపై కొత్త ట్విస్ట్..



**ముంబై:** నవంబర్ 2025లో వైభవంగా జరగాల్సిన స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్ వివాహం అనుకోని కారణాల వల్ల ఆగిపోయిన సంగతి తెలిసిందే. అయితే, తాజాగా వైరలవుతోన్న వీడియో చూస్తే మాత్రం అంతా షాక్ అవ్వాల్సిందే. ఎందుకంటే, ఈ వీడియో ఇరు కుటుంబాలు కలిసి ఉండడం, ఆప్యాయంగా మాట్లాడుకోవడం చూస్తే గొడవలు సద్దుమణిగాయని, త్వరలో గుడ్ న్యూస్ చెప్పనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. భారత మహిళా క్రికెట్ స్టార్ స్మృతి మంధాన, సంగీత దర్శకుడు పలాష్ ముచ్చల్ గతంలో పెళ్లి ఆగిపోవడంతో విడిపోయారనుకున్న ఈ జంట గురించి తాజాగా ఒక ఆసక్తికర వీడియో వెలుగులోకి వచ్చింది. రెండు కుటుంబాలు కలిసున్న ఈ దృశ్యాలు చూస్తుంటే వారి మధ్య విభేదాలు తొలగిపోయాయా అనే అనుమానాలు అభిమానుల్లో వ్యక్తమవుతున్నాయి. నిజానికి స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్ వివాహం గత ఏడాది నవంబర్ (2025)లో వైభవంగా జరగాల్సింది. అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాక, సరిగ్గా పెళ్లికి ఒకరోజు ముందు స్మృతి తండ్రి శ్రీనివాస మంధాన ఆరోగ్యం క్షీణించడంతో వేడుకను వాయిదా వేశారు. అయితే ఆ తర్వాత పలాష్ మరొక అమ్మాయితో సన్నిహితంగా ఉంటూ దొరికిపోయారని, అందుకే స్మృతి ఈ పెళ్లిని రద్దు చేసుకుందనే వార్తలు నెట్టింట విపరీతంగా హల్చల్ చేశాయి. అప్పటి నుంచి వీరిద్దరూ కలిసి కనిపించకపోవడంతో బంధం తెగిపోయిందని అందరూ భావించారు.



# ఉత్కంఠ పోరులో గుజరాత్ టైటాన్స్ విజయం!

## ఆఖరి ఓవర్లో హైడ్రామా.. ఒక్క పరుగు తేడాతో ఢిల్లీ పరాజయం

**ఢిల్లీ, ఏప్రిల్ 8:** ఐపీఎల్ 14వ మ్యాచ్ క్రికెట్ అభిమానులకు అసలైన టీ 20 మజాను అందించింది. బుధవారం ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన ఈ హై స్కోరింగ్ మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. ఊపిరి బిగపట్టి చూసేలా సాగిన ఈ పోరులో గుజరాత్ టైటాన్స్ కేవలం 1 పరుగు తేడాతో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఢిల్లీ బ్యాటర్ డేవిడ్ మిల్లర్ అద్భుతంగా ఆడి జట్టును విజయతీరాల దాకా చేర్చినా.. ఆఖరి ఓవర్లో ఆయన తీసుకున్న 1 తప్పుడు నిర్ణయం జట్టుకు ఘోర పరాజయాన్ని మిగిల్చింది.

### గుజరాత్ భారీ స్కోరు..

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లు ఆరంభం నుంచే చెలరేగి ఆడారు. ఓపెనర్ శుభ్‌మన్ గిల్ కేవలం 45 బంతుల్లోనే 70 పరుగులు చేసి శుభారంభం అందించాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన వాషింగ్టన్ సుందర్ 32 బంతుల్లో 55 పరుగులు, జోస్ బట్లర్ 27 బంతుల్లో 52 పరుగులు చేసి వీరబాదుడు బాదారు. దీంతో గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 210 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఢిల్లీ బౌలర్లలో ముకేశ్ కుమార్ 2 వికెట్లు పడగొట్టగా.. లుంగి ఎన్గిడి, కుల్దీప్ యాదవ్ తలో 1 వికెట్ తీశారు.

### రాహుల్ ఒంటరి పోరాటం.. రషీద్ మ్యాజిక్ స్పెల్

211 పరుగుల భారీ లక్ష్య ఛేదనకు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఓపెనర్ పాతుమ్ నిస్సాంక (24 బంతుల్లో 41), కేఎల్ రాహుల్ అద్భుతమైన పునాది వేశారు. ముఖ్యంగా కేఎల్ రాహుల్ గుజరాత్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 52 బంతుల్లోనే 92 పరుగులు చేసి సెంచరీకి తృటిలో మిస్సయ్యాడు. రాహుల్ అవుటైన తర్వాత మ్యాచ్ గుజరాత్ వైపు మొగ్గినట్లు కనిపించింది. గుజరాత్ స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ తన 4 ఓవర్లలో కేవలం 17 పరుగులు మాత్రమే ఇచ్చి 3 కీలక వికెట్లు తీసి ఢిల్లీ నడ్డి విరిచాడు. ప్రసిద్ధ్ కృష్ణ 2 వికెట్లు, మహ్మద్ సిరాజ్ 1 వికెట్ తీశారు.

### క్లైమాక్స్‌లో మిల్లర్ తప్పిదం..

మ్యాచ్ దాదాపు చేయిజారిపోతున్న దశలో క్రీజులోకి వచ్చిన డేవిడ్ మిల్లర్ అసాధారణ పోరాట పటిమ కనబరిచాడు. కేవలం 20 బంతుల్లోనే అజేయంగా 41 పరుగులు చేసి ఢిల్లీకి ఆశలు రేపాడు. మ్యాచ్ ఆఖరి ఓవర్ వరకు వెళ్లడంతో స్టేడియంలో ఉత్కంఠ తారాస్థాయికి చేరింది. ఆఖరి ఓవర్లో విజయానికి కొద్ది పరుగుల దూరంలో ఉన్న ఢిల్లీకి మిల్లర్ షాక్ ఇచ్చాడు. ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్ 5వ బంతికి సింగిల్ తీసే అవకాశం స్పష్టంగా ఉన్నప్పటికీ.. మిల్లర్ పరుగు తీయడానికి నిరాకరించాడు. ఆఖరి బంతికి విన్నింగ్ షాట్ కొట్టి మ్యాచ్‌ను ముగించాలన్న అతివిశ్వాసంతో ఆ నిర్ణయం తీసుకున్నాడు. ఒకవేళ ఆ బంతికి సింగిల్ తీసి ఉంటే కనీసం స్కోర్లు సమం అయ్యేవి, మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారితీసేది. కానీ చివరి బంతికి గుజరాత్ బౌలర్ అద్భుతంగా బౌలింగ్ చేయడంతో ఆ బంతి డాట్ అయ్యింది. దీంతో ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 209 పరుగులకే పరిమితమైంది. కేవలం 1 పరుగు తేడాతో గుజరాత్ ఊహించని విజయం సాధించింది. ఒంటరి పోరాటంతో జట్టును గెలిపించే దాకా తెచ్చిన మిల్లర్.. చివరి నిమిషంలో చేసిన చిన్న తప్పు ఢిల్లీ అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. చేతికందిన విజయాన్ని క్యాపిటల్స్ తృటిలో చేజార్చుకుంది.



**డేవిడ్ మిల్లర్ చేసిన ఆ ఒక్క తప్పే కొంపముంచిందా?**

**రాణించిన కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్**



# అప్పట్లోనే ఒకడు ఉండేవాడు

## 500 సిక్సర్లతో రోహిత్‌శర్మను మించిన హిట్‌మ్యాన్ ఇతను!

క్రికెట్ చరిత్రలో సిక్సర్ల వీరుల గురించి మాట్లాడితే మనకు వెంటనే క్రిస్ గేల్, రోహిత్ శర్మ లేదా షాహిద్ అఫ్రిది వంటి పేర్లు గుర్తొస్తాయి. కానీ, ఏ విధమైన హెల్మెట్లు, అత్యాధునిక బ్యాట్లు లేని కాలంలోనే సిక్సర్లతో స్టేడియాలను హోరెత్తించిన ఒక అరుదైన క్రికెటర్ ఉన్నారని మీకు తెలుసా. ఈ రోజుల్లో భారీ బ్యాట్లు, చిన్న బౌండరీల వల్ల సిక్సర్లు కొట్టడం సులభం అవుతుంది. కానీ 1930ల కాలంలోనే 500లకు పైగా సిక్సర్లు బాది చరిత్ర సృష్టించిన ఘనత ఆర్థర్ వెల్లార్డ్ సొంతం. ఆయన వేసిన ప్రతి బంతి ఒక బుల్లెట్ అయితే, ఆయన కొట్టిన ప్రతి సిక్సర్ ఒక సంచలనం. ఏప్రిల్ 8 ఆయన పుట్టిన రోజు. ఈ సందర్భంగా ఈ 'సిక్సర్ కింగ్' అద్భుతమైన రికార్డుల గురించి తెలుసుకుందాం.

### ఒక సీజన్‌లో 72 సిక్సర్లు..


ఆర్థర్ వెల్లార్డ్ 1935వ సంవత్సరంలో ఒకే సీజన్‌లో ఏకంగా 72 సిక్సర్లు కొట్టి అప్పట్లోనే ప్రపంచ రికార్డు సృష్టించారు. ఈ రికార్డు దాదాపు 50 ఏళ్ల పాటు చెక్కుచెదరకుండా ఉండిపోయింది. 1985లో ఇయాన్ బోథమ్ 80 సిక్సర్లు కొట్టే వరకు వెల్లార్డ్ పేరిటే ఈ రికార్డు ఉండేది. ఆర్థర్ వెల్లార్డ్ ప్రధానంగా ఫాస్ట్-మీడియం బౌలర్. ఇంగ్లాండ్ తరపున కేవలం రెండు టెస్టులే ఆడినప్పటికీ, ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఆయన ఒక లెజెండ్. 417 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో ఆయన 1,614 వికెట్లు పడగొట్టారు. ఇదే సమయంలో ఆయనలోని బ్యాటింగ్ విధ్వంసం చూసి ప్రపంచం ఆశ్చర్యపోయింది. ఈ స్టార్ తన మొత్తం కెరీర్‌లో 12,485 పరుగులు చేయగా, అందులో సుమారు 25 శాతం పరుగులు కేవలం సిక్సర్ల ద్వారానే రావడం విశేషం. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఆయన మొత్తం 500 కంటే ఎక్కువ సిక్సర్లు బాదారు. ఆ రోజుల్లో ఈ గణాంకాలు అంటే ఊహాకందనివి.

### ఒకే ఓవర్‌లో ఐదు సిక్సర్లు..

ప్రస్తుతం టీ20ల్లో ఒకే ఓవర్‌లో ఆరు సిక్సర్లు చూడటం అరుదుగా జరుగుతుంటుంది. కానీ వెల్లార్డ్ 1930 ల్లోనే రెండుసార్లు ఒకే ఓవర్‌లో 5 సిక్సర్లు బాది చరిత్రాత్మక రికార్డు నెలకొల్పారు. ఒకసారి డెర్బీషైర్‌పై, మరోసారి కెంట్ జట్టుపై ఆయన ఈ ఫీట్ సాధించారు. గ్యారీ సోబర్స్ 6 సిక్సర్లు కొట్టే వరకు వెల్లార్డ్ రికార్డే అగ్రస్థానంలో ఉండేది. భారీ సిక్సర్లకు మారుపేరైన వెల్లార్డ్, క్రికెట్ ప్రపంచంలో మొట్టమొదటి పవర్ హిట్టర్‌గా నిలిచిపోయారు. నేడు హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ లాంటి వారు సిక్సర్ల రికార్డులను తిరగరాస్తున్న తరుణంలో, అసలు సిక్సర్ల మ్యాజిక్ ప్రారంభించిన ఆర్థర్ వెల్లార్డ్ చరిత్రను గుర్తు చేసుకోవడం ప్రతి క్రికెట్ అభిమానికీ స్ఫూర్తిదాయకం.



# అల్లు అర్జున్ రాకా!




## టైటిల్ రిలీజ్ చేసిన చిత్ర బృందం

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరిపోయే గిఫ్ట్ అందింది. తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో బన్నీ చేయబోతున్న భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ టైటిల్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రానికి 'రాకా' అనే పవర్ ఫుల్ టైటిల్‌ను ఖరారు చేస్తూ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. విడుదలైన పోస్టర్‌లో అల్లు అర్జున్ మునుపెన్నడూ చూడని విభిన్నమైన అవతారంలో కనిపిస్తున్నారు. గుండుతో, కళ్లకు కాటుక పెట్టుకుని, ఒంటిపై వింత ఆకృతులతో ఉన్న ఈ లుక్ చూస్తుంటే ఆయన ఏదో 'వేర్-బీస్ట్' (జంతువుగా మారే మనిషి) తరహా పాత్రలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. 'జవాన్' వంటి సెన్సేషనల్ హిట్ తర్వాత అట్లీ తెరకెక్కిస్తున్న చిత్రం కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇందులో బాలీవుడ్ స్టార్ నటి దీపికా పదుకొణె హీరోయిన్‌గా నటిస్తుండటం విశేషం. ఆమె ఈ చిత్రంలో ఒక వీరనారి పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం సుమారు 800 కోట్ల రూపాయల భారీ బడ్జెట్‌తో, అత్యాధునిక ÷ఎఈచీ హంగులతో రూపొందుతోంది. హాలీవుడ్ టెక్నీషియన్లు కూడా ఈ ప్రాజెక్ట్ కోసం పని చేస్తున్నారు. ఈ చిత్రాన్ని తెలుగు, హిందీ, తమిళం సహా 7 భాషల్లో 2027 వేసవిలో విడుదల చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. 'విజన్ బియాండ్ లిమిట్స్' హద్దులు లేని ఊహ అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# దురంధర్-2 విజయంపై స్పందించని దీపిక

## విమర్శకులకు ఘాటు సమాధానం ఇచ్చి నటి

బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ నటించిన 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద రికార్డుల సునామీ సృష్టిస్తోంది. అయితే, ఈ సినిమా విజయంపై రణ్‌వీర్ భార్య, నటి దీపికా పదుకొణె ఇప్పటివరకూ స్పందించకపోవడంపై విమర్శలు ఎదురయ్యాయి. తాజాగా ఈ ట్రోల్స్‌పై ఆమె తనశైలిలో సమాధానమిచ్చారు. ఒక ఇన్‌స్టా పేజ్‌లో 'దీపికా తన భర్త సినిమాను ఎందుకు చూడడం లేదు. దాని గురించి ఎందుకు మాట్లాడట్లేదు' అని పెట్టిన పోస్ట్‌పై ఆమె స్పందిస్తూ.. 'మీ అందరికంటే ముందే నేను ఆ సినిమాను చూశాను. ఈ విషయం మీకు తెలీదు. ఇప్పుడు చెప్పండి ఎవరు ఎవరిని విమర్శించాలి' అంటూ వ్యంగ్యంగా కౌంటర్ ఇచ్చారు. సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టనంత మాత్రాన తన భర్తకు మద్దతు ఇవ్వడం లేదని అనుకోవడం సరికాదని ఆమె ఈ రిప్లైతో స్పష్టంచేశారు. ఆదిత్యధర్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం భారతీయ సినిమా చరిత్రలో రూ.1000 కోట్ల మార్క్‌ను దాటిన తొలి బాలీవుడ్ చిత్రంగా సరికొత్త చరిత్ర సృష్టించింది. రణ్‌వీర్‌తో పాటు ఆర్.మాధవన్, అక్షయ్‌ఖన్నా వంటి స్టార్స్ నటించిన ఈ యాక్షన్ థ్రిల్లర్ ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది.

# ఎన్టీఆర్, నీల్ మూవీ షూటింగ్ రద్దు ర్యూమర్స్



## వదంతులను తోసిపుచ్చిన చిత్ర బృందం

ఎన్టీఆర్ కథానాయకుడిగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందుతోన్న సంగతి తెలిసిందే. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా మ-ంస్తాబవుతోంది. ఈ సినిమా షూటింగ్ రద్దు అయిందంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఎన్టీఆర్ లుక్ విషయంలో గందరగోళం నెలకొన్న నేపథ్యంలో షూటింగ్ వాయిదా వేశారని టాక్ వినిపించింది. తాజాగా ఈ వార్తలపై నిర్మాణ సంస్థ క్లారిటీ ఇచ్చింది. 'సినిమాలో హీరో లుక్, దీని షెడ్యూల్ రద్దు అంటూ వస్తోన్న వార్తల్లో నిజం లేదు. ఈ సినిమా షూటింగ్ ప్లాన్ ప్రకారమే ముందుకుసాగుతోంది. ప్రస్తుతం ప్రిపరేషన్ గ్యాప్ తీసుకున్నారంతే. దయచేసి ఎవరూ ఈ ప్రాజెక్ట్‌పై రూమర్స్ సృష్టించొద్దు. అనధికారిక సమాచారాన్ని షేర్ చేయొద్దు. ఏమైనా మార్పులు ఉంటే మేమే తెలియజేస్తాం' అని పేర్కొన్నారు. 'దేవర' తర్వాత ఎన్టీఆర్... 'సలార్' తర్వాత ప్రశాంత్ నీల్ చేస్తోన్న చిత్రమిది. 'డ్రాగన్' అనే పేరు పరిశీలనలో ఉంది. ఎన్టీఆర్ సరసన ఇందులో రుక్మిణీ వసంత్ నటిస్తున్నారు. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్‌కపూర్ కీలక పాత్రలో నటిస్తున్నారు.






# లవ్ ఇన్సూరెన్స్ ప్రీ రిలీజ్ ఈవెంట్ స్టేజ్‌పై నయన్ సర్‌ప్రైజ్

విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో ప్రదీప్ రంగనాథన్, కృతిశెట్టి జంటగా నటించిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' సినిమా రూపొందింది. ఈ చిత్రాన్ని నయనతార తన బ్యానర్‌పై నిర్మించడం విశేషం. ఇటీవల ఈ సినిమా తమిళ ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ ఈవెంట్‌లో దర్శకుడు విఘ్నేష్ శివన్ మాట్లాడుతుండగా, అనూహ్యంగా నయనతార స్టేజిపైకి వచ్చి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆమె సడన్ ఎంట్రీతో అక్కడి వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. తన భార్యను స్టేజిపై చూసిన విఘ్నేష్ భావోద్వేగానికి గురయ్యాడు. కళ్లలో నీళ్లు తెచ్చుకున్న ఆయనను నయనతార దగ్గరికి వెళ్లి కౌగలించుకొని ఓదార్చింది. ఈ సన్నివేశం అక్కడున్నవారినే కాదు, అందరిని కూడా కదిలించింది. నయనతార తన భర్తకు ఇచ్చిన భావోద్వేగ మద్దతు చూసి ఫ్యాన్స్ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. 'రియల్ లైఫ్‌లో నిజమైన భాగస్వామ్యం ఇదే' అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో ప్రదీప్ రంగనాథన్, కృతి శెట్టి జంటగా రూపొందిన చిత్రం 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఏప్రిల్ 10న తెలుగు, తమిళ భాషల్లో విడుదల కాబోతోంది. ప్రమోషన్స్ లో భాగంగా ఓ పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్న విఘ్నేష్.. ధనుష్ గురించి మాట్లాడుతూ..'ధనుష్ సార్ అంటే నాకు చాలా ఇష్టం. ఆయన్ని ఎప్పుడూ గొప్పగానే చూస్తాను. జులై 28 ఆయన బర్త్ డే. అది మా మా నాన్న చనిపోయిన రోజు. దాని వల్ల ధనుష్ లో నేను నా తండ్రిని చూసుకున్నట్లు ఫీల్ అవుతాను. ఆయన మీద అంత ప్రేమ ఉంది' అని అన్నారు.

CHIEF EDITOR BY KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY CHAITANYAVARADHI PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861